

శ్రీరస్తు.

2 32/8

శ్రీమదాంధ్రచంపూభారతము.

ఇది

అనంతభట్టమహాకవివిరచితసంస్కృతమునుండి

చేబ్రోలుగ్రామనివాసియు

అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి పుత్త్రుఁడునగు

రంగశాయికవిచే

నాంధ్రీకరింపఁబడియె.

కాకినాడ

సుజనరంజనీ ముద్రాక్షరశాలయందు

పోతాప్రగడ బ్రహ్మానందరావుచే ముద్రింపఁబడి

గ్రంథకర్తచే ప్రకటింపఁబడియె.

1913.

వెల రు 1-4-0.

శ్రీరామ

శ్రీమదాంధ్రచంపూభారతము.

శుద్ధపత్రిక.

పుట. సంఖ్య.	పంక్తి సంఖ్య	తప్పు.	ఒప్పు.
2	24	శృంగారరసపూర్ణత	షడ్రసపూర్ణత
3	10	బుబుక్షుతా	బుభుక్షుతా
4	17	వాటనుగదా	వాటనుసదా
5	10	లోటఁ	లోఁట
డిటో	11	దైత్య	దైత్యు
6	13	గళోర్థిత	గళోద్ధిత
7	13	భవాబ్ది	భవాబ్ధి
9	18	రాజ్ఞ్ముఖుఁడు	రాజన్ముఖుఁడు
డిటో	23	సత్కారముల	సత్కార్యముల
10	7	ఆవిభుధాగ్ర	ఆవిబుధాగ్ర
డిటో	9	చతుర్ధశ	చతుర్దశ
11	24	వ్రతయేసాటి	వ్రతయొసాటి
13	8	భవణీ	భమణీ
14	7	పురుని	పురిని
డిటో	8	ఘంట	ఘంటా
18	12	దీర్చుకొని	దీర్చికొని
19	22	ఘనోపాయి	ఘనోపాయ
21	2	మునుగు	మునుఁగు
22	5	యద్ధమచట	యబ్దమచట
22	6	కెలకున	కెలఁకున
23	16	కేలముల	కీలముల

పుటం.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
24	10	ముడప	ముడువ
డిటో	21	ఆశ్రమో ప్రాంత	ఆశ్రమోపాంత
25	14	పృథుఁడెం	పృథఁడెం
26	1	నయునులై	నయనులై
డిటో	13	యలమావి	ఎలమావి
27	7	మద్రబుః	మద్రిజః
28	21	క్షౌమం	క్షౌమము
30	24	స్వచ్ప	స్వచ్ఛ
31	6	రాడ్భే	రాడ్భీ
32	7	వడవున	వడువున
డిటో	16	నరుగదెంచి	నరుగుదెంచి
33	5	పృథాకులీ	పృథాకుల్
34	6	నంజలంబు	నంజనంబు
డిటో	17	నిరవిద్య	నిరవద్య
డిటో	25	కాదనియు	కానిదియు
35	7	స్నానంబు చేయుచు	స్నానంబుఁ జేయుచు
37	5	దృష్టద్యుమ్న	ధృష్టద్యుమ్న
40	16	నిపుడేవనీస్థల	నిపుడీవనీస్థల
42	8	మొందినివాని	మొందినవాని
43	9	యక్షుండై	యత్తుండై
డిటో	10	ప్రశంశింప	ప్రశంసింప
45	27	మెనవుచు	మెసవుచు
47	2	చేసిరా	చేసెవా
48	4	కొఱవెలుంగు	కొఱవివెలుంగు
49	26	ధ్యాను	ద్యాము
50	9	దీవ్రి	దీప్ర
55	12	నన్నిధిం	సన్నిధిం

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
57	18	నడ్డులు	నడ్డుట
డిటో	19	ప్రిణము	వ్రిణము
58	6	సింగాణీ	సింగాణి
డిటో	19	నంగ	వంగ
డిటో	25	శౌర్యాదార్య	శౌర్యాదార్య
60	10	శాయ	శాయి
61	1	శ్రీమద్రిఘూ	శ్రీమద్రిఘు
డిటో	14	నద్బుతా	నద్భుతా
డిటో	డిటో	దుర్బర	దుర్భర
డిటో	20	స్యందసంబా	స్యందనంబా
64	5	చేఁపవిత్రింబు	చేఁబవిత్రింబు
డిటో	24	విలుజేరు	లిలుజేరు
65	15	దిజ్మార్గంబు	దిఙ్మార్గంబు
డిటో	16	తక్రరణ	తక్రరుణ
66	26	శీర్షకత	శీర్షగత
67	27	శరణము	చరణము
68	6	నర్బకు	నర్భకు
డిటో	డిటో	గర్బ	గర్భ
73	7	సుభాగము	శుభాగమ
డిటో	27	మూరొగిం	మూడొగిం
75	19	వృదయంబనెడు	హృదయంబనెడు
76	5	యయ్యర్జనుండ	యయ్యర్జునుండ
77	4	నొందఁజేసె	వొందఁజేసె
79	17	యందుగారణం	యందుఁగారణం
81	25	యాద్బుత	యాద్భుత
82	24	మెడుగ	మెండుగ
85	10	యన్నట్లగ	యన్నట్లుగ

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
89	10	దానివయి	దానిపయి
91	19	మోయగ	మోయఁగ
94	2	శోకము	శోకము
95	9	పత్యుద్దానుం	పత్యుత్థానుం
డిటో	11	వతరంబుఁ	పతరంబుఁ
96	8	ణ్ణిలయ	ణ్ణిలయ
97	20	నట్టు	నట్లు
98	12	వెసపట్టు	వెసఁబట్టు
102	7	వెనసి	మెనసి
103	1	భుజయింప	భుజియింప
డిటో	9	దవము	దపము
105	17	జేరఁగబుల్లు	జేరఁగఁబుల్లు
110	2	పర్యంకంబపై	పర్యంకంబుపై
115	3	సస్త్రవిద్యను	నస్త్రవిద్యను
119	3	నుతుండు	సుతుండు
129	5	లసితాచ్ఛ	లసితాచ్ఛ
130	16	వండిత	పండిత
131	4	యలరుచుండ	యలరుచుండె
136	25	హ్య	హ్మ
138	3	ఇమ్మహా	ఇమ్మహా
డిటో	23	లణుఁచు	లణఁచు
140	22	నట్లుగా	నట్లుగాఁ
డిటో	24	సాటపంబు	పాటవంబు
144	25	యాదోవది	యాదోవది
152	22	వాగ్ఘరి	వాగ్ఝరి
157	16	దాలకుడైన	ద్వాలకుఁడైన
డిటో	20	ధనుర్భృత	ధనుర్భృత

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
157	32	గొన్నిది	గొన్నది
డిటో	డిటో	సమాన్వితమై	శమాన్వితమై
162	12	గూర్చుచున్న	గూర్చున్న
166	3	వ్రణ	వ్రణ
167	16	గూల్చిస	గూల్చిన
168	4	మకుటవజేర్చి	మకుటవఁజేర్చి
172	18	దొడండె	దొడంగె
డిటో	22	యుద్ద	యుద్ధ
173	19	హంస	హంస
177	5	పశ్చమ	పశ్చిమ
179	4	బలకగ	బలకఁగ
డిటో	8	మానిసుతుఁడు	మానినుతుఁడు
డిటో	12	విడుఁడు	విడఁడు
డిటో	20	తుస్తోఁ	తుస్తుతోఁ
డిటో	21	న్నతరిణ	న్నతజిణ
180	14	బులంబలె	బులుబలె
డిటో	28	తన	దన
181	6	దండనంబులం	దండంబులం
డిటో	7	దోరకుందు	దారకుండు
డిటో	9	గొంచము	గొంచెము
డిటో	23	లెచె	లేచె
182	21	నానర్పచిటుల	నానర్పచిటుల
డిటో	23	వృద్ది	వృద్ధి
డిటో	25	ప్రతజ్ఞ	ప్రతిజ్ఞ
డిటో	డిటో	జలధిఁదాఁటి	జలధిదాఁటి
183	13	కుమారుడు	కుమారుఁడు
డిటో	14	వినడు	వినఁడు

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
183	18	నర్దాసనంబు	నర్ధాసనంబు
డిటో	20	గొంచము	గొంచెము
డిటో	22	కర్ణుడొ	కర్ణుఁడొ
184	7	వ్వనముం	వనముం
డిటో	8	సంతుష్టిని	సంతుష్టుని
డిటో	25	కృత్య బేటికి	కృత్యంబేటికి
185	11	తోడబని	తోడఁబని
డిటో	16	రువుగ జేసిరి	రువుగఁజేసిరి
డిటో	21	నాకడయ్యో	నాకఁడయ్యో
186	5	పురుషుండయన	పురుషుండయిన
డిటో	17	గనుగొని	గనుఁగొని
డిటో	25	దుగ్ధాంబోధి	దుగ్ధాంభోధి
డిటో	28	బృష్టమున	బృష్ఠమున
డిటో	డిటో	మేల్గాబూని	మేల్గాఁబూని
187	4	వహించె గేళవా	వహించెఁగేళవా
డిటో	8	ఛెదించితొ	ఛేదించితొ
డిటో	23	విబా	విభా
డిటో	24	గల్లు	గల్లు
డిటో	27	పడతి	పడఁతి
డిటో	28	దొడరగఁ	దొడరఁగ
188	7	లేచె	లేచెఁ
డిటో	27	పృధా	పృథా
189	3	శోత్రమందు	శ్రోత్రమందుఁ
డిటో	8	నిట్లుగ	నిట్లుగఁ
డిటో	11	కత్తవే	కర్తలే
190	12	బరయఁకృతఘ్నత	బరయఁగృతఘ్నత
డిటో	22	శతాఁగ	శతాంగ

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
190	26	నరశింహ	నరసింహ
191	1	స్రిగ్విణీ	స్రగ్విణీ
డిటో	డిటో	భార్గవి	భార్గవీ
192	9	రపమువి భార్య	రదములి భార్య
డిటో	11	దవులగాను	దవులఁగాను
డిటో	13	సఖులజాలగఁ	సఖులఁజాలఁగఁ
193	1	వాఁడుగా	వాఁడుగాఁ
డిటో	4	పైమేకా	పైమేలా
డిటో	25	పైసమఃరఁ	పైనమరఁ
194	19	నెల్ల	నెల్ల
195	22	పృషతాతికి౯	పృషతాళికి౯
196	16	రూఢుడయ్యె	రూఢుఁడయ్యె
197	10	ముఖంబు	ముఖంబుగాఁ
డిటో	20	నానర్చె	నానర్చెఁ
198	28	ద్వ్యక్తుడగు	ద్వ్యక్తుఁడగు
199	16	సద్యావళుల	నద్యావళుల
200	1	గోషోద్రేకఁబున	గోషోద్రేకంబున
డిటో	15	దోలగఁజేసె	దోలఁగఁజేసె
డిటో	24	హ్రిదయుండగు	హృదయుండగు
డిటో	25	నుచింతబైన	నుచితంబైన
201	9	జగమున౯నుత	జగముననుత
డిటో	10	మృతిగోరఁగా	మృతిఁగోరఁగా
203	6	సుయోధ	సుయోధన
డిటో	4	నివసిత	నివసన
డిటో	15	నమ్రాసనుఁ	నమ్రానను
204	5	శరానన	శరాసన
డిటో	22	ఘూళీ	ఘూళి

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
204	26	సురవతికిఁ	సురపతికి
205	1	వాసుజానువు	వామజానువు
డిటో	20	దృష్టద్యుమ్నుఁడు	ధృష్టద్యుమ్నుఁడు
206	1	సంరక్షుర	సంరక్షుక
డిటో	3	శిరీంద్రంబు	గిరీంద్రంబు
డిటో	12	భయత	భయద
207	12	డొనరింపగ	డొనరింపఁగ
డిటో	13	వెతఁ	వెనఁ
208	15	నొనరువుచు	నొనరుపుచు
డిటో	22	జేసెనుప్రతీక	జేసెనుప్రతీక
209	22	విహీనుఁ	విహీనుఁ
210	23	సిద్ధిని	సిద్ధిని
211	8	సకియును	సకియను
214	16	బడఁగనైను	బడవయిచిరి
224	10	విద్రా	నిద్రా
229	15	దుృవ	ధృవ
231	14	భితిని	భీతిని
234	4	కచ్ఛ	కచ్ఛ
డిటో	15	కుఁగలహంబ	కునుగలహంబ
235	2	రవిప్రభువుండు	రవిప్రభవుండు
238	2	భుబగ	భుజగ
డిటో	18	మునిఁగెను	మునింగెను
241	13	గంభిరంబు	గంభీరంబు
248	6	రాజుల	వాజుల
డిటో	21	పాంతంబు	సాంతంబు
249	8	పాణి	పాణీ
254	6	నియము	నియమ
256	19	వ్యాయా	వాయా



శ్రీ రామ.

శ్రీమదాంధ్రచంపూభారతము.

ప్రథమ స్తబకము.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీవత్సాంక మురంబు పై వెలయ ల ♦ క్ష్మీకాంత నీలాసతిం
దావక్షంబున నిల్పెనంచు మదిలో ♦ నన్ సంశయంబందఁ ద
ద్భావంబున్ గ్రహియించి. కౌస్తుభముచే ♦ తం జిహ్నముంగప్పి ప్ర
జ్ఞావైచిత్ర్యముచే రమందనుపు శ్రీ ♦ నారాయణుంగొల్చెదన్.

సీ. ఏమాన్యనతి భూమ ♦ భీమప్రతాపంబు
తాపంబు నిడెఁ బుర ♦ దానవులకు
ఏజెట్టి తనురాజ ♦ రాజత్ప్రకాశంబు
కాశంబునిరసింపఁగా ♦ క్షమంబు
ఏదేవు సురుచిర ♦ పాదరాజీవంబు
జీవంబులిడుధాత ♦ చే నతిఁగనె
ఏవేల్పు గుణపుష్ప ♦ భావుకామోదంబు
మోదంబుఁగూర్చు జీ ♦ మూతసుతకు

తే. గీ. నట్టిభూతేశుఁ బ్రమథేశు ♦ నంబికేశు
భూషణీకృత భుజగేశు ♦ వ్యోమకేశుఁ
గాలకూటాశు రజతశి ♦ ఖరి నివేశు
నఖిలజగదీశుఁ బరమేశు ♦ నాత్మఁ గొలుతు. 2

సీ. తనవదనాంబుజా ♦ త చతుష్టయంబు వే
దంబులజన్మస్థ ♦ లంబు గాఁగఁ
దనకరాంభోజంబు ♦ తతజగత్సృష్టికిఁ
గారణభూతమై ♦ ఖ్యాతినొందఁ
దనసముదగ్రదో ♦ ర్దండదర్పము సత్య
భువనాధికారంబుఁ ♦ బూనుచుండఁ
దనయుదరంబు కాం ♦ చనమయంబౌచును
దెలిపుల్గు తేరుపైఁ ♦ జెలఁగుచుండ

తే. గీ. పాలకడలిమథించు క ♦ వ్వంపుఁగొండ
చెలువున సితాంబుజాసనా ♦ సీనుఁ డగుచుఁ
బలుకుచెలితోడ ముచ్చటల్ ♦ గులుకుచున్న
యజుఁడు మత్కృతిసంధాత ♦ యగును గాత. 3

సీ. తనమహాహారంబు ♦ తనమహాహారంబు
వలెరస బంధుర ♦ త్వము వహింపఁ
దనసుశ్రవస్స్ఫూర్తి ♦ దనసుశ్రవస్స్ఫూర్తి
పగిదినహీనశో ♦ భను వహింపఁ
దననేత్రసంపద ♦ దననేత్రసంపద
యట్లు విశాలగు ♦ ణాప్తినెసఁగఁ

4 పద్యము. మహాహారంబు=గొప్పదియైనహారమును ; గొప్పదియైన యాహారమును. రసబంధురత్వము=శృంగారరసపూర్ణతయు ; విషపూర్ణతయును. సుశ్రవస్స్ఫూర్తి=సత్కీర్తియొక్క దర్పమును ; సొగసైన కర్ణములయొక్క దర్పమును. అహీనశోభ=శేషునియొక్క శోభయు ; అధికమైనశోభయును. నేత్రసంపద=కన్నులయొక్క శోభయు ; వస్త్రములయొక్కశోభయు. విశాలగుణాప్తి=విస్తీర్ణతనుపొందుటయు ; విశాల

దనవరదానంబు ♦ దనవరదానంబు
గతిసదాశామోద ♦ కరముగాఁగ

తే. గీ. శస్త దూర్వాంకురౌఘ పూ ♦ జలను మెచ్చి
నతజనావళి కార్యవి ♦ ఘ్నములణంచి
చక్కఁజేయుచుఁ జొక్కమా ♦ కొక్కుజక్కి
నెక్కి విహరించు విఘ్నేశు ♦ నెదఁ దలంతు. 4

ఈమత్తేభము సంస్కృత స్రగ్ధరకుఁ దెనుఁగు.

మ. కరటోద్భూత మదాపగా ప్రవిచల ♦ త్కల్లోలఖేలద్ద్విరే
ఫరవాఘూర్ణితదిక్తటాంతమనిశ ♦ స్పందిశ్రవస్త్రాళరు
ణ్మరుదంకూర బుభుక్షుతాల్ప వికస ♦ న్నైజస్ఫటాశృంగకా
భరణాహీంద్రమిభేంద్రమాదిమమిషున్ ♦ భద్రంబు లోకాళికిన్. 5

సీ. తనవిపంచీనినా ♦ దంబు ప్రాణేశుని
సామగానముతోడ ♦ సాటినొందఁ
దనశరీరస్ఫుర ♦ ద్ధవళచ్ఛవిశ్రేణి
పతివాహలీలతో ♦ జతనెసంగఁ
దనపాణిపద్మప్ర ♦ తతశోభ కాంతుని
గద్దియగొనబుతో ♦ నుద్దినెనయఁ
దనయధరోష్ఠస ♦ ద్రక్తిమ రమణుని
తనువిలాసముతోడఁ ♦ దరముఁ బొరయ

ములైన తంతువులను పొందుటయును. వరదానంబు=వరములనిచ్చుట యు; శ్రేష్ఠమైనమదమును. సదాశామోదకరము=సత్=సత్పురుషులయొక్క; ఆశ=కోరికలకు; మోదకరము=సంతోషమును కలుగజేయునది. సదా=ఎల్లప్పుడు; ఆశ=దిక్కులకు; ఆమోదకరము=పరిమళమును గలుగజేయునది.

తే. గీ. సరససంగీతసాహితీ ♦ స్తనయుగయయి
హస్తవిన్యస్తపుస్తక ♦ యగుచునగుచు
ననిశమును వల్లకైకమ ♦ త్యంబుఁ దెలుపు
భారతీదేవి నాత్మలోఁ ♦ బ్రస్తుతింతు.

సీ. ఏమృగాక్షికి జన్మ ♦ భూమియైవర్తిల్లుఁ
గలశాంబునిధి తరం ♦ గములపఙ్క్తి
ఏవధూటీమణి ♦ కావాసమైయుండు
వాసుదేవోరఃక ♦ వాటసీమ
ఏరమణికి సద్వి ♦ హారస్థలంబయ్యె
సౌరభోపేత కం ♦ జాతవనము
ఏదేవిదృష్టిప్ర ♦ సాదచంద్రికఁ దెగు
దారిద్ర్యనిబిడాంధ ♦ కారపటలి
తే. గీ. అట్టిత్రైలోక్యమాత కృ ♦ ష్ణానుయాత
యమరికాజాత గీతధృ ♦ తాంబుజాత
మణిగణప్రోత కనకభూ ♦ షణ సమేత
యోషధీశానుజాత మ ♦ మ్మోముఁ గాత.

మ. మిహికాహార్య తనూజ వాటనుగదా ♦ మేలైనతద్భూమి భృ
ద్గృహాలందుల్ విహరించు కేసరిని నై ♦ కొంటే తురంగంబుగా
మహిళా యంచు శివుండు వల్కఁగను యు ♦ ష్మత్కాంతి పంచాస్యతా
వహమౌటల్ సుమి దీనిఁగొంటినను శ ♦ ర్వాణిన్మదింగొల్చెదన్.

సీ. నిండించెనెవ్వాఁడు ♦ నిజకీర్తి జగములన్
గతులచే ధర్మసం ♦ గతులచేతఁ
బండించెనెవ్వాఁడు ♦ భక్తవాంఛితములన్
క్షణముచే సదయవీ ♦ క్షణముచేత

దండించె నెవ్వాఁడు ♦ దైతేయుల నుబట్టి
క్రమముచే భుజపరా ♦ క్రమము చేత
ఖండించె నెవ్వాఁడు ♦ గరళకంఠుని విల్లు
శయముచే శౌర్యాతి ♦ శయము చేత
తే. గీ. నట్టినృపతిలలాము నా ♦ ర్యనుతనాము
రఘుకులాంబుధిసోము సం ♦ గ్రామభీము
క్షితితనూజాభిరాము దు ♦ ష్కృతవిరాము
మహితగుణధాము శ్రీరాము ♦ మదిని గొలుతు. 9

చ. దురమునఁ గైటభాసురుని ♦ తోడ నెదుర్కొని పోర లేక యా
హరిహయుఁడున్ మొదల్గలుగు ♦ నట్టిసురల్ పుయిలోటఁ నొందను
ద్ధురమగు కిన్కతోడ జగ ♦ తుల్ మొఱవెట్టఁగఁ జేయు దైత్యకం
ధరఁ దెగఁ ద్రుంచి కూల్చిన సు ♦ దర్శనచక్రము నాత్మఁ గొల్చెదన్. 10

సీ. పొదలించె నెవ్వాఁడు ♦ భూసుతాపతిభక్తి
నతులచేఁ బూజనో ♦ న్నతుల చేత
విదలించె నెవ్వాఁడు ♦ విషయోప భోగముల్
మనముచే మోహాశ ♦ మనము చేత
వదలించె నెవ్వాఁడు ♦ వైదేహిశోకముం
గరముచే రాము నుం ♦ గరము చేతఁ
గదలించె నెవ్వాఁడు ♦ గండశైలంబులన్
మదముచే భూరి స ♦ మ్మదము చేత
తే.గీ. నట్టిసుచరితపరివృతా ♦ శాంతు దాంతు
శమదమనిశాంతు సత్వాంతు ♦ శక్తిమంతు
సాహసౌదార్యగాంభీర్య ♦ శౌర్య ధైర్య
వంతు నతిశాంతు హనుమంతుఁ ♦ బ్రస్తుతింతు. 11

సీ. తనశీర్షసాహస్ర ♦ మునకు సర్వంసహా
తలమెల్ల మకుటమై ♦ తనరుచుండఁ

దనదీర్ఘదేహంబు • వనజలోచనునకుఁ
బవళించు మృదుల త • ల్పముగనుండఁ
దనఫణాఫూత్కార • జనితసమీరముల్
హరికి సురటివీవు • లగుచునుండఁ
దనభోగమధ్యస్థ • లినిగల చిహ్నముల్
హరిఘనద్యుతిసామ్య • మందుచుండ

తే.గీ. ననిశమును విష్ణుసేవాస • మాచరణప
రాయణుండయి హరిమ్రోల • డాయుచుండి
బ్రహ్మకల్పంబులన్ దాఁటి • ప్రబలుచున్న
శేషఫణిరాజు నభినుతిం • చెదను మదిని.

సీ. తనవక్త్రపక్షద్వ • తయలసద్దీప్తులు
హరిసద్యశఃప్రతా • పరుచిఁ దెలుపఁ
దనగరుద్వ్యగళోర్ధ్వ • తమహానిలంబుచే
సింధుసప్తకము ఘో • షిల్లుచుండఁ
దనపత్త్రద్వయ • జనితవాతాళిచే
గిరిదరుల్ భేరుల • కరణిమ్రోయఁ
దనరూపముంజూచి • దర్వీకరంబులు
వల్మీకములఁ జొరఁ • బారుచుండ

తే.గీ. స్వీయమనమున శ్రీమహా • విష్ణుమూర్తిఁ
బూని త్రిదశేంద్రుతోడను • బోరొనర్చి
జయము సుధయును గైకొని • సంతసిలిన
వైనతేయున కొనరింతు • వందనంబు.

సీ. ఏవానిఖరకిర • ణావాప్తిచే సర్వ
లోకాంధకారంబు • లును దొలంగు
నేవానియుదయంబు • చే వికాసమునొంది
పద్మిని సంతోష • భరితయగును

సేవాని సత్ప్రికా ♦ శావలోకనము చే
జక్రవల్గవగూడి ♦ సంచరించు
సేవాని మండలం ♦ బావాసమైయుండు
బ్రహ్మవిష్ణుమహేశ్వ ♦ రత్రితయికి
నెవనితీక్ష్ణాతపమునంటి ♦ యివమువిరియు
నెవని కెఱగిన రోగంబు ♦ లెల్లఁదొలఁగు
నట్టినతజన దేహ స్వా ♦ ఖ్యకరుఁడైన
భాస్కరునకు నొనర్తు న ♦ మస్కృతులను. 14

సీ. పాటించె నెవ్వాఁడు ♦ పంచమామ్నాయమై
తనరు మహాభార ♦ తము రచించి
మీటించె నెవ్వాఁడు ♦ మేటిజనాఘనుల్
కాశికి మాఱుగాఁ ♦ గాశిఁగూర్చి
దాఁటించె నెవ్వాఁడు ♦ తత్వజ్ఞులభవాబ్ధి
బ్రహ్మసూత్రములు క ♦ ల్పన మొనర్చి
నాటించె నెవ్వాఁడు ♦ నారాయణునిభక్తి
హృదయపేటికయందుఁ ♦ గుదురుపఱిచి
కనియె నెవ్వాఁడు శ్రీశుకు ♦ ననఘచరితు
నట్టి యాగమ నిగమ వి ♦ ద్యానివాసుఁ
గృతబుధోల్లాసుసతతహృ ♦ ద్గతవికాసు
వదనవిలసిత దరహాసు ♦ వ్యాసుఁ గొలుతు. 15

మ. స్మరియింతుఞ్ మదిలోన నారదమునిం ♦ బ్రహ్లాదు దాల్భ్యాంబరా
శరునిఞ్ శౌనకునిఞ్ విభీషణుని భీ ♦ ష్మవ్యాస జారుంధతీ
వరరుక్మాంగద పుండరీకనరులఞ్ ♦ బల్యంబరీషాదులఞ్
హరిపాదాంబుజ భక్తులఞ్ విపుల పు ♦ ణ్యాసక్తులఞ్ ముక్తులఞ్. 16

క. ఘనుఁడగు వాల్మీకిని బా
ణునిఁ గాళిదాసు బిల్హ ♦ ణుని దండిని మా

ఘుని భారవిని మయూరుని
వినుతించెద సంస్కృతపుంగ • వి గ్రామణులన్. 17

క. నన్నయభట్టారకుఁ ద
ిక్కన్నార్యుని నెఱ్ఱప్రెగడ • ఘనుశ్రీనాథున్
మున్నుఁ దెనుంగునఁ గబ్బము
లన్నిర్మించినకవీంద్రు • లన్మదిఁ దలఁతున్. 18

క. అరవిందాసనరమణీ
కరగతవీణానినాద • కమ్రోక్తిసము
త్కరరచనాచతురుని మ
ద్గురు సుబ్రహ్మణ్యకవిని • గొలిచెద మదిలోన్. 19

ఉ. అర్థమొకించుకైనను స • మన్వయమొందక యున్నఁగాని య
త్యర్థవివాదముల్ సలిపి • తప్పులనెల్లఁ బ్రయుక్తిఁ జేయుచున్
వ్యర్థపదంబులంజొనిపి • పద్యములన్రచియింపఁ బండితుల్
పార్థివసత్సభంగుకవి • వర్గము చెప్పిన కావ్యమెంతురే. 20

వ. అనియిష్టదేవతా ప్రార్థనంబును సుకవి బహూకరణంబును గుకవినిరాకరణంబును గావించి యేనొక్క ప్రబంధంబు రచింపందలంచియున్న సమయంబున. 21

క. జననుతుఁడగు మజ్జనకుఁడు
తనయుండా! చంపుభార • తము నీవు తెనుం
గొనరిచి శ్రీమన్నారా
యణునకునర్పింపుమా య • టంచును బలుకన్. 22

మ. ఒకగీర్వాణపు శ్లోకముం దెనుఁగుగా • నూహించి పద్యంబు పొం
దికతోఁ జెప్పఁ బ్రయాసమౌ నయిన ధీ • నింగల్ప నాలంక్రియా

దికముల్ వర్తిలుచున్నవన్నియును బూ ♦ ర్తిఁగఁ గల్గునట్లెల్ల వా
రికి నర్థంబగు నట్లునే సులభమౌ ♦ రీతిం దెనింగించెదన్. 23

వ. అనియంగీకరించి పీఠికాపుర సమీపస్థిత చేబ్రోలు గ్రామంబుననివసింపు
చు శాలివాహనశకంబునందు వేయునెనిమిది నూఱుల పదమూఁడు వత్సరం
బులు గడువ నడరు నందన సంవత్సర శ్రావణశుద్ధ సప్తమీ దినంబున
నేతత్ప్రబంధంబుఁ దెనిఁగింప నారంభించితిని గావున మద్వంశావతారం
బభివర్ణించెద. 24

సీ. ఏమహాత్ముఁడు గౌత ♦ మీ మహాత్త్వముఁ దెనుం
గొనరించి ప్రఖ్యాతి ♦ నొందెమిగుల
నేతపస్వి భవాబ్ధి ♦ పోతమైనట్టి బ్ర
హ్మజ్ఞానవిద్యఁ దా ♦ నభ్యసించె
నేసూరి యత్యాశ్ర ♦ మాసక్తుఁడై సర్వ
భూత దయాళుత్వ ♦ మునువహించె
నేపుణ్యుఁడు సమస్త ♦ పాపంబులనుగొట్టు
తారక నామ మం ♦ త్రముజపించె
నట్టి యల్లమ రాజ వం ♦ శాబ్ధిచంద్రుఁ
డార్యనుత సద్యశుండు ప ♦ రాంగనాప
రాఙ్ముఖుఁడు పితృభక్తి ప ♦ రాయణుండు
నైన బాపనార్యుఁడు భువి ♦ యందువెలసె. 25

క. ఆసుగుణికి సుతులిర్వురు
వాసిగ రంగపయునెల్ల ♦ పయును వెలసి భూ
మీసురులు దమ్ము మెచ్చఁగఁ
జేసిరి సత్కారముల వి ♦ శేషముగాఁగన్. 26

ఆ. వె. వారిలోనఁ బెద్ద ♦ వాఁడగు రంగప
కేవురాత్మజులుద ♦ యించిరెల్ల

పయును దుర్గయయును ♦ బాపన్నయును గన
కాద్రియనఁగ జెగ్గ ♦ యయుననంగ. 27

క. ఆయేవురిలో జ్యేష్ఠుం
డై యశము వహించి యెల్ల ♦ పార్యుఁడు సకలా
మ్నాయార్థవేత్త యగుచు న
మేయంబగు సుకృతమొందె ♦ మేదినిలోనన్. 28

ఉ. ఆవిభుధాగ్రగణ్యునకు ♦ నాత్మభవుండగు రంగధాముఁడు
ర్వీవలయంబునన్ వెలసె ♦ విశ్వజనస్తవనీయసత్యవా
క్యావళిదైయె చతుర్థశక ♦ శాస్వితుఁడై సుగుణాకరుండునై
భూవరులెల్లఁ దన్నుఁగర ♦ మున్ సభలం గొనియాడుచుండఁగన్. 29

సీ. * సుకవిరాజులుగాని ♦ సుకవిరాజులుగారు
ప్రతినీతిపారమ్యఁ ♦ రమ్యకళల
భూసురాగ్ర్యులుగాని ♦ భూసురాగ్ర్యులుగారు
తరముక్షాంతియుతత్వ ♦ తత్వవిభుల
బుధకుమారులుగాని ♦ బుధకుమారులుగారు
సరిమనీషాశక్తి ♦ శక్తిధృతులఁ
కుండలీంద్రులుగాని ♦ కుండలీంద్రులుగారు
పురుడు వాఙ్నైపుణ్య ♦ పుణ్యతతుల
వసుధనీనూరికని బుధుల్ ♦ ప్రస్తుతింప
వెలసె సకలాగమార్థప్ర ♦ వీణవిబుధ
సముదయశ్లాఘనీయ శా ♦ స్త్రప్రసంగ
ధుర్యజయపాళి రంగధా ♦ మార్యమౌళి. 30

* సుకవిరాజులు = యోగ్యుఁడైన శుక్రుఁడును, చంద్రుఁడును; సత్కవీంద్రులు ను
భూసురాగ్ర్యులు = భూదేవియు, బ్రహ్మదేవుఁడును; బ్రాహ్మణశ్రేష్ఠులు.
బుధకుమారులు = బుధుఁడును, కుమారస్వామియు; పండితపుత్త్రులును.
కుండలీంద్రులు = శేషుఁడును, ఇంద్రుఁడును; కుండలధారులలో శ్రేష్ఠులు ను

తే.గీ. అట్టిరంగధాముండు సు ♦ బ్బాంబవలన
గంగమాంబికవలనను ♦ గాంచె సుతుల
రామకృష్ణకవీంద్రుని ♦ రమ్యగుణుని
కాయుఁ గైనసుబ్రహ్మణ్య ♦ కవివరేణ్యు. 13

తే.గీ. రామకృష్ణకవీంద్రుఁడాం ♦ ధ్రంబునందు
సంస్కృతమునందు సాహిత్య ♦ సరణిఁ దెలిసి
కవిచకోర చంద్రోదయ ♦ గ్రంథముఖ్య
ములను గ్రంథంబులనేక ♦ ములు రచించె. 32

*సీ. ఏమేటిమార్గుల ♦ కృష్ణభూపాలుని
సభయందుఁ గవులచే ♦ శ్లాఘనొందె
నేసూరిశేష ధ ♦ ర్మేతిహాసగ్రంథ
మును దెనుంగొనరించె ♦ బుధులు పొగడ
నేమనీషి రసంబు ♦ లెల్లవర్తిల్లఁగ
భద్రాపరిణయ కా ♦ వ్యంబుఁ జెప్పె
నేకవీంద్రుండు శ్రీ ♦ కృష్ణకల్యాణ ప్ర
బంధంబు రచియించె ♦ భాసురముగ
నట్టిగుణశాలి యుభయ భా ♦ షానవద్య
వివిధ కవితావిరచనా ప్ర ♦ వీణుఁ డధిక
నృపతి సంస్థాన సన్మాన ♦ హృష్టుఁడు నయి
భువినిఁ బ్రబలె సు ♦ బ్రహ్మణ్య కవివరుండు. 33

సీ. భర్తృపాదాబ్జసే ♦ వావిధానముచే ర
మాదేవికీసతీ ♦ మణియె సాటి
పరమపాతివ్రత్య ♦ పటిమచే నెన్నఁగఁ
బార్వతికీపతి ♦ వ్రతయె సాటి
పరమశాంతత్వభూ ♦ ర్వహయాటచేత వి
శ్వంభరా దేవికీ ♦ సాధ్వి సాటి

సత్యవాజ్ఞ్యయమంబు ♦ జరుపుటచే నరుం
ధతికెన్న నివ్వధూ ♦ త్తమయె సాటి
యనుచు జనులెల్లఁ దన్నుఁ జే ♦ రొక్కనుచునుండ
నుభయవంశములకుఁ గీర్తి ♦ నొసఁగుచుండి
ఖ్యాతినొందిన సుబ్రహ్మణ్య ♦ కవికి ధర్మ
పత్నియగు చిన్నమాంబ యు ♦ ర్వరను వెలయు. 34

తే. గీ. ఘనతఁగనిన సుబ్రహ్మణ్య ♦ కవికిఁ జిన్న
మాంబకును గల్గిరి నలుగు ♦ రాత్మభవులు
రంగశాయియు వేంకట ♦ రాయఁడనఁగ
మఱియు బంగారయయును సో ♦ మయ్యయనఁగ. 35

క. ఆనలుగురిలో జ్యేష్ఠుఁడ
నైనే నిల రంగశాయి ♦ యనువాఁడను ల
క్ష్మీనాయకు కృపచే మృదు
వౌనటుల రచింతు సంస్కృ ♦ తాంధ్రకవితలన్. 36

వ. ఇట్లు వంశావతారంబభివర్ణించి యనంతరంబ. 37

షష్ఠ్యంతములు.

క. శ్రీకమలా హృత్కమలా
స్తోక మదమిళిందమునకు ♦ దుర్జయరక్షో
భీకరకరుణాకర వీ
క్షాకలితున కఖిలకోవి ♦ దారాధ్యునకున్. 38

క. పురశాసన బలశాసన
నరవాహన వరుణముఖ్య ♦ నానాదిగధీ
శ్వరసన్నుత చరితామృత
పరిపూరిత సకలవిష్ట ♦ పప్రకరునకున్. 39

క. పటుభక్తి యాజ్ఞసేనీ
పటనిర్మాణప్రభావ • పరతంత్రునకుఁ
జటులసుదర్శనదళితో
త్కటరాహుశిరస్కునకును • గంజాక్షునకుఁ. 40

క. అక్షీణజగద్రక్షణ
దీక్షాపహునకును దురిత • తిమిరార్కునకుఁ
బక్షీంద్రవాహానునకుఁ
వక్షోనిక్షిప్తకౌస్తు • భవణీఘృణికిఁ. 41

క. కాలాంబుదనీలద్యుతి
జాల తిరస్కృత్స్నమంజ • సశరీరునకుఁ
లీలాధృత వనమాలా
ద్యాలంకారునకు శ్రీమ • హావిష్ణునకుఁ. 42

వ. సమర్పితంబుగా నా యొనర్పంబూనిన యాంధ్రచంపూభారతం బను మహా
ప్రబంధంబునకుం గథాక్రమం బెట్టిదనిన. 43

కథాప్రారంభము.

తే. చంద్రవంశమణుల్ భుజాం • చజ్జయేంది
రాసమున్నతులు నగు కౌ • రవులరాజ
ధాని హసితేంద్రపురలక్ష్మి • యైన హస్తి
నాపురిఁదనర్పు నరిదుర • వాపముగుచు 44

తే. అందు సముదగ్రహర్మ్య వా • తాయనముల
మార్గమున నేగు చంద్రబిం • బంబునందుఁ
దొడరి యంటిన దీపాగ్ర • ధూమమషిని
భ్రాంతిచే ముగ్ధజనులు క • రంగమంద్రు. 45

చ. ఉరుధవళాంశుకాంతఘటి • తోదరతత్పరగోపురాగ్రకం
వరముల తోరవవచ్చుచును • దామరసాప్తహయంబు గ్రీష్మవా
సరముల విశ్రమించుచును • జాగొనరింపుచునుండ దానికిఁ
దిరముగ లక్ష్యమైతనరు • దీర్ఘములౌట తదీయ ఘుస్రిముల్. 46

తే. అల పురసతీముఖేందు కాం • తులఁగరంగు
చలువరారాలమేడల • వలన జాఱు
వారిఝర మిందఱినగరోత్స • వంబొనర్పు
చుండె మందాకినీనామ • మొంది దివిని. 47

తే. భవనభాస్వన్మణిప్రభా • పటలిచేత
దివమగుచునున్న రాత్రిని • దెలిసికొండ్రు
పురిని దరుణు లఖిలకాల • బోధకముగు
జ్యౌతిషికబద్ధ ఘంటా ఘు • ణారవమున. 48

తే. రమణులు విలాసమణిదర్ప • ణమునఁ బ్రతిఫ
లించు నిజముఖ మిందుఁడ • టంచు బ్రమసి
యతని కాదర్శమండల • ధృతిని మున్న
వినమిఁ గనమిని దద్భ్రాంతి • విడుతు రచట. 49

శా. ఆలాప క్షణతుల్యపల్లవిత ర • మ్యాంకస్థ వీణాసుగం
ధాలోలభ్రమరీనినాదకలితం • బౌ తంత్రికాక్వాణము
న్లోలాక్షీకలనాదముల్ సమగతి • న్సొంపొందఁగాఁ బ్రౌఢుఁడుల్
జాలం డందలి తారతమ్యము గ్రహిం • చం దత్పురీవీథులన్. 50

మ. ప్రణయక్రోధరసంబుచేతఁ దమయి • ప్రాగల్భ్య మెల్లన్ సఖీ
గణమందున్ నిరసించి తా విముఖుఁ డౌ • కామీనురూపంబు ద
ర్పణరీతిం దగు రత్నకుడ్యమునఁ గ • న్పట్టంగ ముగ్ధాంగనల్
క్షణపశ్చాత్పరితాపశాంతిని రహిం • గావించుకొం డప్పురిన్. 51

చ. నగరి నజుండు చిత్రముగ • నంబడఁజేయఁదలంచి కౌను లే
మిగ సృజియించినట్టి చెలి • మిన్నలచెన్నగు బల్ పిరుందు లా
దిగఁ గల క్రిందిమేనె చటఁ • దిమ్మరు నచ్చటికే కుచంబులా
దిగఁ గల మీఁదిమేను నరు • దెంచును దద్గమనానుకూలమై. 52

క. పరిఘాతీతము లై సర
సిరుహాము లాత్మీయశోభ • చేతఁ బురాంతః

49 ఆదర్శము=అద్దమును, అమావాస్యపర్యంతమును.

పురతరుణీముఖముల కె
ల్వ రహిం జుట్టికొనుచుండు ♦ వప్రము నెల్లన్. 53

మ. కురురాజన్యకృతాపరాధజనిత ♦ క్రోధోజ్జ్వలత్కుండలీ
శ్వరసీరోద్ధృతదక్షిణోన్నతధరా ♦ భాగంబుతో నిప్డు న
ప్పురిఁ గన్పట్టుఁ దదీయలోకరుచిరం ♦ బుల్ భోగవత్యాఖ్యమై
పురముం గెల్వఁగ గాంగవారిసరణిం ♦ బోనుద్యతంబయ్యె నాన్. 54

సీ. సకలావనీదేశ ♦ సంరక్షణార్థస్వ
మాతృకాజ్ఞానమ్రి ♦ మానసుండు
నిఖిలవిస్మయతపో ♦ నిష్ఠాగరిష్ఠుండు
నైన పరాశర ♦ మౌనిసుతుఁడు
స్వీయానుజవిచిత్ర ♦ వీర్యభార్యయగు నం
బాలిక యందు నె ♦ వ్వాని గాంచె
నట్టి పాండువసుంధ ♦ రాధ్యక్షుఁడు విపక్ష
రాడ్భయంకరపరా ♦ క్రమయుతుండు
తత్పురము నందు నివసించి ♦ ధరణి గలుగు
ప్రజలు మోదము నొందఁగఁ ♦ బాలన బు
సలుపుచును జాహ్నవీసఖ ♦ సదృశమున
జగము నిజనామ ♦ వాచ్యతఁ ♦ దగనొనర్చె. 55

క. ఈతని చిత్రచరిత్రము
భూతలమున నెవ్వఁడేని ♦ బొగడని వాఁడు
న్నే తాపాండుఁడయిన నొ
రా తన గుణమునను జనుల ♦ రక్తులఁ జేసెన్. 56

తే. గీ. అంతరాంచితకృష్ణమ్ము ♦ గాజినాంక
ములగుషోడశదానవి ♦ స్ఫుటతరైత
దమలకీర్త్యంశములఁ జంద్రు ♦ నజుఁడొనర్చె
నద్దివలననితఁడువుట్టె ♦ ననుటమిథ్య. 57

56. రక్తులు=అనురాగముతోఁగూడినవారు ; ఎఱ్ఱనివారును.

క. అరులగు నరవరుల సిరుల
నరులుగఁగొను కరటియానుఁ ♦ డైనయతండా
హారిధరణిన్ సిరికరణిన్
గురుసరణిం బెండ్లియాడెఁ ♦ గుంతిని మాద్రిన్. 58

వ. తదనంతరంబు శక్రసమవిక్రమసమాక్రాంతాశాంతుండగు నయ్యనంతాకాంతుండొకదినంబున మనంబున మృగవ్యనవ్యసువ్యక్తాభిలాషంబు చెలంగఁ బవనజవవిజయచంగంబును జగదతీతశుభలక్షణానుషంగంబును గురంగధర ధవళనముత్తుంగతరాంగంబునగు తురంగంబునధిరోహించి కుఱంగటసింగంబులభంగి మెలంగెడు జాగిలంబులును వాగురాద్యనేక సాధనంబులునుగల యోధులచేఁ బరివృతుండై మృదుభద్రవినయులగు యదుమద్రతనయల తోడం గూడికొని ప్రసిద్ధగుణ సిద్ధగణ గణనీయ మహిమాలయంబగు హిమాలయంబుపొంత గాటంబగు మహాటవీవాటంబుఁ జొచ్చి యచ్చటఁ బెల్లల్లికొనుప్రఫుల్లవనమల్లికావల్లికామతల్లికలచే వేల్లితంబగు ధమ్మిల్లంబు శోభిల్లఁ జెల్లడంపు బిగికొనునం జుట్టినట్టి మట్టుకాసెన్ దిట్టపఱచిన సురియ మెఱయ భుజాగ్రఘటిత పటుతర తూణీరయుగంబు రాణింపఁ బరనిరాసనకరంబగు శరాసనవరంబు కరంబునన్ ధరించి నానావిధ మృగవధం బొనరింపం దొడంగిన. 59

తే. ఇతని సాన్నిధ్యమున జరి ♦ యించు భోజ
మద్రతనయల నేత్రసం ♦ పద జయించు
వాంఛ గలదియొ యనఁగ స ♦ ర్వమునుగూడి
మ్రోల సారంగయూథంబు ♦ గ్రాలుచుండె. 60

ఉ. క్షోణితలేశ్వరుండు మద ♦ శోభితకృష్ణమృగంబు నేయఁగాఁ
బాణినఖాంకురంబులను ♦ బాగుగఁ దూణముఖంబుఁ జేర్చి న
య్యేణవధూగణంబుతర ♦ ళేక్షణపఙ్క్తులచేఁ గళిందజా
వేణిసి గానలోనఁ బ్రభ ♦ వింప నొనర్చెను నాఁగ రాజిలెన్. 61

తే. ఈ కురంగంబు లనజాతి ♦ మా కులగురుఁ
డైన శశికిఁ గళంకంబు ♦ నూనఁజేసె
ననెడి రోషఁబుననొ నాఁగ ♦ నతఁడు జింక
కొదమలకు బెద రొదవించెఁ ♦ బ్రదరతతుల. 62

క. కడు జవము గల హయంబున్
నడపించెడి పాండురాజు • నకు నచటచటం
బడిన శలశలాకలు చే
రడవిని గిరు లరుగు జాడ • లన్నియుఁ దెలిపెన్ 62

ఉ. వీరతురంగహేషలకు • వేరమిఁ బల్వలపంకయుగ్విహా
రారచనంబు మాని యెదు • రై చను దెంచు వరాహరాజి భూ
దారపదంబు నోర్వని య • తండొ యనంగఁ గదుం గడింది భూ
దారుఁడు పాండురాజు వన • దంష్ట్రిలఁ ద్రెళ్ళఁగ నేసె నంతయున్. 64

ఉ. పాండుమహీవరుండు దన • వారువమున్ జవ ముప్పతిల్ల వే
రొండెడ కర్యోఘం బరపి • యోరల దీర్ఘకరప్రచాలనం
బుండమిచే వివర్యయను • నొండు గజత్వముఁ దెల్పుచున్న యు
ద్దండపు సైరిభంబుల వి • తానము నడ్డుకొనె న్వనంబునన్. 65

చ. నరవర సైంధవోగ్రతర • నాదములన్ విని కినక్రొంది కా
సరవిసరంబు లడ్డుగ వి • షాణములం గదలించి చెంతదొం
తరలుగ నున్న మ్రాకుల మొ • దల్ దనుకన్ వడిఁ గ్రుచ్చి వెండియుం
జిరముఁ బెనంగి రైనఁ దమ • శృంగముఁ దీయఁగఁ జాల వత్తఱిన్. 66

తే. శ్వేతుకూలాదిమ సమవర్తి • వాహనంబు
తోడ నో మహిషములార ! • గూడుఁ డనుచు
నతఁడు మదధూత శృంగాగ్ర • మగు లులాయ
సముదయమునందు మండలా • గ్రమును వైచె. 67

తే. చరన దవనీప చంద్రహా • సవతనంబు
సతత వనమధ్య చర్యాప్ర • సక్తినుండి
మొండుకొను పుండరీక ప్ర • కాండమునకు
మీలనముఁ గూర్చు టది చిత్ర • మే తలంప. 68

---

౬౮. అవనిపుఁడు=రాజు; సూర్యుఁడు. చంద్రహాసము=వెన్నెలయు, కత్తియును.

తే. గహనము హతశరారు వ్ర ♦ గవ్రజముగ
నొనరఁజేసిన జవవాజి ♦ మనుజపమణి
పృథుతరాంచద్గిరీశ ద ♦ రీశయముల
మదయుతంబుల హరులను ♦ వెదకె నపుడు. 6

తే. ఘనధనుష్టంకృతిని విని ♦ గహ్వరోద్గ
తంబులయి హుంకృతు లొనర్చు ♦ తరుణసింహ
ములకు ముఖ్యాననము నవె ♦ కలుగు పంచ
తను శరంబులఁ జేసెగా ♦ త్రిమున కెల్ల.

వ. ఇవ్విధంబున నిరంతరాఖేట పర్యటన శ్రమజనిత వితత ఘర్మబిందు
దోహ పరివ్యాప్తవిశాలఫాలుండగు పాండునృపాలుండు శిశిరగిరిపరిసర ప్ర
రంబులు నభినంద్యమాంద్యస్ఫారంబులు మానసకాసార సారస మార
సౌరభపూరంబులు నగు సమీరాంకూర నారంబులవలననలయికందీర్చు
యుండు నంత నొక కురంగంబు విహంగనినాదమేదుర దిగంతరంబు
సకలమృగశరణ్యంబు నగు నరణ్యంబు వెలువడి దాఁటుచుఁ దన వె
నంటి తఱుము వేఁటకాండ్ర కందక యందంద నమందజవంబున
వఁగఁ దత్సరణి నరుగుచుఁ దదీయ లోమ చిత్రిబిందుబృందంబుల
బున గగనంబునకెగయు ఖురపరాగంబులచే ననుమీయమాన తురంగ
గమనుండై పెక్కుదవ్వేగి యచ్చోట నొక వికచకుసుమలతాకుంజం
చెంగట శరీరపరిదృశ్యమాన యౌవన సంపద్ఘనంబును సంపూర్ణ
గ్రథనంబు నగు కురంగమిథునంబుం గనుంగొనియె.

క. ఆతం డామిథునంబునఁ
బోతువయిన్ శాతబాణ ♦ మునువిడువంగా
జాతాయురవధియై త
ద్భాతాయువు మౌనిరూపుఁ ♦ దాల్చెను వేగన్.

---

68 వనము = జలమును; అడవియును. పుండరీకము = తెల్లదామరయు
పెద్దపులియును. మీలనము = ముకుళించుటయు; మృతియును.

సీ. కిందముఁడను పేరి ♦ టందగునమ్మౌని
డెందంబునందుఁగ్రొ ♦ వ్విరిదొలంగి
యమ్మునాటికొనుగా ♦ యమ్మునందలిరుధి
రమ్ముఁజిమ్మెడుశరీ ♦ రమ్ముతోడఁ
గల్పకాలాదిత్య ♦ కల్పోగ్రుఁడైసతీ
సంభోగసౌఖ్యనా ♦ శకముగాఁగ
నమరేంద్రుఁడశనిచం ♦ దమునఁదద్భూభృద
గ్రణికిశాపంబుఁగి ♦ న్క మెయిఁగూర్చెఁ
బదపడి మునిప్రణీత శా ♦ పంబుఁ బడసి
యుల్లమునఁ బరితాపంబు ♦ నొందు భూత
లాధిపతి చతురంగసై ♦ న్యమునుమాడ్కి
విడిచె సప్తాంగయుతరాజ్య ♦ విభవమెల్ల. 73

తే. అంచితాష్టాంగయోగంబు ♦ లభ్యసించు
జనపతికిఁ గందమూలము ♦ షడ్రసాన్న
మయ్యె గహనాంతరము కేళి ♦ హర్మ్య మయ్యె
దర్భసింహాసనంబయి ♦ తనరుచుండె. 74

తే. ఔర ! నృపతికి యతికిఁదు ♦ ల్యమగు ఫలము
ప్రాప్తమయ్యెను బాణశా ♦ పప్రయోగ
ములను వారిర్వురును బాధి ♦ తులయి యపుడె
తాదృశతపస్వితావాప్తిఁ ♦ దనరియుంట. 75

వ. ఇత్తెఱంగున శుద్ధాంతకాంతానుసరణ గుణదాత్రంబులగు గణరాత్రంబులు గడచిన పిదప నొకదినంబున ఘనోపాయశౌండుఁడగు పాండుండు దన యనపత్యభావంబు నివర్తించువాఁడును జగతీతలం బపత్యభావంబు గావించువాఁడు నై మంతనంబునం జెంతం దగు కుంతితో సముచితంబుగా నిట్లనియె.

---

73. భూభృత్ = రాజును ; పర్వతమును.
75. తపస్వితా = మునిభావమును ; పరితపించుటయును.

క. ఘనభువి నేలెడు నాకుం
దనయులు లేమిని మనోర ♦ థము నిండదదే
లనఁ బ్రజయాహిమనుష్యయ
నిన వేదాక్షరపుసరణి ♦ నెఱిఁ బ్రకటించెన్. 77

క. సుమన శ్శ్లాఘ్యము శశిగా
త్రమొకటెయా పాండుపనుచుఁ ♦ దలఁపనుదగ్దో
త్రము నాపాండు వెయనిని
క్రముఁగఁ దలఁతుఁగాన్పునీవు ♦ గనమిని మగువా. 78

ఆ. వె. పుత్త్రవంతులైన ♦ పురుషులకే కాని
సుగతి లేదటంచు ♦ శ్రుతివచించు
బ్రతుకుచున్నతఱిని ♦ బలెఁ బరలోకమా
హావసుసాధ్యమగునె ♦ యవల నాకు. 79

ఉ. నీకును మంచివాఁడమఱి ♦ నేనగుచుందునా తల్లిమంచిదో
నాకెఱిఁగింపుమంచడిగినన్ ♦ జనకోక్తుల బ్రోలబాలకుం
డూకొని ప్రేమతుల్యమగు ♦ చుండుటనిర్వురుమంచివారనం
జేకొనినవ్వుచున్ సుతుని ♦ శీర్షము మూర్కొనుధన్యుఁడర్మిలిన్. 80

క. అనపత్యుని నిందింతురు
పెనువనటంబొందుచున్న ♦ పెతరులుమార్గం
బునఁగడు నలసినయధ్వగ
జనులు ఫలవిహీనమైన ♦ సాలమును బలెన్.

క. ధనదసమానుఁడనగునే
జనకపదంబునకుఁగల్ప ♦ సాలము నకుఁబో
లెను నర్థీభూతత్వముఁ
గనుటకునర్హుండఁగానొ ♦ కానొకయపుడున్.

---

78. సుమనాః = దేవతయు; విద్వాంసుఁడును.

82. అర్థీభూతత్వము = యాచకుఁడగుటయు; అర్థమగుటయు.

తే. గీ. బ్రతుకుఁగీతిఁయు రాజ్యవై ♦ భవసుభోగ
ముఖ్యములిఁకేల శాపాతిఁ ♦ మునుగు నాకు
మనమలర మదనఘునియ ♦ మనమువలనఁ
బుత్త్రలాభంబు వడయుమం ♦ భోజనయన. 83

వ. అనియిట్లు డెందంబున సందియంబందక మిగుల నెగులునంబొగులు మగ
నిముందర సుందరాంగీమణి యమందమందాక్షరమణీయ మందాక్షరమణి
యంత్రితశ్రుతిభూషణంబులగు భాషణంబుల నిట్లనిచెప్పందొడంగె. 84

సీ. రాజేంద్ర ! తొల్లి పా ♦ గ్రజముఖీ రాజ
సముఁడుతపఃకృశ ♦ స్వతనుఁడయ్యుఁ
దరుణారుణారుణ ♦ కిరణానుకరణావ
యవనవచ్ఛవులుది ♦ గంతరములఁ
బ్రసరింపఁజేయుదు ♦ ర్వాసోమునివరుండు
మజ్జనకగృహాసీ ♦ మనివసింప
నమ్మునిపరిచర్య ♦ కైపిన్ననాఁడుమా
తండ్రినన్నియమింపఁ ♦ దత్సమీప
మునని లిచియానియోగము ♦ లను సమయము
లందుఁ బొందుటకధికప్ర ♦ యత్నమునఁద
దాయతభ్రూలతైకల ♦ క్ష్యమతినుంటి
సుందరారామలతలపైఁ ♦ జూడ్కివిడిచి. 85

తే. గీ. ఋషివరేణ్యానుసేవన ♦ కృత్యజనిత
ఘర్మజలపూరములనుమ ♦ ద్గాత్రమెట్టు
లెట్లుతడియుచునుండున ♦ ట్లట్లుమౌని
పజ్జనివసించి మద్భక్తి ♦ వల్లిప్రబలు. 86

క. తపమునఁ గృశతనుఁడగున
త్తపసిసరూపత భజింపఁ ♦ దార్కొనెననె
ల్లపుడునతని సేవింపుచుఁ
గృపనందెడు మదవయవము ♦ లెంతయు స్రుక్కెన్. 87

క. సమిదభిషేక జలార్చా
సుమసంపాదనము నొనరు ♦ చుట నాయందే
యమితచ్ఛాత్రతనిడి సం
యమియంతేవాసినైన ♦ నలుకన్ వదలెన్.

సీ. అమ్మునియొక యద్ద ♦ మచటవసింపుచో
నొకనాఁడు కెలకున ♦ నున్న నన్నుఁ
గాంచియోగాభ్యాస ♦ కలనతోమౌనము
దనుమానియోచిన్న ♦ దాననీవొ
నర్చ్చశుశ్రూషనెం ♦ తయుసంతసించితి
ననిపలికియనుకంపి ♦ తాత్ముఁడగుచు
వాంఛితసంధాన ♦ పరతంత్రముగుమంత్ర
మునునాకునతిగోప్య ♦ ముగనొసంగె
ననవరతకోపశీలుఁడౌ ♦ నైననతని
వలనవరమంత్రసంసిద్ధి ♦ వడయుఁగగురు
భావము నెఱుంగునాకపు ♦ ష్పవతియాద
శనయినజనించె నామోద ♦ ఘనభరంబు

వ. కావున నమ్మహామంత్రప్రభావంబున నిప్పు డప్పురందరాది బృందా… బృందంబులందు నెవ్వరెవ్వరు గుణోత్తరులు గలరు వారువారు వే… గాఢరహఃకృతసన్నిధానులై సుప్రసన్నులగుచు నాత్మానుగుణ గుణగణా… వులగు తనూభవుల నాయందుద్భవింపఁ జేయుదురని జనవరమణికిఁ గు… రమణీమణిముని ప్రసాదితవరమంత్రమహిమాగతంబును దంతక్షత… బునగు నహర్పతికృత సురతంబు దక్క నంతయు నెఱింగించిన.

క. ఈరీతివాఙ్మయామృత
ధారలు వెదజల్లుయదుసు ♦ తారత్నంబున్
గౌరవపతిగారవమున
నారసిప్రకృతఫలసిద్ధి ♦ కనుమతియొసఁగెన్.

88. అంతేవాసి = శిష్యుఁడును; లోపలవసించునదియు.

ఆ. వె. ధర్మరాజువలన ♦ ధర్మరాజును గంధ
వహునివలన భీము ♦ వైరిభీము
జిష్ణువలనసమర ♦ జిష్ణుని జిష్ణుని
గనియెఁగుంతిమంత్ర ♦ గరిమకతన. 92

క. ఆమంత్రమహత్త్వంబున
నేమాద్రిదేవి యాశ్వి ♦ నేయులవలనన్
శ్రీమహితాంగునకులుఁబ్ర
జ్ఞామరగురుని సహదేవు ♦ నప్పుడకనియెన్. 93

తే. గీ. ఆదటసురేంద్రనందనా ♦ భ్యంచితములు
సాత్రిగీతిరవప్రమ ♦ దాళులనయి
చెలఁగుసుమనస్తులుయథో ♦ చితముగాఁగ
భువినివ్రాలెను దివినాట్య ♦ మునురచించె. 94

సీ. వారినచ్ఛమొనర్చె ♦ వారిజన్మోత్సవం
బద్భుతాగస్త్యవి ♦ ద్యుత్రపనొంద
హితుచక్రగతిఁదాము ♦ నెనసెనాహ్లాదవ
హ్నులుప్రదక్షిణకేల ♦ ములవెలింగె
సుతజనింబురుడొంది ♦ సోఁకఁగొంకెననమం
దగతినామోదియై ♦ నడిచెననిలుఁ
డలకుంతికన్నెనాఁ ♦ డాత్మకాముకియాట
నననినుండుప్రదీప్తి ♦ నపుడువెలసెఁ
బుష్పసిద్ధికన్న ♦ మున్నసుతునిగన్న
దీలతాంగియనిప్ప ♦ ధాలయవన
జనితలతలుకుసుమ ♦ సంప్రాప్తికన్నముం
గలసెకాఫలేగ్ర ♦ హులగుచుండె. 95

94. నందనము=సంతోషమును ; నందనవనమును ప్రమదాళులు=అప్సర స్త్రీశ్రేణులును ; మదించిన తుమ్మెదలును. సుమనస్తులు=దేవబృందములు; పువులగములు. 95. పుష్పము=పువ్వును ; ఆర్తవమును.

చ. తదనుగుణగ్రహర్క్షఫల ♦ దాయకమౌసుముహూర్తమందతం
డుదొలుతభాసురద్యుతిప ♦ టుల్సుతులేవురిలోనబెద్దయా
చుఁదగుయుధిష్ఠిరున్మరియు ♦ చున్నయనాబ్జపథంబుఁజేర్చె భా
స్వదనలపంచకాంతరత ♦ పస్విదివాకరుఁజూచురీతిగన్.

తే. గీ. తపసియిల్లాండ్రచన్నబా ♦ ల్ద్రావితనిసి
కీచకకలస్వనముఁజెవి ♦ సాచివినుచు
సంజకడభూర్జవల్కల ♦ శయ్యయందు
నిద్రలసుఖించిరారాచ ♦ నిసువులడవి.

క. ఆఁకొనిచన్గుడుచునెడల
నాకూనల కలహముడప ♦ నమకుచయుగమం
దేకముధర్మజవిజయుల
కేకముభీమునకుఁబంచి ♦ యిడియెనెనరునన్.

క. వడముడి బుడుతతనంబున
నిడుఁజేపిడికిళ్ళ నిదుర ♦ నెనయుచు సెజ్జం
గడుకొనిదనుజులతోఁదల
పడి బవరమొనర్పవేడ్క ♦ వాటిల్లెననన్.

తే. గీ. వెనుకనిటుకొన్నిదినములు ♦ సనఁగ్రమమున
నవనినిజజనకాంగన ♦ యగుటఁదలఁచి
కాలద్రొక్కుటమానిరి ♦ బాలురనఁగఁ
బాణిజానుప్రచారులై ♦ ప్రాకిరపుడు.

తే. గీ. ఆశ్రమప్రాంతములఁబ్రాకి ♦ యాడుకొనెడు
గురుబలుని భీముఁగొనియెత్తి ♦ శిరముమూర్కొ
నుతపసినెలంతలకు భుజా ♦ లతభరింప
నుడిగెఁదద్వహనోత్సుకం ♦ బుడుగ దెపుడు.

క. స్థవిరముని మ్రోలనాకపై
ణవదండముచేతి కొసఁగి ♦ నంగొనియపుడ
ప్పవనజుఁడునడచుభావ్యా
హవమునకుగదాపరిగ్ర ♦ హమునేర్చెడినాన్.

సీ. మౌనిబాలురఁగూడి • మదపుటేనుఁగుగున్న
లటుధూళి మెయిఁజల్లు • లాడుకొనుచు
నాశ్రమక్షోణులు • హలకలశాంకరే
ఖాంకితంబులుగాఁగ • నడుగులిడుచు
నెలనవ్వుసెలవుల • నొలుకులాలాబిందు
లెదముత్తెసరులట్లు • లెనయఁదగుచు
నమృతాయితంబులౌ • నర్ధోక్తులనుగూర్చి
వెలయనన్యోన్యంబుఁ • బిలుచుకొనుచు
నీమెయి మెలంగుసుతులలో • భీమసేనుఁ
డొక్కఁడర్ధోక్తనాముఁడ • య్యుఁబరిపూర్ణ
నాముఁడై యొప్పెనిటుపంచ • నందనాగ
మప్రథను బాండుఁ డెలమింద్రు • మాడ్కినొందె. 103

క. క్రమపోషితులగుచుంజం
క్రమమునసలుపుచున్న సుతులఁ • గనుఁగొనుపృథుఁ డెం
దమునకుమాద్రీతనయులు
యమతంబొందియునుగూర్చి • రానందంబున్. 104

తే. గీ. మునిసుతులఁగూడికానన • మ్మునను గుఱ్ఱ
లెక్కుడుగఁగూర్చుతీఁగెటు • రెయ్యెలలకప్పు
డవధియయ్యెసమీరసు • తాధిరోహ
ణముక్రమాగతమగుచువే • గమునఁదనరి. 105

శా. దండిన్దంతయుగంబువట్టి యచలేం • ద్రస్ఫూర్తిన్యావన్యవే
దండంబుంబవనాత్మజుండు నిలుపన్ • దానింగవల్ ధర్మసూ
నుండున్ ముందరనెక్కె రంచదభిమా • నుండర్జునుండెక్కెన.
త్తుండంబుంగొనిలీల నంఘ్రిరదమం • దున్ మోపితానొంటిగాన్. 106

---

103. నందనాగమము=పుత్త్రలాభమును ; నందనవనమునందలి వృక్షమును.

104. యమత=అంతకత్వము ; యుగ్మజాతత్వమును

క. రవకేళిగౌరవమునగు
రవకంబులనమృతసమధు ♦ రమధురమధువుం
బవనచలత్తరుసహితన
పవనంబునఁగ్రోలి భ్రమర ♦ పాళిమదించెన్. 109

వ. అనంతరంబప్పాండునృపాలుండత్తపోవనభవన సవిధస్థలంబున మెలంగ
డునెడంగడునాలయు మలయ నిలయాంపువలపు మోపరిపాపండు తనదా
పునకుంబుపొడింజేర్పనప్పుడు మద్రీబుఃపరిగ్రహస్తపస్వ్యంతమపిక మం
తః పరితాపసంపదానలింపేత్తనుచునన్యార్థగుంభితంబుగా బంభరవ
చోదంభంబునన్ బోధించునది యుంబోలెనుండి బండిగురువిందలందలరు
నలరుందీవగమిముందరన్ దీపింప నతండిక్షుకోదండునకుం దక్షిణంబున ల
క్ష్యతంబాప్రిపించిన. 110

ఆ. వె. మైనిమానికేని ♦ మానసమునమారుఁ
డమ్ముగాడనేసి ♦ నట్టికతనఁ
గాయమునతండు ♦ గాయముఁబడయక
త్యంతరక్తుఁడయ్యె ♦ నాంతరమున. 111

తే. గీ. కేళికిమ్మదియనుచుఁగం ♦ కేళినెనయు
క్రోవినునుదీవపొదరిల్లు ♦ గూఢముగను
బిన్న దేవేరితోఁగూడ ♦ విభుఁడుదూఱెఁ
గరిణివెనువెంటఁజనుమద ♦ గజమువోలె. 112

క. అంతదమగు మునిశాపము
కాంతునికంతుకృతమైన ♦ ఘనతాపంబుం
జింతించి కాంతరతికపు
డెంతయుడోలాయమాన ♦ హృద్గతియయ్యెన్. 113

---

110. మద్రజః = నాయొక్క రూపరాగమనియు ; మద్రదేశాధిపునివలన జనించినదనియు.

111. రక్తుఁడు=అనురాగముతోఁగూడినవాఁడును ; ఎఱ్ఱనివాఁడును.

క. పేర్మిమాలాపనిపుణతఁ
భామినిఁగొనివిర్వరుల పాన్పు ♦ పైఁజేర్చియతం
డామరునిరాజధానికి
క్షౌమంబగు క్షౌమ మెడలఁ ♦ గాఁజేసెరహిన్. 114

వ. ఆరాజదంపతులచ్చట మునిశాపంబును బరీక్షించువారుంబోలె గాటంపుఁ గౌఁగిలింతల సుఖంబున నుబ్బుగబ్బిగుబ్బలంగ్రమ్ము ఘర్మజలంబుచేఁ గూర్పంబడిన మన్మథరాజ్యాభిషేకంబు గలదియు దేనెసోనలమాధురిం దిరస్కరించునధరబింబంబుచే నుపమితంబగు నమృతంబు గలదయు సంభోగవేగంబున విప్పగుకొప్పుపలన జాఱెడు నశోకకుసుమంబులచే ద్వగుణీకృతంబగు తల్పంబుగలదియు వీణాతంత్రినినాదంబులంబరిభవించు రతికూజితంబులచే మేదురంబైనదియుఁ జిరకాలంబునుండి మఱువంబడినదియు నగు సురతక్రీడ నానరించిరి. 115

క. ఆయెడఁబాండునృపాలుం
డాయుస్సంతతి మహోగ్రచ్ఛ ♦ యముఁబూనినవాఁ
డైయున్నరతాంతమువలె
నాయుస్సంతతికి నత్య ♦ యముఁబ్రాపించెన్. 116

తే. గీ. శమితసంసారపాశ సం ♦ గమగుయమము
వదలిమాద్రినిఁ గలసిన ♦ పాండునకును
సంతతంబును ధృతపాశ ♦ సంగముఁడగు
యముఁడు దార్కొనియెలతాగృ ♦ హంబునందు. 117

---

114. క్షౌమం = ప్రాకారమును ; వస్త్రమును.
116. ఆయుస్సంతతి=ఆయువనెడి రాజుయొక్క వంశము ; జీవితకాలసమూహము.

తే. గీ. చేడియలఁ గౌఁగిలించుట ♦ చేత సకల
కౌరవతతికి నామోద ♦ గౌరవంబు
బరగు దన్మధ్యమందున్న ♦ పాండుఁ డౌర!
మద్రిజను గౌఁగిటం జేర్చి ♦ మడిసె నపుడు. 118

సీ. నిద్రింపుచున్నవా ♦ నితెఱంగునందోఁచు
మగనిఁ గనుంగొని ♦ మద్రతనయ
పరవశస్వాంతయై ♦ కరములు పైకెత్తి
గళరవంబధికము ♦ గాగ నేడ్చె
నదివిని భోజక ♦ న్యకకుమారులతోడ
వచ్చి మృతుండగు ♦ పతిని జూచి
విలపించి కన్నీరు ♦ విడుచుకతంబున
భూదేవియును బాష్ప ♦ ములను విడిచెఁ
బిదప మాద్రియు నగ్నిప్ర ♦ వేశమగుట
వలన సంతుష్టుఁడగు నర ♦ పతికిఁ దనయు
లుత్తరక్రియల నొనర్ప ♦ నుభయులనిమి
షులయెదుట వెండి బొరసిరి ♦ సురతసుఖము. 119

వ. పిమ్మట నవీనవితంతుశోకంబు చేఁగుందుచున్న కుంతీదేవిముందరను మితి లేని పితృశోకంబువలన ధైర్యంబువదలుచున్న యనుజులు దన్ను నూరడింప సకలధర్మములు నెఱింగిన ధర్మనందను నెట్టి యిడుమలయందైనను ధైర్యవంతుఁడవుగమ్మని రాజనీతిశాస్త్రార్థంబు తనికుపదేశించి శతశృంగపర్వతనివాసులగు కాశ్యపుఁడు మొదలుగాఁగల జడదారులు సదయులై సమున్నతమణిమయసౌధశృంగంబును వంశక్రమాగతంబునగు హస్తినాపురంబునం బ్రవేశింపఁజేసిరి. 120

మత్తకోకిల.

అచ్చటన్ ధృతరాష్ట్రుఁడాత్మన ♦ భ్యాంతరంబుననుండి తా
వచ్చి యచ్చట నస్మదీయులు ♦ పాండవుల్ గలరంచు వా

118. కౌరవతతి=కౌరవులసమూహము ; కురవకవృక్షసమూహమును ;
ఆమోదగౌరవము=సంతోషాతిశయము ; పరిమళోద్రేకమును.

కుఱ్ఱచ్చివారలఁగూర్మిఁగౌఁగిటఁ ♦ గూర్చియంకముఁజేర్చుచున్
హెచ్చుగాననుజుల్ స్మరింపుచు ♦ నేడ్చెనశ్రులువెల్లిగాన్. 121

తే. గీ. అంధుఁడగుధృతరాష్ట్రుఁడ ♦ య్యవసరమునఁ
బాండవధృడవిశాలతా ♦ ప్రాయరూప
బలములసమృద్ధియిదెయని ♦ పైనిదనదు
హస్తమునదువ్వటనెచేసె ♦ నాదరంబు. 122

తే. గీ. అనిశమెవ్వనికేదిష్ట ♦ మగునాయదియె
సంగిధృతరాష్ట్రుఁడుస్వసుత ♦ శతమునందుఁ
బ్రేమనెంతయునిచెనంత ♦ ప్రేమపాండు
నందనులలోనొకొక్కని ♦ యందు నునిచె. 123

వ. ఇవ్విధంబున బాల్యమందైనను భక్తియుక్తులగు పాండవులందుఁదన తం
డ్రికింగలప్రేమను దెలిసికొని ఖిన్నాత్ముఁడగుచు దుర్యోధనుండుకణికుని
దుర్బోధనంబుగల స్వబుద్ధియనెడు సమీపవృక్షంబునం బ్రాకినదియు నిరం
కుశంబైనదియునగు విరోధంబను విషవల్లినిహృదయాలవాలంబున వృద్ధి
నొందించె. 124

తే. గీ. క్రూరచేతసుఁడైనదు ♦ ర్యోధనుండు
నాదిగాఁగలరిపులప ♦ ట్టాభిషేక
మభిలషించెడిఫాలంబు ♦ నందుముష్టి
ఘట్టనముఁజేయభీముఁడు ♦ గడగుచుండె. 125

తే. గీ. పంచవిధములుగాఁబ్రవ ♦ హించుచున్న
కౌరవక్రోధనదులెల్లఁ ♦ గ్రమనుగాను
గలుసుకొనెడిప్రదేశంబు ♦ గంధవాహ
తనయుఁడొక్కఁడెయయ్యెను ♦ దథ్యముగను. 126

మ. కలశాంభోధినిశాంతశాంతరసయు ♦ క్తస్వచ్ఛచేతస్సము
జ్జ్వలదాల్భ్యాదికభక్తకల్పమహిరు ♦ ట్సంకాశకాశాభ్రశై
వలినీనారదపారదోడుశశభృ ♦ ద్వాణీసదృక్కీర్తితుం
దిలదిక్కందరవారవారణవిప ♦ ద్వచ్ఛేదనాంచన్మతీ. 127

క. నిరుపమితవైజయంతీ
పరిశోభితకంఠభాగ ♦ భక్తసురాగా
హరిహయవిరించివందిత
చరణాంభోజాతసకల ♦ జగదధినేతా ! 128

మాలిని. శమితదివిజవైరీ ♦ శార్ఙ్గకోదండధారీ
నమదమరబలారీ ♦ నాగరాడ్భవిదారీ
సమితశుభగుణాళీ ♦ యాప్తభూతేందుమాళీ
సమరవిజితవాలీ ♦ శంఖచక్రాదిశాలీ. 129

గద్య.

ఇది శ్రీమదప్రమారమణ కరుణాకటాక్షలబ్ధకవితా
చాతురీధురీణాల్లమరాజాన్వయమాలికారత్నా
పస్తంబసూత్రారామద్రావిడముఖ్యాహరిత
సగోత్రపవిత్రసుబ్రహ్మణ్యకవిపుత్త్ర
సుకవిజనవిధేయరంగశాయికవినా
మధేయప్రణీతంబైనశ్రీమదాం
ధ్రచంపూభారతంబునందుఁ
బ్రథమస్తబకము.

శ్రీ



శ్రీరామ.

శ్రీమదాంధ్రచంపూభారతము.

ద్వితీయస్తబకము.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

క. శ్రీచపలాక్షీ పరిరం
భాచరణోల్లాసిసుంద ♦ రాకారాంభ
దాశ్రిచలశేషాచలనీ
లాచలముఖపదవిహార ♦ యఖిలాధారా!

వ. అవధరింపుము అంతట నొకనాఁడు కురుపాండవులందఱుఁ గంగానదీజలంబుల
హరించి తత్తీరంబుఁ జేరి తుంగంబులగు తరంగంబులచే నొడ్డుఁ జేర్పంబడి నను
గలగమివడపు ననడరుగు డారంబులయందుఁ జెలువులగు వలువలం గట్టి చం
దనంబు మేనం బొందుపఱచి ముత్తెపుసరంబులన్ ధరించి యుంగిరంబుల
రోగిణంబొనర్చి జాణలగు గాణలొనరించు విచిత్రచతుర్విధవాద్యంబులచే
ను ఘటవాద్యంబులచేతను శ్రవణానందంబునొంది సుఖమనుభవించిరి.

చ. అలరులతావి చేశ్రమము ♦ నార్పఁగఁ జాలినయట్టి వృక్షమం
డలిగల జాహ్నవీతటము ♦ నన్ దివసాంతసమీరణోత్కరం
బులఁ గడుఁ జొక్కుచుంబవన ♦ పుత్త్రుఁడు రత్నపుఁ బాన్పు కెవడిం
జెలువగు తమ్మికొమ్మ నల ♦ సెజ్జఁ బరుండెను మంతనంబునన్.

వ. అట్లు శయనించియున్న భీముని వధియింపందలంచి దుర్యోధనుండు విష
ద్యులంబనుప వారలు సరగ నరుగదెంచి గూఢంబుగాఁ బన్నగపేటికల
కుమ్మడిం దెఱచిన నప్పుడు.

గీ. సుతునియందును జనకుని ♦ సుమధురత్వ
సంప్రదాయపుశోధను ♦ సలుపనిచ్చఁ
గలవియనమారుతాశనుల్ ♦ గాఢ్ఛపట్టి
నైనిజిహ్వలుసాచెను ♦ ప్రబలముగను. 5

మ. కురురాజన్యభటప్రసారితపృథా ♦ కులీతద్వనీదేవతో
త్కరముల్ సిద్ధితుఁడైనవాయుజునిగా ♦ తగ్రంబందునాయుస్థితిం
ద్వరనాశీర్ద్వయమేయనందమరునా ♦ ద్యంబమ్మరుత్పుత్రునిన్
హరియింపంజగదర్యోనందలిద్వతీ ♦ యుంబెన్నఁబోఁ ద్రెంగడున్. 6

గీ. ఆయురగములుభీముని ♦ కాయమర్మ
ములనుగోఱలువేసిభా ♦ సిలుచునుండెఁ
బిడికిటంజిక్కునాడలుతో ♦ నెడలినట్టి
శయనభూమీరుహపువేళ్ళ ♦ చందమునగను. 7

వ. మఱునాఁడు పవనతనయుండు మఱలజీవితుండై నిదురచేదొఁగరుజిగిబరగు కన్నుదామరలు గల్గువాఁడై సహభుక్తిక్రియయందు వంటలవానిచే నిప్పించఁబడిన కబళంబులతోఁ గలసినవిసంబు మెసవుటంజేసి ప్రమత్తుండై నతశిరస్కుండై దాయల డెందంబులకుఁగొందలంబు నొందించువాఁడునైయుండ నతనిని దుష్టచిత్తుండగుదుర్యోధనుండు నిడుదలగుపగ్గంబులతోఁ గట్టించి శూలంబులంగీలించినగంగానదీజలంబుల మధ్యంబునంబడఁద్రోయించె. 8.

గీ. శూరుఁడైనట్టిపవనాత్మ ♦ జుఁవధింప
నపుడుధృతరాష్ట్రతనయుల ♦ కమరవాహి
నీప్రతీరంబునందును ♦ నిరవుందు
సాగసుణాత్తులగొల్పెను ♦ సాధనములు. 9

---

6. ఆశీః = పాముకోఱలను, ఆశీర్వచనమునకును.

9. సాగః = విసముఁబెట్టెడువాఁడు. ధృఢమైనదియు ; గుణాః = వంటలవాంఛుగ్రిను: పగ్గములును.

వ. అనంతరంబు ధీరుండగు సమీరకుమారుండు పాతాళలోకంబునం దనరాక[illegible]
సంతసించుచున్న వాసుకిచే సమ్మానితుండై దేహాంతంబు నొందెనో య
చింతించుచున్న ధర్మరాజాదులగు పుత్త్రులతోడ నెనిమిది దిశలందు నెనిమి
ది దినంబు లట్టిట్టుగ వెదకి యోవత్స ! యోరిపుభర్త్సన ! యోభీమ ! యెచ
టనుంటివని విలపించుచున్న కుంతీదేవికి నవమదినంబ నవసుదినంబుగా [illegible]
నరించుచు నమృతమయంబులగు నంజలంబులం బోలెం గాన్పించి నేత్రదం
నంబుగావించె నట్లేతెంచిన భీముండు పదివేలగజంబుల బలముంగలుగ[illegible]
యునదియుఁ జలువలగమిచే నానఁగింపఁబడినదియునగు దశకలశపరి
తామృతంబు గ్రోలుటం జేసి యతని శరీరం బత్యంతబలిష్ఠంబై మాతృబాహ
మధ్యంబునం బట్టువడని తెఱంగున సోదరకౌరవహృదయంబులయందు ను మె
దభేదంబులు పట్టువడకుండె. ।

ఉ. కౌరవపాండవావళికిఁ • గార్ముకవిద్యను గల్గుకౌశలిన్
నేర్పఁ జేసినారిమహా • నీయయశంబును దిక్కులందుఁ బెం
పారఁ ఘటించువాఁ డగుచు • నా ధృతరాష్ట్రుఁడు జాహ్నవీసుతుం
గోరిచిరంతనం బొకటి • కూర్మిదలిర్ప నొనర్చె నెంతయున్. ।

వ. సత్కృత్యనిపుణాగ్రేసరుండగు భీష్ముండు రెండవశరజన్ముం డనంబరగు
కృపాచార్యునిచే సకలవిద్యాతురులగు పౌత్త్రులకు నిరవద్యవీరయశోధనం బ
గు ధనుర్విద్యను జెప్పించి దానిని మఱలఁ జెప్పించుటకై నానానిగమా
ర్వేదపారీణుండగు ద్రోణుని చరణంబులకుఁ బెక్కుమ్రొక్కులతో [illegible]
నుకగా నర్పించె. ।

సీ. సింధుజాతకలశజుల • సన్నహాధర్మ
మును విలోకించి హస్తినా • పురమునందుఁ
బౌరజనులద్భుతరసప్ర • వాహమునధ్య
మునమునుంగుచునుండిరి • మనములలర. ।

11 అనవమము=తొమ్మిదవది కాదనియు ; శూన్యము కానిదియు.

12. శరము=జొల్లు ; బాణము.

13. సింధుజాత=సముద్రసమూహమునకు ; భీష్మునకును కలశజుఁడు=అగ
స్త్యుఁడు ; ద్రోణాచార్యుఁడును.

గీ. గుణకలితులైనయారాచ • కొమరులెల్లఁ
గలశభవునకుఁగలయాను • గ్రహమువలన
గుణసమేతధనుస్సార • కోటినపుడు
సరగనొందిరిగుణముల • చందముగను. 14

సీ. కలశసంభవుఁడొక • కాలంబునందుగం
గానదీజలముల • లోనడిగ్గి
స్నానంబు చేయుచు • జాగొనరింపఁగా
నట్టియెడ ఞా విస్ఫు • టాంబుజముల
పగిదినిసొబగులై • భాసిల్లుచుండెడు
నతనిపాదంబుల • యందుముందు
బట్టియంతేవస • త్వంబును బూనుచు
సింధుభూవర్ణిత • శ్రీ జెలంగి
తీరసంస్థితమగుచును • దేజరిల్లు
కౌరవసమాజమునకను • కారియగుచు
నాకక్రమకరంబు దానును • నెక్కుడైన
విజయశస్త్రాగమాంతంబు • నెసను బొరసె. 15

వ. పిమ్మట సర్వోత్తరులును ధనుర్విద్యయందు దక్షిణులునగువారందఱును నాకు ద్రోహకారియగు ద్రుపదరాజును యుద్ధమునందు బలాత్కారంబునఁ బట్టితెచ్చి గురుదక్షిణగా నర్పింపుఁడని తమగురుండగు ద్రోణునిచేఁ బ్రేరితులై యనిర్వాచ్యంబులైన యహమికాభాషణంబులతో శత్రువులకజేయుంబగు ద్రుపదుని పట్టణముం జుట్టికొని తద్దయు సంగరంబు గావించిరి. 16

---

14. ధనుస్సారము=ధనుర్విద్యానిపుణత. శ్రేష్ఠధనుస్సు. కోటి=ఉత్కర్షము ; అగ్రభాగము.

15. అంతేవసత్వము=శిష్యత్వము ; సమీపస్థితి ; సింధుభూః=భీష్ముఁడు ; నదీప్రదేశము. విజయః=అర్జునుఁడును—విశేషజయముగలదియు ; శస్త్రాగమము=బాణప్రాప్తియు—ధనుర్వేదమును ; అంతము=నాశమును—అవధియు.

శా. ఆవేళన్ గురుదోహిహాయైన ద్రుపద • క్ష్మాధీశుతో యుద్ధముం
గావింపన్ సుబలాత్మజాసుతులశ • క్తత్వంబుచేఁ బాఱఁద
జ్జీవగ్రాహచణుండు కిరీటి తనవిల్ • ఛిన్నంబు గాఁ గేలనెం
తేవాల్ గైదువఁబూని గెల్చెను బుధుల్ • నేలన్ దివిన్ మెచ్చఁగన్.

గీ. ఆదటను గురుసన్నిధి • యందు నిలిచి
పార్థునే మ్రోలనిడుకొని • పౌరవాళి
భక్తిచేత నుద్రుపదుఁడు • పరిభవంపు
సిగ్గుచేతను శిరము వం • చికొనెనపుడు.

గీ. పిదపఁ దన మ్రోల విజయుఁడు • విల్లు నెక్క
బెట్టి సంచలితాక్షుఁడై • నట్టి ద్రుపదు
నిలువబెట్టిన వీక్షించి • కలశభవుఁడు
నవ్వుచు గభీరమగు వచ • నమిటు బలికె.

వ. ఓరోరి రాజశ్రేష్ఠ తొలుత మహనీయుండు నగ్నివేశ్యుండను నగ్నివేశ్య
నిని ధనుర్విద్య నభ్యసించుటకు వినయంబుతోడ సేవింపుచు నీవు నాకు
కుఁదండ్రియనంతరంబున నాయాధిరాజ్యపదంబులో మొదటి సగమున
కొసంగి పిదప రెండవ సగమును నేననుభవించెదనని యొద్ది యొవిధంబు
ప్రతిజ్ఞ సేసితివో యది తద్విధంబుగ ద్విజుని బదరికుజ్జని పాతంబు వడుః
బెడిదంబగు నుడువు చేఁ డెందంబు నంగందు నాందఁ జేయుచుఁ గడిలికష్టపు
బుగాఁ గట్టినపుడ మినిస్వయంబుగ ననుభవింపుచు నీవు ద్రుపదరాజా యు
రించితివిగదా !

గీ. బాలురు మొదలు ముదుసలి • వాండ్రదనుక
సకలజనులును ద్రుపదంబు • జలయుతమని
యండ్రు గావున నట్టిపే • రందినట్టి
నీ యెడలమిత్రతేజంబు • డాయు టెట్లు ?

20. అగ్నిదేశ్యుఁడు=అగ్నికల్పుఁడు.
21. ద్రుపదము=వృక్షమూలము . జలశబ్దము=ఉదకమున నును ;
ఘనకను మిత్రము=సూర్యుఁడు ; స్నేహితుఁడు.

జననిముస్నానరిచినదో • షంబువలన
నంధకత్వము బాహ్యంబు • నందు నాతఁ
డెనసియున్నట్లుగ నుదన • హృదయమందు
నంధకత్వముఁ బ్రాపించె • నతిరయమున.

క. ఆపిమ్మట ధృతరాష్ట్రుఁడు
కోపముతో సహజవినయ • గుణుధర్మసుతుక్
వేపిలిచికృతస్వాకృతి
గోపనుఁడైవాక్యమిట్లు • కుదురుగఁబలికెన్.

వ. ఓధర్మరాజా! యిప్పుడు నీవు నీతమ్ములతోడంగూడ వారణావతపుర ప్రవేశించి సదాశివునియుత్సవంబును దొనఁగుల దొలంగునట్లై యచట నివసించియున్న జనంబులచే శ్లాఘ్యుండవై యత్యంతసుఖియగు మేదినింబాలింపుమనిన.

గీ. ధర్మజుఁడుధృతరాష్ట్రుహృ • ద్గతమెఱింగి
యున్నఁదడయకతద్వాక్య • మొప్పుకొనియె
గురువులదృఢాజ్ఞలనుబూను • కొనుటయందుఁ
బూరువంశంబుసద్గుణ • పూర్ణముగద.

గీ. అతనివాకుర్ల నధర్మజుఁ • డనుజసహితుఁ
డగుచునవ్వారణావత • నగరిఁజొచ్చె
జీవుఁడుస్వకర్మచోదన • చేతనింద్రి
యములతోనన్యదేహము • నందినట్లు.

గీ. అప్పురినిసర్వవస్తున • మన్వితంబు
రమ్యమగులక్క యిల్లున • రాతిమంత్రి
యగుపురోచనుఁడతివిన • యమునఁజూపఁ
బార్థులెనసిరినూత్నభు • వనముమాడ్కి.

గీ. పార్థులువిదుర భృత్యుని • పలుకులువిని
యాగృహమునందుశాబలే • యశతమన్యు
కారణమగుధనంజయ • పూరణమున
నెంతయునుగాలధర్మమూ • హించుకొనిరి.

---

31. శత=నూఱు; మన్యు=క్రోధము. శతమన్యుఁడు=ఇంద్రుఁడు. ధనంజయుఁడు=అర్జునుఁడు; అగ్నిహోత్రుఁడు.

కంటుప్రెగ్గడ ప్రచ్ఛన్న ◆ ఘాతుకుఁడు పు
రోచనుఁడు గూఢభావపా ◆ ర్థులఁ గాడ పంద
లఁ జికొని యుఁ జిచ్చువెట్టిన ◆ లక్క యింట
నేధితులఁ జేయ సమయ మూ ◆ హించు నెపుడు. 32

అంతట నొకదినంబున నూడిగంపు నెపంబుతో నప్పాండవులకు నామిషఫలంబులయందు విసంబొసంగ నిచ్చగించిన కిరాతవనితకుం బోలె దాని కొడుకులతోడం గూడ నప్పురోచనునకు నిద్దుర యందైనను బెద్దనిద్దుర నొందించు కోర్కె గలవాఁడును దల్లికిని దమ్ములకు నధికనిద్రాసుఖదంబగు మణిమయ మంచంబువలె నుండు భుజాగ్రసీమ గలవాఁడునగు భీముఁడా లక్క యింటఁ జిచ్చువెట్టి తక్షణంబ యారాత్రికి విదురదూత యొనరించిన గమనమార్గంబు గల బిలంబున వెడలె. 33

అగ్నికి జ్వాలలే ◆ యైనను పార్థశా
త్రవులకో కోర్కెకశరీ ◆ రంబు గాఁగ
విభజించుకొని వార ◆ లభుజించి తృప్తులై
తలలూఁచి భీముని ◆ స్తవ మొనర్చి
నచట వేఁకువఁ జూపి ◆ యాక్రమిత వ్యాధి
చేతను బలెమాన ◆ సీవ్యథనము
గదిసెడు పౌరుల ◆ కన్నీళ్ళ చేతనె
దహనబలాత్కార ◆ దాహమునకు
శాంతి గావింపఁబడియెన ◆ చ్చటను బాండ
వులు సమసిరంచుఁ జారులు ◆ పలుకఁగ విని
నమ్మి దుఃఖాపదేశంబు ◆ నన్ సుయోధ
నాదులు విడిచిరి సభను ◆ దశ్రువులను. 34

ఆ బిలంబునుండి వెడలిన పిమ్మటఁ దత్సమీరకుమారుండును గాటంపుటిరులం గ్రమ్మఁబడిన దయ్యుఁ దొడలవడివలన వెడలిన గాడ్పుచే బ్రకంపింపఁబడు చెట్లకొమ్మలం గల గూడులు వీడఁగ గగనంబునకెగసిన పులుగుల గమి రచించు

ధ్వనులంబరగుచున్నదియు నగు తెఱవుననతిక్రమించి యొకకానంగే
శి యొద్దునంగలమాత్రకు పజ్జనుగుంతిమొదలగు వారలనునిచి తద్రక్షణావి
ఖుండైయుండె.

చ. అచటనుమించుమించుగల ♦ యంగనయొకర్తె తెలకర్తె యిల్లుఁగా
ల్చుచునుసుఖించినట్టియన ♦ లుండుమహాటవిత్రోవలోఁద మో
నిచయముఁబారఁదోలుటకు ♦ నేర్పునఁబంపినజ్వాలవోలెఁబొ
ల్చుచునుముదంబునంబవన ♦ సూనునిచెంతకుఁజేరెనంతయున్.

క. ఈతరళాక్షి మొగమున
న్వాతెఱనడిరేఖయుండు ♦ నా లేదాయన్
వాతజహృత్సంశయసం
పాతముమాన్పఁబలెనదియు ♦ మౌనముపదలెన్.

చ. మనుజవధంబొనర్పఁగయ ♦ మప్రతిమాంశగుఁడైననామకం
బెనయుచునున్ననావలన ♦ నెవ్వఁడు సోదరిగల్గియుండున
ట్టినరభుగగ్రగణ్యుఁడుహి ♦ డింబుఁడుదానొకరుండె యీవనా
వనినిభుజంబుచేతఁబరి ♦ పాలనఁజేయుచునుండె మెండుగన్.

గీ. నిర్భయంబుగనిపుడేవ ♦ నీస్థలమున
నున్ననీధైర్యమెట్టిది ♦ యొయనునివ్వె
చిత్రనర్తకుఁడుమదీయ ♦ చిత్తరంగ
సీమనాట్యనిపుణతహె ♦ చ్చింపుచుండె.

గీ. నీదియగురక్తమునుగ్రోలఁ ♦ గాఁదలఁచుహి
డింబుఁడునినున్ వధింపన ♦ నుంబనుపఁగ
నేనునీరూపశోభచే ♦ నీదుమోవి
నానుటకునిచ్ఛగలిగిన ♦ దాననైతి.

గీ. ఈహిడింబుఁడునీచెంత ♦ కిపుడువచ్చు
నుచితముమనోజ్ఞమునగునా ♦ వచనమువిను
విమతులకుమృతినొసఁగెడు ♦ వీనితోడఁ
గలహమొనరింపకుముమహా ♦ బలుఁడతండు.

గీ. కరుణతోమద్వివాహపు ♦ కార్యమునకుఁ
ద్వరపడుము మారశరములు ♦ బాధకంబు
లవనియందైనదివియందు ♦ నైనదిశల
నైననినుఁజేర్చి క్రీడింతు ♦ నతిరయమున. 42

సీ. అనివచించుహిడింబ ♦ నత్యుగ్రకోపచి
హ్నలగునేత్రాగ్నిక ♦ ణములచేత
దహియించునట్లుండి ♦ బహువిఘట్టితభుజా
స్ఫాలనంబులచేది ♦ శలు మొఱయఁగఁ
గపిలవర్ణముగల ♦ కైశ్యంబునుభరించు
నట్టివాఁడగుహిడిం ♦ బాసురుండు
ఇచ్చోటనుంటివే ♦ నెవఁడవోదుర్మతీ
మృత్యువుచేసాము ♦ మ్రింగఁబడితి
వెండియెచటకుఁబోయెద ♦ వుండుమనుచుఁ
గఠినముగఁబలుకుచును మ్రోల ♦ గదియవచ్చె
నట్లుచెంగటకేతెంచు ♦ నతనికినప
మృత్యువోయననిలిచెస ♦ మీరసుతుఁడు. 43

ఆ. వె. తరువుచేతఁదరువు ♦ గిరిచేగిరిందగ్రింబుఁ
బాణిచేతఁబాణి ♦ వాణిచేత
వాణినొకనినొకఁడు ♦ వారించిఘోరభం
డనమొనర్చిరిరువు ♦ రునుసమముగ. 44

గీ. వాతజుఁడువజ్రసఖముష్టి ♦ ఘాతమునసె
బలునిసురపతివలెహిడిం ♦ బనికటమునఁ
దాహిడింబునియమరాజ ♦ ధానియందు
నున్నగృహమేధులందుము ♦ ఖ్యునిగఁజేసె. 45

వ. పిమ్మట తిమిరసమూహంబుచే బలె హిడింబునిచే విడువంబడిన పాశికా
లంబుననుండి వలెఁదద్వనంబునుండిరాగ యుక్తయగుసంజతోడంబలె నా

హిడింబతోడంగూడ నిర్గమించి సూర్యకిరణంబులుబోలె నప్పాండుతనయులు శాలిహోత్రమునిసరస్తీరంబున వీతిహోత్రకాంతిగల వ్యాసమహర్షి నిసేవించి తదాజ్ఞవలనఁగొన్నిదినంబులచటంగడపిరి. 46

సీ. ఆసరస్తీరంబు ♦ నందుమనోజాత
బాధితయగుహిడిం ♦ బానిశాటి
గంధవాహసుతసాం ♦ గత్యంబువలనను
సకలగుణములచే ♦ జనకసామ్య
మొందినివానిఘ ♦ టోత్కచనామకుఁ
బుత్త్రునిఁగనెనుద ♦ త్పుత్త్రుఁడిట్లు
ధర్మరాజాదులౌ ♦ తండ్రులతోడను
ననుఁదలంచినమాత్ర ♦ మునసెమీకుఁ
బవరములయందునేనుతో ♦ డ్పాటునొంది
జంభరిపుశక్తినైనన్ర్భం ♦ శంబొనర్తు
ననివచించియథేచ్ఛావి ♦ హారముగను
దనదుజనయిత్రితోడను ♦ జనిరెనతఁడు. 47

వ. పిదపకందమూలాద్యాహారంబులు భుజించుటచే ధన్యులైన యప్పాండవులు బ్రాహ్మణస్వరూపంబులఁ ధరించి ప్రావృట్కాలంబు నూడిక్కబకబలాక్రాంతంబును బాతాళలోకంబురీతినక్రాంతవర్ధమానబలిశోకంబునంగరాజ్యసీమఁబోలెసూర్యతనయానుకూలప్రతిష్ఠంబును రవిరథాక్షధురంబునైవడి నేకచక్రసంజ్ఞంబునగు పురంబునఁగ్రమంబుగాఁ బ్రవేశించి యొక గృహస్థునిగృహమధ్యంబునంబ్రాపించి సుఖంబుగనుండిరి. 48

---

47. శక్తి=సామర్థ్యము ; శక్తియనెడిఆయుధము.

48. బకబలము=బకాసురునిపరివారము ; కొంగలదండు. బలి=బలియనురాక్షసుఁడు ; అరెప్పనము. సూర్యతనయానుకూలము=యమునాతీరమునందు ; కర్ణునియొక్క యుచితమైనది.

ఉ. ఆనగరంబుఁ జేరినయ ♦ నంతర మచ్చటభిక్ష సేయఁగాఁ
బూనిచరించు పాండునృప ♦ పుత్త్రులు దెచ్చిన యన్నరాసియం
దైన సగంబుఁ బంచి పృథ ♦ గర్పణ సేయఁగఁ గంఠపూర్తిగాఁ
దానుభుజించి భీముఁ డతి ♦ దర్పయుతాఖిలగాత్రుఁ డై చనెన్. 49

గీ. అచ్చటచ్చట వీరు బ్రా ♦ హ్మణుల చేతఁ
బార్ధనాశ మడుగఁబడు ♦ వారలగుచు
నిచ్చట నెవారి సంస్థితి ♦ నేము దెలిసి
కొనుచు నుంటి మటంచు వా ♦ క్రుచ్చిరిట్లు. 50

మ. ఒకయక్షుం డెవఁడో హిడింబునిహతా ♦ యుర్భావుఁ గావించె నం
చొకరుం డొక్కరితోడ బ్రాహ్మణులు చా ♦ టూక్తుల్ ప్రశంశింపనం
తక పుత్త్రుండును మున్నుగాఁ గలుగుసో ♦ దర్యుల్ రహిన్ మాతరి
శ్వకుమారాస్యముఁ జూచి నవ్విరి యభి ♦ ప్రాయప్రయుక్తంబుగన్. 51

వ. ఒకనాఁడు సాయాహ్నపువేళ గృహాభ్యంతరంబున నిరాతంకంబుగ స్రవించుచున్న బాష్పధారలచేఁ దడియంబడిన శిరఃప్రదేశంబుగల కుమారునిఁ దనభర్తతొడపై ముందర నిడి రక్కసుని యపరాధభయంబుచే మందంబుగఁ గుందుచున్న బ్రాహ్మణపత్నిచెంతకుం గుంతీదేవి చేరి భవదీయదుఃఖకారణంబుఁ దెలుపుమని యడిగిన నబ్బ్రాహ్మణి యాదయాళుత్వంబుచే సంతాపాక్రాంతస్వాంతయగు కుంతీకాంతతో గద్గదశబ్దంబుదగ నిట్లనియె. 52

సీ. ధర్మసంగ్రహుఁ డైన ♦ తనయునిఁ గనియెద
మనుచు స్త్రీపురుషుల ♦ న్యోన్యముగను
సంగమింతురనేక ♦ జన్మల మైన మా
దంపతులకును ద ♦ ద్దయు మనమున
బాధ సేయుటకయి ♦ పాపసంగ్రహుఁ డైన
సుతుఁడు జన్మించెనో ♦ సుందరాంగి
నాపాపములపరి ♦ ణామ మేమివచింతు
బకుఁడను ఘోరరక్ష ♦ పాచరుండు

---

50. సంస్థితి=నాశము ; లెస్సగానుండుట.

సోదరియొనర్చుచుండెడు ♦ నాదరంబు
నర్ఘ్యస్వయంబుగ వేంచేసి ♦ నట్టిదకిట
నంపుసామి యనన్యము ♦ నాతటీవ
నస్థలము నాక్రమించియు ♦ న్నాఁడతండు. 53

సీ. మాకును వ్వెత్తుగఁ ♦ గాకుండు నాశమ
టంచునుభయశీలు ♦ రైనపూర్వ
పౌరులొకప్పుడు ♦ ప్రార్థనావసరంబుఁ
బ్రాపించియవిరళ ♦ ప్రార్థనలను
జేయఁగానిర్ణీత ♦ మైరెయొకొక్క దినంబు
నన్నరునొక్కని ♦ నున్నతాన్న
రాశియు నిత్యంబు ♦ రక్కసునకుబలి
యొసఁగనీపురమందు ♦ నున్ననరుఁడు
అట్టిదైలయకాలభ ♦ యంకరమగు
వాసరము తుష్టుఁడైనట్టి ♦ బకునివలనఁ
గానుకను గైకొనెడునిచ్ఛ ♦ గలదిబోలె
నాగృహద్వారమందును ♦ న్నయది యిపుడు. 54

ఉ. ఈనరభోజిబాలకుల ♦ నెట్లుభుజించెనొయట్లువృద్ధులం
దానుభుజించెనేనియది ♦ నాసుకృతంబుల సత్ఫలంబెయా
వానిబలివ్యవస్థకయి ♦ బాలకునిన్నియమించెనన్నప్రా
చీనజనోక్తి నాదుగళ ♦ సీమనుఉంపము రీతివర్తిలున్. 55

ఉ. ఆయసురేశ్వరుండుప్రవళ ♦ యాకృతిసన్నిభుఁడీసుతుండొకం
డేయగు నాదుసంతతికి ♦ నెల్లనుమూలమిఁకొక్క రాత్రితో
డాయఁగవచ్చుచున్నదక ♦ టాబలివేళ యనోసఖీమణీ !
పాయకయున్న మామకవి ♦ పత్తి నినెట్లుగ దాఁటఁగాఁదగున్. 56

వ. ఇట్లు వచించి యతివేగంబుగ మునుఁగుచున్న డెందంబుచేతఁ దీరంబునొం
దంపఁబడిన శోకరసప్రవాహంబువలె నున్న నేత్రజలంబు ననర్గళంబుగఁ
బ్రసరింపఁజేయు విప్రపత్నిం గొఱకు సఖీ! నాపుత్త్రులలో ద్వితీయపుత్త్రుని
నీకొసంగెద నతండె తద్రాక్షస ప్రాణనాశంబునకై బలవంతుండు గాఁగ
లఁడు భయపడకుమని యప్పాండురాజపత్ని ప్రతిజ్ఞం గావించెను. 58

క. పిమ్మట నీదంపతి బా
ష్పమ్ముల హేతువగు శోక ♦ పదమునఁ దత్కా
లమ్మునఁనె సమ్మదోద్రే
కమ్మాదేశమ్ము ఘోలెక్రి ♦ గా నుదయించెక్. 59

గీ. వాతసుతుఁ డీయుదంతంబు ♦ మాతవలన
మంతనంబున విని బలో ♦ న్మదము చేత
బకునిఁ దనమది నెన్నక ♦ శకటసంస్థి
తాన్నరాశినె రాత్రియం ♦ దానె మదిని. 60

వ. మఱునాఁడు సకలజనాహ్లాదకరుండును భగవంతుండు నగు దినకరుండు
మందేహబృందంబుం బరిమార్చ నుదయపర్వతాగ్రంబు నధిష్ఠించిన నంత.

సీ. ఆభీముఁడుదధిభాం ♦ డావళీభారపూ
ర్ణంబైన యన్నపు ♦ రాశియున్న
శకటంబుపై నెక్కి ♦ జమురాజధానికి
నుపపట్టణముపోలెక్రి ♦ నుల్లసిలెడు
బకనివాసవనవా ♦ టికఁజొచ్చి దేహాస్థి
ఘటిత శమనసైన్య ♦ పటకుటీర
విభ్రమములును కో ♦ పిత యమవాహన
శ్వాస ఘోరావర్త ♦ వాయువులును
జంబుకధ్వాంక్ష గృధ్ర ఘో ♦ షములచేతఁ
దనరు బకదైత్య పూర్వప్ర ♦ త్తస్తుతులును
బరగు నచ్చోట శకటంబు ♦ పై నిలిచియె
మెసవుచును సింహనాదంబు ♦ మిగులఁ జేసె. 61

వ. ఆ పౌలసుదిండియు నీ భీమసింహనాదం బాకర్ణించి బలిపురుషశ్రేష్ఠులతో మెల్లన నేతెంచు శకటంబు రాకచేఁ గృతోన్మేషం బగు రోషంబును ద్విగుణింపుచుఁ బర్వతగుహామందిరద్వారంబునుండి యతివేగంబుగ వెడలి. 63

సీ. పృథుల వక్షోరక్త ♦ రేఖాకృతజయాంక
భువనహింసాశ్లాఘఁ ♦ బొందువాఁడు
జల్పన్నరాంగభ ♦ క్షణవేగచలదోష్ఠ
లగ్నాస్థిదండంబు ♦ లవలెస్థూల
ములయిన దంష్ట్రలు ♦ గలవాఁడు నగు బకుం
డీబాహువును గణి ♦ యింప కిటుల
నపరాధ మెవఁడు నా ♦ కాచరింపుచునుండె
ననుచు ఘూర్ణింపుచు ♦ ననిలసుతున
కభిముఖంబుగఁ బరుగెత్తె ♦ నుభయులు నిజ
భుజయుగళబంధనము లోన ♦ ద్రుప్పుచుఁ బరస్ప
రకృతయత్నులగుచు సుర ♦ వ్రజము దృష్టి
నిలుపఁదగు బాహుయుద్ధంబు ♦ సలిపి రపుడు. 64

గీ. అనిలసుతు బాహుదర్ప మ ♦ వ్వనమునందు
నంచరించు బకాకృతిన్ ♦ సరగ రాక్ష
సవనితానేత్ర మేఘవ ♦ ర్షర్తువున వి
లాసయోగ్యదశను వ ♦ ర్తిలంగఁజేసె. 65

క. అనిలజుఁడా రాక్షసశవ
మును నడిరేయిం బురాగ్ర ♦ భువినిడి తత్పు
ర్యనదుష్కృతహరణేచ్ఛం
డనవచ్చెన్ మాతృపద్ద్వ ♦ యము సేవింపన్. 66

గీ. అఖిల పౌరజనులు నహ ♦ ర్ముఖమునందుఁ
బుణ్యజనశవముఁ గని య ♦ ద్భుతరసఝర
కలన నురుగలు గల మోద ♦ జలధి వీచి
పఙ్క్తులఁ బరవశీకృత ♦ స్వాంతులైరి. 67

గీ. ఆపురంబున నపుడు మ ♦ హాజనంబు
హృష్టమై పవనజుఁడున్న ♦ యింటి కేఁగి

నమ్రమస్తకుఁ డగు పవ ♦ నజునికొఱకు
సేసల నొసంగి చేసి రా ♦ శీర్వచనము. 68

గీ. ఒక దినంబున రాత్రిఁ ప ♦ థికుఁ డొకఁడు గృ
హాంగణపు వేదికాంతిక ♦ మందు నిద్ర
సలిపి వేఁకువ లేచి ప్ర ♦ స్తావముగను
బాండవులతోడ నిటు బల్కె ♦ వాక్య మొకటి. 69

మ. ఇపు డుర్వీతల నాయకుల్ యువజనా ♦ భీష్టార్థ సౌధాళి ర
త్నపుఁ బాంచాలికరీతి భాసిలెడు త ♦ త్పాంచాలికన్ వేడ్కఁ బొం
దుపడం గోరి స్వయంవరోత్సవముఁ గ ♦ న్గో నేఁగుచున్నా రొగిన్
ద్రుపదక్ష్మాపతి పట్టణంబునకుఁ ద ♦ ద్దూతచ్ఛటల్ వెంటరాన్. 70

క. తినుటకు సూప యుతాన్నం
బును బిదుకుటకున్ నవీన ♦ ముగ నీనిన యా
లను దత్కుమారి కోత్సవ
మున వత్సలుఁ డగు నతండు ♦ భూసురులకిడున్. 71

క. అచ్చటను గాదపార్థత
హెచ్చుగ నగు విజయసిద్ధి ♦ దృఢ మిది మీకున్
వచ్చును సుఖ మువ్వెత్తుగఁ
జెచ్చెర నరుగుదము రండు ♦ శ్రీమహులారా ! 72

ఆ.వె. ఇట్లు పశ్రుతియు న ♦ ద్భుత విశిష్టంబు నౌ
భూసురోక్తి మదినిఁ ♦ బొందు పఱచి
పాండుసుతులు ద్రోవ ♦ బ్రాహ్మణ మధ్యంబు
నెనసి ద్రుపదనగర ♦ మునకుఁ జనిరి. 73

వ. ఆపాండవులు బహుదినంబులకు దేశంబులును వనప్రదేశంబులును గడచి
నడచుచుండ మార్గమందు వెండియు సాక్షాత్కరించి భగవంతుఁడగు వ్యా

---

70. పాంచాలిక=ద్రౌపదియు ; బొమ్మయు.

72. అపార్థత=వ్యర్థత్వము ; అర్జునవ్యతిరేకభావము.
విజయశబ్దమునకు=అర్జునుడును ; గమనమును.

సమహర్షి మీరు లాక్షాగృహంబునుండి నిరపాయంబుగ వెడలుటచే ద్రుపద రాజునకు నూతనహర్షం బొదవుచుండెనని వచింపఁగఁ దదనుగ్రహంబు వడసినవారై స్వరూపంబుతో వెలువడిన భుజప్రతాపాగ్నివలె నున్నట్టియు నర్జునహస్తగతంబునగు పెద్దకొఱవెలుంగుచేఁ బార్శ్వములకు నంధకారంబు దొలంగిన వనమార్గంబున గంగాసమీపంబుం బ్రవేశించిరి. 74

ఉ. ఆనదిలోన నీలకువ • లాగ్రమునుండి తరంగపఙ్క్తియం
దానుచునున్న యబ్ధితన • యా ప్రతిబింబములట్లుబొల్చు నా
రీనివహంబుతోడ విహ • రింపుచుఁ జిత్రరథుండు తత్పృథా
సూనులఁజూచి క్రుద్ధుఁడగు • చున్ సమరంబొనరింపఁ దార్కొనెన్. 75

ఆ.వె. యుద్ధమున ధనంజ • యుండాత్మ సమనామ
మైన దైవముగల • యస్త్రమేసి
యచట నెదుటనున్న • యతని రథము లక్క
యింటికిన్ సహాయ • మెనయఁజేసె. 76

గీ. గర్వము వహించియున్న గం • ధర్వపతికిఁ
జిత్రరథునకు నిర్జర • సింధునీర
మందు భంగంబు శీతలం • బయ్యెఁదీర
మునఁగలుగు భంగమది తాప • జనకమయ్యె. 77

ఆ.వె. అపుడు గాయకేంద్రుఁ • డైన జిత్రరథుండు
చెలిమిసేయ నంత • నిలుచుఁ దొలుతఁ
బాండవులకుఁ దనదుఁ • బరమ నీతిని దెల్పి
వెనుక మంచిత్రోవ • యు నగుపఱచె. 78

గీ. ఆదట యుధిష్ఠిరుండు ప్ర • ఖ్యాతుఁడైన
ధౌమ్యునిం ద్రోవలోఁజూచి • తాను బ్రాణి
తతికహింసకుఁడయ్యు సో • దరులతోడ
నితనికిం బాదపీడన • మెసఁగఁ జేసె. 79

---

77. భంగము=తరంగము; పరాజయమును.

ఆ. వె. అతఁడు ప్రీతుఁడగుచు ♦ నాతిథ్యమున వారి
నెట్లు గారవించె ♦ నట్లుగాను
దారి నడచువేళ ♦ వారలు నాతని
నాదరించిరి విన ♦ యవశులగుచు. 80

క. అమృత సమమైన మాధు
ర్యముగల ధౌమ్యకథిత స్వ ♦ యంవర చారి
త్రము వినుటన్ ద్రుపదపురా
ధ్వము వీరికి రెండు మూఁడు ♦ పదములదయ్యెన్. 81

క. కడు దళమగు ద్విజమధ్యముఁ
బడయుచు నున్నట్టి పంచ ♦ పార్థుల కొకభ్రా
మ్ర్మడి నెదుట ద్రుపదపురిగ
న్పడెవడిఁ గుడికన్ను నదలె ♦ వదనాబ్జమునన్. 82

క. కౌరవులాపురి ద్రుపద
క్ష్మారమణ సుతాస్త నోప ♦ మాద్రివ్యములన్
దారుగనుట కోయనమున్
గారహిందూకొనిరి కుంభ ♦ కారుని యింటన్. 83

చ. పదపడి యబ్బురంబయిన ♦ భావజ సృష్ట్యుదయంబొనర్చన
ట్లుదగినవారు సైన్యయుతులున్ ♦ బిరుదాన్విత పద్యపాళిఁగ
ట్టైదుటను బాహువెత్తి పఠి ♦ యించెడు వందిగణంబుచేఁ బొగ
డ్తదొరయువారునౌ నృపులు ♦ తత్పురికాగతులైరి వేనవేల్. 84

మ. అరులన్ గెల్వఁగనేనిచే భృతములై ♦ యాహార మన్త్రంబునె
న్నరణోర్విం గనె నామచేష్టితముల ♦ న్హాలాహలత్వంబు త
ద్వరవీరుండగు సీరి యాదవబలో ♦ ద్యద్దోర్ణు రాజిన్ నభ
స్థిరలంగప్పుచువచ్చె సద్వినయుఁడౌ ♦ శ్రీకృష్ణుతోడన్ వడిన్. 85

---

85. హాలాహలత్వము=కాలకూటత్వము ; రెండుశబ్దములైనప్పుడు, హాలా=మ
ద్యము ; హలము=నాగలి.

మ. ఘనరత్నోజ్జ్వల కుండలాఢ్యబరయు ♦ క్తంబౌ సమస్తాంగశో
భన కర్ణత్రితయంబు మ్రోల నిరుగే ♦ వల్బూను దుర్యోధనుం
డనిజాకారగులైన తొంబదిపయిం ♦ దొమ్మండ్రు సోదర్యులుం
దను వేష్టింపఁగ వచ్చె సైన్యపటహ ♦ ధ్వానావృతాకాశుఁడై. ౮౬

ఉ. పిమ్మట నెల్లచోట్లఁ బడ ♦ వేసిన పువ్వుల సౌరభంబులం
గ్రమ్మినదై స్వనత్పటహ ♦ రాజియునై యగరూద్ధధూపనా
హమ్మగు చందువల్గలది ♦ యై మణిమంచని విష్టరాటక్కదం
బమ్మనునా స్వయంవరపు ♦ మంటపమెక్కిరి పాండునందనుల్. ౮౭

సీ. దీవ్రపాంచాలకీ ♦ ర్తి హిమాంశుచేతను
ముకుళించు పద్మాస ♦ మూహమందు
నవకాశములు లేమి ♦ నసితోత్పలాక్రాంత
సంవాసనసక్తమౌ ♦ శ్యామకాంతి
గలుగు లక్ష్మీకాంత ♦ వలెనున్న ద్రౌపది
దను జూచు నృపుల చి ♦ త్తంబునఁబలె
నందలంబున నెక్కె ♦ యాస్థానసీమను
జెలులతోడను బ్రవే ♦ శించియుండె
నప్పు డాస్థానమంటపం ♦ బనెడు కొలను
ద్రౌపది ముఖేందురుచి సంప ♦ ద యను జ్యోత్స్న
వలన సోయగమొంద భూ ♦ వరుల రెప్ప
లనెడు జక్కవకవలు బా ♦ సెను దవులకు. ౮౮

గీ. బ్రాహ్మణుల సభనుండి ద్రౌ ♦ పదిని జూచు
విజయుని యుదగ్రదక్షిణ ♦ భుజమునందు
స్పంద మప్పుడు గల్గెను ♦ ప్రకట మగుట
కిచ్ఛ గలలోని బలముపై ♦ కెగసినట్లు. ౮౯

వ. అప్పుడు శరీరధారి యై వేగంబుగ వచ్చి వచింపందలంచిన ప్రద్యుమ్నుని
బోలు ధృష్టద్యుమ్నుండు బాణములతోడంగూడ సమీపంబునకుఁ జేర్పం

---

౮౬. అంగ=అవయవము; అంగదేశము; కర్ణశబ్దము=కర్ణునకును; చెవికిని.

డినదై స్వయంవరముఁ జూచు నిచ్ఛచేఁ బరివారంబుతోడ సన్నిహితుండై
న పన్నగపతి తెఱంగునఁ జెలంగు ధనుస్సును ముందర నిడి ద్రౌపదీదర్శ
నంబుచే ధన్యులైన రాజన్యుల నుద్దేశించి యిట్లు వచించె. 90

ఉ. ఓ నృపులార యిప్పు డెవఁ ♦ డుప్పరమందగు నీశరవ్యమున్
దానిదరైన నీడవలె ♦ ధాత్రిపయిం బడవేయ బాణసం
ధానముచే సమర్థుఁడో య ♦ తండె స్వశక్తిని జూపి మత్స్వసన్
దాను ధనుర్గుణంబుఁబలె ♦ దక్షిణపాణి గ్రహింపఁగాఁ దగున్. 91

తే. ఇట్లు ప్రాగల్భ్యముగ వచి ♦ యింప నన్నృ
పతు లెలమి గద్దె డిగ్గి చా ♦ పమును డాసి
పాణి నమరించి యత్నించు ♦ స్వతనులతనె
కూర్చి రార్తిని గుణలతం ♦ గూర్పలేక. 92

గీ. పిదప నర్జునుఁ డీరాజ ♦ బృందము సభ
నరసి బ్రాహ్మణసంఘమ ♦ ధ్యమున వెడలి
కరధృతం బగు ధనువున ♦ శరమును నృప
తులకు సిగ్గును ద్రౌపది ♦ కెలమిఁ బూన్చె. 93

గీ. అన్నరుని తూఁపు చేతను ♦ భిన్నమూల
మగుచు సుడి దిరుగుచుఁ బడు ♦ నట్టి లక్ష్య
మప్పు డీసభ నితఁడె బా ♦ హాబలాఢ్యుఁ
డని యభినయించునదిబోలె ♦ నలరుచుండె. 94

గీ. త్రిదశ హస్తాంజలులనుండి ♦ క్రీడిపైని
సర్వదిశలందు వ్రాలు పు ♦ ష్పముల వృష్టి
శౌర్యరమకగు మందహా ♦ సమను మతిని
సకల జనుల మనంబున ♦ సంఘటించె. 95

గీ. పార్థునం దంతటయును ద్రౌ ♦ పది ఘటించు
నట్టి కడకంటి వాల్జూపు ♦ లలముకొనియె

---

92. ఆర్తి=పీడ; ధనుష్కోటియు.

నిచట మాంగల్యమాలిక • యిడఁబడునని
మున్నె వచ్చిన మధుపస • మూహమట్లు. 96

మ. తనజన్మాంతరమందు నేత్రసలిలో • త్పన్నంబులై జాహ్నవిం
గననౌ కాంచనవారిజాతములచేఁ • గల్పింపఁ బడ్డట్టులుం
డినచాంపేయ సుమాళిమాలికను గ • ట్టెన్ నిర్జరాధీశపు
త్త్రినికంఠంబున ద్రౌపదీరమణికాం • తుంగా మదింగోరుచున్. 97

వ. పిమ్మట మహావీరాగ్రేసరుండగు నర్జునుండు సమగ్రగుణభూషిత యగు ద్రుపదసుతను బలె ధనుర్లతను వహించుచు రాజుల బలముం దిరస్కరించి యతివేగంబున సభాస్థలినుండి వెడలెఁ దత్క్షణంబ దుర్జనుండగు ద్రుపదుండు మమ్ము నందఱ నతిగర్వంబుచే నేమఱించినవాఁడగుచు నాకానాక బ్రాహ్మణునికొఱకుఁ దనతనయ నొసంగెనని చెచ్చెర ద్రుపదనృపతియందు ద్రోహోద్ఘాటనంబుఁ గావింపుచు యుద్ధాభిముఖులైన కొందఱ రాజులను గూర్చి సులభోన్మేషంబగు రోషంబుచే సవేగంబుగ భుజంబులపైఁ జేర్పఁబడిన యజ్ఞోపవీతంబులఁ గంఠంబున జుట్టి నాఖండంబునకితండు నాపీఠంబునకితండు భేద్యుండనెడి వచనంబు చేతనె జాతి చపలచేష్టితంబు నొనరింపుచున్న బ్రాహ్మణులను సారెసారెకు మీయాశీర్వచనంబె జయరాశి నొనగూర్చుటకు సమర్థంబని హాసయుక్తంబుగా మఱలింపుచు నర్జునుండు వింటికొనం బూన్పఁబడినగోనయంబునుండి నిరాతంకంబుగ నిర్గమింపుచున్న శరపరంపర చేదురంబునఁ దచ్ఛత్రువులనెల్ల దెసలందుఁ గడుంబరువిడంజేసె నప్పుడు రాజసంఘంబులపలాయనవేగంబు ననుకరింపుచున్నట్లుగ నున్న రథాశ్వంబులతో సూర్యుండు పశ్చిమాబ్ధిసమీపంబు శీఘ్రంబుగఁ బ్రాపింపఁగ నతనిచేనుంచఁబడిన రెండవదీప్తివలెనున్న యాద్రౌపదిని రంజింపంజేయుచు నీధనంజయుండును దత్కుంభకారసంబధియగు వాసస్థానంబుం బ్రవేశించె. 98

98. గుణము=సౌందర్యాదిగుణములకును : వింటినారికిని.

కవిరాజవిరాజితము.

ధనువును గేలునఁ దాల్చినకవ్వడి ద్రౌపదితోడను గూడరహిన్
దననిటలోద్ధత ఘర్మజలంబులఁ దల్లి పదద్వయముం దడిపెన్
ఘనతర విస్మయయుక్తమనంబులు గల్గుకులాలసతీతతిలోన్
జననియు నేత్రజహర్షజలంబుల శక్రజుశీర్షముఁ దాఁదడిపెన్. 99

చ. చెలువలు రోజమండలము చేతను గుంభము గెల్చినారు నాఁ
బలుకున హస్తిమస్తకమె వత్తిన్ లునంచిటు జన్మమాదిగా
నెలమినిబొందు కుంభకృద ధీశుఁడు ద్రౌపదియున్నతస్తనం
బులఁ గని యిట్లు స్వీయఘుట మున్ జితమౌనని సిగ్గుబూన్యనెన్. 100

తే. పరదినంబున ద్రుపదుండు వ్యాసవాక్య
వలన శివవరమెఱిఁగి యప్పంచపాండ
వులను రాతిరి స్వగృహముం బొందఁజేసి
ద్రౌపదివివాహమునకు యత్నంబొనర్చె. 101

వ. పిమ్మట నిట్టియుత్సవశ్రవణంబువలనఁ బరమానందంబునొందుచున్న యంతఃపురస్త్రీలచేఁ బరివేష్టింపఁబడిన ద్రౌపదిని సఖీజను లలంకారమంటపంబుఁ బ్రాపింపంజేసి యలంకరించుటకు నారంభించిరి. 102

గీ. ఆలియొకతె ద్రోవది యయిదుగురికి
నాలగునటన్న విధివ్రాత నరయ వేడ్క
గలదియోయన సీమంత కరణమనెడి
కైతవముచేత విభజించెఁ గచచయముల. 103

చ. మృగమదయుక్తమౌ తిలక మెంతయు ద్రౌపదికిన్ విభాసిలెన్
మొగమనురాజు తేజు దను మోది బలాత్కృతిఁ బట్టి తేఁగఁగే
శగణమిషాన్వితాంధతమ సంబను బంధ గృహస్థభామత
ప్పాగిని శమింపఁగన్ బ్రిణతి నొందఁగఁ జేసిన పుత్త్రికై వడిన్. 104

క. ద్రుపదతనూజానాసా
గ్రపరిష్కృత నవ్యమౌక్తికము రాజిలె వ
క్త్రపయోజమధ్య చరహా
స్యపుహంసిక గన్నయట్టి యండంబువలెన్. 105

గీ. పడఁతి మౌక్తికమణి కర్ణపత్రభూష
లానవేందుని సంసేవ నభ్యసింపఁ
జెంతఁ జేరిన పరివేష శిశువులనఁగ
జనులకెంతయు మోదమున్ సంఘటించె. 106

గీ. చంచలించుమణిద్యుతి సమితిగలుగు
నట్టితాటంకములు ప్రకటాంగ మొంద
ప్రబలునయనవిపాతాంత్య వర్ణయుగము
వలెను ద్రౌపదిముఖపార్శ్వములను మెఱసె. 107

చ. సకియుదరోకరంబు నృపజాతకుఁ గాటుకలంకరింపఁ గం
టికొనలదాఁక నొక్కపరి నేర్పునఁ జేర నశక్తమౌచుఁ గ
ప్టకలితమయ్యెఁ దత్కరము చక్షురపాంగము నొందదేమిఁ బా
యికమును లిప్తమైన నయనాంగముఁ గీల్కొనె వెండివెండియున్. 108

క. ఒకసకియ ద్రౌపదికి వెస
సకలతనువలంకరించి స్వాయను విశాలాం
బికయయ్యె నడుమఁ గనఁజా
లక చిరముంగేల మేఖలంగొని నిలిచెన్. 109

మ. నృపకన్యామణిమేఖలాభరణ మాణిక్యాళి శింజించుచుపా
ర్శ్వపువామాక్షుల పట్టుపుట్టముల పుంజంబొందుచుం బొల్చె బా
దపుగోష్ఠింగలుగంగనున్నది కటిస్థానప్రలీనంబునై
నపటశ్రేణిని మానవాక్షులకుఁ గానంజేయునట్లుండె నాన్. 110

గీ. తొలుతనిప్పుడతిని బొందఁగల పతులకు
నధికకష్టమొసంగితి ననుచు నిట్లు
చింతిలి భయంబుచేతనె చెలువపాద
మునను లాక్షారచితధామమును బడెవేగ. 111

చ. సకలసఖీజనుల్ ద్రుపదజాతకు నంగములందు నెల్లఁ బెం
డ్లికిఁ దగు భూషలన్ వెసఘటించినవారగుచుండ గుబ్బలం
దొకతె యలంకరించుటకు నున్నదియౌచును బాత్రమయ్యె సా
రెకును విడంబనాసహన వృద్ధపురోహిత కోపధాటికిన్. 112

---

111. ప. ధామము=తేజస్సును; గృహమును.

వ. ఇవ్విధంబుగ నలంకరింపఁబడిన ద్రౌపదిం జూచియో యన భగవంతుండగు సూర్యుండు దానును సంధ్యారుణిమలాక్షాకృత్యయు నంజనతిలకరంజితముఖభాగయు నగు ప్రతీచీదిశను బెండ్లియాడుటకుం బలె నుపగమించుచుండ. 113

శా. ఆరాత్రిన్ స్వకులావతంసఘనపార్థాంచద్వివాహంబు లిం
పారం జూడఁబలెన్ వెసన్ శశిదివిన్ హత్తెన్ లసద్భూషులై
యారోహించిరి పాండవుల్ మరకతౌఘాన్వితసోపానమై
ధీరాచార్యవిధానపూర్ణమగు వేదిన్ సన్ముహూర్తంబునన్. 114

వ. అచ్చట వివాహముహూర్తగుణంబులవలె దీపంబు లంతటయు నోజాయమానంబు లగుచుండ మంత్రవేత్తల వదనంబులవలె వాద్యంబులు శబ్దాయమానంబు లగుచుండ మనోజ్ఞమణిశోభితంబులగు స్వర్ణభూషణంబులచే వికృతిరూపంబు నొందని సహజసౌందర్యంబుగల ద్రౌపదిని కులాంగనలు పాండవులసన్నిధిం బ్రవేశింపం జేసిరి. 115

క. నూతనదగ్ధసముత్కర
పూతచతుఃపార్శ్వమణి విభూషితవేదిన్
ఖ్యాతమతి ధౌమ్యుఁ డందర
నాతని ప్రతిబింబమనఁగ నగ్ని నెలింగెన్. 116

మ. బహుసంతానము నెల్ల ధర్మములు సంపాదింపుఁ డిక్కన్యచే
మహినంచున్ వచియించు పార్షదుబలెం బాటిల్లెనయ్యగ్నియున్
దహియింపంబడు తత్సమిచ్చటదటాత్కారంబులం బల్కున్
దుహితన్ దుంగశిఖాగ్రహస్తమునఁ బాగ్గుల్ మెచ్చ నర్పించె నాన్. 117

గీ. పదపడి వధూసహితులైన పాండుసుతులు
లక్కయిల్లు సమర్పింప లబ్ధమైన
యితనితనుపుష్టిఁ గన నిచ్ఛయించునాఁగ
నంగ నాగి నగ్నికిఁ బ్రదక్షిణ మొనరిచిరి. 118

---

113. వ. తిలకము=వృక్షవిశేషమును; బొట్టును.

115. వ. ఓజాయమానము=జ్యోతిషప్రసిద్ధమైన ఓజాఖ్యయోగమగుచుం
శబ్దాయమానము=ధ్వనించుటకును; ప్రకాశించుచుండుటకును;
నియగుటకును; పదములగుటకును.

గీ. ఆద్రుపదపుత్రి దనకుచ మనెడిముకుళ
మందుఁగల కఠినత్వగర్వాతిశయము
వలన జయమొందినదియనఁ బతులు గేళ్పఁ
బట్టినట్టిపదము రాతిపయినునిచె. 119

గీ. మగువచే వ్రేల్పఁబడిన హోమవిధిలాజ
లైదుగురుపెనిమిటులకరాగ్రమర్ద
నోద్ధతిఁ బాహువేణువునుండి జారు
నట్టి ముత్యములన వార్రెలె నగ్నిశిఖను. 120

మ. అలయుద్వాహవిధానచోదనలకై యంచన్మణీదీప య
ష్టులయందంతటయుఁ స్ఫురించుద్రుపదేట్పుత్రీప్రతిచ్ఛాయయుఁ
లలనోత్తంసము నిద్దఱిఁ వివరణల్గాఁబోల్ప ధామ్యుండెదఁ
స్థలనంబొందెనుమంత్రతంత్రములకుంగాకుఁడె నూహింపఁగఁ. 121

గీ. పార్థులు భుజప్రతాపముబలెను వహ్ని
సాక్షియగుచుండ రిపున్నప జగతికరముఁ
బలెను ద్రోవదికరమును వరుసతోడఁ
గాంక్షయగునవ్వడె గ్రహించి కడుఁదనిసిరి. 122

గీ. పూజకతయును పూజ్యత్వమును బడసెడు
ద్రుపదనృపుఁడు నజాతశత్రుఁడు నిరువురు
దమవలె ధనిత్వముఁ దరిద్రతనువైప
రీత్యమూన్చిరి కానఁకలరీతి చేత. 123

వ. ఇవ్విధంబుగ నువ్పరంబున నమర్పఁబడిన లక్ష్యమున్ భేదింపుట యనెడు నుంకువ వరాచేన్వకంఠాభరణంబగుచున్న ద్రౌపదీ బాహులతనావహ్ని ప్పాండవులనవ మానింపందలంచినవారై మార్గమధ్యంబున దురహంకృతిచేఁ దత్కన్యను మఱలించుటకు నిశ్చయించినట్టి యాదుర్యోధనాదులు కర్ణునియాలోచనలకు విధేయులైన సహాయులతోడ నాలోచించి తొల్లి దుష్పద వంచనకాలంబున నుపక్రమింపఁబడిన యుద్ధపలాయనంబనెడు వేదంబునకగు పునరావృత్తి నాస్తికత్వంబుం బరిహరింప నిచ్ఛగలవారివలె సేనాగ్రేసర భేరీభాంకారంబులతో మిళితంబులగు సింహనాదంబులచే గవాక్షములమౌనంబనెడు మాలిన్యంబు దొలంగిన దుష్పదపురంబును వెండియు నిరో

122. వ. కరము=హస్తమునకు; అప్పనమునను;

ఢించి యచటిజనులకు నుచ్ఛ్వాసంబు వెలువడకుండునటులంజేసిరి. తత్సమయమందఁ బలుదెఱంగులగు నడిదంబులఁజేత నిడుకొనిన దుష్పద సైన్యంబులు గర్రిన్నన యుద్ధంబునకేతెంచుచుండ. 124

గీ. పార్థులు రథాధిరూఢులై బాణసమితి
చే రిపులఁజూర్ణములుగఁ దత్తీన్విలముంగు
రులన చూర్ణంబులుగ నొనర్చుటకనంగ
నిరుదెఱంగుల నూహించి పురివెడలిరి. 125

శా. వీరశ్రేష్ఠులు వారలిర్వురును ద్యోవీథిస్థ సిద్ధాదులిం
పారన్ శ్లాఘనఁజేయఁగాఁ దగినయుద్ధారంభమందుగ్ర ధను
ర్జ్యారావంబులొనర్చి రూదిరిమహాశంఖాళి వాయించిరా
భేరీపఙ్క్తుల సింహనాదములు భీవింజేసిరాసక్తిచేన్. 126

గీ. వీరిసేనలుబోర మహారథులను
జూడదలిమనన్న సురమృగాక్షులకు సౌధ
ములమెలఁగు పురసతులకొంగలుగు భేద
మరయఁదాల్చిన వరపార్థసరమె యరయ. 127

గీ. వెసననియొనర్పఁ బూనుచు వీరులకుండి
కరనిపుణులగు విలుకాండ్రు క్షణముగనొక
రొకరి యమ్ములనడ్డుచు నొకరొకైన
ప్రణము గాకుండె రణమునవంబగుటను. 128

గీ. తేజితేజిని హస్తిహస్తిని రథికుఁడు
రథికుని భటుండుభటునిఁబరస్పరంబు
గదిసి యుద్ధంబొనర్చిరి గగనమంను
నారదాశ్చర్యములకు మందారముగను. 129

గీ. ధూళియను నంధకారముండుఁ గనులాంధ్య
మొందఁ బార్థులుకంకణ యుక్తసూత్ర
ములుగలుగు కేళ్ళఁగేళ్ళని కలనశస్త్ర
ఘాతములొనర్పకుండి రొకరికొకరు. 130

---

125. చూర్ణము=నలిగుండయు; కుంకుమాదికమును.

క. రవిసుత తీక్ష్ణశరంబులు
దవులుటసోమకులు నాశితరులంగఁ నా
సప నందనుండు కోదం
డవిజృంభితరవము నేర్పడరఁగా వించెఁ. 131

వ. జననమందువలె యుద్ధమందును భీమద్వితీయుండగు నర్జునునిచేఁ గరతలం
బునందలంకరింపఁబడిన సింగాణీయమ్ముల గములచేఁ దమకవచమ్ము
భేదిల్ల భేదితమర్ములై సౌబలేయులు భయంబున సరింిచెడు చెమటనీటిచే
బదంబులనె యానపదంబునందదుపు చున్నవారగును సంగరరంగ మం
దొదవిన పార్థయశంబనెడు చతుర్థీచంద్రుని దర్శనంబును వర్జించుటకుం
లె మొగంబుఁగ్రిప్పి నిరాయుధబాహువులతోడనె హాస్తినాపురంబుఁ జొరం
గం బరువిడిరి.

గీ. అనివిజయు చాపవిన్నాత మహాక్రియలను
బరగనియుండఁ బృష్టముఁ బ్రికట మొందఁ
జేసి ధృతరాష్ట్రిజులులోల జీవముగను
నందునాక దృఢగమన క్రియఁగయికొనిరి. 133

క. పాండవగుణములు ఋజులై
యుండియు జయమైనపిదప నురుభయదములై
చుండి యపుడొందెనున్నతి
విండులగుణములవి వంగ భీష్మములయ్యెఁ. 134

గీ. పాండవులు ద్రుపదపురికి వచ్చినకల
జనకుఁడయ్యును జన్యత్వనక్తుఁడైన
శౌరితోఁగూడ ద్రుపదుపూజనము చేత
భూషితులయి వసించిరప్పురమునందు. 135

133. ప॥ జీవశబ్దము=ప్రాణమునకును; వింటినారికిని.
134. ప॥ గుణములు=శౌర్యాదార్యాదులును; గొనయములును.
135. ప॥ జన్యత్వము=ఉత్పత్తియును; సఖ్యమును.

గీ. సహజులందఱిలో సవ్యసాచియే దు
రంబునం బాత్మ బలమును ప్రాయశముగ
వినినద్రోవది వీక్షణవృష్టులనుభ
నించెనార్జును నధికాంశవిధముగాఁగ. 136

సీ. నృపులలో వృద్ధుఁడౌ ధృతరాష్ట్రుఁడీపార్థు
వినిధర్మతనయుని ననుజయుతుగ
దనచెంగటకు విదురునిచేత రావించి
తనదు నామాన్వర్థతను సగంబు
గనుబంచి యతనికిచ్చెను గృష్ణునెదుట నా
నృపచిహ్నములు గల నృపసుతుండు
రాజ్యాభిషిక్తుఁడై రంజిల్లదమకనుల్
శిశిరాంబువులను దాల్చికొనియుంట

తే.గీ. నతఁడు కుంకుమలిప్తాంగుఁ డగుచునుండ
స్వాక్షులును రాగమొందుట నతఁడువంద
నుతుఁడుగాన్ స్వాక్షులును నిశ్చలతను గనుట
ధర్మజుఁ బౌరులాత్మనేత్రమని యనిరి. 137

శా. గోపీచందనచర్చితాంగ ఖరరక్షోగర్వనిర్వాపణ
వ్యాపారప్రయుతాంతరంగ దివిజవ్యాసంగ భక్తావళీ
పాపధ్వాంతపతంగ వార్థితనయాస్వాంతాబ్జసారంగ స
ద్రూపోత్తుంగ ఖగేట్తురంగ మునిసాధుత్రాణచంగా హరీ. 138


క. బర్హిర్ముఖపరిపంధిని
బర్హణసంశ్లాఘితాంస వార్ధిసుతాలీ
లాహౌర్జదారరిరంసా
బర్హికలాపావతంస పాపధ్వంసా. 139

లయగ్రాహి.

శ్రీలలితహార హిమశైలవరధీర భుజకీలితకుఠార శిశుపాలవధశూరా
నీలగళమిత్ర హరినీలసమగాత్ర యఘజాలతృణదాత్ర బుధలాలితచరిత్రా
స్థూలతరవక్షమునిపాలనసుదీక్ష వ్రజబాల పరిరక్షకరుణాలగితవీక్షా
కాళియమదాపహృతిశీలధనదీకృత కుచేల గళబద్ధవనమాల మహిలోలా.

గద్య.

ఇది శ్రీమద్రమారమణ కరుణాకటాక్షలబ్ధ కవితాచాతురీ
ధురీణాల్లమరాజాన్వయ మాలికారత్నాపస్తంబసూత్ర
హరితసగోత్రపవిత్ర సుబ్రహ్మణ్యకవిపుత్ర విద్వజ్జన
విధేయ రంగశాయికవి నామధేయ ప్రణీతంబైన
శ్రీమదాంధ్ర చంపూభారతంబునందు
ద్వితీయ స్తబకము.
శ్రీ శ్రీ శ్రీ.



శ్రీ రా మ.

శ్రీమదాంధ్రచంపూభారతము.

తృతీయస్తబకము.

క. శ్రీమద్రఘువంశాంబుధి
సోమాహీరదరతుహిన ♦ శుంభత్కీర్తి
స్తోమా శ్రితకల్పకవన
సీమా సుగుణాభిరామ ♦ సీతారామా. 1

వ. అవధరింపుము. 2

ఆ. గీ. పిదపధర్మసుతుఁడు ♦ పెదతండ్రివాక్కుచేఁ
దమపరస్వరాప్త ♦ తను దెలియనొ
యనఁగ హరినిముందు ♦ జొనిపి యింద్రప్రస్థ
పట్టణమునకేఁగ ♦ పౌఁజుతోడ. 3

వ. అచ్చటయాచకులవాంఛితంబులను సమగ్రంబుగ నొసంగు పూరువంశ్య
రాజులనెడు కామధేనువుల గోష్ఠికి గోష్ఠీనంబగు తద్దేశంబరణ్యంబగుచుం
డఁగ స్మరణమాత్రంబున సమీపంబుఁ బ్రాపించినవాఁడును సమస్తశిల్పం
బుల నెఱింగినవాఁడు నగు విశ్వకర్మచే స్వయంబుగ నిర్మింపఁబడినదియు
సౌందర్యాలోకనంబువలన నగు నద్భుతాతిశయంబుచే దుర్భరులైన యమ
రులను వహింపఁజాలమి భూతలంబున కేతెంచిన విమానంబుల చందంబు
నందగు కురువింద మణి మందిరంబులతో ఱిక్కలతెఱవు నొఱయుచు
న్నదియు వేల్పులఱేకిమీనియాజ్ఞచే నొందింపఁబడిన యతని నామంబె
యుపపదంబుగఁ గలదియునగు నింద్రప్రస్థపురంబు నధిష్ఠించిన యుధిష్ఠిరు
నకై తన గమనంబు నెఱుకపఱచి నిజపురంబగు ద్వారకయందును నిట్టి
పరమశోభను బరీక్షించుటకోయన యదునందనుండు స్యందనంబారోహించి
చనియె. 4

ఉ. ఆదట సత్ప్రభావుఁడు మృ ♦ గాజినకీలిత ధౌతవస్త్ర యు
గ్గోత్రదితకృత్యుఁడున్ రస స ♦ ముజ్జ్వలగానవినోదినారదుం
డాదృతిచేతఁ బ్రాణసమ ♦ మట్లుగ ద్రోవది నొందుపార్థులం
దౌదయగల్గువాఁడగుచు ♦ నప్పురవీథిసిఁ దోఁచె వారికిన్.

గీ. ధర్మసుతునోలగము నార ♦ దముని రాక
నపుడు నిశ్శబ్దమయ్యె వీ ♦ ణారవాను
గతిగఁబరుగెత్తుజమిలి ము ♦ కాఁళ్ళకలక
లధ్వనులచే దిశలు ఘూర్ణి ♦ లంగఁ జేసె.

గీ. నృపుఁడు నారదుఁజూచి వి ♦ నీతుఁడగుచుఁ
దలను గల స్రగ్రజోమరం ♦ దములచేతఁ
దత్పదయుగంబు పంకయు ♦ క్తముగఁ జేసి
తనదు పంకంబుఁ దొలఁగించి ♦ కొనియె నపుడు.

గీ. శుచితరకుశాసనోపవి ♦ ష్టుఁడగు నార
దుని సరసజేరికడుహర్షి ♦ తులగు ధర్మ
జాదులమనంబులు తదద్భు ♦ తాగమంపు
హేతువెఱుఁగఁగఁ దెలుచ నూ ♦ హింపుచుండె.

గీ. మౌనివరుఁడు నిజాంకము ♦ మణఁచియందు
నుంచఁబడిన విపంచిక ♦ యూరకుండె
ద్రౌపదీవందనోక్తివా ♦ దమధురత్వ
ఫణితినాలించి లజ్జింపఁ ♦ బడినదనఁగ.

గీ. ధాతృజుఁడు ధర్మరాజ హ ♦ స్తధృతపాత్ర
ములనుచితపూజలొంది భ ♦ టులకరస్థ
వేత్రములచేత సభికులు ♦ వెడలిచనఁగ
మంతనంబుగఁ దానొక ♦ మాటఁ బలికె.

క. మీరందఱునున్ లాక్షా
గారములోనుండి సుఖము ♦ గా వెడలుట యెం
తేరతిఁబోలిన ద్రుపద కు
మారిం బెండ్లగుట సత్ప్ర ♦ మదమగు రెండున్.

---

7. ప. పంకము=బురదయు; పాపమును.

క. తామే ప్రతిభావంతుల
రామీకుఁ బరోపదేశ • మదియేలా యిం
కేమనహితబోధ్యము నం
దౌమానము వక్తృకాధి • నందఁగఁ జేయున్. 12

గీ. ఈద్రుపదపుత్రి యాజను • నిందియజ్ఞ
వేదికాగ్నిశిష్టమీజ్వాల • విధముగాఁగఁ
బ్రబలుచున్నది మీరభర్త్రి • నాహినీవృ
తాన్వయులు పావనముమీ స • మాగమంబు. 13

గీ. పత్ని యొక్కతె చే బహు • పతులచేనొ
కప్పుడును దంపతిపదంబు • గలుగకుండు
జగతి నద్భుతమగునట్టి • శబ్దభావ
మనుభవింపుచునున్న వా • రైరి మీరు. 14

క. ఒకటియగు నిష్టవస్తువు
నకునభిలాషంబు నొంది • న సుధీజనపా
ళికి నైనను నాశోత్పా
దకమగు కలహంబు కరగ • తమె యప్పుడు బుధుల్. 15

గీ. ముందు సహజులు సుందోప • సుందులమరు
లందు వలెనొక యచ్చర • యందభీకు
లగుచు నన్యోన్యహతులయి • యంతకునకు
లక్ష్యమైరి వానోజుకో • లకును బలెను. 16

క. కావునమీసతోస్సదర
భావమనెడులక్ష్యమును వి • భాగించెడు కే
ళీవిధికయి కాకుండుత
ద్రోవదివిషయమగు మన్మ • థునివిలుములుకుల్. 17

వ. ఇట్లు రహస్యంబగు నారదాజ్ఞావాక్యంబును శుభసూచకంబుగ నూహింపుచు
న్న వారగుచు నప్పాండవులమ్మునిసమక్షమందె యనిర్ధారానవృశంబగు

16. ప. అభీకులు=కాముకులును; భయరహితులును.

ప్రతిజ్ఞ నిట్లు గావించిరి మేమీయే పురము చాతకపక్షులవలె జీవనమయంబగు నా
కొఁకవర్ణంబవలంబించి పత్నియగు నీద్రోవదితోడ సుఖంబుగ నుండెదము
మఱియట్టి ప్రతిజ్ఞ వహించియున్న మాలోనెవఁడు మిథునకృత్యసమయంబున
శయనస్థలంబును వీక్షించునో యతండు తనదురితంబుఁ బరిహరించుకొనుటకై
మృగచర్మంబును ధరించి పుణ్యరాశి నానగూర్చెడు తీర్థంబులచేఁ బవిత్రంబులైన
యష్టదిశలందును దత్రిగుణాత్మకంబులగు చతుర్వింశతిపక్షంబులం గడుప
వలయుననిన పిమ్మట. 1

చ. మృదువుగఁ బాడుచుండెడు వి • రించితనూజుని కేలువీణతం
త్రిఁ దనరు వేళ్ళకున్ దృఢగ • తిన్ వివశస్థలనంబుఁ జేయు ట
య్యదియలధర్మనందనుఁడు • స్వాజ్ఞ వహించినటించెనంచు నా
రదు మదియందనంతముగ • రంజిలు హాళికిఁ జిహ్న మయ్యెడిన్. 1

గీ. ఆమునీంద్రుఁడు దివికేఁగ • నమ్మృగాక్షి
పంచపాండవులందు వ • ర్తించె సరిగ
నాకవృక్షములందు దా • నరమ బోలె
స్మరశరములందు జయసిద్ధి • చందముగను. 2

ఉ. అచ్చట నొక్క బ్రాహ్మణుఁడొ • కప్పుడు చోరులు నాదు గోవుల
న్మ్రిచ్చిలిరొక్క క్రేపయిన • నుంగన దైవహతుండనైతి నీ
వెచ్చిన రాజ్యమున్ వదలు • వేళ నృపాభువిఁ బ్రోతునంటి భూ
భృచ్ఛయ మెంచితంచు భుజ • మెత్తుచు ద్వారముఁ జేరెఁ గ్రుద్ధుఁడై. 2

సీ. పిదప నా ద్విజుఁ జూచి • విజయుండు దరహాస
యుక్తుఁడై పీఠంబు • నుండి డిగ్గి
పదములకున్ మ్రొక్కి • పాఱుఁడా భృత్యుఁడన్
ననుఁ జూచిరొక్క క్షణంబు సైఁపు
మిపుడు నీ ధేనువు • విలు జేరుననె యని
యూరార్చి ముందుగఁ • జోరులందు
మనసును జొనిపెఁ బి • మ్మట శస్త్రములకయి
ధర్మజు పడకయిల్ • దానుజొచ్చె

అ.గీ. నచట జవవంతుఁ డగుపార్థు • నక్షి చేత
విప్రవాసప్రపూర్తికై • వెసను ద్రుపద
జాయుత యుధిష్ఠిరుఁడును • హస్తంబు చేత
బాణయుతధనువును గ్రహిం • పఁగబడియెను. 22

గీ. పార్థుఁడు పురంబు వెడలి స్వాం • బకములబలె
ముచ్చుగములను ధృతజీవ • ములుగఁజేసి
యధిక వేగము గల గోచ • యమునుఁబలెను
ద్విజునకుఁ శోకమును నివ • ర్తింపఁజేసె. 23

గీ. పదపడి ప్రయాణనతుఁడైన • పార్థుమస్త
కంబు నందీర్ఘసంప్రాప్తి • కంటెమున్నె
యొదవె ప్రతమజ్జనంబువి • యోగభీతి
బడయు నృపుని పవిత్రబా • ష్పముల చేత. 24

వ. దృఢమనస్కుండగు నయ్యర్జునుం డతిదుఃఖితుండగు ధర్మరాజుచే దోష
నివృత్తికై యనుజ్ఞనొందినవాఁడగుచు దట్టంబైన మృగచర్మంబును ధరించి యు
త్తరదిఙ్మార్గంబున మలయమారుతంబువలె నేఁగుచుఁ దపంబుచే ననుగ్రహిం
పఁబడినవాఁడును భగవంతుఁడునగు మహేశ్వరుని సాక్షాత్కరణవలెనున్న
గంగానదిం బ్రాపించి తన్నదీతరంగంబులందు సాయంకాలోచిత నియ
మంబుకొరకు పాపంబులం దొలంగించెడు మంత్రంబులం బఠింపుచు స్నా
నం బాచరించె. 25

శా. అందుం బద్మము నుండి యుత్పలసుమం • బందుం బ్రవేశించుచోఁ
గ్రిందం జారి పయోనిమగ్నయగు ల • క్ష్మిం బోలి యున్నట్టిదా
నుం దీండ్రించు భుజంగి యొక్కతె పృథా • సూనుం గే విలోకించి యా
నందం బొంది రిరంసువై మదిఁ బలెం • ద్వాఁ జేర్చె స్వాగారమున్. 26

---

22. విప్రవాసము=విశేషమగు పరవాసమును; బ్రాహ్మణగృహమును.

23. జీవశబ్దము=స్త్రీ లింగమైనప్పుడు వింటినారికిని; పుంలింగమైనప్పుడు ప్రాణమునకును;

26. రిరంసువు=రమింప నిచ్ఛగలది;

క. తనగృహమునందు సర్పాం
గనమదిలో సంతసించి ♦ కాయజసముఁడున్
మనుజుండు నైనకుంతీ
తనయుని ఫణిరతులచేతఁ ♦ దనుపఁగఁ దొడఁగెన్. 27

గీ. భోగమునకయి తత్ఫణి ♦ పుత్రికయ్యె
పూతకృతియె స్ఫుటమగునట్టి ♦ సీతకృతిగను
కంఠనైల్యమె మృగమదాం ♦ కముగనుఫణ
రత్నమె చివుళ్ళఁదగు తల ♦ రవణముగను. 28

గీ. హస్తములనారి యొఱయుట ♦ నగుకఠినత
క్రీడికురగికుచముల మ ♦ ర్దించు టందు
నురగికె ద్విజిహ్వతయు విజ ♦ యునిసువదన
చుంబనమునందు నుపకార ♦ కంబులయ్యె. 29

గీ. సురతసుఖ మొందుచున్న చ ♦ క్షుశ్శ్రవస్త
రుణీనయనమీలనంబు పా ♦ ర్థుఁడొనరించు
సురతికూజిత చతురత ♦ నరయలేక
కానఁగాసిన వెన్నెల ♦ గానొనర్చె. 30

గీ. ఆయురగి క్రీడిరతిఁ గొని ♦ యాడుటనగు
కంపమునఁదలలోని ♦ మార్గంబునుండి
క్రిందవ్రాలిన రత్నంబు ♦ రీతిఁదనరు
తనయుఁగనియె నిరావంతుఁ ♦ డనెడువాని. 31

చ. ఇటులుగ నచ్చటన్ విజయు ♦ డేక నిశంగడువంగఁ బుచ్చియుం
తటను భుజంగ పృష్ఠతులి ♦ తంబగు శ్వానగణంబుతోడనా
కౌరటఫణి కన్యకన్ విడిచి ♦ కూలగుఁడైయను చారిభూసుర
చ్చటను స్వవృత్తివిస్మయర ♦ సంబులతోడను జేసెఁబూర్ణమున్. 32

గీ. కవ్వడియులూపి కారద ♦ క్షతములనగు
శీర్షకత విషవికృతి మా ♦ న్పి కొనుటకన
భూరి సత్వౌషధుల కెల్లఁ ♦ బుట్టినిల్లు
పార్వతికిఁ తండ్రియునగు ప ♦ ర్వతముఁజేరె. 33

ఉ. ఆనగమందుఁ గ్రీడిమరు • నందళికంబు దిదైత్యపట్టణ
స్థానములందునవ్వ దిక్కు • శాంతునియందుఁ బదంబు దిందుగ్రనం
దానవలోకనంబుదిపు • రాంతక పూర్వచరిత్రపద్యము
స్నానముఁజేయు సిద్ధమిథు • నంబులకంఠ రవంబులన్ వినెన్. 34

వ. అచట నయ్యర్జునుండు బెడిదంబులగు డెకరులపర్యాయ విన్యాసంబులవలని చంద్రాకృతిచిహ్నంబులు గల యవరోహణ మార్గంబులచేతను నెమరనురుగతునియలచే సంజాత తారకంబులై తీరమందున్న సుర పొన్నగున్నల మొదళ్ళయందలి శయనస్థలంబులు రంజిల్లుటచేత నూహింపఁదగిన శివవృషభస్వేచ్ఛావిహారంబులెసంగునమ్మందు కొండచరియలం గలకొలంకులందుఁ దనపాపంబులఁ ద్రోలంగించికొని యడవియేనుఁగు పిల్లలచే భేదింపఁబడిన దేవదారు పల్లవంబుల పరిమళంబులుగల పర్వతసమీపభూమియందలి మార్గంబునదవిని భువినిభరణప్రవీణులగు మహేంద్రులచేఁ బరిగ్రహింపఁబడినదిశ నధిగమించె. 35

ఉ. ఆనరుఁడప్డు పూర్వదిశ • యందుఁ బ్రఫుల్లనవీన కేతకీ
సూనపరాగముల్ నడుమఁ • జొప్పడు నంతికవార్ఝరంబులో
స్నానము నాచరించి పితృ • నామముచేతఁ బ్రహృష్టచిత్తుఁ డౌ
వానిబలెన్ మహేంద్రగిరి • పాదమునం జిరముం బ్రవర్తిలెన్. 36

గీ. పార్థుఁ డఖిలదిశలను వి • వాహహేతు
వగు నొక ప్రయాణసుముహూర్త • మందు స్వపుర
మెడలియును తద్దిశ పితృగృ • హీత యనియె
యందుఁ బుట్టిన కన్యఁ జెం • ద్లాడఁ డయ్యె. 37

శా. ఆవివ్వచ్చుఁడు చిత్రభూరథకరం • బైనట్టి శైలంబుచే
భావింపందగు చిహ్నముల్ బహునదుల్ • వర్తించు నక్షత్రశా
శావాటింగనిచిర జర్ఝరరుతిన్ • సద్రాజతాళీవనీ
రావస్ఫూర్త్యనుకారి యై జలధితీ • రస్థంపుఁ బ్రోవం జనెన్. 38

---

35. మహేంద్రశబ్దమునకు=మహేంద్రపర్వతమును ; ఇంద్రుండును.

36. పాదము=శరణమును ; ప్రత్యంతపర్వతమును.

గీ. కజ్జీదృష్టిసరణి కతి ♦ క్రాంతమైన
వారిధిని జూచి చూచి త ♦ త్తీరమార్గ
మందు వెస నడచుచుఁ జోళ ♦ సుందరీత
తులపసపు తావిగల వాయు ♦ వులను బొందె. 39

సీ. ఎవ్వానియాజ్ఞచే ♦ నవ్వింధ్యగిరి యుండు
నర్భకునట్లు భూ ♦ గర్భమందు
నెవ్వాఁడు జఠరంపుఁ ♦ గృష్ణవర్త్మనియందు
వాతాపిదైత్యు హ ♦ వ్యముగఁజేసె
నెవ్వానికసదుగ ♦ నెసఁగుకోపంబెలన్
రహితవస్త్రను జేయు ♦ మహిమగలదొ
అయ్యగస్త్యమహర్షి ♦ కావాసమైయున్న
దిశను బ్రాపించెఁ గుం ♦ తీసుతుండు
అందు మిన్నేటిగుణసామ్య ♦ మరయుటకన
ఫలములందుఁగ వేరజాం ♦ బులను దాల్చి
దివి నొఱయు తీర నారికే ♦ ళవిటపులను
బూర్ణమగు చోళభువిఁ జూచి ♦ పొంగె నతఁడు. 40

మ. చిరకాలంబుననుండి గ్రోలఁగడునా ♦ చేదాత్మ భావించి యా
తరువాతన్ సుధనిచ్చవీడిన యమ ♦ ర్త్యశ్రేణికై నింగితో
దరియన్ రాయుచుఁ బండ్లుగల్గినతటో ♦ ద్యన్నారికేళంబులన్
నరుఁడూహించెఁ గవేరజాంబువులకు ♦ న్స్వార్థావహుల్ గా మదిన్. 41

చ. జలనిధియందు నుండుటను ♦ శైత్యమునొందిన స్వీయకాయమున్
బెలుచగు నెండచేతను ద ♦ పింపఁగఁజేయుటకై యుదక్తట
స్థలికి నిశాటశూన్యముగఁ ♦ దాఁ జను దెంచిన లంకకైవడిం
బొలుపయి పాండ్యగుప్తమగు ♦ పోర్విలున నవ్విజయుండు దూకొనెన్. 42

క. సిరి గొనముల నలకాపురి
మురిపె మణఁచిన మణలూరు ♦ పురవరమందుం
బురజనులకు నేత్రోత్సవ
కరుఁడగుచున్ సంచరించెఁ ♦ గవ్వడి యచటన్. 43

ఆ. గీ. తత్పురమున నింద్ర • తనయునకుఁ దనకుఁ
దర్శనమున గర్భ • ధారణంపు
స్థితి ననంగద యగు • చిత్రాంగదయను రా
జాత్మజాత పెండ్లి • యయ్యె నతని. 44

సీ. ఏలాలవంగము • హీరుహాళికిఁ జెప్ప
లీలతాచందన • సాలములకుఁ
దాంబూలికాపూగ • తరులకునుగల దాం
పత్యంబుచేత ర • మ్యమగుచున్న
యుద్యానవనభూమి • నొంది యప్పార్థుఁడ
య్యువిదతోడను సుఖ • మొందుచుండి
స్వర్గలోకముఁ దృణ • ప్రాయంబుగఁ దలంచెఁ
బదపడి సుదతి గ • ర్భవతియగుచు

తే. శుభకరగుణానుకలితమౌ • చును దనర్చు
నాసరమునందు నెదనున్న • పార్థుఁ బోలి
బభ్రువాహనుఁ డనుపేరఁ • బ్రథితుఁ డైన
పుత్రునిం గని మించెను • బుడమియందు. 45

గీ. భద్రకరమైన యాత్మజో • ద్భవను నపుడు
నేను నేనంచుఁ బొగడుచు • నిజ నృపాలు
నడుగుచున్నట్టి దాక్షిణా • త్యజనములకు
దాతృఘనుఁ డైన క్రీడి యా • తనయు నె యిడె. 46

వ. ఇవ్విధంబుగ నయ్యర్జునుం డచటఁ గొన్ని దివసంబులు నివసించి చనియెద ననఁ దద్వచనంబునకుఁ గనుఱెప్పల నంటిన బాష్పజలంబునె ప్రత్యుత్తరంబుగఁ జేయుచున్నదియు గాటంపుఁ గౌఁగిలింతచే నారచీరయం దొదవిన ధ్వనులతో సమంబు లగు సీత్కారంబులం గావించుచున్నదియు నగు చిత్రాంగదను బులకాంకురంబులచే బిరుసైన గండస్థలంబునం జుంబించి మిగుల నెగులున ననుమతిం గొని నిర్గమించి దానవులతోఁ బోరెడు వానర

44. అనంగద=మన్మథవికారమునిచ్చునది; భుజకీర్తులు లేనిది.

సేనాధిపులచే బ్రక్రమింపఁబడిన మలయదర్దుర మహేంద్ర ప్రత్యంతపర్వ
తంబుల క్రింది ఊళ్ళపైఁ గనంబడుచున్న చేతివ్రేళ్ళ గోళ్ళందగు రేఖ
వజ్రాయుధభయంబు నొంది లేచి వెడలిన పర్వతంబుల యునికిపట్టు లనె
బుద్ధిని మఱలింపుచుండఁగఁ దత్పర్వతాధారశిలంబులచే నిమ్నోన్నత
బగు నరణ్యంబుం దాఁటి కుమారికావమానజనితం బగు కోపంబున రా
ణాసుర పురంబుం బెల్లగింప భూమి చాఁచిన బాహువు తెఱంగునం జెలం
సేతువుచే మధ్యరేఖాసమన్వితం బైన సముద్రంబునకు సమీపించె.

గీ. అర్జునుఁడు రామనిర్మిత ◆ మైన సేతు
వుఁ గని చిత్రమునకుఁ గుద్యా ◆ భూతహృదయుఁ
డగుచు రవివంశతప మిట్టి ◆ దని తెలియుట
కయి మనంబునఁ దర్కించెఁ ◆ గడు తడవుగ.

సీ. వారాశిమీదను ◆ వానరుల్ వైచిన
యద్రిశిలాఖండ ◆ హతులచేతఁ
జిరకాలముననుండి ◆ చీఁకులై విగతహ
స్తులునయి వికలపా ◆ దులయియున్న
జలమనుష్యులచేత ◆ నలలపఙ్క్తులయందు
నతికీర్తితంబయి ◆ యనఘమైన
శ్రీరామచరితంబుఁ ◆ గ్రీడి నుతించి ను
తించి యొద్దుననె ప్ర ◆ తీచి కేఁగె

తే.గీ. నచటఁ గోకర్ణమను తీర్థ ◆ మందుఁ జేరి
శంభు శిరమందుఁ గాఁగల ◆ స్వకథనుఃప్ర
హారముల కిచ్చటను స్థాన ◆ మనుచుఁ దెలుపు
నది యనందగు కరముతో ◆ నలరు లునిచె.

క. గోపృష్ఠస్థితుఁ డగు గౌ
రీపతి నెపుడు నెదఁ దలఁచు ◆ క్రీడి యతనినే
ప్రాపుగ గోకర్ణస్థితుఁ
డౌ పరమేశుఁ డని చూచె ◆ నాశ్చర్యముగాఁ.

గీ. పాపవినివృత్తికొఱకుఁ బ్ర ♦ భాసతీర్థ
మున నొనర్చిన వ్రతనిమ ♦ జ్జనము సేతు
వును గనిన క్రీడి కఘశుద్ధి ♦ నొనరుచుటకుఁ గాక
యది జాగరూకత ♦ గలదియయ్యె. 51

గీ. ఫాల్గునకుఁ బూర్వమందె పా ♦ పహరణంబు
సేతువును జూచుటవలన ♦ సిద్ధిగాఁగ
నాదటఁ బ్రభాసతీర్థమం ♦ దగు వ్రతావ
గాహమయ్యె సుభద్రాప్తి ♦ కారణంబు. 52

గీ. పిమ్మటను వర్షకాలభ ♦ యమ్ముచేత
ననఁగ యదుకన్య సొబగుచే ♦ నైన కీర్తి
హంస యచ్చోటఁ బార్థుని ♦ యమలమాన
సమును గర్ణబిలక్రౌంచ ♦ సరణి నెనసె. 53

గీ. భావవర్తినియైన సు ♦ భద్రచేత
నంగజాయత్తచిత్తుఁడౌ ♦ నర్జునుండు
జనసమక్షంబునందుండ ♦ జడిసె ననఁగ
ననుచరద్విజబృందంబు ♦ నచట విడిచె. 54

గీ. అర్జునుఁడు జలపూర్ణంబు ♦ లగు ఘటముల
దారిలోఁ జూచువాఁడయి ♦ తనదు హస్త
యుగ్మమందుఁ జెలంగుచు ♦ నున్న కృష్ణ
సోదరీకుచములపోలిక ♦ గాఁ దలంచె. 55

మ. సకలశ్వేతగరున్మదాపహచల ♦ చ్ఛంపావిలాసంబులున్
వికసత్కేతక సౌరభాబ్ధివిహర ♦ ద్భృంగావళీచ్ఛన్నముల్
ప్రకటాపాదిత బర్హిణీరవములుం ♦ బాంథాపమృత్యుల్ వృతా
భ్రకకుబ్దేశము లౌచుఁ గొన్ని యిటు ♦ వర్షాఘస్రముల్ వర్తిలెన్. 56

చ. జలధరకాలమన్ భటుఁడు ♦ చంచలపేరిట వర్తిచేత శ్యా
మలజలవాహపఙ్క్తి యను ♦ మంచితుపాకికి నంటువెట్ట నం
దులఁబడి యప్డు పైకి ధ్వని ♦ తోఁ జనుదెంచుచునున్న వార్షికో
పలశరసీసపుంగుళుల ♦ నైచి వధించెను గ్రీష్మశత్రువున్. 57

---

53. మానసము = మనస్సునకును; మానససరస్సునకును.

చ. భ్రమరము జేతనల్పుచివ ♦ రన్ ఘటితంబగు నూత్నకేతకీ
సుమదళరేఖ కాననవ ♦ సుంధరపై విలసిల్లెఁ గంతుభీ
తిమెయిని నాయికాళి పర ♦ దేశమునన్ నివసించువల్లభా
ఘమునకు నీయ నగ్రమునఁ ♦ గాలిచిపంపిన పత్రికాకృతిన్.

గీ. వర్షకాలంబునందు రై ♦ వతకశిఖరి
నెల్ల యర్జునతతి వికసిల్లుచుండ
నట్టి శబ్దముఁ బూనిన ♦ యతఁ డొకండె
తద్దయుఁ గృశించె నిది విచి ♦ త్రంబుగాఁగ.

గీ. దివి నఖిలదిక్కులందు వి ♦ దిక్కులందు
విరహమను శిల్పివరునిచే ♦ విరచిత యగు
తద్వధూటికి మెఱుపుల ♦ తతికి నిగల
భేదముం దెలియకయుండె ♦ విజయుఁ డపుడు.

గీ. ఆదటఁ గిరీటి యదుకన్య ♦ దైనమాన
సపువివాహమునందుఁ బ్ర ♦ జ్వరిలు స్మార
శిఖిపయిన్ లాజహోమముఁ ♦ జేయుటకనఁ
దత్సహోదరుఁ గృష్ణుఁ జి ♦ త్తమున నిలిపె.

గీ. ఆదిపూరుషుఁ డతిసూక్ష్మ ♦ మగు కిరీటి
మనసు విశ్వంభరుఁడనగు ♦ ననువహింపఁ
జాలదిపుడని యూహింపఁ ♦ బోలుననఁగ
నతనిమదినుండి వెడలి ప్ర ♦ త్యక్షమయ్యె.

గీ. అచ్చటఁ బరస్వరంబు నే ♦ త్రాను మోద
మలరఁ జేయుచునున్న కృ ♦ ష్ణార్జునులకుఁ
దమతమప్రవృత్తికథయను ♦ తటినిఁ గ్రీష్మ
కాలసంశోషణము నెఱుం ♦ గనిదియయ్యె.

గీ. క్రీడి దనభావ మెఱిఁగిన ♦ వాఁడు మధుర
హాసయుక్తుఁడునగు కృష్ణు ♦ ననుమతమున

---

59. అర్జునశబ్దమునకు = మద్దిచెట్టును; అర్జునుఁడును;

భిక్షువేషస్థుఁడై మరు ♦ భీతిననఁగ
నతినిగూఢతనుండై రై ♦ వతకగుహను. 64

గీ. ప్రౌఢకవిజనుఁడైనను ♦ భద్రసౌభగు
నెన్నఁగనసమర్థుఁడెట్లగు ♦ నేలయనిన
యతుల యాశ్రమమైననీ ♦ యర్జునునకు
సాధనంబయిదానిఁ గాం ♦ చంగఁగోరె. 65

గీ. అప్పటి సుభాగమమునకై ♦ యర్జునుండు
చంచలుఁడుగాఁగ యుష్మదా ♦ శయగతంబు
నీశయమునందెయగునని ♦ శ్రీశుఁడపుడె
గ్రావతటినుండి మఱలద్వా ♦ రకకునేఁగె. 66

వ. పిమ్మట సూర్యగర్వనిర్వాపక తేజస్కుండగు నయ్యతివరుండు రైవతక పర్వతంబున భూషణంబై యున్నాఁడని నమస్కారంబు మాకు శ్రేయస్సాధనంబని పురోహితులు బోధింపఁగ సంతసిల్లిన బలరామునిచే ద్వారకాపురంబునం బ్రవేశితుండైనవాఁడును వెలుపలను వెలింగెడు విరహాగ్నిజ్వాలవలెనున్న కాషాయవస్త్రంబును గప్పుకొన్నవాఁడును సవ్యసాచియను సంజ్ఞాపదంబువలన వైరంబునొందిన ననవిల్తు జోదు ప్రవాసావకాశంబు వెదకి యులూపికా చిత్రాంగదా సుభద్రలకయి వేర్వేరుగఁ బ్రయోగించిన మూఁడుబాణదండంబుల వలెనున్న మూఁడుదండంబులను ధరించువాఁడును దనపల్లవ మార్దవంబును జయింపఁగ జనించిన శోకంబుచేతనో యన శుష్కించి పాదుకలయిన చందనదారువుచేఁ బరిచర్యనొందు పాదయుగళంబుగలవాఁడునైన యమ్మాయాభిక్షువునకు సంభ్రమంబుతో యదుబృందంబులు నమస్కరింపుచుండ శ్రీకృష్ణుండును వినయాన్వితంబుగఁజనుదెంచి యాతని డెందంబునిండఁగ మిగిలిన తనసోదరీ ప్రేమరసంబులవలెనున్న తీర్థజలంబులతోఁ బూర్ణంబగు కమండలువును దదీయ హస్తంబునుండి కైకొని యోమహానుభావ యిఁకలోపలికి విచ్చేయుమని రాజభవనంబు నొందించి కన్యకాంతఃపురంబు నంబ్రవేశింపంజేసె. 67

ఉ. ఆవెనుకన్ మరుండు తన ♦ యైదుశరంబులలోన మూఁడొగిం
ద్రోవను గ్రీడిపైఁదగుల ♦ రువ్వియు శేషము రెండు వెండియున్

వైవఁదలంచు వానివలె ♦ భ్రాతల ప్రేరణయుక్తి చేతనే
వా విధమాచరించెడి సు ♦ భద్రకనుం రచియించె ముల్కిగాన్.

గీ. ఆయతి సుభద్రరుచిర దే ♦ హంబు చేత
మన్మథునివింటి చేతను ♦ మథితుఁడగుచు
దినదినమునందుఁ దపము చే ♦ తనాయనంగఁ
దనశరీరంబునం గృశ ♦ త్వంబుఁ దాల్చె.

క. ఈనరుఁడచ్చట దీర్ఘం
బైన ప్రతిశ్వాసమునను ♦ హస్తము తోడం
దా నాసికను స్పృశింపుచుఁ
బ్రాణాయామంబునకు స ♦ మాప్తినొనర్చెన్.

గీ. అప్పుడోంకార పఠనంబు ♦ నందునుంద
రకు వెడలు యతివాతెఱ ♦ ప్రబలుచుండె
దనయెదుట వర్తిలెడు సుభ ♦ ద్రాముఖమును
సారెకును ముద్దుగొనలేచి ♦ చనినదనఁగ.

గీ. పడఁతి కేల్ పాదపద్మముఁ ♦ బట్టుచుండ
నంగమున వృద్ధియగు పుల ♦ కాంకురముల
నణఁచె మాధవమాధవ ♦ హరిహరి యని
సవ్యసాచి ముకుందుని ♦ సంస్మరించి.

వ. ఒకానొక దినంబున భోజనకృత్యంబుఁ గావించి ప్రతిక్షణమందును నన
ల్తుని బాణ ఘాతంబులచే నంతటయుంబడిన సత్వగుణఖండంబు లంబో
చెమటబిందువులతో వ్యాప్తంబగు మృగచర్మంబుపైని గూర్చుండి విశ్రమి
పుచున్న యకపట సన్యాసికి జింకతోలు నంగట్టఁబడిన విసెనకఱ్ఱ
మెల్లన విసరుచున్న సుభద్ర తత్పులకాంకురాదులచే యతియగునా
నంశయించి యాతని యాథార్థ్యంబుం దెలియ నిచ్ఛచేమంతనంబున న
యంబుతో విన్నపంబొనర్చె.

క. ఓతపసి భవత్సన్నిధి
జాతంబగు నాదు సంత ♦ సంబిప్పుడు క
న్యాతత మానంబునకు వి
ఘాతము నిడఁ గల్పతరుశ ♦ ఖాచయమయ్యెన్.

గీ. యాదవులు పుణ్యరాసులో ◆ యతివరేణ్య
తావక పదాంబుజంబుల ◆ సేవవలనఁ
దమశిరసునందు నాక్రూర ◆ జమును దాల్చి
మనసుచే మతియొకరజ ◆ మును విడిచిరి. 75

గీ. ఓయతీ నీకు సర్వము ◆ ద్యోతకమగు
బలుకు మీ నాకుఁ గాఁగల ◆ భద్రము పర
మార్థమగునట్లు నీవంటి ◆ యతులు నిర్జి
తేంద్రియులు యోగమున దివ్య ◆ దృష్టులగుట. 76

గీ. ఈతపస్వి సుభద్రోక్తి ◆ నెల్లను విని
యొకక్షణము గనుల్మూసి ప్ర ◆ త్యుక్తి నొసఁగె
నోసతీ వేనుడువులేల ◆ యువిదలందు
విజయసంప్రాప్తి నీకగు ◆ నిజగుణముల. 77

గీ. ఎవఁడు నీదుపదాంగుష్ఠ ◆ భవనఖమును
దన నుదుటియందుఁ దిలకంబు ◆ గను ధరించు
నన్నరుండును గుసుమబా ◆ ణార్తుఁడగుచు
నీనయనములకిపుడు గా ◆ న్పించుచుండు. 78

వ. ఇట్లు వక్రిభావమును స్పృశింపుచున్న యతనివాక్యంబుచేతను దొలుత వినఁబడిన లక్షణంబులచేతను సుభద్ర యితండర్జునుండని నిశ్చయంబనెడు మానికంబును హృదయంబనెడు పెట్టెలోనునిచి యోమహాత్మ నీచే వచింపఁబడిన విజయనరశబ్దంబులకుఁ గ్రమంబున ధర్మిపరత్వంబును విశేషనామపరత్వంబును నీకృపచేఁ గలుగుచున్నవియని సిగ్గున నేత్రంబులు చలింపుచుండ మొగంబును వంచికొనినదై యుండె. 79

గీ. ఇవ్విధంబున నెవని నూ ◆ హించి నీదు
సూక్తి తెఱఁగగునట్టి దా ◆ నుండ నగుదు
దయను గనుమని క్షణము పా ◆ ర్థతను దెలిపి
కాంత చెక్కిలిఁ జుంబించెఁ ◆ గపటమౌని. 80

---

75 ప. రజము=పరాగమునకును ; రజోగుణమునకును ;
77 ప. విజయశబ్దమునకు=జయమును ; అర్జునుఁడును ;
78 ప. నరుఁడు=మనుష్యుఁడును ; అర్జునుఁడును ;

గీ. ద్రౌపదియుఁ బతివ్ర • తలలోఁ బ్రధానత
యందుఁ బట్టబంధ • మొందినదయి
పూటబడినయట్లు • పుడు తనపతుల నే
పురఁ బిత్రాణముక్తి • నొందఁజేసె. 85

వ. పిమ్మట వసంతునకు సమానకక్ష్యంబగు గ్రీష్మర్తువు యుధిష్ఠిరాదులకుఁ గల్గినయట్టి పుత్త్రోత్సవంబును విని రాజబంధుత్వహర్షంబునం బోలె నాగతంబయ్యె నప్పుడు భగవంతుం డగు వాయుదేవుండు భీముని పుత్త్రజననంబున్నైన యాశౌచంబు గలవాఁడగుటచే జనులను ముట్టుకొనుటకు సంశయింపుచున్నవానివలెఁ గొన్నిదినంబులు మలయపర్వతంబును విడిచి యొక యడుగైనను జలింపక యుండె. 86

మ. అనుకంపారహితంబు గ్రీష్మము మదీ • యంబైన జీవౌషధం
బును జైత్రంబును దూరదేశమునకుం • బోనిష్ఠ కొట్టెంగదా
యను కోపంబుననో యనన్ బికమర • న్యాప్రాంతమందుండి యం
తను దత్స్వాగమనంపుప్రశ్నమయినం • దాఁజేయకుండెన్ భువిన్. 87

గీ. అపుడు కౌరవసతుల దే • హలతతోడఁ
దిరిసెనవిరులపంక్తికిఁ • బురుడు మార్ద
వంబుచేతను బ్రాపింపఁ • బడినదయ్యె
తేలికగు సర్వము తపస్థి • తాళికెన్న. 88

గీ. కౌరవుల కేళివని మల్లి • కాప్రసూన
బృందమునఁ దేఁటిగమి బొల్చె • గ్రీష్మఋతువు
పువ్వుదేనెను దావినిఁ • బ్రోవ నగ్ర
మున నసితలాక్షతోనిడ్డ • ముద్ర యనఁగ. 89

గీ. ఏననలు మంచితావుల • నెనసియు శుచి
భూతములునయ్యు పాటల • ములగుఁ బుడమి

---

88. తపస్థితాళి=తపస్సునందున్నవారిసమూహమును ; గ్రీష్మస్థితముల సమూహమును.

90. శుచిభూతములు=గ్రీష్మకాలమందుఁ బుట్టినవి ; తెల్లనైనవియు ; అగ్నియందుఁబుట్టినవియు.

నవీ క్షణము దృష్టిపీతము ♦ లగుచు మిగులఁ
జిత్రభావంబు నెట్లుగఁ ♦ జేయకుండు. 90

ఉ. పాపిటయన్మెఱుంగుఁ దల ♦ పైనిడినట్టి శిరీషపుష్ప మ్ముఁ
చాపము నొందియున్న కుర ♦ జాయలకైశ్యము మేఘమంచు నా
లావ మొనర్పకుందురె త ♦ లంపఁగ దానికిఁ గ్రింద ఫాలమం
దేపుగ స్వేదనీరముల ♦ నెప్పుడు దుర్దినలక్ష్మి యాటచేఁ. 91

గీ. అతిభయంకరసూర్యదీ ♦ ధితులచేత
నుష్ణతఁ సర్వదిశలందు ♦ నొందు పగటి
దరికిరా నసమర్థతం ♦ బొరసె ననఁగ
రాత్రి దనకాలమంతైన ♦ రాకపోయె. 92

గీ. వర్షదినముల నిద్దిమా ♦ పార్శ్వభువినిఁ
ద్వరను బడఁద్రోసెనని కినుఁ ♦ బొరయు తీర
తరులచేఁ దమ దరినుండి ♦ తఱుమఁపడిన
దనఁగ నదులప్రవాహము ♦ సనె నడుమకు. 93

గీ. శైత్యములనెడి లేళ్ళ నా ♦ దిత్యభిల్లుఁ
డంశుసాయకములఁ బూని ♦ యన్ని దెసలఁ
దరిమితరిమి హరింపఁగ ♦ ధరణిపతుల
సలిలధారాగృహము నవి ♦ శరణ మొందె. 94

గీ. ఒడలునొడలును దగులుట ♦ కోర్వకున్న
యట్టి వేసవిఁ దరుణుల ♦ న్యోన్య మెదరి
కొందఱు క్తుల మనసుచేఁ ♦ గొందఱక్షి
చేతఁ గొందఱుఁ గౌఁగలిం ♦ చిరి దృఢముగ. 95

వ. ఇట్లు పరిపక్వం బగు సూర్యకిరణకాఠిన్యచేష్ట నతని కూఁతున కెఱింగింప
నిచ్ఛగలవారివలె నున్న యున్నవలు పార్శ్వమ్ములం గ్రమ్ముకొన నేత్ర
మ్ములకుఁ గాన్పింపుచున్న వసంతరతికాంతులం బోలిన కృష్ణార్జునులు పాట
లంబు లగు హంసపాదంబులకుఁ బొంద నశక్యం బైన వనజాతంబులతోఁ

పాటలములు=పాదిరిపువ్వులును; ఎఱుపు తెలుపు గలిసినవియు.
పీతములు=పానముచేయఁబడినవియు; పచ్చనైనవియు.

గూడియున్న యమునానదీనీరమందును దత్తీరమందును విహారంబులచే న
గ్గ్రీష్మదినంబులకు నుపయుక్తంబైన యాతిథ్యంబు నొనగూర్చుటకై భగవ
తి యగు నన్నదినె ప్రాపించిరి. 96

గీ. యమున లోకత్రయపవిత్ర ♦ లైన తనదు
సకియ లెందఱు మగుడ ని ♦ చ్చటను గలరొ
యని విలోకింప నిచ్చగిం ♦ చినది బోలెఁ
గృష్ణపదమునఁ బర్వె నా ♦ ర్కితతిమిషను. 97

మ. తరుణాంభోధరజాతి శాత్రవములౌ ♦ తద్వాహినీవారులన్
భరితావర్తచయంబు పార్థనకు న ♦ బ్జాజానికిన్ శంకవి
స్తరిలన్ జేసెఁదరంగ హస్తపటలీ ♦ సంవారిత శ్యామలాం
బర సీరాహతిజ ప్రణాగతములౌ ♦ బల్లోతులంచున్ మదిన్. 98

గీ మాధవ స్త్రీల మోము దా ♦ మరల బాగు
జమున నీరను కోట న ♦ బ్జములతోడ
వడిగఁ గలహింపఁదిలక దం ♦ భమున డాళ్ళ
తుటుము ముందర నిడియుండెఁ ♦ దటమునందు. 99

ఉ. ఆనదియొడ్డునందు జల ♦ జాక్షుని స్త్రీల విలాసయుక్తమా
యానముఁ జూచి సిగ్గుపడు ♦ హంసికిశ్లాఘ్యత యందు గారణం
బైనను యానమాంద్యసము ♦ దంచిత శోభరయంబునన్ దిరో
ధానముగాక పోవుటను ♦ దద్దయునింద్యముగాఁ బ్రవర్తిలెన్. 100

వ. ఆయంగనలు మెల్ల మెల్లన యమునానదిలో దిగుచున్నంతఁగొందఱపిఱుందు
లీర్ష్యచేతనో యన నిసుకతిన్నెలను దమ యవకాశంబు నొసంగుటచే నున్న
తిం బొందిన జలంబులతోఁ గప్పెను. మఱికొందఱ నాభిబిలంబులు సహిం
పలేమినో యన నావర్తంబుల వేగ గర్వమును జలంబులం ద్రావుటచే

96. హంసపాదములు = సూర్యకిరణములును ; హంసచరణములును.
వనజాతములు = పద్మములును ; అరణ్యసమూహములును.
చిత్రభావము = ఆశ్చర్యకరత్వమును; శబలవర్ణత్వమును; అగ్నిత్వమును.

నణఁచెను. మఱికొందఱు కుచకలశంబులు కోపంబుననో యన సువర్ణపద్మ
ముకుళంబులను నిజాఘాతంబులచే విదళింపంజేసె. 101

మ. గ్రహరాజాత్మజయైన యజ్జమున తీ ♦ క్ష్ణంబైన గ్రీష్మంబుచే
నిహతంబౌ తనతండ్రి తాపభరమ ♦ న్వాత్తంబు భామిన్యురో
రుహకుంభప్రికరంబునుండి ప్రచల ♦ ద్వారిపోర్మిహస్తాళితో
గ్రహియించెన్ మఱి పుత్త్రివంతులగి రో ♦ కగ్రంబన్యులన్ జెందునే. 102

చ. చెలువలు రమ్యవక్త్రముల ♦ చే హరిచిత్తవశం బొనర్పఁ గా
శలమును బొందినట్లుగను ♦ సారసవల్లిక లెల్ల సారసం
బులగమిచేత నైపుణిని ♦ బొందకయుండె నదేలనన్న మో
ములు సకచంబులున్ జలజ ♦ ముల్ వికచంబులునౌచు నుండుటన్. 103

గీ. వనితలకుచంబు నిశయందు ♦ స్వరుచిచోర
మైనతమ్మిని యమసహ ♦ జాంతికమున
కరిగి జలమధ్యమందుబి ♦ సాగ్రమనెడి
శూలమున నిల్చి నటియించె ♦ హాళి ననఁగ. 104

గీ. ఒకరొకరిమీద జలముఁజ ♦ ల్లుకొను వేళ
నఖరుచులచేతఁ దెల్లనై ♦ నయుదకమును
స్త్రీలపైఁజల్లు కృష్ణుని ♦ కేలునయ్యు
మునకు గొప్పసఖినిగన్న ♦ దనఁదనర్చె. 105

గీ. హర్ష మొందిన హరిప్రియు ♦ రాలికొప్పు
పైని యెఱ్ఱకలువదండ ♦ వైవసవతి
యాస్యమశ్రిలచేతనీ ♦ ర్ష్యనగునగవు
చేతనుత్తంసితమనుట ♦ చిత్రమగును. 106

చ. యమునను బోలుమేనిరుచి ♦ నందిన యవ్వనమాలినీటిలో
నమునుఁగు వారిఁబట్టుకొన ♦ నైజపుఁగౌఁగిలి సౌఖ్యమెల్లఁబం
దెముగ నొనర్చుచున్ మెఱుపు ♦ దీప్తులుగల్గిన స్త్రీలనీటసౌ
ఖ్యముగను దానుబట్టుకొనెఁ ♦ గాంతలుబట్టఁగఁజాలరాతనిన్. 107

---

103. వికచంబులు=వికసించినవి, శిరోజవిహీనమైనవి.

106. ప॥ ఉత్తంసితము=శిరోభూషణముకా బడినది; ఉత్తం=తడుపఁ బడినది; సితము=తెల్లనైనది.

చ. జలములలోని మగన్నుఁడగు • శౌరిస్వపూతకృతిచే నధస్స్థితిం
దెలిపెడిబుద్బుదంబు నొక • దిక్కునఁబైకొనఁజేసి యాత్మకాం
తలకు సపత్నివంచనమొ • నర్చుచు నొక్కొకచోట నొక్కపై
దలి చెలువంపుటూరువును • దాఁగనిముద్దుగొనెన్ ముదంబునన్. 108

క. తీరయుగప్రాంతంబున
నీరమునన్ వర్తులముగ • నిల్చివిహారం
బారసలుపుకృష్ణయుగ
స్త్రీరాజులు చెలఁగెజమున • చెవితోడవులనన్. 109

వ. ఇట్లు గడుతడవుగ జలంబున విహరించి తీరంబుఁజేరినవారును జలసంగమంబుచే నగుసిగ్గుననోయన సంకుచితాత్మంబులగు కుచంబులచే వంచఁబడినవారును వారిశరీరంబులతోఁ గూడుటచే నొందఁబడిన సుఖంబులను దమ ధ్వనియనెడు వాక్కుచే నుతించి వాయువులనఁ గదలుచున్న కొనలతో శ్లాఘింపుచున్నవో యన్నట్టులున్న బట్టలంగట్టుకొన్నవారును దమదేహకాంతియనెడు లతకు ముకుళంబులగు సువర్ణాభరణంబులను నిజసౌందర్యంబుచేఁ బునరుక్తిమాత్రంబునకుఁ బాత్రంబులుగాఁ జేయుచున్నవారునగు విరిబోడులతోడఁ గూడఁ బ్రతీరకాంతారంబున సంచరింపుచున్న యాకృష్ణార్జునుల కెదుటఁ బ్రతీచిదిక్కునందును సూర్యకాంతిని బరిహసింపుచు జనులనేత్రంబులను ముకుళింపఁజేయుచు నొకతేజోరాశి యావిర్భవించె. 110

సీ. తత్క్షణంబందు య • త్నమున ఱెప్పలు విప్పి
చలితవాస్తవపూర్వ • శక్తిగల్గు
దృష్టిచేఁదన్మధ్య • దేశమందొకద్విజున్
ఛాయావివర్జిత • చ్ఛత్రధరునిఁ
బిల్లితోఁ జెల్మిగా • వించుకన్నులవానిఁ
జూచికృష్ణపృథాత్మ • జులమనంబు
వినయాద్భుతములచే • తను బ్రాప్తమగుద్వైరా
జత్వంబునన్ వ్యాకు • లత్వమొందె

109, ప॥ కృష్ణశబ్దమునకు=అర్జునుఁడును: శ్రీహరియు.

గీ. వెన్నునతివలు తద్వృద్ధ ♦ విప్రవరుని
వయసునందొందవిన మోము ♦ వణకుచేతఁ
దెలుపఁబడినట్టి వారన ♦ దిగులుపడుచు
వెసను గెలఁకులకఱిగిరి ♦ ద్వివిధములుగ. 111

గీ. పార్థమాధవులాత్మన ♦ పంకముగను
జేసికొననంకురితబహు ♦ స్వేదజలము
లైనయష్టాంగములచేత ♦ నతనిపాద
ములకెదుట భూరజములను ♦ బూనిరహహ. 112

గీ. ఒండొకటిగూడుటన్ ఫల ♦ మొసఁగునిచ్చఁ
బరగిన స్వజన్మతారేందు ♦ వాసరమ్ము
లట్లెసఁగు కృష్ణవిజయుల ♦ నతఁడుడాసి
దీవనమొనర్చిపిదపఁ బ్రీ ♦ తినిటులనియె. 113

గీ, వీరవరులార మీచేత ♦ భీతినొంది
నట్లుక్షుధకుక్షిఁజొచ్చిన ♦ న్నార్చుచుండె
నీయతిథి దేనిచేముందు ♦ తృప్తుఁడగునొ
యయ్యశనమెంతయు భుజింప ♦ నరుగుచుంటి. 114

గీ. ఇట్లుగను దనకుడికేలు ♦ నెదుఁటజాఁచి
యడుగు నవ్విప్రుపలుకులావెం ♦ బడినెవారు
నట్లెయనిరి సుజనయాచ్న ♦ యనెడునతివ
గర్భధృతిలేకయె ఫలంబుఁ ♦ గనుచునుండు. 115

వ. పిమ్మట సంతసంబుతోఁ దనయాథార్థ్యంబు నెఱుకపఱచి భగవంతుండగు
నయ్యగ్నిదేవుండు వా తెఱయనెడు తెఱనడుమ నటింపుచున్న నవ్వుచే ని
వ్వటిలు నవ్వాసుదేవార్జునుల యెదుటనిలిచి పర్వతకందరంబులందు నివ
సించియున్న పన్నగంబులచే రేద్రిమ్మరులచేఁ బొలసుదిండిజెండ్లచే మె
డుగ నొనర్పంబడిన కడగండలతాండవంబుగల ఖాండవవనంబు జగం
బునకు భుజింప నశక్యంబగుటయు దానిని రక్షించుటకు దక్షుండగు సహ
స్రాక్షునకుఁ దక్షకునందుఁ బక్షపాతంబును దెలిపి మీయిర్వురి కటాక్షబ
లంబుచే క్షణంబులో దహించెదనని తనవాంఛితార్థంబును వచించె. 116

గీ. శక్రతనయుఁడు కృష్ణుకై • సంజ్ఞచేతఁ
దూణములు గాండివము శ్వేత • తురగములును
నృత్యదనిలసుతధ్వజా • న్వితరథమును
సంతసిలు నగ్నివలనను • సంగ్రహించె. 117

ఆ. గీ. గాలిమనసు శరము • గరుడుని వేర్వేరఁ
గెల్చిపొందఁబడిన • కీర్తి శిశువు
లట్లు దనరు నాల్గు • హయములతోనున్న
యారథంబు నెక్కె • నర్జునుండు. 118

గీ. ఆతనిరథాగ్రమందు ధ్వ • జాంకమైన
హనుమలంకాపురమునందు • మునుపుగనిన
శిఖిబలాత్స్మృతి మఱలవీ • క్షింపఁదలఁచి
తనువుతో నాగతుండయ్యె • నన నటించె. 119

క. కలహములందాతని బా
హుల వెంబడిఁ బరుగువెట్టు • చున్న జయశ్రీ
లల నాజంఘాయుగమను
తలఁపుఁగలుగఁజేసెనపుడు • తత్తూణంబుల్. 120

గీ. అర్జునుండగ్నికనులకు • హర్షమిడుచు
గేలుతోడను గఠినటం • కృతులొనర్చి
వనమువణఁకింపుచును గాండి • వమునకుఁగల
గుణము దండమువలెఁజేసెఁ • గుటిలముగను. 121

గీ. ఆదటంగృష్ణ విజయుల • యనుమతిఁగొని
జ్వలనుఁడు సురాధిరాణ్మణి • శ్యామముత్ప్ర
వాళము వనంబు బడబాగ్ని • వలెదహింప
హర్షమొందుచు సన్నద్ధుఁ • డయ్యెనపుడు. 122

గీ. అగ్ని యతిభీకరుఁడయి బా • ణాసురపురి
వఱలు ప్రాకారమగు నల • వాటుచేత

122. వ॥ ఉత్ప్రవాళము=గొప్పచిగుళ్ళుగలదియు. గొప్పపగడములు గలదియు, వనంబు=ఉదకమును, అరణ్యమును,

ననఁగ నరుణ మహాజ్వాల • నడవి నెల్లఁ
గుండలాకారముగఁ జుట్టు • కొనుచుఁ బ్రబలె. 123

క. అనలవిటుఁడు మును గౌఁగిలి
యొనరించి గృహీతకిసల • యోష్ఠపుటుఁడుగాఁ
వనతతి నతికుపకంఠం
బున సంకులకలరవరవ • పుంజము వెలసెఁ. 124

వ. భగవంతుండగు నయ్యగ్ని దేవుండు క్రమంబుగఁ బ్రబలింపుచుండఁ ద
మాలములు మొదలగు కొన్ని వృక్షములందు దళసమూహంబులగు చున్న
యతని ధూమంబులచేతను మోదుగలు మొదలగు కొన్ని తరువులయందుఁ
బుష్పగుచ్ఛంబులగుచున్న యతని జ్వాలాంకురంబులచేతను దిలకములు
మొదలగు కొన్ని భూజములందుఁ బరిపక్వఫల బీజంబులగుచున్న యగ్ని
కణంబులచేతను హరిచందనములు మొదలగు కొన్ని మాకులందు వలకల
ములగుచున్న యతని ప్రకాశములచేతను బిట్టగూడులుగల కొన్ని శాఖులం
దు నితరేతరంబుగ విహంగంబులుగొట్టి కొను ఱెక్కల చప్పుడులగు చున్న
దాహచటచటా త్కారంబులచేతను దద్వనంబంతటయు నిండినద య్యనే
కముహూర్తమాత్రంబు పూర్వరూపంబుగ వర్తిల్లె. 125

క. జ్వలనునిభయమున మీదికి
వెలలెడు వనలక్ష్మికెనఁగు • వేగము చేతఁ
నలిగి శిథిలంబయిన వే
నలివ లెగొప్ప పొగతుటుము • నభమున కెగసెఁ. 126

క॥ విలసిలెను ధూమరేఖా
వలయము గగనంబునందు • బాణసమూహం
బులతోఁగాఁగల శాలా
స్థలమెల్లంగొలుచునట్టి • తాడ్రుడు తెఱఁగునన్. 127

ఉ॥ ఓయిజనుండనీవు పురు • హూతునినైన ధరిత్రిలోఁద్రుణ
ప్రాయముగాఁదలంచునరు • బాహుబలంబె పఠింపుపలుకుము

124. వ॥ ఉపకంఠము=సమీపము, కంఠప్రదేశము,

గీ. ప్రళయరవితుల్య మధికజ • వంబునైన
శౌరిచక్ర మిచట దుర్వ • చన ముడిగెనొ
లేదొ యని చూడ నిచ్ఛగ • ల్గినదివోలెఁ
గలహమున శిశుపాలుని • గళము దునిమె. 20

వ. ఇవ్విధంబున దుష్టమనస్కుం డగు శిశుపాలుని జీవితంబుతోడంగూడ యజ్ఞకర్మసమాప్తం బగుచుండ నవభృథస్నానంబు గావించి కానుకలుగ మున్నర్పింపఁబడిన ధనంబులను మఱల ద్విగుణంబుగాఁ గైకొన్న ఋణప్రదాతలకరణి వఱలెడు సకలధరణీపతులను వారినగరంబులకుం బంపినట్టి యయ్యుధిష్ఠిరు ననుజ్ఞ నొంది పురాణపురుషుం డగు కృష్ణుండు శిశుపాలుండీల్గుటయందగు నుత్సవంబుచే సుదర్శనమునకుంబోలెఁ బురజనలోచనంబులకును నవాస్రకణసేచనంబుఁ జూడ నిచ్ఛగించినవాఁడో యనఁ దొల్లి కుశస్థలీనామంబు నొందిన పురంబున కరిగె. 21

క. ధృతరాష్ట్రసుతాగ్రణియుం
దతసైన్యముతోడ హస్తి • నగరికిఁ జని య
ద్భుతమతిని దురాలోచన
చతురుం డగు శకునితో వ • చన మిట్లనియెన్. 22

శా. మామా! హేమము వహ్నిఁబుట్టె నని సం • భాషించుటల్ కల్లగా
దేమన్నన్ రిపుయజ్ఞమందు సకలో • ర్వీశాహృతం బైన యా
హేమం బీక్షణగోచరం బయినదై • యెంతే దలంపోచు నా
హా మన్మానసమున్ దహింపఁదొడఁగెన్ • యామిన్యహర్వేళలన్. 23

ఉ. నే సభఁ జూచువేళను మ • ణీఖచితస్థలి భ్రాంతినొందఁగన్
హాస మొనర్చె నెంతయు స్త • నద్వయి యాడఁగ యాజ్ఞసేని మే
లౌసుమి యద్ది యంచు సుతు • నాలునకున్ వచియింపనో యన
న్భాసిలెనాడు ప్రాణపవ • నంబిది నిర్గమనేచ్ఛ నొందుచున్. 24

క. నే నిప్పుడు సైన్యంబుల
చే నుర్వీతలముఁ గదలఁ • జేయుచు శత్రు

---

21. అస్రము=కన్నీరును; రక్తమును.

ప్రాణము లనిలోఁ గూలిచి
యీ నాశోకమును నిగ్ర • హించెదసుమ్మీ. 25.

వ. ఇట్లు వచించి లజ్జాశోకంబు లనెడు నదుల సంగమంబున మునింగిన దుర్యో
ధనుని దరిఁజేర్చుట కై యమోఘద్యూతవిద్యాకుశలుం డగుశకుని యిప్ప
ది నుత్తరంబుఁ గైకొనియె. 26

గీ. వత్స! నీవెట్లు క్రీడిఁ గె • ల్వంగఁదగుదు
వతనితోఁ బోరలేక యిం • ద్రాదిసురలు
బఱచుచు మరుత్తులైరి కే • వలము పేరు
వలనఁగాక పలాయన • త్వరితమునను. 27

గీ. మఱియు బాహువునందు భీ • మగదఁ బూని
కుపితుఁ డగు భీముఁజూడ శ • క్తులెవరిలను
బకజరాసంధులును హిడిం • బదనుజుఁడును
నిలువరైరి యొకొ్కక ముష్టి • నిహతి కైన. 28

క. ఆయిరువురిచే సేవితుఁ
డౌ యమజుని ద్రోహచింత • యందే వ్యర్థం
బై యుండ నట్టివారల
తో యుద్ధము వ్యర్థముగను • దోఁచకయున్నె. 29

వ. అట్లయ్యును పాండవుల వైభవంబును యుష్మద్వైభవంబు నన్యోన్యంబుగ
జూదంబునం బందెంబు నొందంపఁగ నేను లోకసామాన్యంబు గాకుండెడు
ద్యూతవిద్యాకౌశలంబుచే నయ్యుధిష్ఠిరునిఁ బరాజయ రాజమార్గంబు న
క్షణంబులో నంచరింపంజేసెద. 30

గీ. పదపడి ధనంబు వోవ న • ప్పాండవులు ద
రిద్రులై తాము బంధువ • ర్జితులు నగుచు
దుఃఖమున నాశమైన నొం • దుదురు గాని
చో విదేశము సిగ్గుచేఁ • జొచ్చియుందురు. 31

---

26. ఉత్తరము=ప్రతివాక్యమును; నావయును.

27. మరుత్తులు=దేవతలును; వాయువులును.

గీ. నీవు పిమ్మట జలధీంద్ర • నీలకాంచి
దైన పుడమిని నీసోద • రాళితోడఁ
దత్సదృశసంఖ్య గలుగు సం • వత్సరంబు
లేలు సుఖమున శత్రురా • హిత్యముగను. 32

వ. ఇట్లు మంతనంబునం దాలోచించి కల్పింపఁబడిన జూదం బనెడు కాపథం
బున శకుని దుర్యోధనులతోఁగూడఁ బరగెత్తుటకు జ్ఞాననేత్రంబు గల ధృత
రాష్ట్రుండు నూతనమణిఖచితసభామండపంబునం బ్రవేశోత్సవం బనెడు
మిషచేఁ బిలువఁగ ధర్మనందనుండు తన యనుజులతో హస్తినాపురంబున
కేతెంచి బంధుసమూహంబుచేఁ గృతప్రత్యుద్ధానుం డగుచు దుస్తరం బయ్యె
డు వనవాసవత్సరంబు నాండొంటి నొక్కొక్క ప్రణిపాతసుకృతంబుచే సు
వ్రతరంబుఁ జేయంగలవాఁ డనంగఁ బితృవ్యుని పాదంబుల పైఁ బండ్రెం
డుసారెలు వ్రాలెను. 33

గీ. ఆ ద్రుపదపుత్రియును గ్రొత్త • లగు నవభృథ
జలకణంబులవలె నున్న • జాలకయుత
మౌక్తికము లొందునట్టి యా • త్మకబరికను
సుబలతనయాపదములందు • సోఁకఁజేసె. 34

క. ధృతరాష్ట్రుఁడు లోఁ గపటా
కృతిఁ బూని యనామయోక్తి • కిం దోఁబుట్లౌ
క్రతులాభకథల శ్లాఘిం
చి తన గృహంబునకుఁ బంపె • శిష్టు యమసుతున్. 35

ఉ. అప్పుడు మామకీనతను • హానిదయోధ వినాశహేతువై
యొప్పుచునున్న వైరము కు • రూద్వహులందుఁ బరస్పరంబుగం
దప్పక యయ్యెడుం బరది • నంబున నంచును లోన శోకమున్
జొప్పడనో యనన్ దరణి • చొచ్చెఁ బ్రతీచిని క్షీణతేజుఁడై. 36

గీ. గాఢతమములు దిగ్విది • క్ప్రాంగణముల
యందు వ్యాపించుచుండఁగ • నఖిలమైన

34. జాలకము = కేశభూషణము.

ప్రజలు తమ యేలికగు ధృత ♦ రాష్ట్రుతోడ
దృష్టిచేత సమత్వంబు ♦ నెనసి రపుడు. 3

ఆ. గీ. శశికరంబు లుదయ ♦ శైలంబువలనను
వెలసి యపుడె మనుజ ♦ వితతి దృష్టి
సరణికింద్ర ముఖ్య ♦ సురల స్వీయత్వగో
చరము లగు దిశలను ♦ దిరుగఁ దెలిపె. 3

క. నెలవాడిచినపిమ్మట రా
ణ్ణిలయస్థితు ధర్మతనయు ♦ నిం జూడఁగ ని
చ్చలువచ్చు హితపురజనా
వళియొ యలఁతి హెచ్చె నవ్వి ♦ భావరి ముగిసెన్. 3

క. పిమ్మటఁ గాలోచితకృ
త్యమ్ములఁ దీర్చికొని ధర్మ ♦ తనయుండు ప్రదీ
ప్తమ్మగు సభఁ జొచ్చెను ద్యూ
తమ్మెఱిఁగిన నృపులతోడు ♦ తం బౌరులతోన్. 4

వ. అచ్చోట నతులితచతురతం బ్రకటించుచున్నదియు విచిత్రకరంబు లై
యు నగు నాస్థానమండప నిర్మాణవిశేషంబులందు దృష్టి ప్రసరింపం జే
చు ధృతరాష్ట్రుని చెంగట శరీరధారి యగు తమోగుణం బనందగి యు
యింద్రనీల మణిమయాసనంబునం గూర్చున్న ధర్మనందనునకుఁ బ్రతీపం
గా నుపవిష్టుం డైన శకుని స్థానభ్రంశంబు గావింపందలంచి తను వా
సన్నిధి కేతెంచినట్టియు మధ్యమాక్షరశూన్య స్వనామంబుచే వచింపం
నట్టియు గ్రహవిశేషముంబోలి ప్రస్తావమార్గంబుచే ద్యూతక్రీడా ప్రవేశ
ను శీఘ్రంబుగ నభిలషింపంజేసె.

గీ. ఆదటమహాసభను సుబ ♦ లాత్మజుండు
సుమతియైనను దైవవ ♦ శమున బ్రమసి
ద్యూతమాడెడు ధర్మపు ♦ త్రుని జయించె
నఖిలదేశంబులను బందె ♦ మలరఁజేసి.

---

41. ప్రతీపము=అభిముఖమును; ప్రతికూలమును.

మ. ఒకయక్షంబున ధర్మసూతివిషయ • వ్యూహంబులున్వోత్తుగా
శకునిక్ష్మాపతి దాగ్రహించుటకునై • సామర్థ్యముం బొందెనిం
తకువేరె పరమాద్భుతంబనెడు శ • బ్దంబందువాచ్యత్వముం
బ్రకటింపఁ భువినెద్దియైనఁగలదే • ప్రాజ్ఞుల్ వితర్కింపఁగన్. 43

గీ. ఆశకునియెల్లయాటల • యమతనయుని
భూషణంబుల బహురత్న • పుంజములను
ధనగృహంబుల ద్రౌపదీ • తన్వితోడఁ
దమ్ములను గెల్చి గర్జించె • సమ్మదమున. 44

సీ. అవ్వేళ ననుబహునా • యకుల వధూటియౌ
ద్రౌపదిమనకంబు • దాసియయ్యె
నట్టినీచాంగన • యగుదానినీసభా
గ్రమ్మునకుంబట్టి • తెమ్మనియెడు
నగ్రజన్మునివాక్య • మంగీకరించిగాం
ధారిద్వితీయకు • మారకుండు
శీఘ్రంబు గాఁగలే • చెనుతనుధారియై
యవనికిడిగ్గిన • యముఁడువోలెఁ
తే.గీ. దన్నుఁగనిజంకి సభఁబాఱు • చున్నద్రుపద
తనయకొప్పునఁ జేతివ్రే • ళ్ళునిచె నతఁడు
తమకుచములందు రాజకాం • తలును నాసి
కాగ్రమున సజ్జనులువేళ్ళ • నట్టునిచిరి. 45

వ. అకొప్పులువునందు దుర్మతియగు దుశ్శాసనుండు గట్టిగఁ బట్టుటచే నంకురి తంబులగు చెమటబిందువు లనందగియున్న శిరోభూషణకలిత ముక్తాఫలంబులను బూనినట్టి వేనలినుండి కరతలపీడనంబుచే జాఱుచున్న తైల్యధారయనందగి దట్టంబగు కల్పవృక్షదండనుండి స్రవించు మకరందస్రుతిని బాష్పజలంబులతోడంగూడ వర్షించుచున్న ద్రౌపదిపాతివ్రత్య లక్ష్మీగృహం

---

43. అక్షము=పాశకయు; ఇంద్రియమును; విషయశబ్దము=దేశము నకు, ఇంద్రియవ్యాపారములకును.

బున కెసఁగు స్ఫటిక ప్రాకారంబనందగిన ధవళవస్త్రంబుం దీయందొ
డంగె. 46

సీ. ఆద్రుపదజయట్టి ♦ యవమానమొందుచు
నుండసభికులూర ♦ కుండఁగాను
స్వీయనాయకులుద్రై ♦ వికమనిచింతసే
యఁగ నితరులశక్తు ♦ లగుచునుండ
హరియార్తరక్షకుం ♦ డనిమదిలో నెంచి
నీవిపైఁగరముల ♦ నించికొనుచు
శ్రీహరీనన్నురక్షింపుమటనుచనపుడు
కంఠస్వనము హెచ్చ ♦ గాఁగనేడ్చె

తే.గీ. సభను వస్త్రాపహృతినొందు ♦ చానపిఱుఁదు
పైనివెన పట్టుచీరల ♦ పంక్తులొదవె
నచ్యుతుని కరుణారసం ♦ బనెడుపాల
కడలినుప్పొంగు తరగల ♦ గములువోలె. 47

గీ. ఒక్కచీరదివియ మఱి ♦ యొక్కచీర
యందమైనది ద్రోవది ♦ కధికముగఁ
జిత్రరసపూరమందఱ ♦ చిత్తమునకు
నోడ చేదాఁటఁదగినదై ♦ యుండెనచట. 48

ఆ.గీ. కానిపించనియది ♦ దానివల్వలుదీయ
నమితపటములొందు ♦ నదియగుద్రుప
దాత్మజ నడుమునకు ♦ నంబరప్రాయత
రెండువిధములగుచు ♦ నుండెనపుడు. 49

గీ. చేలములదున్న సేనుండు ♦ చిరతరముగఁ
దీయువాఁడయి ద్రుపదపు ♦ త్రికనునగ్నఁ
జేయలేఁడయ్యె శ్రమమొంది ♦ క్షితినిఁబడుచు
జనతతులపల్వరుస నెన ♦ గ్నునగఁ జేసె. 50

---

49. అంబరప్రాయత=ఆకాశ సామ్యమును: వస్త్రబాహుళ్యమును.

వ. పిమ్మటనట్టి కఠినంబగు వనితావమానంబుఁగని కుపితమనస్కుండగు భీ
ముండు సభలో భయంకరంబుగ నిట్లు వచించె. 51

గీ. సభను ద్రోవది యురమున • జాఱివెచ్చ
నైన యస్రముదృష్టిసే • నరసినట్లు
దీనికొప్పువట్టిన దుస్స • సేను బొమ్మ
నందుఁబడు నస్రమును జిహ్వ • ననుభవింతు. 52

వ. మఱియుఁ జలించుకబంధంబులచే దట్టంబగు కేళాకూళియందుంబోలె సమ
రాంగణంబున దుర్యోధనాదులగు శత్రువుల నూర్వ్వరను జలజదళంబులం
బలె నేను హేమంతంబు చందంబున ధార్తరాష్ట్ర శబ్దశేషంబగు మహాగ
దాపదంబొందించెద నచ్చట సవ్యసాచియునిట్లు ప్రతిజ్ఞఁజేయందొడంగె.

శా. ఈరాధాసుతుఁడీ సుయోధనునితో • నిక్రొల్వునన్ గర్వితుం
డైరజ్జుల్ వచియించి హస్తములవా • ద్యంబొప్పఁగానవ్వెఁ జెం
పారంగావున దేహికెన్నఁడును ర • వ్యస్తోదయంబుల్ గనం
గారాకుండెడు నిద్రనీతనికిమ • ద్గాండీవమొందించెదన్. 54

వ. ఇవ్విధంబున వారలిర్వురు నట్టిప్రతిజ్ఞా వచనంబులు నుడువుటను సుఖంబు
గ నిచ్చలుంగూర్చుండుమని కరతలంబునఁజఱచి యగపఱుపంబడిన తొడ
యందె నీకు మిత్తిహత్తునని ద్రోవది దుర్యోధనునకు శాపంబిడుటను భ
యంబుచేఁ దిరస్కృతులగు నంధ దంపతులకై తొల్లిటియట్ల తనరాజ్యంబు
నర్పించి యింద్రప్రస్థంబునకు నరిగెడు నయ్యుధిష్ఠిరుండు కృతాలోచనుల
గు శత్రువులు పిలువఁగ దైవంబు తనకంఠంబునఁ గేలుంగీలించి రావించి
నటుల మధ్యమార్గంబునుండి వెండియుఁ దత్సభకుం బుత్తెంచె. 55

చ. నయగుణవర్యుఁడయ్యుయము • నందనుఁడప్డుగ్రహాభివిష్టుఁడై
నయటుల వెండియున్ సుబల • నందనుతోడను నీచసేవితం
బయినది యాచునెద్దిప్రథ • మాక్షరమున్ విడనాడుచుంబణం
బయినదొయట్టిదేవనవి • హారమొనర్చుటకుం బ్రవర్తిలెన్. 56

ఆ.గీ. జూదమెఱఁగినట్టి • సుబలజుండు స్వవశ
గతములైనపాశ • కలను వేసి

---

56. దేవనవిహారము=ద్యూతక్రీడ.

యాడఁగనతమువిజ ♦ యపురస్ఫుతుండయ్యు
యమసుతుండు తచ్చ ♦ రమునొందె. 57

సీ. పిమ్మటనత్యవ్ర ♦ తమ్ముగల్గినధర్మ
సూతిపుత్ర్యర్థిగ్ప ♦ హీతమైన
యీనేలనొకక్షణం ♦ బైననునిల్వరా
దని లేచిలోఁగుందు ♦ తనజననిని
విదురుకేలుననుంచి ♦ స్వీయానుజులతోడ
దారతోడనుపాద ♦ చారియగుచుఁ
బ్రాపించెవనములఁ ♦ బౌరులుదుఃఖించి
కనులతోవదలిరి ♦ వనములపుడు

ఆ.గీ. కోనత్రోవనెదుటఁ ♦ గూర్చున్నమృగములు
లేచిదోనలువిల్ల ♦ లిగియుశాంతుఁ
డైనయమజువలువ ♦ నవిమోముచేతమూ
రుకొనెనెమరచేఁజు ♦ బుకముగదుర. 58

గీ. ధూళినిండియున్న ♦ త్రోవనుఘటనన్ని
భములు సొబగులతని ♦ పాదరేఖ
లలరెనువనదేవ ♦ తలుభక్తిఁదెచ్చిన
పాద్యజలముగలుగు ♦ పనఁటులనఁగ. 59

వ. అప్పాండవులు క్రమంబున ననేకవనంబులన్ దాఁటి జహ్నుమౌని వీను దారిని బాఱుటవలన నేర్చినగమన విశేషములనందగు గభీరావర్తంబుల తో సేవకజనవారంబునుండి తొలఁగింపఁబడిన సంసారచక్రంబులఁజూచున్నట్లుగఁ జెన్నలరి యెట్టదమ్మియను నెమ్మొగమ్మున జనించినట్లున్న జక్రవకవపలుకులచేఁ దనపుత్రుండగు భీష్మునిపొగలంబడుగుచున్నది నంగఁజెలంగు గంగానది కుఱంగటకరిగి యచట నారాతిరింగడపిరి పర నంబున ననుచరులగు యజ్వలుమిగుల క్షుధార్తులగుచుండ వారింబ్రోచుట కుఁ బవిత్రంబులగు స్తోత్రంబులతో సూర్యునింబ్రార్థింపఁగ నతండు ప్రస న్నుండై యొసంగిన యక్షయాన్నపాత్రంబును దమ కళత్రంబగు ద్రౌ పది కిచ్చిరి. 60

58. వనములు=అడవులును ; ఉదకములును.

గీ. ఆదటను గామ్యక మనెడు ♦ నడవి కేఁగి
వారచట నుండ భీముఁడు ♦ బాహుయుద్ధ
మును నభిలషించు కిమ్మీరుఁ ♦ డను శవాశ
నాథ్యు నొందించె వెసఁ దదా ♦ హారదశను. 61

గీ. యమతనూజుఁడు కాపథా ♦ యాస మెఱుఁగ
కచట వెడలి ద్రుపదజతో ♦ నరుగుచుండి
ద్వైతవనమం దఖిలశుభ ♦ హేతువులగు
కందముల మును లొసఁగంగఁ ♦ గైకొనియెను. 62

గీ. ఆదటను పాండవులచట ♦ వ్యాసమునిప
దాబ్జములనుండి ప్రసరించు ♦ నట్టి గోళ్ళ
రుచులచేతను నవపుష్ప ♦ నిచయములను
బొడమఁజేసిరి స్వజటల ♦ నెడి లతలకు. 63

గీ. పదపడి మునీంద్రుఁ డాకవి ♦ వాసభూమి
యనెడి స్వాతినిగూడు వాఁ ♦ డగుచునుండ
దుఃఖ మసియెడి క్షామత ♦ తోడ నున్న
వారి దృగ్దేశముల నతి ♦ వర్ష మయ్యె. 64

చ. అపుడు త్రికాలవేదియగు ♦ వ్యాసుఁడు భాసిలుచున్న యాత్మదే
హపురుచిచేత వర్షసము ♦ యాంబుధరంబుల నెల్లచోట్ల నై
ర్యపటుతఁగూర్చుచున్ గురవ ♦ యన్ పృథుశబ్దము నొందినన్ స్వనా
జ్ఞపుణత నమ్మహాకృతుల ♦ నెక్కొనఁజేసె నశోకరూపతన్. 65

గీ. విజయుఁడు ప్రతిశ్రుతి యనెడు ♦ విద్య వ్యాస
మునివలన నేర్చి ధర్మజు ♦ ననుమతిఁ గొని

---

64. కవి=పండితుఁడును; శుక్రుఁడును.

65. కురవయనుశబ్దము=కుత్సితధ్వని చేయు నాసికిని; వృక్షవిశేషము నకును; కురువంశస్థులకును. అశోకశబ్దము=దుఃఖరహితునకును; వృక్షవిశేషమునకును.

హిమగిరికి నేఁగెఁ గరుణాబ్ధి • యీశ్వరుని ప
దార్చన మొనర్చి పాశుప • తాస్త్రమొంద.

సీ. ఏనగంబందు హి • మానీభరం బౌట
ఋక్షు లన్నల కఖి • లాంగములును
గొనబులై యుండంగ • గోర్వెచ్చనై యున్న
కచములం దెంతయుఁ • గూడుకొనిరి
ఏ యద్రి వత్సత్వ • నెనసి భూమీరత్న
తతి కాంతిపూరముల్ • ద్రావి తనిసి
హరితాళ వప్రని • ర్ఝరమిషచే గుహా
నవములనుండి క్ర • క్కనటులుండు

తే. నట్టి హిమగిరిపై నెక్కి • నతని ఘర్మ
జలకణగణంబు నెడి ముఖ • జలరుహమక
రందమును సమీరణకిశో • రకుఁడు వేగ
ముగను గ్రోలి ద్విరేఫత్వ • ముఁ బ్రకటించె.

గీ. అచట విజయుఁడు లోకత్ర • యపితలగు శి
వాఖ్యుల మహస్సు లొక్కఁడే • హంబగుటకు
మూలమై యట్లు గోరెడు • మునియుగముల
పూజలొందు తపోవనం • బునకుఁ బ్రమొక్కె.

గీ. ఆవనిం గ్రీడి తనచెంత • కరుగు శంభు
వృషభమున కిడు కానకై • యొసఁగు దర్భ
నివహమున్నిని గొని మది • శివపదములఁ
జేర్చి ఘోరతపంబును • జేయఁదొడఁగె.

గీ. తపమొనర్చెడి విధియందు • నిపుణుఁడైన
క్రీడి రిపుజితభువిని స్వ • కీయపదము
నంతయును నిల్ప నిందింప • నట్టివాఁడ
నంగఁ బాదాగ్రభాగంబు • నను నిలిచెను.

గీ. తననుగుట భానుతతులచే • తను దపించు
నరుకైపై దృష్టి నిల్పువాఁ • డైన యతని

నగ్ని వెండియు భుజయింప • నడవి నొసఁగు
మని ప్రియత నెల్లెడలఁ జుట్టి • నట్టులుండె. 71

గీ. ఆతఁడు తపోవిధి ధనంజ • యత్వ బాంధ
వమునఁ బోలెను దనచుట్టు • వహ్ని నిలిపె
ఓయి రవి నీవు రిపునిరా • ధేయుఁ గంటి
వను కినుకఁ బోలె రవియందు • నునిచె దృష్టి. 72

గీ. వ్యాసముని యుపదేశించి • నట్టి మంత్ర
భాగముల నాత్మశివుని సే • వ నొనరుపుచుఁ
దవము చేఁ దానొకండె స • ప్తఋషులను జ
యించుటకనంగ సప్తత్వ • మెనయుచుండె. 73

గీ. పంచులాకులు జలమును • వాయువును భు
జించుట క్రమంబుగాను • వర్జించితపము
నర్చనీక్రీడికక్షగు • ణము విషయము
లందులోలతఁ గనదుక • రాగ్రమునను. 74

గీ. అర్జునుండు తపంబుచే • హరునిసదయు
గానొనర్చుచు ఫలములు • గైకొనంగ
వాంఛనొందినవాఁడన • బాహువెత్తి
నేలపైని బదాగ్రంబె • నిలిపియుండె. 75

గీ. నిశ్చలముగఁ బవనము బం • ధించి తపము
నొనరిచెడి క్రీడితలనుండి • యుద్యమమయి
మిణుఁగురులుల్ గ్రమ్మ దిశలందు • మెలఁగు క్రొత్త
పొగగమి ధనంజయాఖ్యను • నెగడఁజేసె. 76

గీ. పిదప ముజ్జగముల ఱేఁడు • సదయుఁడు నగు
భవుఁడు సభ నారదోక్తుల • వలనఁ దత్త

72. ధనంజయశబ్దము=అగ్నికిని; అర్జునునకును.
73. సప్తత్వము=జటతోఁగూడియుండుట; ప్త=అనఁగా జట.
74. అక్షగుణము=ఇంద్రియముల స్వభావము; జపమాలికయు.

పతిప్రభావము విని గౌరి ♦ వానిఁ జూడఁ
దలఁప నరుకోర్కె నిడఁగ లు ♦ బ్ధకత నొందె. 77

ఉ. ఆగిరిజామహేశులు గ ♦ జాననగండ మదంపుబొట్టులన్
బాగుగఁ బెట్టి శక్తిధర ♦ వాహనబర్హిణపింఛముల్ శిరో
భాగముఁ జూర్చి గంగదరి ♦ వర్ధిలు చెట్ల దళాళి వస్త్రముల్
గాఁగ ధరించి వింటులను ♦ గైకొని పొల్చిరి కూటభిల్లులై. 78

గీ. శబరతం బొందు పుంవర ♦ శైలికశశి
ఖండమునుండి కట్టెనా ♦ కదళకార
ఘటనమప్పుడు శివమస్త ♦ కమునభూష
యైనశశిఖండము శిఖండ ♦ మగుటచేత. 79

వ. అప్పుడు కైలాసశైల శిఖరంబునుండి వెడలుచుండఁగ నిది యేమని సంశయించియు వారికనుసారంబులగు వేషంబులన్ ధరింపననుమతించి ప్రమథగణంబులు పరివారంబులై కొలువఁగ సమస్తవేదంబులు వేఁటజాగిలంబులై పుచ్ఛంబులెత్తి యాడించుచు నిటులటులఁ బరుగులెట్టుచు దూరగమనశ్రమంబున నోరు దెఱచి వ్రేలఁబడు జిహ్వాగ్రంబునుండి వ్రాలెడు లాలాబిందువులచే నదీవిస్రోవను మిగులఁ బావనంబొనర్పుచుఁ గమదట్టంబులగు నిట్టూర్పుల తోనవయవంబులం గదలించుకొనుచు నందున్న పొదరిండులందు మృగవిశేషంబులను వెదకి వెదకి హుంకరించుచు నవి తమ యురుగలంకుల మెలంగుచుండ దీపకమృగంబు బలెనున్న కరధృతకురంగడింభకంబుతోడం గూడ వెంబనంటి నటించువారై తాము వేయు ప్రతియడుగునందును వనదేవతలిడుపుడుకుఁ బ్రమాఁకటలరులాస్తరణంబులుగఁ గలదియై హిమశైత్యబాధావర్జితంబగు మంచుమలచరియ తెరువున విలాసంబుగ సంచరించుచుండఁగ మున్నెన్నఁడునుఁ గనంబడని వీరెవ్వరు మనవనంబాక్రమించుచుండిరని క్రోధకులత్వంబుచేనివారింప నిచ్చగించియుఁ దేజోవిశేషంబులఁ జూచిభగ్న

---

77. లుబ్ధకత—[illegible]మును; కిరాతరూపమును.

7[illegible] [illegible]తత్వమును; శవర్ణము ఖ్యాత్వమును; శిఖండము = నెమిలి [illegible]ము.

యత్నులగు నిశరకిరాతదంపతులెంతయుఁ దమ్ముం జూచుచుండ నచటిముని పుంజంబులు దమయంజలులను జటాలతలకు మొదళ్ళంగల చిపుళ్ళుగాఁ గూర్చుచుఁ బుడమియందును; గగనంబున విమానంబులు నిలిపి దేవతలును నానంద బాష్పంబులతోఁ గూడ జయజయశబ్దంబులం గురిపించుచుండ జగంబుల కాదిదంపతులగు నప్పార్వతీపరమేశులు వినయయుక్తంబుగఁ గూర్చున్న యర్జునుని తపోవనసీమకు మెల్లమెల్లనఁ జనియచ్చట. 80

సీ. అడుగుల దాఁకఁ ద్రేలఁబడు ♦ నట్టిజడల్ గలవాని నూర్ధ్వముం
గడుకొనినట్టి బాహువులు ♦ గల్గినవాని మహాతపఃకృశాం
గుఁడగుచు నెండమాత్రము నె ♦ ద్రోలెడువాని మునీంద్రుఁ గ్రీడిఁ జే
ముడిఁగనఁ బుత్రిపత్నులత ♦ మూఁడువిధంబుల నయ్యె గౌరకిన్. 81

క. డెక్కలతో నిలఁ ద్రవ్వుచు
ముక్కున ఘూత్కృతిని ఘూర ♦ ముగ నొనరుపుచున్
మిక్కుటము గుకోపంబున
నొక్కకిటి కిరీటియాశ్ర ♦ మోర్వికి వచ్చెన్. 82

ఉ. దారుణదేహయుక్తమగు ♦ దానిని జూచి మృగంపుడింభముల్
భీరువులై కిరీటి కటి ♦ వేష్టితవల్కలపాళి చాఁటు నం
జేరఁగ బుల్లుమొత్తము వి ♦ శేషరవంబులఁ బాఱఁ గాఁ దపో
ధారణముం ద్యజించుచుఁ బృ ♦ థాతనయుండు ధనుస్సుఁ గైకొనెన్. 83

గీ. దంష్ట్రిని వధింపఁ దలఁచి పృ ♦ థాసుతుండు
నారి ధ్వనిఁ జేసి వెసను జ ♦ నంగ నపుడె
విల్లు చేఁబూని సహచర ♦ ీతతితోడ
దానిఁ దఱుముచు శబరుండు ♦ గానఁబడియె.

గీ. అర్జునుఁడా నేను దఱిమిన ♦ యట్టి దంష్ట్రి
పైని శరము విడువకు మె ♦ ల్లైన నేఁగు
మను శబరు పలుక మదికి ల ♦ [illegible]ంబు
కతఁడు కిటి నస్త్రమునకు [illegible] 110

[illegible] జనింపఁగఁ [illegible] లుచుం

---

85. లక్ష్యము= [illegible] ♦ [illegible]గలతాళ్ళఁబూని తెంట బ

గీ. [illegible]స్త్రైన వనవసంస్థి ♦ యొసఁగలుగందు
[illegible] చేసిన శరముల్ ♦ వడిగ దాని
[illegible] వసుముగ విభ ♦ జించి మెసవె
[illegible] పితృధనముఁ బం ♦ చుకొనినట్లు. 8

వ. [illegible] వస్తునుం [illegible] కోపించియుఁ దపంబునం దగు శమంబుచే నించు [illegible]గా నిట్లనియె. 8

ఉ. [illegible] మదాశ్రమము ♦ నొందిన నటించిన సూకరంబు ముక్
[illegible]లక్ష్యముం బొరసి ♦ నక్ వధియించితి వందుచే నినుక్
[illegible]జాలినను ♦ నేను ధనుస్సునఁ గూల్పఁజాలినక్
[illegible] నిప్పుడు త ♦ పోధృతిచేత భుజాబలంబుచేక్. 8

వ. [illegible]ంబున వస్తునని మనోదర్ప రసప్రవాహం బనందగు వాక్యసర [illegible] ప్రత్యుత్తరంబుఁ జెప్పందొడంగె. 8

[illegible] వృత్తిచేత
[illegible] బొనరుచు టది
[illegible] శతవిధములఁ
[illegible] చెప్పుమీవు. 9

వ. [illegible] నేను [illegible]కులాచారంబుఁ దప్ప లేదు నీవు స్వధర్మంబుఁ ద[illegible] [illegible]బునందును బాహువునందు నాత్మశక్తి ప్లాఘిమాన[illegible] [illegible] ప్రకాశించుచుండె. 9

[illegible] గా ♦ న్పించె జంతు
[illegible]ముగఁ ♦ బూనిన దయి
[illegible] ♦ దంష్ట్రిఁ దునుమ
[illegible] ♦ న్పడుచునుండె. 9
[illegible] ♦ నిటుల రమ్ము
[illegible]
[illegible] కిరాత[illegible]
[illegible] వర్ణము [illegible] 9

వ. ఇట్లు శివుండు దర్పోద్రేకంబుగ వాదించుటచే సంతాపాన్వితుండై కౌంతే
యుండు వెండియు ననిర్వాచ్యంబగు వాక్యంబు నిత్తెఱంగున వక్కాణించె.

ఉ. ఓయికిరాతనీచమద ♦ యుక్తుఁడవై స్వజనానుమోదముం
జేయుచు నివ్విధంబుగ వ ♦ చించితి వక్కట నన్ సమీపసం
స్థాయినిరాయెననీయతివ ♦ సచ్ఛవణాభరణంబు చెక్కలిం
బాయక మిత్రమా చునిలు ♦ వన్ సహియింపవు నిశ్చయంబుగన్. 95

చ. మునియిటులన్ శ్రవఃపరుష ♦ ముల్గ వచించినయట్టి వాక్యముల్
వినిసకలంబు నోప్రమథ ♦ బృందము డెందము నందుఁగిన్కచే
దనుమఁదలంచియున్ శివవ ♦ ధూటికచెక్కిలిఁ గులుకన్నవ్వె?
మునుగని తూణిలోనిశర ♦ మున్ సగమున్ గయిబూనివ రి

క. తరువాత శబరవరకరు
వరులిరువురు శితశరాగ్ర ♦ పల్లవములచే
సురదృష్టిపథముఁగప్పఁగ
దురమొనరిచిరధికభయము ♦ దోఁచెడివెసతో

ఆ. క్రీడివీనులందు ♦ వ్రేలెడిజపమాల
యొరయగరులకట్లు ♦ విరిసినశర ...గువా
తతులశివునిఁగప్పెఁ ♦ దత్ప్రతిమాలింగ ...నందనుం
మునసు మోతకరముల ♦ నునిచినట్లు. ...కొంగనెన్. 108

క. హరుఁడలిగినవానివలెన్ ...త...ముల్
శరయుతముగ విల్లుఁబూన ♦ సతియును శంకం ...స్వకి
బౌరయుచుఁ గిరిడికి క్షేమం ...పుమార్గమున్
బిరవొంద జపించె యాత ♦ ఇషువనెడు శ్రుతి ...షపింబడెన్. 109

ఆ, శివుఁడు వింటినారిఁ ♦ జెచ్చెరఁ బూనియు
నర్జునునిపయిం గ్రు ♦ పాబ్ధి యగుచు
శరములేసెఁ గొన్ని ♦ స్పర్శమాత్ర[illegible]ను
నాడలఁ గొన్ని తగిలి ♦ విడుచు[illegible]డుఁబోలె. 110

గీ. పార్థశరములు శంభుని [illegible] జనింపఁగఁ [illegible]లుచుం
వెండియును దృష్టిపథ[illegible] ♦ కుంగలతావ్రలఁబూని తెంట్ల బ

ణచ్చట యుదారుఁ డైన ... యుట్టికవచకుండ
చెందునె వరికాళకుని ... కొనం • గుమనియడిగె
ఉ. తూపులుతూణయుగ్మమున ... ంబునఁబలికి
గోపమునొందివక్రతను • గూడిన • శక్తిఁగొనియె
యేపగుగాయమొప్పఘటి • యిం...
...వియగుటను
చాపముతోడమోదెఁదగ • శంభు...
ధనువునఁదాడితమగుశం
ఉ. ... లఁదెగ
...తలపైనుండివెడలి • ...
నా... దుర్నకు నొనఁగె. 101
...క్యంబులు ...
నే శపియి...
...దువులవ ...న • వైత్రిపచే గళితంబులైచిరా
బో శమియింత...
...పరఁ... • శేషభరంబుల పోలెకనున్నవై
వ. ఇవ్విధంబున నర్జును...
...ను • రదుర్నినుమంబులు గ్రివ్వఁబూనెన
నాకర్ణించి శివుండును...
...కటియె • కాదలయంగములున్ సుగంధమున్. 103
గీ. ఓయి మృదుబుద్ధివై ...
...ల్ • గలిగియుండఁ
వనములో నిట్టి మృగ...
...య • కనకభూష
శబరకులధర్మ మని...
... • మందుహేతు
జెప్పిరి మునులకొ...
వ. అందువలన నేను ...బె • యగుఘర్నిమముగ. 10
తివి కావున నీత...న • కేఁగెదనంచును వజ్రికర్ణుతోఁ
జెంతదూరంబుగఁ ...టను • ధర్మను గీలొకని వేల్పు లచ్చరల్
గీ. నీతపము శుద్ధము...ను ... • లోపలఁదేని కథక్ నుతించెనప్ప
...దెచ్చుటమానుచు నాలకింపఁగక్. 10
... • మనెమునడవి
... వారింప ... • వెంటరాఁగ
• ని... నంగ
... మ; కిరాత... 10
... మునుః శవర్ణముఖ్యాత...
...మ

వ. అవ్వనంబునం దొకనాఁడొక బ్రాహ్మణుండు మహానుభావులార నాదు హోమసాధనం బపహరించి యొకకురంగం బిట్లుగఁ బరుగెత్తుచున్నదని తమ యాశ్రమద్వారంబున మొఱపెట్టఁగ నతనిశోకంబు నివారింప ధనుస్సుఁ గుండలాకృతిం గావించి యప్పాండవులు వెంటనంటి పరుగెత్తుచుండ నప్పుడు తనకిరుగెలంకులం గలలతలు దాఁకుటం జివుళ్ళు మొత్తంబు హత్తుకొనఁగ దాఁటుల వేగంబునఁ బాదముగాడ్పులచే వెలి[illegible]గెడునగ్నిజ్వాలాంకురంబులం బోలు పొందినట్లున్న యరణింగొమ్మ[illegible]నదై కొన్ని యడుగులందు దొరకువడినట్లుగను గొన్ని యడుగులందు ముగి[illegible]వడనియట్లుగను జిత్రగమనంబున మెలంగుచు నజేయం బైన యాకుర[illegible]గంబు వీరిని దూరంబుగఁ దోడ్కొనిపోయి తానదృశ్యం బయ్యెఁ బిమ్మట[illegible] నుదుటను దపింపంజేయు సూర్యుండును నఖంబులకు వెచ్చనైయున్న ధూళియుఁ గల యాకాశభూములచే దప్పినొదవించు ప్రభావంబునందగు మధ్యా[illegible]ంబునఁ బరికృతార్థం బు బలెజలంబు నిట్టట్టుగ వెదకుచున్న తమ్ములతోఁగూడ ధర్మజుండు విశాలంబగు నొకవృక్షంబు మొదటను దానినీడం బలె మెల్లమెల్లనం జేరుకొనియె.

ఉ. ఆతరుమూలముల్ నిలువ ◆ నంబుజగంధము గల్గియున్న దౌ
వాతచయంబుచేతఁ దెలు ◆ పంబగు దిక్కున నీళ్ళు[illegible]ఁగువా
రై తన తమ్ములెల్లఁ దడ ◆ యంగడుఁ జింతిలి ధర్మనందనుం
డా తెరువంటియేగుచు మ ◆ హత్తరమౌ నొక వాపికం గనెన్. 108

ఉ. దానితటప్రదేశమునఁ ◆ దామరరేకులు గేలఁ బాత్రముల్
గాను ధరించుచున్ వరుస ◆ గంబడియుండిన వీరి[illegible]స్వకీ
యానుజులం గనుంగొనుచు ◆ నశ్రులచే మునుజూపు మార్గముల్
బూనినయట్టులున్న యమ ◆ పుత్రుని మేను వెసన్ ఘువింబడెన్. 109

గీ. అధికవత్సలుఁడును నిశ్చ ◆ లాంగుఁడగుచు
వడిగమూర్ఛితుఁడగు ధర్మ ◆ జుఁడుగనుపడె
నపుడు తమ్ములు ప్రాపించు ◆ నట్టి దశను
బంచుకొని తానును వహించు ◆ వాఁడుఁబోలె. 110

ఉ. అత్తఱియందు నాసికకు ◆ [illegible]శ జనింపఁగఁ [illegible]లుచుం
గొత్తవిరైన పద్మముల ◆ కుంగలతాప్తలఁ బూని తెంట్లు బ

ల్మొత్తపు సేవనొంది వని ♦ లోపలివాపి మహోర్మికావళిన్
హత్తినమారుతంబులు య ♦ మాత్మజుఁ జేసెను లబ్ధచేతనున్. 111

వ. పిమ్మట ధర్మనందనుండు గొంచెము లేచి రొల్లకడలను సర్వశూన్యంబులుగా విలోకించుచు మెల్లమెల్లన సోదరులచెంత కరిగి శోకంబుచే వణఁకెడు కరాగ్రంబుతో వారలం గ్రమంబుగ సంస్పృశించి దురవగాహంబగు నకొలనును వనమృగంబులకును బక్షులకును సులభంబుగ నీరుగ్రోలుటకై నిండించువాఁడుంబోలె [illegible]లను వషించుచు నిట్లుగ విలపింపం దొడంగె. 112

మత్తకోకిల. వీరులార మిమ [illegible] వధింపఁగ ♦ వేల్పులైన సమర్థులా
వారుగారిఁక నన్యులన్ సుడు ♦ వంగ నేటికి నిప్పుడె
వ్వారలిక్కడ మీకు నీదుర ♦ వస్థ నొందఁగఁ జేసి యు
న్నారు హా పరలోకయానము ♦ నన్ను మాన్పుట యొప్పునే 113

గీ. కరుణ లేనిది దైవము ♦ కఠినచర్య
మాతృముఖము నెఱుంగని ♦ మాద్రిసుతులు
కందమూలఫలాళి భ ♦ క్షణమొనర్చి
వనినినాతోఁ జరింపనో ♦ ర్వనిదియగుట. 114

గీ. నీవు వ్రణములఁ బడకరొ ♦ నీలకంఠు
శిరమునన్ వ్రణమును ఘటిం ♦ చితివి పార్థ
యట్టి నీయాయువున ప్రాణం ♦ బావహిల్లఁ
జేసె నెవ్వాఁడు యుద్ధము ♦ సేయకుండ. 115

చ. అరివరబాహుయుద్ధసము ♦ దంచితబాహుఁడవున్ సుకీర్తికా
కరమవు భీమ నీకిపుడు ♦ గల్గిన దుర్దశ నేకచక్రమున్
పురిజనులాలకించి సత ♦ ముం గడుఁ గుందున ధార్తరాష్ట్రులుం
బొరసెడు ప్రీతి నశ్రువులఁ ♦ బూన్చెడు కాలమిదయ్యె దుష్టతన్. 116

ఉ. ఏనును బాణముల్ విడుతు ♦ నేనిఁక మాచరితం బెఱుంగఁగా
లేనిదియా చుద్రౌపది బ ♦ లిష్ఠమృగంబులచే భుజింపఁగా
నానమమాద్రికుంతి యహ ♦ హావనభూమిరొ మీకుఁ బుత్రసం
తానము నొందఁ జేయఁగను ♦ దన్మృతిఁ బూన్పను స్థానమైచనెన్. 117

సీ. హరిణకులంబులో మొదటి ♦ దౌనెలజింకకు నాత్మజాతికో
పరసముఁగల్గఁజేయుచును ♦ వజ్రిధరాత్మజుకేలు దమ్మియం
దిరవగు విల్లునైనగణి ♦ యింపకమా కులహానిసేయనీ
హరిణము వచ్చెనిక్కడకు ♦ నయ్యయొ యేస్థలమందునున్నదో. 118

తే. ఇట్లువిలపించి ధర్మజుం ♦ డీసరస్సు
తోయమేవీరిమృతికిహే ♦ తువనియెంచి
తానునానఁగ యత్నింపఁ ♦ గానదృశ్యుఁ
డగుమహాత్ముఁడు దివినుండి ♦ యనెదృఢముగ. 119

తే. రాజనావాక్యముల కుత్త ♦ రంబులిడక
యిచటజలమానఁగాఁజాలఁ ♦ డీశుఁడైన
వీరునాపల్కు వినక గ ♦ ర్వించిజలముఁ
ద్రావియప్పుడెదీర్ఘ ని ♦ ద్రను బొరసిరి. 120

ఉ. అందులకుత్తరంబులిడి ♦ యంబువు గ్రోలుమనంగయక్షుచే
నందెడి ప్రశ్నపంక్తికి య ♦ మాత్మజుఁడవ్వనదేవతాళిమె
చ్చందగుచున్ ఘనంబులగు ♦ స్వప్రతివాక్కుల తోడలేచెన
య్యందుకరాళికై యలల ♦ బృందముతోనగు నబ్ధికైవడిన్. 121

వ. అటుపిమ్మట. 122

చ. కటిపయివేల్పులునట్లుగను ♦ గట్టిన వల్కలముల్ జెలంగఁగా
జటలుధరించి సుందరహ ♦ సంబును జందెములుం దగన్ శిర
స్తటమున భూషణంబులు గ ♦ దర్భలుదాల్చిన వేల్పుమింటిమీ
దటఁబొలుపొంది క్రిందడిగి ♦ ధర్మతనూజునిమ్రోలఁగన్పడెన్. 123

వ. అద్దేవుండచట జగంబులన్ మించిన దైపున్నపు శందురుం బిలుచుదన్న స్వతేజంబునంబోలె హస్తపద్మయుగళంబు ముకుళింపంజేసిన యాత్మజుని ననురాగపూర్ణంజేయ నిట్లు వచించె నోయితనయుఁడ నేను యముఁడ నివ్వుడు వగతులొసంగిన బహువిధవనవాస దుఃఖమనుభవించెడి నీస్వభావంబుం బరీక్షింప నిచ్ఛగించినవాఁడనై యిట్లుగనాచరించితిని గావున ననేకప్రకారంబులం బరిశీలితంబగు నీ స్వభావంబుచేతను సముచితంబులగు ప్రశ్నోత్తరంబులచేతను బ్రసన్నుండనైతినగుటవలన నాయనుగ్ర

హంబుచే నిద్రనుండి మేల్కొనిన వారుంబోలెఁ గ్రమ్మఱ లేచిన తమ్ముల తోఁగూడఁ బదుమూఁడవ వత్సరంబున నన్యరూపంబుం బ్రాపించియుండిన ని న్నెట్టివాఁడైన నెఱుంగకుండునని వరంబును నయ్యరణిని నబ్బురంబు చేఁ గను జెప్పలంగదల్పకున్నట్టి తన పుత్రునకై యొసంగి యద్దివ్యపురుషుం డదృశ్యుండయెం. 124

చ. అతిమహిమాన్వితుండయిన • యాభగవంతుని పల్కుచేత గా
ఢతరముదంబు నొందుచుఁ గడంక • నిజాశ్రమ భూమికిన్ సమా
గతులగు పాండునందనులకా • నన వాసపుఁగాలముం బరి
చ్యుతమయిపోయె నయ్యరణి • నొందిన బ్రాహ్మణుగుందుతోడుతన్. 125

మ. ధృతజాంబూనద చేల వాష్టికపయో • భృన్నీలపాదాంబుజా
శ్రితసుత్రామకిరీట భాఙ్మణిమరీ • చీజాలగీర్వాపరి
షత్కృతరాజద్వనమాలభ క్తజనరా • జిత్రాణనంశీలయా
దృతగోపాలక బాలఖేలదితిజ • శ్రేణీవిఘాలాహరీ. 126

క. అత్యుగ్రరూపసోమక
దైత్యాద్భుతకూటయంత్ర • తంత్రారంభ
ప్రత్యూహదమత్స్యాకృతి
నిత్యోత్సవతతిసమేత • నిగమత్రాతా. 127

భుజంగప్రయాతము. యశోదాసుపుత్రాసి • తాంభోజనేత్రా
నిశాటౌఘజైత్రాము • నిస్తోత్రపాత్రా
ప్రశాంత స్వరూపావి • రాజత్కలాపా
భృశోచ్చండరోపావ • రిష్టానులాపా. 128

గద్య.

ఇది శ్రీమదమరరమణ కరుణాకటాక్ష లబ్ధకవితా చాతురీధురీణా
ల్లమరాజాన్వయమాలికా రత్నాపస్తంబ సూత్రారామ
ద్రావిడ ముఖ్యహరితస గోత్రపవిత్ర సుబ్రహ్మ
ణ్యకవిపుత్ర విద్వజ్జనవిధేయ రంగశాయి
కవినామధేయ ప్రణీతంబైన శ్రీమ
దాంధ్ర చంపూభారతంబునం
దుఁ బంచమస్తబకము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ రామ

శ్రీమదాంధ్రచంపూభారతము

షష్ఠస్తబకము.

క. శ్రీరుక్మిణీ సతీకర
వారిజసంసేవ్యమాన ♦ పాదకిసలయా
వారాహరూపభరితా
పారమహీవలయమాని ♦ వరహృన్నిలయా ! 1

వ. అవధరింపుము. 2

గీ. ఆదటను వేషధారులై ♦ యంత్యవత్స
రముగ డుపఁ గోరి పాండవుల్ ♦ రవియొసంగిన
భాండమునఁ జిరకాలంబు ♦ నుండి పెరుఁగు
ననుచరులఁ బలెవిడిచిర ♦ వ్వనతలంబు. 3

వ. అనంతరం బప్పాండవు లగస్త్యవచన కాఠిన్యంబుచేఁ గొండచిలువరూపుం బ్రాపించిన నహుషునిక్ జఠరాగ్ని నివారణంబుకయి ప్రపంచసంవత్సరంబుల నీరంబుఁ గోరిన యజ్జడదారి కిసుకంబాడమిన శాపంబనెడి కడలినుండి యుత్తరంబులచే దాఁటించి యానహుషువలనఁ దన విధిగతంబగు వనవాస దుఃఖంబు మఱచియున్నట్టి ద్రౌపదితోడం గూడ సహింప నశక్యంబగు తమ తేజంబు మాటుపఱచు నేర్పు నభ్యసింపఁ గోరువారుంబోలె విరాటనగరంబునకు నించుక సమీపమునఁ బితృవనస్థంబగు శమీవృక్షంబుక్రిందకుం జేరుకొనిరి. 4

గీ. వారుక్రమముగ విరటుని ♦ పట్టణంపు
చెంతభయద పితృవనముం ♦ జేరుకొనిరి

---

4. వ. ఉత్తరంబులు=ప్రతివాక్యములనెడి నావలు శ్లిష్టరూపకము.

సతికి ద్రోహమైన కీ ◆ చకులఁ జంపఁ
బోయెడిస్థలంబుఁ గన నిచ్చ ◆ నోయనంగ. 5

గీ. ఇమ్మహా వీరులచ్చట ◆ జమ్మిచెట్టు
పైని దన్మర్త్యులసదగ్ని ◆ తోనెనయగు
శస్త్రతతినుంచి యన్యవే ◆ షంబు బలెను
గనిరి తుంగధ్వజము విరా ◆ టుని పురంబు. 6

గీ. శమనతనయుఁడు నీచతో ◆ చ్చతలయుండుఁ
దనదు సమతను జూపఁగఁ ◆ దలఁచువాఁడో
యనఁగఁ గ్రమముగను బరమ ◆ హంసయయ్యు
నాక్షణమునందె కంకత్వ ◆ మందియుండె. 7

గీ. అట్టివేషంబుగల జము ◆ పట్టిఁ జూచి
ద్రుపదసుతతొల్లి యర్జును ◆ తపసితనము
బలె నితని యతితయు నాకుఁ ◆ బరయఁగనొక
సవతిఁ గూర్చునో యంచును ◆ శంకనొందె. 8

గీ. శమనజుండు త్రిదండకా ◆ షాయవస్త్ర
సకరిమండలువులఁ బూని ◆ జపమునఁ బెద
వులను గదలించుచును బాదు ◆ కలను దొడిగి
యోలగంబున విరటుని ◆ మ్రోలనిలిచె. 9

క. విరటుఁడు యతివేషయుధి
ష్ఠిరుఁగనుఁగొని లేచివినయ ◆ చిత్రములనెదం
బొరసి స్వశిరమునఁ దత్పా
దరజముని డెఁ బీఠమంద ◆ తనిమగుడనిడెన్. 10

గీ. పిమ్మటను దుష్టవీర గ ◆ ర్వమ్ములణఁచు
ననిలతనయుఁడు ద్రోవది ◆ కాసపడిన

---

7. ప. పరమహంస=యతియు: శ్రేష్ఠహంసయు; కంకత్వము=కంకనామధారిత్వమును; గృధ్రభావమును.

11. ప. దర్వీకరము=గరిటెతోఁ గూడిన హస్తమును; పామును; సూదత=పాచకత్వమును; మారకత్వమును.

కీచకుని ప్రాణవాయువుల్ ♦ కెడపనాయనఁ
దాను దర్వీకరమున సూ ♦ దతను దెలిపె. 11

గీ. అర్చ్యుఁడగు తండ్రి నెచ్చెలి ననుదినంబుఁ
గట్టెలను బెట్టి తపియింపఁ ♦ గనాయనంగఁ
బాచకాకృతిద్యైన య ♦ ప్పవనజుండు
పెనముఁ జేఁబూని చేరెను ♦ విరటుకడకు. 12

ఆ. గీ. సంచరించెడి కుల ♦ శైల శృంగముఁ బోలు
ననిలసుతుఁడు వచ్చి ♦ నపుడు విరటు
నగరభూమియే వ ♦ ణంకుటకాక కీ
చకునెడమ భుజమును ♦ సారెవణఁకె. 13

క. ఘనుఁడగు భీముఁడు బానస
మున మెలఁగజనులకుఁ దగ బ్రి ♦ భువుగ విరటుఁడుం
చిన ననురక్తుం డై రుచిఁ
గొనఁదగు పాకములొనర్చి ♦ కొలిచెను వాసిన్. 14

గీ. స్త్రీత్వమొందుట వీరుల ♦ చేతనింద
పుంస్త్వధృతి యంతిపురములోఁ ♦ బొసఁగఁ జెలుచు
ననుట బలెముఖ్యముగఁ దగి ♦ నట్టి పేడి
తనమెనసి క్రీడి విరటుని ♦ దరికి నరిగె. 15

గీ. క్రీడి తాళ్ళముఁ గేల ధ ♦ రించి నృపగృ
హంబునందు వసించి క ♦ న్యలను దాండ
వింపఁజేసెను వని భృంగ ♦ విరుతకలిత
మలయపవనాంకురము లతి ♦ కలను బోలె. 16

గీ. నాధ్వజమునందుఁ జిహ్నసం ♦ జ్ఞనితఁడూనె
ననెడి ప్రేమాతిశయముచే ♦ నాగతుఁడగు
ననవిలుతుఁడో యనంగ ను ♦ న్న నకులుఁడును
మత్స్యపతిచెంతఁ జేరి న ♦ మస్కరించె. 17

క. ఆనకులునిఁజూచుచు భూ
మీనాథుఁడు నేత్రములని ♦ మీలనవృత్తిన్

మానితన మత్స్యపత్యభి
ధానమునకుఁ బ్రస్ఫుటా ♦ ర్థతఁ బొందించెన్. 18

క. శీతకరవంశభూషణ
మైతీక్ష్ణ పరాక్రముండు ♦ నగుచును తఱటుం
జేతఁగొనియున్న నకులుని
నాతఁడు తనయశ్వశాల ♦ కధిపతిఁ జేసెన్. 19

గీ. కొన్నిదినములు జరుగనీ ♦ గోవులగమి
యస్మదజ్ఞాతవసతికి ♦ నంత హేతు
వగునని యెఱుంగువాఁడన ♦ మిగుల ముదితుఁ
డైన సహదేవుఁడును జేని ♦ యాలఁ గాసె. 20

ఆ.గీ. వీటనుండఁ గోరి ♦ వేంచేసిన వనదే
వతనుబోలు ద్రుపద ♦ సుతయుఁ గ్రీడ
నార్థసుముఁ బోలిఁ ♦ నట్టి దంతపు దువ్వె
నఁ గొని వచ్చె నృపుని ♦ మగువదరికి. 21

క. సైరంధ్రియగు ద్రుపదజా
నారితలన్ వంచె జాతి ♦ నైచ్యమున సుదే
ష్ణారమణి ద్రౌపదీసతి
నారసి లజ్జా భరమున ♦ నదితల వంచెన్. 22

ఉ. ఈ ద్రుపదాత్మజాత వసు ♦ ధేశుని యంతిపురంబునందు మ
ర్యాదగ ముద్దరాండ్రి ♦ నఖిలాళ్యభినంద్యములై కడుంగ నం
గాఁ దగుచున్నవైన తిల ♦ కంబుల చేఁగయి సేసె నవ్వసం
తోదయ లక్ష్మిసొచ్చి విపి ♦ నోర్వరలం గయిసేసినట్లుగా. 23

వ. పిమ్మట స్వతంత్రయగు నప్పాంచాలి యాదృతకంకతంబు నత్యంత రసోత్పాదవచనంబు నధిక శోభానాటన పాటవంబు నాశ్రిత గంధర్వకులంబు

---

23. ప. ఆళి=చెలికత్తె; అళి=తుమ్మెద; తిలకము=బొట్టును: వృక్షవిశేషమును.

24. వ. కంకత=యుధిష్ఠిరత్వమును; దువ్వెనయు; రసశబ్దమునకు=సూషర్వ్యాదిరుచులును; శృంగారాదులును; అధికశబ్దమునకు=శ్రేష్ఠమైన

నాకలిత గోత్రాంతరంబునగు పంచవిధరూపంబుఁ బ్రకటించుచు నేవురు పతుల ననుసరించుచుండె. 24

క. జముపట్టి పాశకలచే
విమతుల ధృతరాష్ట్రసుతుల ♦ వెసగెలిచివివా
సము నొసఁగువాఁడు బలెను వ
సుమతీ వల్లభునితోడఁ ♦ జూదంబాడెన్. 25

వ. ఇవ్విధంబుగఁ దమతమ యుచితకృత్యంబులచే నొనగూర్చిన శిరఃకంపంబును దన ముసలితనంబునం జనించు శిరఃకంపంబుబలె నొందెడి నమ్మహీపాలునిచే సమ్మానితులగుచు నప్పాండవులు ప్రవాసప్రయాసంబుం దెలియకున్నట్లుగ వారలస్వరూపంబును నితరజను లచ్చటం దెలియకుండిరి పిమ్మట నొకనాఁడప్పురంబున మన్మథోత్సవంబునకై మద్యంబుఁ దెమ్మని సుధేష్ణ పంపఁగ నిండ్రభవనంబులో సమంబగు నివాసగృహంబున కేతెంచినదై దుశ్శాసనుని కరంబునం బొరసిన పరితాపదుఃఖంబునంబోలె మలినంబులగు పుట్టంబులంగట్టినదై గోరులనెడి చందురులచాయంగొలువ ననురాగంబునం బోలెఁ బాదాగ్రంబులకు నయననీలోత్పలంబు నెదుర్కొనుచుండఁ బద్మభ్రమంబున నరుదెంచు రాయంచకరణిఁ బరఁగు రజతపాత్రంబుఁ గరాగ్రంబునన్ ధరించియున్న యప్పాంచాలిని జూచి కీచకుండు తన తెలివి నలరువిలుతుండు దొలఁగింపఁగ శయ్యపైనుండి క్రిందకు డిగ్గి కుఱంగట కరుదెంచి కొంచెము తలవంచికొని యిట్లు నుడువందొడంగె. 26

క. ఈనిలయమె కడు భద్రం
బైనదిపుడు నీదు మృదుప ♦ దావేశముచే
మానిని తద్దయు ధన్యుఁడ
నేనునయితి నీదృగంత ♦ వీక్షణములచేన్. 27

గీ. సుందరీ నీవువచ్చి యా ♦ నందమనెడి
నగముపై నన్నుఁజేర్చితి ♦ వగుటచేత

దియు; శిరసునందు అనియు; నాటనశబ్దమునకు=కూర్చుటయు; నట్యమును; గంధర్వశబ్దమునకు=గుఱ్ఱమును; గంధర్వులనెడి సంజ్ఞయు గోత్రాశబ్దమునకు=ఆవులమందయు; సంజ్ఞయు.

నీదినము పూర్వపుణ్య ఫ • లోదయముల
సంపదలకుఁ బ్రసూతిఘ • సౌమయియుండె. 28

సీ. మాలినీ యిప్పు నీదు నా • మంపుసార్థ
కత కురులయందు లేదేల • కాకపోని
తావకాఖ్యా విలోమాక్ష • రావళికగు
నర్థమీ కురులకు భూష • యగుచునుండె. 29

గీ. చెలువ నీదుబాహు • వుల యనంగదతకు
గారణములు రెండు • గలవు వాని
లో నెలయఁగ నొకటి • లావణ్యమగుచుండు
రెండవయది తోఁచ • కుండెఁ జూడ. 30

గీ. అతివ జగమున జనుఁడవ • యవములందు
నించుక కొఱంతయేర్ప రూప • హీనుఁడగును
గాను సర్వము లేకున్న • దానవగుచు
నుండి రుచిరాంగివిగఁ దోఁచు • చుంటివీవు. 31

గీ. ఓతరుణి రొజ్ఞనైన నీ • వాతెఱపవ
డంబుగాదు చిగురుగాదు • బింబమెయగు
నీమొగము చందురుండగు • నేనియట్టి
చంద్రునకు బింబమది సహ • జమగు జగతి. 32

ఆ.గీ. పొలఁతి నీదుమోముఁ • దొలుత సరస్సునం
దంబు జాతినదుమ • నబ్జజుఁడు సృ
జింపమఱచి పిదపఁ • జింతించి తమ్ముల
పజ్జయందు హంస • పాదముంచె. 33

క. కూపతటమున వసించుచు
నేపురుషుఁ డపాయమొంద • డెందును జెపుమా
రూపవరఁశ్రీ నీనాభీ
కూపతటి వసించునతఁడు • గుపడకయుండెఁగా. 34

శా. సుందరి ముక్తెఱంగులుగ • శోభిల నిర్మితమౌచుఁ బూర్ణవ
ర్తింపఁగని చేవచేముదము • హెచ్చఁ బరస్పరముంగవుంగిలిం

బొందిన రాత్రియామముల ♦ మూఁటినిబోలిన వేణిఁబూనినా
విందుల సింహసంహనను ♦ నేనివియుక్తునిగాఁ దలంపఁగన్. 35

గీ. మగువ బహుధూళిగ్రమ్మఁగ ♦ మలినవయ్యె
నాసనంబు హరించుచు ♦ న్నావునీవు
హరుకినుక దగ్ధమగుచున్న ♦ మరునిమేని
పొగలు తనువెల్లఁ గాఱ్ఱన్న ♦ దగురతిబలె. 36

గీ. అబ్జముఖి బింబఫలతుల్య ♦ మైననీదు
మోవిరుచిఁ గొననాకను ♦ భావజశర
నిచయ పీడితుననుఁ బ్రోవ ♦ నీకునిట్టి
యోలమున సంశయములేని ♦ కాలమిదియె. 37

వ. ఇవ్విధంబుగ వాక్రుచ్చిన యాకీచకుని వచనంబులు వినినదియయ్యె ద్రౌ
పది తనచిత్తంబనెడి సంపెంగపువు గుత్తికి మన్మథవికారంబు భృంగంబు
భంగి నెసంగుచుండ మన్మథవికారంబనెడి చీకఁటికి వెన్నెలంబోలిన యొక
వాక్యంబు నిట్లు చెప్పందొడంగె. 38

గీ. నీవు కీచకయంతఃపు ♦ రీవనితలఁ
గూడుచును దాసిఁగోరితి ♦ కుత్సితమిది
లలితమగు కల్పసుమముల ♦ మెలఁగుతేఁటి
పితృవనద్రుమ సుమగుచ్ఛ ♦ తతికిఁజనునె. 39

క. కీచక పతివ్రతలకై
యేచపలత బలముచేత ♦ నెనయుజనులకా
లోచింపఁగ నదిమృతికర
మైచను నిష్టార్థసిద్ధి ♦ యగుటకుమున్నె. 40

క. తనశోభను తనశరసం
ఖ్యను వీరలుబూను చుండి ♦ రను నీర్ష్యనొనా
ననిశము మరుచేనలయికఁ
గను గంధర్వులధిపతులు ♦ గలరిలనాకున్. 41

---

35. ప. సింహ సంహననుఁడు=వరాంగరూప సంపన్నుఁడు; సింహ
బలుఁడును ;

గీ. బాహు బలశాలినరులు నా ♦ పతులు పరుల
వలనఁ దమరూపరక్షకే ♦ బలమెకాక
మానవంతులగుటను ప్రి ♦ మాద మెపుడుఁ
బొరయకుండఁగ నన్నును ♦ బ్రోచుచుండ్రు. 42

గీ. ఆకతంబున నిప్పుడీ ♦ యనుచితంపుఁ
ద్రోవనుచరించె దేనివా ♦ రు పటుకోప
శీలురగుచును నిన్నుద ♦ క్షిణపు మార్గ
మందుఁ జరియింపఁజేయుద ♦ నుందురనుమి. 43

క. ఈపగిదిని వాక్రిచ్చిన
ద్రౌపది సద్బుద్ధితోడఁ ♦ దగుచునుదనకుఁ
లోపలవతిఁలు చిత్త
వ్యాపారము మాడ్కినతని ♦ వదలుచు మఱలెఁ. 44

క. పరుగెత్తుచున్న ద్రోవది
చరణయుగంబరుణ రుచిని ♦ స్ఖలనముచేతం
బొరసినటులఁ గోపముచే
నరుణత్వము నొందెనతని ♦ యక్షియుగంబుఁ. 45

గీ. కినిసి యమరూపుఁడైనట్టి ♦ కీచకుండు
ద్రౌపదిని గొప్పవట్టికిం ♦ దఁ బడఁద్రోసి
మొదటఁ బదములతోఁ దన్ని ♦ పిదపఁగేలు
తోను మోదుచు నిట్లవ ♦ మాన పఱచె. 46

గీ. అపుడు ద్రోవదికిఁ జ్ఞప్తి ♦ యతని దెబ్బ
లకు జడిసినట్లు నాడిలో ♦ నికిఁ దొలంగ
నతడు దవ్వుగఁబోవఁ గొం ♦ త తడవుండి
వెలుపలికి వచ్చిదాని క ♦ న్నులను విప్పె. 47

వ. పిమ్మటను మెల్లమెల్లనలేచి యాద్రోవది నేలధూళి మాలిన్యంబు దనకాం
తింగప్పఁగఁ బగటిచేఁగాంతి నడలిన జ్యోతిర్లతంబోలి తనముంగురులు వ్రే
లుచుండఁగ సుడిగాలిచేఁ గురులుతడబడిన చమరీమృగింబోలి కీచకునివంశం
బనెడి దేశంబునకు మొదటియాతిబాధనుబోలు బాష్పధారను వర్షించు

చు నెచ్చోటను రక్షకునిం బ్రాపింపక మెల్లమెల్లగ సుధేష్ణాంతఃపురంబు
నకుం జనియె. 48

క. దానింగని యంతిపురము
లోనిజనము కథనెఱింగి ♦ లోచనములయం
దానీరంబును విడిచెను
గానిపలుకొకటియు నుడువఁ ♦ గాలేకుండెన్. 49

ఉ. రాత్రిరిశానసంబున శ ♦ రావము శీర్షముక్రిందఁజేర్చి ని
ద్రాతురుఁడైనవానిఁబోగ ♦ యంటుటచే నలుపైనచేల దా
ల్చె వెతగినీలనీరద స ♦ మావృతశైలముఁబోలువాని న
వ్వాతజుఁ జేరె నద్ద్రుపదు ♦ పట్టిరహస్యముగాఁగఁదారుచున్. 50

ఉ. ద్రౌపదిదుఃఖితాత్మయయి ♦ దట్టపునిశ్వసనంబుఁ దీర్చుచున్
దాపునఁజేరియుండఁగ స్త ♦ నంబులజాఱెడు బాష్పబిందువుల్
ప్రాపుగఁబైఁబడందడిసి ♦ పావనిలేచియిదేమివంతనీ
కోపడఁతీయనంగనది ♦ యాకొనియిట్లనె గద్గదంబుగాన్. 51

గీ. కువిటుఁడగు కీచకుఁడు నన్నుఁ ♦ గొప్పవట్టి
మోదె నాకు నిపుడు దుఃఖ ♦ మేదిసిల్పి
తియునఁగను నేది వీరప ♦ త్నిత్వమందు
నాకు నభిమానమేమి యం ♦ తయును దొలఁగె. 52

క. నేనిటు ఘోషిల్లంగాఁ
దాను విరాటుసభనుండి ♦ ధర్మజుఁడు నిజం
బైన యతీశ్వరుచందము
గానుండె నుపేక్ష మదిని ♦ గడలుకొనంగన్. 53

గీ. బ్రతుకుచుండెడి నన్ను ధ ♦ ర్మతనయుఁడు భు
జింపఁగోరఁడు మఱి యొరుల్ ♦ చంపిరేని
నను భుజింపఁగఁ గోరుదుం ♦ డునది కంక
తను వహించు నతనికి భ ♦ ద్రమగు నిపుడు. 54

ఆ.గీ. ఆయజాతశత్రు ♦ నాజ్ఞాపథంబునఁ
దప్పకుండ నెల్ల ♦ యప్పుడును మె

లంగుచున్న నీవు ♦ లాఁతివారలకు నా
కొప్పవట్టఁ దగును ♦ గొంకు లేక. 55

ఆ.వె. దున్నసేను కన్న ♦ దుష్టాపరాధుఁడౌ
కీచకాధ్యుఁ బట్టి ♦ కెడపవేని
మున్ను తురుము పట్టి ♦ కొన్నట్టివానిఁ జం
పినను వేణి విడువ ♦ నని తెలియుము. 56

సీ. ఇతఁడు బలవంతుఁ డని మది ♦ నెంచితేని
దలఁకుచుండెడి నన్ను నే ♦ స్థలికి నైనఁ
జేర్పు మజ్ఞాతవాసంబు ♦ సేయుచుండి
కులసతుల శీలమును గాచు ♦ కొనఁగవలయు. 57

చ. అని యిటులన్ వచించు ద్రుప ♦ దాత్మజవాక్యము లాలకించి ని
ద్రాను దన నేత్రయుగ్మమునఁ ♦ జారెడు శోణితఁ గినక నిమ్మడిం
చిన పవమాననందనుని ♦ చెన్నగు మోవి వణంకె నిర్గమిం
పనెసఁగు క్రూరభాషితపు ♦ పంక్తివిమర్దనభీతినో యనన్. 58

సీ. గదయు దృఢమగునది నాకుఁ ♦ గలదదేల
బాహుయుద్ధమె నేనొన ♦ ర్పఁగఁదలఁచిన
నింద్రుఁడు సరస్వతీంద్రుఁడు ♦ నిందిరేంద్రుఁ
డును భవానీంద్రుఁ డెచట ని ♦ ల్వనగుచుంద్రు. 59

సీ. మానిని హిడింబ కిమ్మీర ♦ మాగధ బక
ముఖ్యహరమగు మద్భుజం ♦ బును ద్రపాబ్ధి
ముంచుటకె కీచకుని సంహ ♦ రించుటకయి
యిప్పుడు ప్రయత్నమున్ ఘటి ♦ యించితీవు. 60

క. అటులైనను గీచకుఁ జం
పుటకు నపేక్షణమయుక్త ♦ ముగ నాకగు నే
మిటనఁ గులస్త్రీద్రోహియు
గుట నీచునినైన ఘనుఁడు ♦ గూల్పఁగవలయున్. 61

వ. ఓవమణీ పలుమఱుపు లేల. 62

ఉ. ఆతని నల్లచేఁ బదము ♦ లందలి లత్తుకపూఁతఁ బూని నే
నాతని శల్యచూర్ణమున ♦ నాకపురంపురజంబుఁ బ్రామి నే
నాతని దుర్యశంబనెడి ♦ నంజనముం గనులందుఁ బెట్టి నై
సేతరయొనర్తుఁ జూడుమిఁకఁ ♦ జెన్నుగ నాదగు వీరలక్ష్మికిన్. 63

ఆ. నారి నేఁజెప్పినట్టి యి ♦ వ్వీరలక్ష్మి
కగు నలంకృతి నీవు స ♦ త్యముగఁ జూచి
యపుడు నన్ను సైరంధ్రిక ♦ త్యవిధమునను
నిను ననుసరింపఁగోరు నా ♦ నిఁగఁ దెలియుము. 64

గీ. ఇంక నీవనురాగము ♦ నెనయుచుంగ
టాక్షపుఁబ్రసారములతోన ♦ డరుచు నగుచుఁ
గ్రీడ నొనరించుటకు నాట్య ♦ గృహమతనికిఁ
దెలుపు మదియె సంకేతపు ♦ స్థలముగాఁగ. 65

వ. అని యిట్లుగ దుఃఖోపశమనంబుఁ జేయుచున్న పెనిమిటి యనుమతిం గొని మఱల వచ్చి తన యలంకారభవనంబున నిద్రించుచున్నట్టి ద్రోవది మనంబునుండి తొలంగి చనిన భయోద్రేకంబున కారాత్రియు ననుచరి యయ్యె.

చ. పరదినమందు నద్రుపదు ♦ పట్టి కుఱంగటఁ జేరవచ్చి క్ర
మ్మరియును కీచకుండనియె ♦ మానిని నీకవమానపాత్రుఁడన్
గరుణయొనర్పఁ గేళులను ♦ గైశ్యముఁబట్టుచునుండి నెయ్యపుం
దురములఁ బాదతాడనము ♦ నుం బొనరించుచు మానువైరమున్. 67

క. తరుణీ నీకుం బతులే
వురుగలిగిన వారిభయముఁ ♦ బొందకుమీ నే
భరియింపఁగ వనమునఁ గే
సరిఁగని పరమృగము లెట్లు ♦ చరియింపఁదగున్. 68

క. వనితా యిప్పుడు నాశిర
మున నగు నంజలి సరోజ ♦ మునకు సహచరం
బును గ నిడు మనుగ్రహానూ
చనఁజేయుచునున్న నీదు ♦ చరణతలంబున్. 69

వ. ఇట్లుగఁ దద్దయు వ్యర్థభాషణంబులు భాషించుచున్న కీచకుని నిందింప మొగంబడ్డంబుగ నిడి తనలజ్జను బ్రకటించుచు ద్రోవది కామాకులితబలె నొకవాక్యంబు నలఁతిగఁ బలుకం దొణంగె నోయి శుభశీల శివునిదనుక నిజ్జగంబు నీచంబుగాఁ జేయం, బ్రబలుచున్న మన్మథాజ్ఞాచిహ్నంబు నెవండు దాఁటంగలఁడు మఱియు మారవికారంబునందలి విశేషం బిట్టిదియగు. 70

గీ. భామినీపురుషుల పర ◆ స్పరపుభావ
నటు లిరువురిలో స్త్రీభావ ◆ నటుఁడు సిబ్బి
తియను తెఱనుండి తనరూపుఁ ◆ దెలుపఁదడవు
సేయుఁ బురుషభావనటుఁడు ◆ సేయుఁడట్లు. 71

వ. పలుమాటలేల. 72

మ. చతురత్వంబునఁ బోల్చు నీదగువ ◆ చస్సంఘంబుచే నీసమా
గతికెల్లన్ బ్రతిబంధకంబయిన య ◆ గ్గంధర్వశిక్షాభయా
వృతి యిప్పట్టున వీడె దానరజనిన్ ◆ భీమాంధకారంబునన్
రతిసౌఖ్యం బెనయంగ నాట్యభవనాం ◆ తర్వాటి కేతెంచుమా. 73

గీ. అచటఁ దల్పాంతసీమయం ◆ దలరియున్న
నీదుక్రీడ నొనర్పుచుం ◆ డెదను మఱల
నంతిపురమున మెలఁగుచు ◆ నందమైన
జనుల వదనంబునైనను ◆ గననియట్లు. 74

వ. ఇవ్విధంబగు ద్రోవది పలుకుఁ దేనియకుఁ దనవీనుదోయి మధుకోశంబగుచుండ సంతోషసముద్రంబునఁ దనచిత్తంబు జలమనుష్యుండగుచుండ నిజగృహంబునఁ బ్రవేశించి యంగమర్దనాదులచే స్నానంబుఁ గావించి శుభ్రశరీరుండై యంతరంగంబునం బోలె బహిరంగంబునందు నవలిప్తుండై కీచకుండుండె పిమ్మట భగవంతుండగు పద్మబంధుండు తన పుత్రుని సోదరపత్నికి వాంఛితార్థంబు నొనగూర్చుటకుం బలెఁ బశ్చిమసింధువునందు మునుంగఁగఁ జీఁకటి యాకసంబునఁ గ్రమ్మఁగ సంభోగోపకరణంబులం బూని యుండ నంతకుమున్న రాజభోజనాది కృత్యంబులం దీర్చి భీముండు ప్రవేశించిన నాట్యశాలలో దానును బ్రవేశించె. 75

క. మాలిని కంబము కెలఁకునఁ
గీలించిన బొమ్మయనఁద • గి యెచటను నా
వేలలినని యల్లన నా
పాలసుఁడా భీముసెజ్జ • పజ్జకుఁ జనియెన్. 76

వ. పిమ్మట వలలనామకుండగు భీముఁడును స్త్రీభాషోచిత కంఠస్వనంబునం
గీచకునితో మృదువుగ నిట్లు వచింపందొడంగె. 77

క. నను గోరి కులసతుల చెం
తనుపేక్షయొనర్చి వచ్చి • నాఁడవగుటచే
తను నా మనంబునఁ దలఁచె
దను నిన్నిప్పుడు బహిర్గ • తప్రాణునిగాన్. 78

వ. ఇట్లువచించుచున్న భీమునకై కీచకుండు వెండియు మృదుశబ్ద ఘటితంబగు
నొకవాక్యంబుఁ గానుకగా నొసంగె. 79

గీ. వనిత పతులగు గంధర్వు • లనయినను దృ
ణముగఁ దలఁచి రతికయిన • న్వలచుచుంటి
వగుట నమరతకంటె నా • దగు మనుజత
యిపుడధిక మయ్యెనీచేత • నిజ్జగమున. 80

గీ. దేవతలకన్న నెక్కుడౌ • తావునాకొ
సంగినను గార్యమునకు శే • షంబుగలదు
కనకగిరికన్న ఘనములౌ • స్తనములననుఁ
గూర్చి యమృతాధికపు మోవి • గ్రోలుమబల. 81

సీ. ప్రియవచనంబులీ • రీతిగావచియించి
మంచంబుపై నధి • ష్ఠించుకొఱకుఁ
దనదు పూర్వశరీర • మును వంచియున్నశా
త్రవునకుఁ బరమేష్ఠి • వ్రాసినట్టి
యాయురక్షరములఁ • ద్రోయుచున్నాఁడనం
గనతని ఫాలభా • గంబునందు
ననిలాత్మజుఁడు ముష్టి • హతినిగావించెన
య్యోడను గీచకుఁడవి • కృతమనస్కుఁ

తే.గీ. డగుచు నీతఁడు గంధర్వుఁ ◆ డనెడుబుద్ధి
చేతనప్పుడు మగిడియు ◆ వాతసూతి
నడఁపఁగఁదలంచి తనకున ◆ య్యెడి శవత్వ
దశకు సమమైన ముష్టిబం ◆ ధనమొనర్చె. ౮౨
గీ. సత్వవేగంబు నొందుచు ◆ జయముఁగోరు
చును గినుకనొందుచును రక్త ◆ మునుజిలుకుచుఁ
బ్రబల శౌర్యంబెనయుచుఁబ ◆ రస్పరముగ
బాహుయుద్ధంబొనర్చిరి ◆ వారుమిగుల. ౮౩
గీ. బీరపుఁ భాషితములు సిం ◆ హారవములుఁ
జూపరులచాటువాక్య సం ◆ స్తుతులునెక్కు
డైన నిట్టూర్పులును హుంకృ ◆ యలును లేక
యుండిమనుగానిదగు బాహు ◆ యుద్ధమయ్యె. ౮౪
గీ. మనసిజుని ధనువునన ల ◆ రిన శిలీము
ఖములొనర్చు కీలములు స్వ ◆ కాయమందుఁ
దాల్చి కీచకాగ్రణి మరు ◆ జ్జాత కంపి
తాత్మ యయ్యు ఘోషిల కుండె ◆ నలఁతిరైన. ౮౫
ఉ. భీముని ముష్టిఘాతమున ◆ వ్రీలియతండు పడంగ నాట్యసృక్
భామము కంపమొందెను బ ◆ తాకచలింపఁగ నుత్తరాదిక
న్యామణులందఱున్ మఘవ ◆ నందనుచెంగటఁ జెక్కుకాలము
ద్దామత నభ్యసింపనగు ◆ తాండవ మంతటయున్ వహించెనాన్. ౮౬
వ. పిమ్మట నన్నాట్యమండపంబునందు ముద్దగా నొనర్పంబడియున్న యక్కీ
చకునిపొలనుఁ జెచ్చెరంజూచి సంతసిల్లెడు ద్రోవదిగొనియాడుచుఁ దనభుజం
బుల మూరొత్తినుచుండఁగ భీముండు వెడలి తొలుతటియట్ల ధైర్యమాన
సోపేతుండై బానసంబులోఁ బ్రవేశించి సుఖంబుగ శయనించుచుండె. 87
ఆ.గీ. ద్రుపదసుతయు నచట ◆ రిపుఁబడవేయించి
భీతినోయన నఱ ◆ చేతినివణఁ
కించియెడ్చె దాసి ◆ వించుఁగీచకు తమ్ము
లెల్లవచ్చిరేమ ◆ దేమియనుచు. ౮౮

గీ. మృత్యువనెడి కరికిఁ దృణా ♦ వృతకబళము
పోలెఁ దగు భ్రాతఁగాంచి వా ♦ పోవుతమ్ము
లతనిఁబలె నాట్యశాలని ♦ జానశ్రిమునరా
నర్చిరది గుల్ఫలను బ్రిమా ♦ ణముగలదిగ. 89

వ. పిమ్మట వారు తమ యన్న మరణంబున కీచకుణియె కారణం బని తలంచి క్రోధాకులితమనస్కులై యొడలు దాల్చిన భీమముష్టిఘాతంబులం బోలియున్న టెంకాయలను నలుగడలంగట్టినట్టి చరమవిమానంబుపై శవపిండంబుం బడవైచి దానిపై ద్రోవదినిగూడఁగట్టి యురులనెడి మబ్బునకు మెఱుపులగుచున్న చేతిదివ్వెలచే గమనావకాశంబు గలిగెడు మార్గంబునం జనుచుఁ బితృవనంబునకుం దీసికొనిపోయి తమ వివేకసమృద్ధితోడంగూడ పెద్దసొద పైఁజేర్చిరి తత్సమయంబున ద్రోవది గడుబెగడుచు హానాథజగత్ప్రాణభూత యాపద్బాంధవ యిప్పుడు రసవతిం గాంతను బరిగ్రహించి ముగ్ధనగునన్నునెట్లుగ ననాదరించుచుంటివని తద్దయు ఘోషించె. 90

సీ. తరువాత నచ్చోట ♦ ద్రోపది రోదన
ధ్వనివిని మారుతా ♦ త్మజుఁడు వచ్చి
యూరువేగంబున ♦ నొదవెడు గాలిచే
వెలుఁగు కొఱవితేజు ♦ గలిగియుండి
గరుడపచ్చలగోడ ♦ కరణినాతముములో
మార్తురగమియన్న ♦ మరణసరణిఁ
బరగ_త్త బాహుద ♦ ర్పంపుసిద్ధాంజన
ములదివ్యదృష్టిని ♦ బూనఁజేసె

తే. నప్పుడాతఁడు వారల ♦ నచటఁ బీఁచ
మడఁచి యుత్పాతచిహ్నము ♦ నుడివెడి తన

---

90. వ. జగత్ప్రాణభూతశబ్దము=భీమునకును; జీవితరూపుఁడైనవానికిని; రసవతి=అనురాగముగలదియు; పాకక్రియయు; కాంత=ప్రియురాలును; రుచ్యమైనదియు.

ఖండించేఁ గానఁగూలిన • తాళతరుల
బలెఁ బోలుచు కీచకులఁజూచి • ప్రముద మొందె. 91

క. ఆతావున గంధర్వుల
భీతినితరజనులు పఱవ • భీముఁడు పాంచా
లీతన్వివదల్పఁగ నిత
రేతరవచనములవచ్చి • రిరువురుఁ బురికిన్. 92

వ. పిమ్మట నప్పుడు సంజకెంజాయ గ్రమ్మిన సూర్యబింబంబుతో సంగతంబగు
ప్రాగ్దిశాంగణంబు నల్లవెల్లి నెల్లెడంజల్లెడి మాంసపిండంబుతోఁ గూడిన నా
ట్యరంగస్థలంబు ననుకరించుచుండ శోకంబుచే శిరోభూషణంబుల విసర్జించి
నుదువులనుడిగి యొడలు గదలింపకుండి పురజనులందఱు విరటుని గృహ
ద్వారంబు దట్టంబుగఁ జుట్టుకొనిరి. 93

గీ. అపుడు పురకామినులు వల • యాకృతిగను
గూడి యత్యంతదుఃఖసం • కులితచిత్త
లయ్యు ద్రోవది నిందసే • యక దిగంత
ములు మొఱయ నేడ్చిరి విలాప • ములు సెలంగ. 94

క. ద్రోవది సుఖేష్టచెంగట
కావాసరమందు వచ్చి • యాపె కనులబా
ష్పావళితోఁ బూర్ణంబులఁ
గావించెను నంజనంపుఁ • గణిక నిడకయే. 95

గీ. ఆతజని పార్థులను వాయు • జాతవిధుత
కీచకగణాకులితశృంగ • మాచు ద్రుపద
జాశ్రీవాగ్ఝురి నెనయు న • జ్ఞాతవసతి
వత్సరపుగిరినెక్కి ని • శ్వసితులైరి. 96

ఉ. ఆతరువాత భవ్యగుణ • హారులు చారులు వచ్చి కీచక
భ్రాతశతంబు మ్రింగెనని • వారెఱిఁగింప సుయోధనుండు కం

---

96. వాయుజాతశబ్దమునకు=భీముఁడును; వాయుసమూహమును; విధుత శబ్దమునకు=కొట్టఁబడినదియు; కదల్పఁబడినదియు; కీచకశబ్దము=బొంగువెదుళ్లకును; సింహబలుఁడు మొదలైనవారికిని.

త్రిత నయుల్ విరాటపురి ♦ నిల్చిరటంచును జిత్తదర్పణా
[illegible]వ్రతములైన హేతువుల ♦ నిశ్చయమొందెను సంతసంబునన్. 97

పర దినమునందుఁ గర్ణసౌ ♦ బలులతోడ
నోలగంబునుదీర్చి దు ♦ ర్యోధనుండు
భీష్మ్రద్రోణాదిగఁ గల బంధు ♦ వితతిఁజూచి
పలికె గంభీరముగ నొక ♦ వాక్యమపుడు. 98

. ఓ బంధువులార మీరలీవార్త నెఱింగిరే యిపుడు మాత్స్యపురంబున నొక కామినిం గామించిన కీచకుని నిశాసమయంబున దాని పతులగు గంధర్వు లేవురు నదృశ్యులై రహస్యంబుగఁ బంచత్వంబు నొందించిరఁట మఱల దానికి హానిం జేయఁబూనిన యక్కీచకసోదరులను నష్టి కావించిరని యివ్వార్త యొకరిచెవినుండి యొకరిచెవికి వ్యాపించుచుండె నిట్లయ్యేనేని యప్పొలఁతి నాల్గుత్రోవల మొగిని దగు మండపంబున విడంబించు కంబంబు నంటియున్న బొమ్మయుంబోలె సర్వజనకరస్పర్శంబునకుఁ బాత్రంబగు పాంచాల పుత్రికయె నిస్సంశయంబుగ నగు దాని పతులనెడు కైతవం బొందిన యా గ్గంధర్వులును మఱల నజ్ఞాతవాసం బొనర్చు యుధిష్ఠిర భీమార్జున నకులసహదేవులగుదురు వారిలో భుజాబలవంతుండగు భీముండు కీచకసంహర్త యగు వీరి దుస్స్వభావంబు సర్వదేశంబులందును నిరర్గళంబుగ నుండె నద్భుతంబిది. 99

శా. స్వస్థానంబునఁ బాండుపుత్రులు జరా ♦ సంధాదులందఱ్ సనాం
తస్థానంబులలో హిడింబముఖదై ♦ త్యశ్రేణితోడన్ సగా
ఢస్థాయిత్వమునందుఁ గీచకులతో ♦ డన్ వైరముం బూనిరా
జిస్థైర్యంబోరులందు మాని యెచటన్ ♦ జెన్నారుచున్నారిలన్. 100

వ. ఇమ్మాత్స్యపురంబుననుండి వేషాంతరధారులై దరిద్రులైన యిపాండవులు విరాటుని వంచించిరని పలికి దుర్యోధనుండు కర్ణునితోఁ [illegible] బులు జఱచుచు భుజశిఖరంబు లెగయించుచు నగ్గలంబుగ [illegible].

ఉ. కావున నవ్విరాటుపురి ♦ గట్టిగ ఘోషిల వారుపోరవా
రై వెడలంగఁజూచి వరిత ♦ హానియొనర్పద మీవుముందుగాఁ

బోవుమటంచుఁ గౌరవన్యు ♦ పుండన గోహృతికై సుశర్మయు
న్థావిభుఁబ్రోలు సేరెను ది ♦ నావధిఁ బ్రొద్దు ప్రతీచి చనట్లు గాన్. 102

వ. ఆసాయంకాలంబున నొక్కచోట నరుణత్వంబుచే మున్ను పరశురాముఁ
డు మునింగి వేఁడినెత్తురార్పులిడిన వేగంబునం బొదలిన తరంగపరంపరలం
దొరయు నెత్తురుకొలంకుల నైదింటిని బోలుచు మఱియొక్కచోట నైల్యం
బుచే మదదర్పితములగు నేనుంగులు తొండంబులం బట్టి కదల్చిన కొమ్మలం
దగు తమాలవనంబుం బోలుచు మఱియొక్కచోట ధావళ్యంబుచే మందర
పర్వతంబుతో మథించునప్పుడు వెడలించిన నురుఁగుల పరిగమిం జెలఁగు దు
గ్ధజలధి మధ్యభాగంబుం బోలుచుఁ దోఁకల నెత్తుకొని హుంకారంబులం గా
వించుచు ధూళి నెగయించుచు ఘంటాధ్వనుల నెసఁగించుచున్న గోధనంబు
ను దనపురంబునకు దక్షిణంపు దిక్కున సేనాసమేతుండై సుశర్మ నిరోధిం
చుటవిని విరాటుండు దనసేనలోని గజబృందంబులు మహాబృంహితంబు
లొనర్చుటచే సౌధాగ్రంబులందున్న కృత్రిమసింహంబుల మొగంబులకుఁ
బ్రతిధ్వనిం బుట్టించుచు ననుకూలంబులగు గాడ్పులచే మందరనటించెడి పు
ట్టంబులం దనరి శత్రుభటుల జీవితంబులం గొనుటకు యమునిం బిలుచుచున్న
ట్లుగఁ జెన్నగు ధ్వజంబులతో మిన్నేటియొద్దనున్న వృక్షవాటికం గప్పు
చు యుద్ధప్రయాణారంభంబు నొనర్చె. 103

గీ. ఆహవమొనర్ప వాహనా ♦ రోహణేచ్ఛ
నొందుచుండెడి కీచకు ♦ బందుగులకు
వారువముల ప్రశంసచే ♦ ప్పఁబడునపుడు
వఱలు గంధర్వశబ్దంబు ♦ గరళమయ్యె. 104

చ. కొలువగువారుఁ బాచకులు ♦ గుఱ్ఱపురౌతులు గోపకాళిపా
ర్థుల బలదర్పముం దెలుపఁ ♦ దోడనె మత్స్యమహీధవుండు వే
ల్పులకరి నాల్గుదంతములఁ ♦ బోలెను ధర్మజు భీముమాద్రిపు
త్రులను బురస్కరించుచు వి ♦ రోధినిరోధ మొనర్చె నెంతయున్. 105

క. ఆవేళను గోవులు నహ
దేవునిఁగని హర్షమువ్వ ♦ తిల్లఁదృణసమం

బౌవాఁడయిన సుశర్మను
బోవిడిచి విరాటసేన ♦ పొంతకువచ్చెన్. 106

ఉ. ఆతరువాత నారులను ♦ నట్టికుశల్కకరమందుఁ బూనుచున్
నీతిదలిర్ప బారులుగ ♦ నిల్చివిరాట సుశర్మ భూపసే
నాతతియూఁదు శంఖముల ♦ నాదలసత్ప్రణవంబుఁ బల్కి-సం
భూతధృతిన్ రణాధ్యయన ♦ ముంబొనరింపఁ దొడంగెవింతగన్. 107

చ. అపుడు విరాటభూపతిమ ♦ హానసమందు భుజించినట్టి భ
క్ష్యపుగమి మర్మముందెలుపు ♦ నట్టి వృకోదరసింహనాదమున్
రిపులు వినంగ వారిమది ♦ రీతివణంకు పెకాదు భీతిఁదొ
ట్రుపడుచు దిక్కులెల్లను గ ♦ డుర్వణఁకంగఁ గడంగెనయ్యెడన్. 108

గీ. ఆజికారంభమున నుభ ♦ యబలభటుల
కమరు నసిధేనులాడెను ♦ నాత్మనామ
శబ్దమునకుత్తరార్థవా ♦ చ్యములనెల్లఁ
జేకొనఁగఁ జేయ రక్షింపఁ ♦ జేయుటకును. 109

ఆ. అపుడు మింటితోవ ♦ నాలంపుసేలకు
నరుగుదెంచుచున్న ♦ యముని మహిష
ముఁగని పొద్దువార్వ ♦ మువెగడునొందిన
దానివలెను దవ్వు ♦ గాను బోయె. 110

క. జలదములకుఁ బాటలరుచిఁ
గలిగించుచు సంజరేవ ♦ గళ్ళకుఁ గలహ
ద్దుల నడుమఁ బద్మరాగపు
శిలఁబోలెఁ గ్రమక్రమముగఁ ♦ జెలఁగినదయ్యెన్. 111

క. సంజవెలసె ననిఁబడు భట
పుంజము తనమండలంబుఁ ♦ బొడుచుననెడి భీ
తిం జంకి పఱచు తరణి ధ
నంజయుని గొసంగఁ జదలు ♦ ననిడిన రుచినాన్. 112

109. ప. అసిధేనులు=ఖడ్గవిశేషములు.

గీ. గగనమను నర్థికిం గ్రొత్త ♦ పగడపుసిరి
యైన సంజ మిగులఁగినుక ♦ బూను నుభయ
సైన్యములు విభజించి లో ♦ చనములందుఁ
జేర్చెనోయనఁగను నశిం ♦ చెను గ్రమముగ. 113

గీ. చేరువంబుట్టిన రజోంధ ♦ కారముఁ గని
చుట్టఱికమున నగు మహో ♦ త్సుకతతోడఁ
ద్వరగఁ గౌఁగిలిఁగొన నాఁగఁ ♦ దథ్యమైన
యంధకారముగ్రమ్మెర ♦ ణాంగణమున. 114

క. అక్కడను గొన్ని పతత్రిలు
ఱెక్కలు ముడిచికొని యత్త ♦ ఱిన్ నిద్రింపన్
నెక్కొనఁగఁ గొన్ని పతత్రిలు
ఱెక్కలు విప్పికొని యపుడు ♦ ఱివ్వన నెగిరెన్. 115

గీ. ఆలమున బాణవర్షభ ♦ యంబుచేతఁ
గంకతతి వెల్లదూరము ♦ గను జనినను
సంభ్రమదముగఁ గంకసం ♦ చారమొకటె
తనరెను భీమపక్షపా ♦ తమ్ము నెనసి. 116

చ. అడరెడి యోఘలోంసౌరుల ♦ యందగు పట్టసఘట్టనంబులన్
బొడమిన మిణుఁగురుల్ మెఱయ ♦ ముందొనరించెడి పోరులందుని
బ్బడిసలుపం దమంబనెడి ♦ పంకమునొందిన యుద్ధరంగపు
న్మడి పుడమింబ్రతాపమను ♦ నవ్యపుబీజముఁ జల్లువారునాన్. 117

గీ. క్రొత్తజోదులనెడి సురల్ ♦ ప్రొద్దుబింబ
మందయిన మార్గసంచార ♦ మొందకున్కి
పదలునందిరుగఁగ దేవ ♦ సతులు కలహ
మునకుఁ గేల్పూనుకొనుచు ♦ రాత్రిని దెగడిరి. 118

115. ప. పతత్రిలు=పక్షులును; బాణములును.

116. ప. కంకశబ్దము=ధర్మరాజునకును; గృధ్రమునకును; భీమపక్షపాతము=భయంకరమైన ఱెక్కలయొక్క గమనము; భీమునిసహాయమును.

ఉ. చిమ్మెడి రక్తబిందువులు ♦ చెందఁగ నెఱ్ఱని వల్వలన్ శతాం
గమ్ముల కాంచనధ్వజని ♦ కాయము భాసిలుచుండెయుష్ణచి
త్రిమ్ముల నాలకించి యవి ♦ తాను గనంగఁ దలంచి మధ్య మా
ర్గమ్మననుండి క్రమ్మరియు ♦ రాఁబడినట్టి దినాంతసంధ్యనాన్. 119.

వ. ఆసమరంబున విరోధిబాణంబులు దగిలి తన మదపుటేనుంగులు [illegible] రథంబులు కాలరులు తెగిపడఁగ రక్తంబునందడిసిన రణాంగణంబు నవలోకించి మహాకోపంబునొంది ప్రళయకాల సమాకారుండై సుశర్మ [illegible] దుర్యోధనుని యాజ్ఞావచనంబులు డెందంబునందలంపుచు మత్స్య[illegible]లె మత్స్యనాయకుని ముహూర్తమాత్రంబున బట్టికొనఁగల్గె [illegible].

గీ. పిదప మాన ఘనులలోన ♦ మొదటివాఁడ
యిన సుశర్మ యెదురొడ్డని ♦ పృతనయనెడు
వనధినడుమ నెసఁగు విరా ♦ టునివడిగను
నారిచే నానచేత బం ♦ ధనమొనర్చె. 121

ఉ. ఆలమునన్ విరాటనృపుఁ ♦ డట్లు పరాభవమొంద ధర్మజ
భ్రూలతకంపమున్ ముకుళ ♦ ముల్ స్వశిరంబునఁ బూనుచున్ [illegible]
దాలకుడైన భీముఁడరి ♦ పోఁజును గెలిగించి మన్నక్షా
పాలు వదల్చి యాతని య ♦ వస్థను వైరికిఁ బూన్చె బల్మిచేన్. 122

గీ. పోరున విరాట సైనికు ♦ లూరకుండి
తిరిగిచూడ సుశర్మను ♦ గిట్టముగను
గట్టుటకు ధనుర్భృత గుణా ♦ కార మదియె
కర్తయును నయ్యెఁ గరణమున్ ♦ గా నెసంగె. 123

గీ. అన్నిశను నంధకారము ♦ గన్నుదోయి
మోడ్పువిప్పులకున్ సమ ♦ ముగ ఫలమునొ
సంగినట్లు విరాట సు ♦ శర్మలకును
యుద్ధము సమాన ఫలమునె ♦ యొనర గూర్చె. 124

గీ. గాడ్పుపట్టి సుశర్మను ♦ గట్టఁగను ద
యాళుఁడు యుధిష్ఠిరుండు మ ♦ త్స్యనృపుతోడ
జెప్పి విడిపింప నడురేయి ♦ సేనఁగూడి
తాను మునుపటి చోటిక ♦ తండు జనియె. 125

ఉ. ఛిన్నశిరఃకమండలువు ♦ జెందఁగ శుభ్రపు శల్యదండము
ల్మిన్నఁగరక్తపుంగొలఁకు ♦ లన్ వలువల్ రథకేతు దండముల్
గొన్నిదియాచు సైన్యములు ♦ గూల నమాన్వితమై రణోర్వికా
నున్ని యమిత్వమాయమ త ♦ నూజునివల్లను బూనె నా[illegible]. 126

వ. పిమ్మట గాడ్పుపట్టినె ముఖ్యంబుగ మాటిమాటికి నవలోకింపుచున్న యవ్విరాట సైన్యంబు తూర్పుదెసయందు దీపించెడి చందురుని కిరణంబులు మదపు టేనుగుల దంతంబులంగడలు కొనుటచేఁ బెల్లుల్లసిల్లు ధావళ్య పరంపర లంబారయుచుఁ బ్రసరింపఁగ సమరఘూర్ణన శ్రమవిముక్తంబై సుశర్మాస్త్రవరోఘంబుదొలంగఁగ సంతసిల్లుచు మఱలనేతెంచు గో బృందంబుల గమన వేగంబుచే జారిన క్షీరధారలు పడి చెమ్మగిల్లిన యిసుక నెసఁగు మార్గంబున నడువ యుద్ధరావరాగంబు కనుఱెప్పలపై నంటికొని కన్నుమూయుటకు దద్దయు సహాయంబుగాఁగ నచట నిద్రించి యారాతిరిం గడపెను.

చ. సలలిత కౌస్తుభాభరణ ♦ శంఖ రథాంగ గదాసిధారణా
జలనిధికన్యకా హృదయ ♦ సారసమిత్ర సురారిజైత్ర ప
ద్విలసిత గాంగ పూర వసు ♦ దేవకుమార ఖగేంద్రయాన సం
వళిత ఫణీట్శయాన భవ ♦ బంధవిమోచన పద్మలోచనా. 128

క. అమృతార్థి దేవదానవ
సముదాయి సహాయకారి ♦ శక్తిధురీణో
త్తమ కూర్మరూప భృతమం
థ మహీధరవార్ధి నిర్మ ♦ ంథన సరతంత్రా. 129

కవిరాజవిరాజితము.

మురమధుకైటభ ♦ ముఖ్యనిశాచర ♦ మూర్ధవిఖండన పాపహరా
సరసిజలోచన ♦ సంసృతిమోచన ♦ సాధుజనప్రియ శార్ఙ్గధరా
కరివరరక్షక కంసనిబర్హణ ♦ కౌస్తుభభూషణ చారుదరా
నరహరిరూప జ ♦ నార్దనకేశవ ♦ నారదగాన విలోలహరీ. 130

గద్య.

ఇది శ్రీమద్రమారమణ కరుణాకటాక్షలబ్ధ కవితాచాతురీ
ధురీణా ల్లమరాజా స్వయమాలికారత్నాపస్తంబ
సూత్ర హరితసగోత్ర పవిత్ర సుబ్రహ్మణ్య
కవిపుత్రవిద్వజ్జన విధేయ రంగశాయి
కవి నామధేయ ప్రణీతంబైన
శ్రీమదాంధ్ర చంపూ
భారతంబునందు
షష్ఠస్తబకము.
శ్రీ శ్రీ శ్రీ

శ్రీ రామ.

శ్రీమదాంధ్రచంపూభారతము.

సప్తమస్తబకము.

క. శ్రీరమ్యనిజపదాంబుజ
హీరోపమనఖరబింబి • తేంద్రయుతేంద్రా
భూరితరయాదవాన్వయ
వారాంనిధిచంద్ర సత్కృ • పారససాంద్రా. 1

వ. అవధరింపుము. 2

ఉ. ఆమఱునాఁడు తిగ్మరుచి • యాకసమందుదయింపఁ గౌరవ
గ్రామణిమున్న ధర్మజుఁ బ • రాజితుఁ జేసి తదీయగోత్రను
ద్దామతఁ బూనుచుండియును • దానువిరాటుని గెల్వనున్నవాఁ
డైమఱియొక్క గోత్రిఁ గొన • నాతనిప్రోలికివచ్చె సేనతోన్. 3

గీ. అధికదూరపుమార్గము • నందునడచి
శ్రమపడినయాసుయోధన • సైన్యమెల్ల
గొల్లపల్లియచెంతనె • కూడియుండె
నపుడచటి నేతివలపుల • నాఁగెననఁగ. 4

వ. అప్పుడతనికాలరులు గొల్లపల్లెనెల్లెడలం బ్రవేశించి గోవులమందను సకలపరియత్నం
బులచేతం బట్టుకొనిరి. 5

గీ. పిదుకఁగనుమిగిలినపాలు • పెక్కులుగను
బూనుమొదవులుతద్భటుల్ • మోదఁగ శ్రమ
పడుచుఘోషమునుండి వె • ల్వడెమొదవుల
నుండిఘోషము శ్రమమెంద • కుండ వెడలె. 6

క. అటులిటులఁ బరచుఁ వేతల
పటుకుచములు మావటీండ్ల • పంక్తియరసియ
చ్చుటఁ దమయేనుఁగులశిర
స్తటినంకుశమునుపమానె • స్తనములనుభ్రమన్. 7

తరళ. విరటుఁ బ్రోలికి దక్షిణంబున • వీరుఁ డౌకురురాజుచే
విరచితంబగుబాధయెల్లను • భీముఁడన్ ఘనవైద్యుచేఁ
ద్వరశమించినదౌచునుత్తర • పార్శ్వమందులఁ దత్పురో
ర్వరకుసంభవమయ్యెనయ్యది • పక్షవాతముపోలికన్. 8

ఉ. పిమ్మటనీయుదంతమున • వీనవయస్కుఁడు గోపకుండొకం
డుమ్మలికమ్మునొందికడు • నుత్కటవేగముబోయిఘోషగే
హమ్మునఁ బ్రస్ఖలత్పదము • లౌనృపుగోవులవీడినట్లు స్వీ
యమ్ములగోవులన్ విడిచె • నన్నృపపుత్త్రిసభాంతరమ్మునన్. 9

సీ. ఉత్తరుఁడాయిట్టు • లూరకుంటివిదేమి
కౌరవుల్ నీదుగో • గణమునెల్లఁ
గొనిపోవుచున్నారు • పెనకువలోనన్య
దుర్గభయశమునొం • దుటకునీకు
సమయమియ్యదిసుధీ • క్షణువీరమాతల
లోనగ్రివర్తినిఁ • గానొనర్పు
రథమధిష్ఠింపుము • రయమునవిల్లుఁ గై
కొనుము శత్రువులను • గూల్పనరుగు

తే. గీ. మనియిటులగోపకుండుమా • నినులయెదుటఁ
బలుకనుత్తరుఁడచటమీ • సలునఖ్యాగ్ర

---

3 ప. గోత్రి=గోసమూహమునకును ; భూమికిని.
6 ప. ఘోషము=గొల్లపల్లెకును ; సంకులధ్వనికిని.
9 ప. పదములు=పాదములకును ; శబ్దములకును.
గోవులు=ఆవులకును ; వాక్కులకును.

సరణితోఁదువ్విమణిమయ ♦ స్తంభమందుఁ
జేర్పవదలియలంతిగఁ ♦ జెప్పఁ దొడఁగె. 10

గీ. యుద్ధమొనరింపఁ దలఁచునా ♦ కొకఁడిపుడుని
యంతయగునేనియిబ్బృజ ♦ మందువిక్ర
మమును గూర్చెదఁ గౌరవుల్ ♦ మనకుషష్ఠుఁ
డైనయొకపాండవుండని ♦ యదరునట్లు. 11

గీ. అపుడుసైరంధ్రియప్పలుకు ♦ లాలకించి
నగుచునుత్తరఁబ్రేరేఁచి ♦ ననదియన్న
తోఁబృహన్నలరధమును ♦ దోలనిపుణుఁ
డనిపలికియన్నసన్నిధి ♦ కతనిఁదెచ్చె. 12

గీ. అర్జునుండాసభనుజేరి ♦ యాదృతుఁడయి
రాజసుతునకుమ్రొక్కి ♦ రథ్యలమును
సతులనవ్వించుటకుఁగవ ♦ చమునురెండు
వరుసతోఁడనుబూనెన ♦ వాక్కుఁగాఁగ. 13

ఆ. గీ. అచటఁగ్రీడిజేడి ♦ యైనను తేజస్సు
చేతసారథితర ♦ చింపఁదగిన
రూపుగల్గినట్టు ♦ లాపౌరులందఱి
దృష్టిపద్ధతికిస్ఫు ♦ రించుచుండె. 14

క. హరుఁడజుసారథిఁ జేసిన
కరణిగనుత్తరుఁడు క్రీడి ♦ ఘనసారథిగా
విరచించిశత్రుసేనో
త్కరమునునవ్వుచు దహించె ♦ దననితలంచెన్. 15

గీ. ద్రౌపదీసతియారీతిఁ ♦ దగినరమణు
నధికకలహప్రయాణంబు ♦ నాత్మఁ దలఁచె
హవ్యయుతసోమదేవత ♦ కపుడుచామ
యన్నపుంబాత్రమునఁ జేయు ♦ యజ్ఞమనుచు. 16

---

11 ప. నియంత = సారథియు ; నియమించువాఁడును.

13 ప. అవాక్కు = మాటలాడకుండుటయు ; వ్యత్యస్తమును.

గీ. అకృతకములైన ద్రుపదసు • తాంశుకంబు
లిశుశుకారవులయధీ • నమెనసియుండె
వానిఁ దెచ్చిమాకిమ్మని • వనితలెల్ల
విరటుకొమరునినడిగిరి • వేడ్కతోడ. 17

వ. అప్పుడవ్విరాటనగరంబు సత్వరంబుగవచ్చుచుఁ బోవుచున్న రాజపత్త్రికావాహకులవలన వలలుని భుజపరాక్రమవృత్తాంతంబు వినిసంతసించెడి వంటలవాండ్రును వీరపత్నివివీరమాతవని యొక్కమ్మడిగనగునీప్రసిద్ధికినివ్వాసరంబు ప్రసూతివాసరంబని సుధేష్ణను బొగడుచుండు వృద్ధస్త్రీలును శిరస్తలంబులందుఁ గరతలంబులనిడుకొనియభయమడిగెడి వృద్ధగోపికలకుఁ బ్రతిశబ్దంబు నొసంగదక్షుంబులగు గవాక్షుంబులును రాచకొమరుని ప్రయాణసమయంబున రోదనధ్వనులుమానియున్న కీచకాంతఃపురాంగనలు నూర్వ్వరనుంగలిగి చెలువొందుచుండె. 18

గీ. యువతులురథంబునందుఁ గూ • ర్చుచున్న రాజ
తనయుపయిలాజలను జల్లు • చునుబ్రహర్ష
మునను దీవననిడిరిచే • కొనఁదలంచి
నట్టిశత్రువస్త్రములమూ • ల్యంబనంగ. 19

గీ. ఉత్తరుఁడుచిత్తరువునందు • నొనరునరులు
సంధిలినమంటపమును రా • జపథమందుఁ
గనుచురథతురగప్రేర • కుని బృహన్న
లనుబురస్కృతుఁజేసి వె • ల్వడియెఁ బురిని. 20

వ. పిమ్మట దక్షిణదిక్కునుండి వెడలెడి మలయమారుతంబు వేల్పులు గురిపించుపుష్ప ప్రాకుటలయివానచే ఘుమగంధంబువదలిన వలలుని కేశబంధంబుమూర్కొని రాత్రియందు నతనిగెలుపుటుత్సవంబు నెఱుకపఱుపసమయంబూహించుచున్నదిబోలె నుత్తరార్జునులరథసమీపంబున మెల్లమెల్లగఁ బ్రసరించె. 21

గీ. పార్థునిరథాగ్రశాటీప్ర • స్వాపనాస్త్ర
హతినిద్రనొందిన • యరినృపతుల
వలననుసజాతితతుల • భమగునంచు
హార్దమెనసినదనఁగనా • ట్యమొనరించె. 22

గీ. పిదపఁ గౌరవసేనఁగ • న్పించెనుత్త
రార్జునులకు జలమునమ • త్స్యములఁ బూను
నట్టిదయ్యుస్థలంబునం • దయినమత్స్య
పటలిఁజూడఁగవచ్చిన • వార్ధివోలె. 23

ఆ. వె. అచటనర్జునుండు • వ్యాపించుశాత్రవ
సైన్యధూళినోర్వఁ • జాలకుండె
మానవంతుఁడైన • మానవుఁడెపుడుబా
హ్యముగఁ బరాగ • మోర్వకుండు. 24

గీ. అప్పుడరిపుసేనఁ జూచున • న్నృపసుతునకు
స్వగృహమునఁబోలె స్త్రీగోష్ఠి • సమితినాదవె
స్వాంతమునభీతికంటఁబా • ష్పఝరిమతిని
మూర్ఛమేనవేపథురుజ • యొనయుచుంట. 25

సీ. కురవంబుగళమందుఁ • గూర్చితాలువునందు
జలశోషణంబు నె • సంగఁజేసి
నయనంబులందువా • సనుబెంచి ధార్తరా
ష్ట్రరవంబులఁగర్ణ • మందుఁజొనిపి
అలధనంజయగుణ • ప్రాప్తికైత్వరఁజేసి
బాహ్యాంతరములఁగం • పమునుబూన్చి
విరటుపుత్త్రునియందు • భీతిక్రమంబుగా
ఋతుషట్కచారిత్ర • మెఱుకపఱచె

తే. గీ. పిదపఁదనయరదముడిగ్గి • వీఁటికేఁగు
నుత్తరునిజుట్టువెనుకంజె • నురికిపట్టు
నరునకుఁ బ్రముషితార్ధవ • ర్ణమగుతోంటి
చిత్తరువుఁబోలువాక్యము • చెప్పెనతఁడు. 26

---

23 ప. మత్స్యపటలి = మీనసమూహమును ; మత్స్యవంశస్థులసమూహమును.

24 ప. పరాగము = ధూళియు ; పరులయొక్క అపరాధమును.

26 ప. కురవము = కుత్సితధ్వనియు ; కురవకవృక్షమును.
ధార్తరాష్ట్రశబ్దము = దుర్యోధనాదులకును ; నల్లనిహంసలకును.
ధనంజయగుణశబ్దము = అర్జునునివంటివారికిని ; అగ్నివేఁడిమికిని.
వర్ణము = అక్షరమునకును ; నీలపీతాదులగురంగులకును.

మ. ననుహింసింప బృహన్నలాతలఁచుచు ♦ న్నావీవుహోనాదులో
చనయుగ్మంబునకున్ సుయోధనమహా ♦ సైన్యంబగణ్యంబుగాఁ
గనుపట్టెన్ బురికెన్ రథంబుమరలం ♦ గాఁజేయు మీపోరొన
ర్పను శేషించినయాయువున్ నిజగృహ ♦ వ్రాతంబునంబుచ్చెదన్. 27

ఉ. ఆలనువత్సబృందములు ♦ నన్నియుఁ జేకొనుచుండుఁగాక గో
పాలురనెల్లఁ బట్టికొని ♦ బాధయొనర్తురుగాక ఘోషముం
గాలుచుచుండుఁగాకయటు ♦ కౌరవులిప్పుడునన్నుఁబోవని
మ్మాలలినాదుప్రాణముల ♦ యందుగురుత్వమెఱుంగవేమియున్. 28

గీ. తల్లిముఖమునుజూడగాఁ ♦ దలఁచుచుంటి
నాపెసవిధమునను జేర్పు ♦ మయ్యసదయ
నాధనగృహంబునఁగలధ ♦ నములతోడ
నాజననియభిషేకంబొ ♦ నర్పునీకు. 29

గీ. చిత్తరువునందునున్నట్టి ♦ చివ్వఁజూచి
చపలతన్ నేనువచ్చి య ♦ చ్చటనులేక
యిచటనగుసింహనాదముల్ ♦ హేషితములు
బృంహితంబులువినిమోస ♦ మెనయుచుంటి. 30

క. నేనుభువివిడిచియున్నత
మైనరథంబుపయినెక్కి ♦ నట్లుగహృదయ
స్థానంబునుండివెల్వడి
ప్రాణముకంఠంబునందు ♦ నారోహించున్. 31

వ. ఇట్లు తద్దయువిలపించి తనపాదంబులకు మ్రొక్కుచున్నయయ్యుత్తరుని వీపుపైఁ గరయుగంబుతో మాటిమాటికి నప్పళించుచు నర్జునుండు నవ్వుచు నొకవాక్యంబు నుడువందొడంగె. 32

గీ. భద్రుఁడాయిట్లు భయపడు ♦ వాఁడవీవు
విరటుగర్భమునం బెట్లు ♦ వెలసినావు
వృద్ధుఁడైయున్ననాతఁడు ♦ వేడ్కనెనసి
వైరిసేనతోనిప్పుడును ♦ పోరుచుండె. 33

గీ. సారథినినిర్భయుఁడ వైనఁ • బోరునరథి
కుఁడవు నీవరిసేనకు • జడిసెదేని
బరిబలులగుమత్స్యకేకయా • న్వయులకింత
కన్నవేఱొకమానభం • గంబుగలదె. 34

గీ. రమణులసభను వీరవా • దమునొనర్చి
యాలముననివ్వెఱపాఱునీ • యంగకంప
మంతిపురమున నవ్వుచు • న్నట్టిసతుల
స్తనములవణంకునకును పా • ధ్యాయుఁడగును. 35

గీ. అరులవస్త్రములెన్నిమీ • యన్న దెచ్చె
ననుచుఁ జెలికత్తెలడుగఁగ • నధికమాన
యైనయుత్తరవారికే • మనుచునుత్త
రంబునొసఁగునొ నీవుత్త • రానుజుఁడవు. 36

క. నీతండ్రియు వృద్ధుఁడు నీ
మాతులులానూఱుగురును • మడసిరొకఁడవీ
వైతివిచటధైర్యపడక
భీతిలవశమగునెరాజ్య • విభవమునీకుఁ. 37

గీ. అట్టిహేతువుచేనీభ • యమువదలుము
హాస్తమందును గౌరవు • లందుఁ దృణత
నొనరుపుము మత్స్యపతివయి • యున్ననీకు
వరమగును వాహినీముఖ • వర్తనంబు. 38

వ. ఇట్లుగ నతని నూరడించి శ్మశానవనప్రదేశంబునకేఁగి శమీవృక్షాగ్రంబునుండి తనకిరీటంబును శంఖంబును ధనుస్సును దూణీరంబునుంగైకొని యర్జునుండు జయలక్ష్మీవివాహయోగ్యతను సంపాదించుకొనుటకుంబోలె షండభావంబుఁ బరిత్యజించి తనపాండవత్వంబునెఱుకపఱుప నుత్తరుండు ధైర్యంబునొంది తనకు సారథ్యంబుసలుపఁగ రథంబు నధిష్ఠించి తత్క్షణంబున సముద్రపూరంబునకు బడబాగ్నిబోలె శత్రుసైన్యంబునకు నభిముఖుండై వర్తించె. 39

38 ప. తృణత = తృణభావమును ; ధనుస్సును.
వాహినీ = సేనయు ; నదియును.

సీ. గణియింప శక్యంబు ♦ గాని కౌరవసేన
నింద్రపుత్త్రుఁడుతన ♦ యెదుటఁ జూచి
మున్ను శంభునిశిరం ♦ బున మోది ప్రీణ
మొనర్పఁ గను స్నేహద్వయా ♦ ర్ద్రముస్వకీయ
వస్త్రఖండము నిడి ♦ పార్వతి మాన్పఁగ
నతనిచేత బొగడ్త ♦ నందియున్న
యట్టిగాండీవంబు ♦ నడ్డంబుగాఁ బ్రస
రించెడి దృష్టితో ♦ నించుకగని

తే. గీ. అప్పు డతఁ డాకసము నిండు ♦ నట్లు దేవ
దత్తశంఖముఁ బూరింప ♦ హత్తు లడలె
గుఱ్ఱములు మూర్ఛపడె రథి ♦ కులును క్షోభ
పడి రచటియోధు లందఱు ♦ భయముపడిరి. 40

క. గొనయముఁ గరతలమునఁ గొనఁ
గను నరుగాండీవ మపుడు ♦ గంధర్వరణం
బును మొదలుకొని క్రమముగం
బొనరించినయట్టి మౌన ♦ మును వర్జించెన్. 41

వ. పిమ్మటఁ గరతలయుగంబనెడు మండపంబున నాట్యం బొనర్చెడి గాండీవంబునం దగు గుణటంకారంబుచే నితం డర్జునుం డని నిశ్చయించి దుస్తరం బగు నజ్ఞాతవాస ప్రతిజ్ఞ యనెడు సంద్రంబును సుగమంబుగం దాఁటి వెండియు నితండు రాజ్యంబు కైమనల నిరోధింప వచ్చె నని యవార్యం బగు తమ యీర్ష్యచేఁ గ్రూరులగు వైరులు పూర్వపక్షంబులు సిద్ధాంతంబునుం బోలె యుద్ధంబునకై యతని జుట్టు కొనిరి. 42

క. పిమ్మట రిపుబాణసహ
స్రమ్ములు నరురథమునఁ బడె ♦ జనమేజయ యా
గమ్మున కగు వేదికమ
ధ్యమ్మునఁ బడు లోకభీక ♦ రాహుతులుపగిదిన్. 43

గీ. పిదప లోకైకవీరుఁడౌ ♦ విజయుఁడును శ
రాళి నరిరక్తపూర్ణ నదు ♦ లందు ముంచి
వానికి శ్మశానవాస పా ♦ పము వదల్చు
వాఁడుబలె పెద్ద పోరాన ♦ ర్పందాడంగె. 44

40 ప. స్నేహశబ్దము=ప్రేమకును; ఘృతమునకును.

గీ. పఱచెడి తురంగరథగజ ♦ వ్రజమునుండి
ప్రబలినరజంబును స్వయంవ ♦ రంపుమాలి
కలమరందముచేఁ ద్రోసి ♦ కలన సుఖము
తోడఁ గనునట్టు లచ్చరల్ ♦ గూడిరి దివి. 45

గీ. పార్థకర్ణయుగళ సమీ ♦ పంబు లనెడి
జ్యోతిషికులవలనఁ దమ ♦ జైత్రయాత్రఁ
దెలిసి నిశితాగ్రములు భల్ల ♦ ములు కుబేరు
నాశనున్ శత్రువులయాశ ♦ నడ్డుకొనియె. 46

చ. సమరమునందు నప్డు బల ♦ శాత్రవప్రభుఁడు విల్లు బట్టి చ
క్రముగ నొనర్పఁగా బొది శ ♦ రంబుల దీయుటయున్ ధనుస్సునం
దమరుచుచుంట వేయుటయు ♦ నట్టిక్రియాత్రయిఁ దొంటి రెండునం
తిమక్రియతోడ నైక్యమగు ♦ తీరునఁ జూపర కెల్లఁ గన్పడెన్. 47

గీ. కటకముల నుదకధారలున్ ♦ గర్వరసపు
బిందువులు నొంది యయ్యుద్ధ ♦ మందు మెలఁగు
నట్టి యేనుఁగులను గ్రీడి ♦ గొట్టెనతని
జనకుఁ డద్రులఁ గూల్చిన ♦ చందమునను. 48

గీ. చండతరభుజుఁడగు క్రీడి ♦ స్వాపనాస్త్ర
మునను నిదురించు సకలారి ♦ భూపతులకు
బలితఁపుతలగడల్ గూర్చ ♦ వాఁడు బలెశ
రములచే నవిఁ గరులతుం ♦ డములఁ గూర్చె. 45

గీ. అర్జునుఁడు బాణములచేత ♦ నంగమధ్య
ముం దొనర్చిన యురరంధ్రి ♦ మొంది తుంగ
నాగములు బ్రకటించె సే ♦ నానిశక్తి
చే నడుమ లోయ గను క్రౌంచ ♦ శిఖరిలీల. 50

---

46. ప. ఆశ=కోరికయు ; దిక్కును.

48. ప. కటకములు=కొండచఱియలును ; గండస్థలములును.

ఉ. ఒకఁడు కబంధ మాకసము ♦ నొందఁగఁ గ్రిందకు వ్రాలుచున్న వే
రొకఁడు గజాధిరూఢు తల ♦ యుఁ జనుదారినిఁ గూడ దానిపై
నొకఁడు నిలింపసుందరి ప్రి ♦ యుండను భ్రాంతినిఁ బుష్పమాలికన్
మకుఁడవజేర్చి పిమ్మటఁ ది ♦ వమానము నొందుటఁ బారె భీతిచేన్. 51

మ. సముదగ్రద్విరదంబులున్ జవయుతా ♦ శ్వవ్రాతమున్ సత్పరా
క్రమయోధాళియుఁ గ్రీడిచే సమసి పో ♦ రన్ బిట్టు నిద్రించు రా
ట్సముదాయంబులకంటె పూర్వమె ధరా ♦ స్థానంబునన్ వ్రాలె యో
గ్యముగాఁగన్ శయనస్థలంబును గొనం ♦ గా వాంఛచేనో యనన్. 52

చ. కమలభవుండు మున్ దెలుపు ♦ గల్గిన గంగ నొనర్చె నల్లనా
యమున సృజించె వీరి సఖి ♦ యైన సరస్వతిఁ బచ్చచాయతో
రమణ నొనర్చె నెఱ్ఱని త ♦ రంగిణిఁ గూర్పఁగ లే దటంచు నా
సమరిచె రక్తపున్ నదుల ♦ నర్జునుఁ డాశుగపంక్తు లేయుచున్. 53

సీ. ఆయుద్ధమందు రా ♦ ధేయుఁ డెచ్చోట నుం
డె నటంచు శకునివెం ♦ డియును వెదకఁ
బోవ దిగ్భ్రమమును ♦ బొందఁగ దుర్యోధ
నుండు భ్రష్టాతప ♦ త్రుండు గాఁగ
ద్రోణుని ధ్వజమును ♦ దూలి పోవంగ న
శ్వత్థామచాపంబు ♦ భంగమొంద
భీష్ముండు మూర్ఛఁ బ్రా ♦ పించి యుండంగ న
కౌరవసైన్యంబు ♦ పారిపోయె

తే.గీ. నారదమునీంద్రుఁ డర్జును ♦ పోరున విర
ళముగఁ గన్గొనుచును సంత ♦ సమునఁ బొడము
బాష్పజలములఁ గేలునం ♦ బట్టి యాహ్ని
కమగు కృత్యంబుఁ దీర్చెను ♦ గగనమందు. 54

గీ. అద్భుతాబ్ధికిఁ జందురు ♦ నట్టు లున్న
కవ్వడివరాక్రమంబును ♦ గాంచికాంచి

యచ్చరలగమితోఁ గూడ ♦ మెచ్చుచు నల
యూర్వశి శిరంబు నాడించె ♦ నుప్పరమున. 56

గీ. ఒడలు గ్రీడిశరాళికై ♦ విడిచినట్టి
భటులను వరింప మాల్యసం ♦ ఘటనముకయి
యచ్చరల్ గోయుటను బువ్వు ♦ లన్ని తరుగఁ
జివురుల నొసంగి కురు చర్యో ♦ దివిజశాఖి. 59

చ. పిమ్మట దేవతాకుసుమ ♦ వృష్టినిఁ బూనెడి క్రీడిబాహుయు
గ్మ మ్మిడు స్వాపనాస్త్రమహి ♦ మంపుసముద్ధతిచేత శత్రుసై
న్యమ్ము సమస్తమున్ రణము ♦ నందులఁ బొందినఁ స్వీయపుంబ్రయా
సమ్ము శమింపఁ జేసి కొను ♦ చందముగా నిదురించె నచ్చటన్. 57

వ. పిదప నయ్యర్జునుండు సభయందుఁ బొందిన ద్రౌపదీ తిరస్కారంబునకుం దగిన ఫలంబు నొసంగ నిచ్చగించెనో యనంగ సారథి యగు నుత్తరునిచే శత్రువులు గట్టుకొన్న పలుదెఱంగు లగు పుట్టంబుల విప్పించి ద్రోణుఁడు మొదలగు వీరి యందలి దయచేఁ బగలు నిద్రింపం గూడదని తలంచువాడుం బోలె మగుడియు నయ్యస్త్రంబునకు క్షణంబులో నుపసంహారంబుఁ గావించె. 58

గీ. ఆదటను నిద్రచే నెఱ్ఱ ♦ నైన కన్ను
దోయిఁ గరతలములచేతఁ ♦ దుడిచి కొనుచు
నావలింతల వదనగు ♦ హలను దెఱచి
తడవుగాఁ దెల్విఁ గనె సుయో ♦ ధనునిసేన. 59

మ. మునుముం దమ్ముఁ బ్రియుక్తిఁ జేసెనని యా ♦ మోదించెనో నాగఁబా
ర్థుని సర్వప్రదరంబులున్ రిపుజన ♦ స్తోమంబుకై దీర్ఘని
ద్రనొసంగన్ దను వెన్క వేసెననుచుం ♦ బ్రస్వాపనాస్త్రంబు గి
న్కనో నావైరుల కీయకుండె నటు దీ ♦ ర్ఘంబైన యానిద్దురన్. 60

గీ. ఆసుయోధనుఁ డనిఁ దన ♦ యంబరముల
నుత్తరుఁడు దీయఁ గను దన ♦ యొడలు జూచి

యేచ్చి మున్ను గంధర్వుల • హింసఁ గన్న
ఘోషయాత్రను దలఁచెను • గుశలముగను. 61

గీ. అచ్చరలు వస్త్రహీనులై • నట్టి నృపులఁ
గాంచి లజ్జార్త లగుచు మొ • గము వెనుకకుఁ
ద్రిప్ప సమ్మర్ద మగుటచే • దివిని నపటు
వులయి మోడ్పుఱుఁగని స్వదృ • కుల్లలఁ బదరిరి. 62

గీ. ఇవ్విధంబుగ వస్త్రవి • హీనతనుల
తోఁ బరాభవలక్ష్మిచేఁ • దోఁచుభోగ
దళ నెనసి ధార్తరాష్ట్రులు • ధ్వజపటముల
ముక్కులంగోచు లిడి తమ • పురికిఁ జనిరి. 65

వ. పిమ్మట నర్జునుండు నిరర్గళంబుగ దిగంతములు నిండునట్లుగ దేవదత్తశంఖంబుఁ బూరించి తన యడిదంబుల యుక్కికి రక్షకంబులగు పిశాచకుటుంబంబులు నూతన రక్తధారలం గ్రోలుచుఁ దనిసి యొనరించెడి కలకలధ్వనిని వినుటకై యిచ్చగించిన వాడుంబోలె వెండియు శ్మశానభూమికి నేఁగి శమీవృక్షంబున శస్త్రసమూహంబు నిలిపి విరాటనగరంబునుండి నీతోఁగూడ వచ్చిన గుణంబులలో మే మిర్వురమె నీ యుద్ధాద్భుతంబులం జూడఁగంటిమని తనకుఁ బంగట కరుదెంచినట్లున్న క్లైబ్యసారథ్యంబులను మఱల నెలకొని యుత్తరునితో నిట్లు నుడువం దొడంగె. 64

గీ. ఉత్తరుఁడ నీకరుల్ ముడి • యొనరుపు మొగి
ముఖమునఁ బాష్పపూర్ణ జల • ములఁ దుడువుము
ధనువుఁ బొదితోడ నీభుజ • మున నిడుము ర
థమునఁ గూర్చుండు మరి వ • స్త్రతతులపయిని. 63

గీ. ధైర్యమును మదిఁ గూర్పు బాం • ధవులసభను
నీవె శత్రుజయంబుఁ గొం • టి వని పలుకు
తల్లిదండ్రులదరి నమా • త్యతతిదరిని
నాదుతత్త్వంబు లేశమై • నఁ దెలుపకుము. 66

అనంతరం బట్లు కావించెద నని యంగీకరించి రక్తపుటడుసునం దడిసిన యంచులతోఁ గూడి శత్రువుల యుత్పాతంబులం బొడమిన కొఱవుల పరిగములం బోలి తిరిగెడు చక్రంబులతో నడిచెడి రథంబు నధిష్ఠించి నగరమార్గంబున నేఁగుచుండ రథాశ్వంబులు డెక్కలం ద్రొక్కుటచేఁ బిక్కటిల్లిన పుడమినుండి మీఁదికి వెడలిన ధూళీజాలంబు గనుఱెప్పలం గప్పి విప్పనీకున్నను నితఁడు కౌరవుల జయించె నని యాశ్చర్యాతిశయంబుతోఁ గన్నులం దెఱచి బృహన్నల నైనను జూడక మాటిమాటికిఁ దన్నుఁ జూచుచుఁ బురజనులు దనవెంట నంటి నడువఁగ నియుత్తరుండు నలకూబరుం డలకాపురంబునం బోలెఁ దనపురంబునం బ్రవేశించి వందిజనస్తుతిపాఠంబులును వేణువీణామృదంగాదివాద్యఘోషంబులును ద్విగుణితంబులై నెగడుచుండ విశాలంబగు రాజమార్గంబున మెలంగుచు విరాటసభాంతరంబుం బ్రాపించె.

ముందు గెలిచిన తండ్రికి • మ్రోల నిడిన
యాపువులె యాధ్వజంబులె • యవియె ధూప
ములును మణితోరణపుఁజిహ్న • ములును నవియె
యూడిగంబు లతని తన • యునకు నయ్యె. 68

అచటను విరాటుఁ డస్రద్వ • యమునఁదడిసి
నట్టికవచముతో నమ్రుఁ • డైన సుతుని
రణమున సుశర్మబంధన • శ్రమముఁ గనిన
బాహువులతోడఁ గౌఁగిట • బట్టె నెలమి. 69

పార్థుఁడును రథమం దున్న • పట్టువస్త్ర
ములను దీసి జనకు పార్శ్వ • మున నిలిచిన
యుత్తరకు నిడెఁ దనతన • యుని వివాహ
నిశ్చయముకయి యిడు వస్త్ర • నిచయ మనఁగ. 70

ఉ. ఉత్తరుఁ డన్యపుంబటస • ముత్కర మెల్ల సుధేష్ణయాదిగా
నత్తఱిఁ జేటికల్ దనుక • నంతిపురంబునఁ బంచి యిచ్చెన

---

69 వ. అస్రశబ్దము=రక్తమునకును ; బాష్పమునకును.

ట్లాత్తమలీమసాంశుకయు • నైనను ద్రోవది కీయకుండెఁ దా
నత్తరళాక్షి కొను బహు • ళాంశుకముల్ గనెనంచు నెంచుచున్. 71

గీ. అర్జునునిదక్కి యోలగ • మందుఁ బాండ
వులను మది నచ్చెరువుఁ బొంది • పొంది కనెడు
నందను విరాటుఁ డర్థాస • నమున నునిచి
శిరము మూర్కొంచు నిట్లుగఁ • జెప్పఁ దొడఁగె. 72

క. పాండవులను వనములకుం
బొండని పంపించి శత్రు • వులు లేకున్న
ట్లుండెదు కౌరవులకు నా
కొండవె నీ వైతి వత్స • గళరోధివిగాన్. 73

ఉ. ఓయికుమార యుత్తరుఁడ • యుత్తరకై భువి నవ్వుఁడౌ నుపా
ధ్యాయునిఁ గూర్పకుండఁ గను • నందజి కన్యలకున్ స్వజన్మతా
రాయుతజీవవారఫల • రాజి నిడంగ బృహన్నలం గరం
బీయహితాజిలో మనిపి • యెట్లు జయించితి కౌరవావళిన్. 75

వ. ఇట్లు సంతసంబునం గదలుచున్న కేలుతో వీపుపై మాటిమాటికి దువ్వి యడుగుచుండు తండ్రికి నయ్యుత్తరుండును లజ్జాప్రవాహంబున కభిముఖుండై యుండ నశక్తుండుబలెఁ గంఠంబు వంచికొని యిట్లొకవాక్యంబు విన్నవింపం దొడంగె. 75

క. నింగియుఁ బుడమియు నిండెడి
భంగిగ ధ్వనిఁ జేసితి నరి • పటలియెదుట నా
కుంగల వేగోద్యోగం
బుం గనుపఱచితిని యుద్ధ • భూతలమందున్. 76

క. ఆరణమునందు నితరులు
గారవముగఁ జేయ కున్న • కర్తృత్వంబున్
నే రచియించితి నాకఁడనె
సారథితన్ రథితఁ బాద • చారిత్వమునన్. 77

క. ఎందుకు వేసుపువ్వు లరుల
కందఁజేకి నపార్థకృత్య • మని నానరుపమిఁక్
ముందర విజయస్వీకృతి
నాంది మఱలఁ బురికె వచ్చి • యుంటెని సామీ. 78

వ. ఇట్లుగ వచింపుచున్నట్టి యతనివాక్యచాతుర్యంబును విని యుధిష్ఠిరుండు ద్యూతక్రీడయందు బృహన్నలాప్రశంసచే విరటుండు గొట్టిన పాశకతాడనంబునం బొడము శ్రమంబు నైనను గణుతింపక శిరస్సుఁ గదలించి సంతసిల్లుచుండ విరటుండు సాయంకాలసూచకం బగు శంఖనాదంబు విని సభికులకుఁ దత్తదుచితప్రకారంబుగ ననుజ్ఞ నొసంగి సంతోషంబుతో సుదేష్ణ యున్న సౌధంబునం బుత్త్రసహితుండై ప్రవేశించె. 79

చ. తనదుసహోదరుండు మృతిఁ • దక్కెనుటం దగు బాష్పవారులె
ల్లను గళితంబులైనను ద • లంప సుధేష్ణదృగంగపంక్తియం
దునమితవర్షసంపద త • నూజునిఁ జూచుటఁ గల్గెనృశ్యశ్రెం
గనియమి యోగమంబునను • గల్గిన వృష్టిసమృద్ధికై వడిన్. 80

వ. మఱునాఁడు తనపుత్త్రుని వాక్యంబులవలన వీరు పాండవు లనియెఱింగి మిగుల భీతిల్లుచుఁ దనదారపుత్రాదులతో మంత్రిపురస్సరంబుగా సభకుం జనుదెంచి విరాటుండు నామాంతరప్రసక్తిచేతనో యన డాయక యున్నట్టి నిజవేషంబులం బూని స్వభావంబుఁ బ్రాపించిన సోదరులచే సేవితుండగు యుధిష్ఠిరుని పాదపద్మంబులందుఁ గురులు నెఱిసిన శిరంబుతోఁ దరుణహంసలీలం బ్రకటించె. 81

గీ. అపుడు ధర్మజుఁడు తనహా • సపృథవళత
చేత నాగిఁ బాశకక్షతి • హేతువై భ
యంకరం బగు క్రీడినే • తారయణిమము
నవ్విరాటుని చిత్తనై • ల్యమును నణచె. 82

---

78 వ. అపార్థకృత్యము=వ్యర్థమైనపనియు; అర్జునరహితమైన పనియు; విజయశబ్దము=జయమునకును; అర్జునునకును.

ఉ. పిమ్మట మాత్స్యభూవరుఁడు ♦ ప్రీతిని బొందుచుఁ గృష్ణుఁ దెల్లచు
ట్టమ్ములతోడ గూడి యచ ♦ టం గనుచుండ రహిన్ శిరీషపు
ష్పమ్ములకంటె మార్దవము ♦ వర్తిలు నుత్తర నుత్తమంపుఘు
సృమ్మున బార్థపుత్త్రునకొ ♦ సంగి వదల్చెను బ్రహ్మచర్యమున్. 83

గీ. ఆ విరాటుఁడు కృష్ణస ♦ మన్వితు లగు
పాండవుల కుపచారముల్ ♦ వనరఁ జేసె
వారలు శకునినె మహాప ♦ కారమును ద
మకు నొనర్చె ననుచుఁ దెలి ♦ సికొను నట్లు. 84

గీ. పిదప హరి పార్థులకు ముద ♦ మొదవఁ జేసి
మాత్స్యపురినుండి చనియెను ♦ మఱివసంతుఁ
డల్ల మందారముఖ్యక ♦ ల్పాగములఁ
దనిపి నందనవనినుండి ♦ చనినయట్లు. 85

మ. భృతగోవర్ధనశైల శైలతనయా ♦ ధీట్సఖ్యసంశీలశీ
ల తపస్యన్మునియాగవిఘ్నదకరా ♦ ళక్రవ్యభుక్కాలకా
లతటిత్వన్నిభదేహకాంతియుతనీ ♦ లాలోలలోలంబసం
తతితుల్యాఘువిఘాలఫాలవిలస ♦ త్కస్తూరికా చిత్రకా. 86

క. క్రూరహిరణ్యాక్షాసుర
మారణసామర్థ్యకలిత ♦ మహితవరాహా
కారాచరితాఖిలధా
త్రీరక్షాక్రమణపార ♦ ధినుతారమణా. 87

పృథ్వీవృత్తము. యతీంద్రపరిరక్షకాఖిలజ ♦ నావళీశిక్షకా
చతుర్ముఖముఖాగ్రగా చరణ ♦ సక్తగంగాపగా
శ్రితోరుశుభలక్షణాఖరమ ♦ రీచిచంద్రేక్షణా
నతౌఘవరదాయకా జలధి ♦ నందనీనాయకా. 88

గద్య. ఇది శ్రీమద్రమారమణ కరుణాకటాక్షలబ్ధకవితాచాతురీధురీ
ణాల్లమరాజాన్వయమాలికా రత్నాపస్తంబసూత్రా రామ
ద్రావిడముఖ్య హరితసగోత్రపవిత్ర సుబ్రహ్మణ్య
కవిపుత్ర సుకవిజనవిధేయ రంగశాయికవి
నామధేయప్రణీతంబైన యాంధ్ర
చంపూభారతంబునందు
సప్తమస్తబకము.

శ్రీరామ.

శ్రీమదాంధ్రచంపూభారతము.

అష్టమస్తబకము.

క. శ్రీజాంబవతీ హృదయాం
భోజాతమిళింద నిఖిల ♦ భువనాపూర్ణ
భ్రాజితతుందసురేజ్యా
భీజన్మార్చిత పదార ♦ విందముకుందా. 1

వ. అవధరింపుము. 2

సీ. అపుడు ధర్మసుతుండు ♦ హస్తంబునం దోక
జ్యానుబోరు ననటిఁ ♦ గా నొనర్ప
వెరవైనజ్యాన్ భుజ ♦ పీఠంబునం జిర
కాలంబు స్థాయిని ♦ గాఁ నొనర్ప
నుత్సాహమొందుచు ♦ నుర్వీపతులఁ బిల్వ
వారు సైన్య మదద్వి ♦ పములతోడ
విరటుని పురము జే ♦ రిరివర్షదినములు
మొగులతో గిరితటిం ♦ బొరసినట్లు

తే. గీ. దురముఁ గావింప ధర్మపు ♦ త్రుండు గొనిన
సైన్యతతుల యక్షౌహిణీ ♦ సప్తకంబు
కన్న నధికము నాలుగ ♦ క్షౌహిణులగు
దండులను వెండియు సుయోధ ♦ నుండు గొనియె. 3

మ. పిదపం బార్థుఁడు శల్యు మార్గగతమౌ ♦ వృత్తాంతమున్ వానిచే
నదియెల్లన్ విని మాతులా యిటు వినిం ♦ ద్యం బైనవాక్యంబుచే
తదురంబందు దినేశపుత్రు హృదయ ♦ స్థానంబు భేదింపుచున్
ద్వదభిఖ్యాంచిత సార్థకత్వమును సం ♦ ధానింపుమయ్యా యనెన్. 4

---

3 ప. జ్యా=భూమియు ; వింటినారియు.

వ. పిమ్మట శల్యుండు సత్యసంధుండైనను మేనల్లునియందలి వాత్సల్యంబుచే నట్లు కావించెదనని యంగీకరించి. 5

కం. ఓ ధర్మజ నీ మేలున
కై ధృతచేతనుఁగఁ దెలియు ♦ మానన్న నిమ
వాఙ్నిధిపతి బలుకుచును దు
ర్యోధను చెంగటకు నరిగె ♦ నురు వేగముతోన్. 6

కం. ఆ పిమ్మటఁ గలన కృష్ణుని
ప్రాపును గోరెడి యుదాత్మ ♦ భవ్యవచనము శ్రీ
నాథపతిఁ బూని నరుఁడు సనె
నేపగు ధ్వజతతుల నతిశ ♦ యిలు ద్వారకకున్. 7

వ. అప్పుడు నర్జునుండు బహుకాలమున కగుపడి యేనుగుపిల్లవలె మెల్లిగ నడచుచుండ నతనిఁ జూడం దలంచి వీథులలోఁ బురజనులు సంఘంబులు గాఁగూడిరి.

తే. అలసుభద్రాహరణ హేతు ♦ వైన యతని
కృత్రిమ తపస్విత మదిన్ స్మ ♦ రించుచును గ
వాక్షములనుండి చూచెడి ♦ వనితల ముఖ
చంద్రికకు హాసచంద్రిక ♦ సంభవించె. 9

ఉ. అప్పుడు ద్వారపాలక జ ♦ నావళి మార్గమొసంగఁ గ్రీడిబల్
మెప్పుగ లోనికేఁగి గృహ ♦ మిశ్రితతల్పశయాన శౌరి పెం
పొప్పు వదనప్రవర్తటిని ♦ నుండి చ్యుతంబగు కూర్మమొక్కొ నాఁ
జొప్పడియున్న పాదవరి ♦ శోభ్యుపధానము చెంతకున్ జనెన్. 10

చ. సమరమునన్ సుయోధనుఁడు ♦ సాహ్యముఁ గోరుచుఁ గ్రీడికంటెఁ బూ
ర్వముహరి మస్తకంబునకుఁ ♦ బజ్జను సుస్థితుఁడౌచుఁ బొల్చె స్వీ
యమనమునందు నజ్జలరు ♦ హాక్షుని ముంగురులందుఁ దానువ
ర్తిమముఁ బరీక్ష సేయుటకుఁ ♦ బ్రీతి వహించినవాఁ డొకోయనన్. 11

తే. కన్నులకు మోదమొసఁగి నిశ్చల ♦ కాయుఁడైన
వాసుదేవుఁడు తద్దయు ♦ భాసిలెను స్వ
ప్నమునకు ధ్యాన సౌఖ్యముఁ ♦ గీలుకొనిన త
పస్వి గనముననోఁ దా ♦ వాఁడనంగ. 12

ఉ. ఆయదువంశనాథు ప్రియ ◆ రాలికుచంబునఁ గుంకుమంబుతోఁ
వ్రాయఁగఁ బొల్చునట్టి మక ◆ రంబు తదీయకపోల సంగతం
బై యలరెన్ ఝషాంకరిపుఁ ◆ డౌ శివుఁ గెల్చిన క్రీడి కార్యముం
బాంగుకకూర్పుచుంచుఁ జెవి ◆ పజ్జను జెప్పుచునున్నదో యనన్. 13

గీ. పశ్చిమసముద్ర పార్శ్వపు ◆ భాగమందు
నీరములు గ్రోలి కుక్షినిం ◆ డించి తన స
జాతి మేఘోత్కరమునుండి ◆ జారియున్న
జలదపుం బిల్లరీతిని ◆ శౌరి దాల్చె. 14

వ. పిమ్మట నమ్ముకుందుండు మేలొఱ్ఱనినవాఁడై దుర్యోధనుండు ముందుగ వచ్చుటను క్రీడి ముందుగఁ గనుపించుటను వారిరువురికిని సహాయకృత్యంబు సమంబుగఁ జేయందలంచి యుద్ధరంగంబునం దాయుధంబులఁ బూనియున్న తొమ్మిది కోట్ల గోపకుమారుల స్వరూపంబుతో నొకరికి సహాయంబై తాను నిరాయుధుండుగా నొకరికి సహాయంబై వారి మనోరథంబు లీడేర్పఁగ నద్దుర్యోధనార్జునులు సంతసించి తమ నివాసస్థానంబులకుం జనిరి. 15

గీ. సైన్యగజముల మదగంధ ◆ సమితిచేత
గోగ్రహణ యుద్ధదుర్గంధ ◆ గుణము వదలి
నట్టి విరటుని పుర సమీ ◆ పావనిఁ గని
సవ్యసాచియు హరియును ◆ సంతసిలిరి. 16

మ. పిదపన్ బాంధవులఁ జూచి వెండియును దా ◆ వెంచేసి యానంజయుం
డుదురంబందుల వారివీరపుర సా ◆ టోపంబు వాక్రుచ్చఁగా
నదివించుం గురువంశ కేతుపుమణీ ◆ హర్మ్యస్థలావాసియు
య్యుదగన్ దద్దయుఁ గంపముం బొరసె వా ◆ యువ్యాప్తి లేకుండినన్. 17

గీ. పుడమి ధర్మజునకుఁ బంచి ◆ యిడఁ దలంచు
నంధనరపతి సామోక్తి ◆ మగుఁరహస్య
వాక్కు దుర్యోధనుఁడు కర్ణ ◆ పరముగనిడ
కుండి కర్ణునికై మధు ◆ రోక్తినె యిడె. 18

18. కర్ణశబ్దము=కర్ణునకును; చెవికిని-

వ. పిమ్మట బహువిధంబులగు రాజబృందంబుల చతురంగ బలంబులు ప్రతిది
నంబును జనుదెంచి సంఘంబులుగాఁ గూడుచు నొనర్చుచున్న కలకలధ్వనుల
ను దిరస్కరించుచు గ్రద్దలును కాకంబులును శునకంబులుఁను నక్కలును వి
రాటపుర హస్తినాపుర సమీప ప్రదేశములందుఁ గణకఠోరంబుగా నఱ
చుచుండుటం గొన్నిదినంబులలోఁ బంచపాండవులు కౌరవ సామ్రాజ్యలక్ష్మి
నిఁగనియుండుటకు మిగిలెదరని జనవార్త వ్యాప్తంబగుచుండ ధర్మతన
యుండు ధైర్యంబు వదలి సోదరులయెదుట శ్రీకృష్ణునితో దీనవాక్యంబుల నిట్ల
ని చెప్పందొడంగె. 19

గీ. బంధువుల నెందరినిజంపి ♦ పొందఁబడిన
వసుధనాకిదియేటికి ♦ మెసవఁద్రావఁ
గందమూలంబులును సుధ ♦ క్రతువాహ
ములునుగల వనములు నాకి ♦ పుడును లేవె. 20

గీ. తావ సమయంబునందును ♦ దకము లెల్లఁ
గ్రిందకుం జారుననుచుఁ గ ♦ ల్గెను బ్రసిద్ధి
యిపుడు జిహ్వను వదలినా ♦ దృష్టిదరికి
సాకెకు జలంబెగయుట యా ♦ శ్చర్యమగును. 21

గీ. ఓయి హరియిప్డు నామేను ♦ చాయసడలి
గజతతుల కర్ణతాళపు ♦ గాలివలన
జలనమొందెడు నగరధ్వ ♦ జములతోడఁ
గంపమునెడి వేదము నభ్యా ♦ సింపుచుండె. 22

మ. జలజాతాక్ష సమస్తజంతువులకున్ ♦ సంతోషదంబౌచు లో
పలనున్నట్టి క్షమన్ విమూఢమతినై ♦ వజించి యీబాంధవా
దుల నాశంబగుచుంటచేత గరమున్ ♦ దుఃఖప్రదంబౌచు నె
ల్లల వర్తించుక్షమన్ గ్రహించుటకునే ♦ వాంఛించితిన్ నిందుఁడన్. 23

గీ. కృష్ణయీయాపద హరింప ♦ నీవుగాక
యితరగతి యేమియును నాకు ♦ నిపుడు లేదు

23 ప. క్షమ—ఓరిమియు ; భూమియు.

హరిణ శిశువును గాఱు చి ♦ చ్చలముచోట
సంబుదము గాక మఱి రక్ష ♦ కంబు గలదె. 24

మ. యదువంశాధిప కృష్ణ పెక్కులగు న ♦ న్యవ్యర్థ వాక్యంబులీ
యదనం బల్కఁగ నిష్ప్రయోజనము బా ♦ హ్యంబందు నంతస్సునం
దుఁ దగన్ దుల్యపుభావ మొప్పఁగ వచిం ♦ తున్ నాదు చుట్టాలతో
సదయాసంధియొనర్పు మీవు కురువం ♦ శ శ్రేయమింపొందఁగన్. 25

క. ఈరీతి ననెడి ధర్మ కు
మారునితో పౌనిసుతుఁడు ♦ మాధవుఁడనెనో
భూరమణ నీవనెడి వా
చారత్నము త్యాద్వశులకు ♦ సాధువెయనుచున్. 26

క. వినుము యుధిష్ఠిర గంగా
తనయుఁడు చెప్పినను దు ♦ ష్పథము విడుఁడు సుయో
ధనుఁడని తలఁచెదు నామన
మున సంశయ మగును గార్య ♦ ము ఫలించుటకై. 27

ఉ. ఐనను భూస్థలంబునయ ♦ తాత్ములచేనుతినొందినట్టి నీ
కో నృపతీశ తుండగు సు ♦ యోధనుతోడను సంధి సేకరం
గా నొనరింతు యత్నము నొ ♦ కానొకచోటను గార్యసిగ్రిహం
జౌనొకచోటఁ గాదులవ ♦ మైనను దోషము లేదు కర్తకున్. 28

మ. శ్రితసంరక్షి విలాసపూర్ణుఁడగు నా ♦ కృష్ణుండిటుల్ దండభృ
త్సుతుఁ జెప్పెదరస్మితాన్విత మరు ♦ త్పుత్రాస్యముం జూచుచు
న్నతరిన్ మ్రోలకు దారకుఁడు మణిబ్రం ♦ దప్రోతహా తేరుఁదె
చ్చితగన్ నిల్పఁగ దానినెక్కి చనుదెం ♦ చెన్ హస్తిపుర్యన్తికిన్. 29

చ. పదపడి నమ్రులందఱుఁ గృ ♦ పాళుఁడు నన్యజనాళికిన్ దురా
సదుఁడును మాధవుండని మి ♦ షంబుగ దన్ గను పౌరరాజులం
బొదలెడు హస్తినాపుర స ♦ ముద్ధత రాజపథంబుఁ జూచుచున్
విదురుని మందిరంబునకు ♦ వేడుకనొందుచు నేఁగె మెప్పుగన్. 30

గీ. ఆమహామహు దర్శన ♦ మగుచునుండ
నపుడె సకలతమస్సమూ ♦ హము నణఁచుచు
నతఁడు విదురునిమందిర ♦ మందుఁ జేరె
రవి చరమ శైలశృంగద్వా ♦ రమును బోలె. 31

క. హరి విదురుని గేహంబుం
బొరయఁగ ననువగు తదీయ ♦ మోద నటనమా
పురహరు సాంధ్యనటన విధి
గరువంబును గుఱుచఁ జేయ ♦ గాఁ దగుచుండెన్. 32

క. సాయంకాలోచిత కర
ణీయ విధిం దీర్చి కుంతి ♦ నికటము నందున్
డాయుచునుండెను హరి కా
రేయియె ముగిసెను కథల్ స్ఫు ♦ రింపుచునుండెన్. 33

వ. పిమ్మట రాత్రిబలెఁ గుంతీకృష్ణులకథ సమాప్తంబగుచుండ నక్షత్ర సమూహం బులంబలె దీపంబులు గాంతి సడలినవగుచుండ బత్తులుబలె స్తుతిపాఠకులు కలకలధ్వనులను బ్రకటింపుచుండఁ బద్మంబులుబలె లోచనంబులు వికసింపుచుండఁ దుమ్మెదలు కలువపువ్వునుండి పద్మమునకుఁ జనుదెంచినట్లు పురజనులు ధృతరాష్ట్రమందిరంబునుండి విదురగృహంబునకుఁ జనుదెంచుచుండ సూర్యుండు పొడుపుగొండనుండి వెడలినట్లు శ్రీకృష్ణుండు పర్యంకంబునుండి వెడలె. 34

గీ. వడివడి విభూషితాంగుఁడై ♦ యదువిభుండు
సంధ్యుచితమగు కృత్యముల్ ♦ సలిపి విదుర
హస్తముం బట్టికొనుచు శ ♦ యనగృహంబు
నుండి వెలుపలి కేతెంచె ♦ యుక్తగతిని. 35

వ. పిమ్మట ప్రాతఃకాలోచిత కృత్యంబులెల్ల సమాప్తిఁ గావించి లేఁతయెండతోఁ గూడిన మేఘంబుబలెఁ గుంకుమంబు గలిపిన చందన పంకంబుచేఁ జర్చితంబగు శరీరంబు రాణింపుచుండ సంచునం జిత్రించిన రాజహంసలు పంకజంబనెడి శంకఁ గొందనుఁ గ్రిందకుం జేర్చినట్లున్న పీతాంబరాగ్రభాగంబుతో నంటు పాదాగ్రపల్లవంబుల్లసిల్లఁ దనకుక్షిలోనుండ నవకాశంబులేక వెలుపలి కేతెంచిన

బ్రహ్మాండపుఁ బిల్లలంబోలియున్న ముక్తాఫలంబులచే ఘటితంబగు కటిసూత్రాగ్రంబు శోభింప వర్షాహేమంత కాలంబులందైనను కాంతిహీనంబుగాని లక్ష్మీవిలాసపద్మంబును సన్నుతించుటకుం బుత్తెంచిన సూర్యబింబంబునుబోలియున్న కౌస్తుభమణితో వక్షస్థలంబు ప్రకాశింపుచుండ రాక్షసబృందంబుల యుత్పాతరక్తమండలంబులం బోలియున్న పద్మరాగమణిమయ భుజకీర్తులను భుజాదండంబులం దలంకరించికొని ద్వారంబునకు వేంచేయుఁగ దుష్టుఁడగు దుర్యోధనుండు నివసించిన తత్పురభూమిని స్పృశింపకుండుటకుఁ బలెవోఁ కుండు సవినయంబుగవచ్చి మణిమయంబులగు పాదుకలనెదుట నొనహూర్పఁగ విదురుండు తనయూర్ధ్వదేహంబును గొంచముగవంచికొని హస్తావలంబనం బొసంగుచుండఁగ ద్రోణకృప ప్రముఖులగు బ్రాహ్మణులిచ్చు జయాశీర్వాదంబుల శిరంబునం బూనువాఁడై తాను కుశలంబడుగుటం బొడమిన సంతసంబుతో ధృతరాష్ట్ర భీష్ములుదమగృహంబునకు రమ్మనిప్రార్థింపుచుండ, నతివిళంబంబుగ నమస్కార సమయమునకై నిరీక్షింపుచున్న యక్షౌహిణీసేనాధిపతుల యంజలి పద్మపంక్తిని బొడగాంచి బహుమానింపుచు నమ్ముకుందుండు కంసాదులను జయించిన బిరుదావళీ ప్రబంధంబులను వందిమాగధబృందంబులు గ్రందుగఁ బఠింపుచుండ మంగళార్థంబుగఁ జల్లుపుష్పంబుల పరిమళ సమృద్ధి నొంది మత్తంబులగు భృంగంబుల ఝుంకారంబులతోఁ గలసి వేణువీణాదిఘోషంబులు సెలంగ మేఘంబులేకుండఁగ మెఱసెడి మెఱుపులంబోలియున్న పసిఁడి బెత్తంబులతో భటులు పురజనులను సందడింప వారలతోఁ గరలుచున్న రాజమార్గంబునం జనుచు దుర్యోధన దుశ్శాసనశకుని కర్ణులు నలుగురు మున్నధిష్ఠించిన సభామంటపంబునందు మెల్లిమెల్లిగఁ బ్రవేశించె. 36

మ. పిదపన్ గృష్ణుఁడు మంటపంబునకుఁ దా • వేంచేయవేగన్ సభా
సదనీకంబులతో సుయోధనుఁడు చం • చద్గోష్ఠి యందుండి లే
చెదినేంద్రుండుదయాద్రిజేరఁగను రా • జీవాళియందుండి షట్
ప్పద సంఘంబులతోడ సౌరభ మొగిం • బైకొన్న చందంబునన్. 37

క. అచటనున్నతరత్నమ • యాసనమును
దావునఁ దెచ్చి వెసనుంచ • దానిపైని

హరియుపవిశించి తనదుముం ♦ దరఁబురోహి
తులు రచింపుచున్న పూ ♦ జలను గొనియె. 38

తే. అప్పుడు సభాంతరమున ♦ సమగ్రశోభ
గలిగియున్నట్టి కృష్ణుని ♦ గాంచి కాంచి
యున్న పురజనులందు సు ♦ యోధనునకు
దక్క కనుపండు వెవరికిఁ ♦ జిక్కకున్నె. 39

తే. సదయుఁడగు శౌరిమణిమయా ♦ సనమునుండి
భువినిలుపు పాదపల్లవ ♦ ములవిదురుఁడు
సవిధమున నిల్చి సేవింప ♦ సభికబుధులు
వినఁగ ధృతరాష్ట్రుతో నిట్లు ♦ గనువచించె. 40

చ. భరతవరేణ్యచందురుని ♦ వంశముయుద్ధమునందు స్వల్పవా
సరములలోన నాశమునె ♦ సంగునటంచు నెఱింగియిత్తఱిన్
జరగఁగఁ బాండుపుత్రులకుఁ ♦ ద్వత్తనయావళితోడసంధిఁ గూ
ర్పఁదలఁచి నేఁడు లంపుచు భ ♦ వత్సవిధంబున కేఁగుదెంచితిన్. 41

తే. నాఖ్యాయకుఁడ భవత్సుత ♦ శతముతోడఁ
గుంతికొడుకులకున్ సంధిఁ ♦ గూర్పనేమ
మొదవయమునామహోగ్రస ♦ ముత్కరంబు
తోడగంగాతరంగపం ♦ క్తులనుబోలె. 42

తే. పాండవులుమఱినీపదా ♦ బ్జములకున్ శి
రములతోడనతుల్ సాద ♦ రముగనుశత
సంఖ్యగానర్పు చిటులవి ♦ జ్ఞాపనంబుఁ
జేయుచుండిరి వినయవి ♦ శిష్టముగను. 43

చ. వనమున నుద్భవించితిమి ♦ త్వత్సవిధంబున వృద్ధినొంది నీ
యనుపమశాసనంబు శిర ♦ మందుధరించి యరణ్యవాసమున్
దనరుప్రతిజ్ఞయన్ జలధిఁ ♦ దాఁటితి మేమిపుడీవు న్యాయమి
శ్రితఫలవిభాగ మేలుటకు ♦ నైన వనంబునకైనఁ బంపుమా. 44

గీ. వనములోఁ బుట్టినట్టి మ • త్పాండవులను
బోషించుటకు ధాత్రి యోర్తైనఁ • దోఁచకుండె
ననుచు శోకంబు నొందంబు • నందుఁ బొందు
నట్టి నీవిప్డు ధాత్ర్యర్థ • మైన నిడవె. 45

గీ. ఇవ్విధంబుగఁ బలికెడి • కృష్ణతోడ
దీర్ఘనిశ్వాస మిడి నృప • తి యిటులనియె
వత్స యీదుష్పథంబును • వదలు వదలు
మనుచు శిక్షించి యూరకుం • టిని ముకుంద. 46

గీ. శౌరి నాతల్లి పుత్రివ • త్సలయె సుమిత్ర
వ్యాసమునిఁ గూడు తఱిఁ గనుల్ • మూసికొనెను
దాన మూర్ఖాత్మజాని మోము • గానకిపుడు
నే నధికమైన మోదంబుఁ • బూనుచుంటి. 47

గీ. ఈకుమారుడు దాను వి • వేకిగాడు
సుమతి జనులు వచించు వా • క్యమును వినడు
గుణగణ సముద్రకురుకుల • కుశలమనెడి
మొలకఁ బెంపఁగ గతినివె • జలజనేత్రి. 48

వ. అవ్విధంబుగ ధృతరాష్ట్రుండు దోసిలియొగ్గి సిద్ధాంతవచనంబు వక్కాణిం
పఁగ నర్ధాసనంబునం దాను గేలూనుటచే నించుక యొత్తబడినయెడమ భు
జాగ్రంబుతోఁ గపోలమధ్యంబున మకర కుండలంబు జేర్పఁబడునట్లుగను [illegible]
టి స్థల చలనంబునం బసిఁడిపుట్టంపు మర్మరధ్వని జనించునట్లుగను [illegible]
ము కంఠముం దిప్పి. 49

చ. కరములతోడఁ దాళములు • కర్ణదొనర్పఁగ నవ్వుమంచి సో
దరుఁడగు దుస్ససేనుఁడు మ • దంబున సంధి నిషేధమంచు మున్
దరఁ బలుకంగ మామచెవి • దగ్గిర మోవి గదల్పనొవ్వ న
కుర్రురువరుతోడ నిట్లుగ ము • కుందుఁడు బల్కెనుదత్సభాస్థలిన్. 50

---

45 ప॥ ధాత్రి=భూమికిని; ఉపమాతకును.

ఆ. [illegible] సుయోధన నీవు పం ♦ [illegible] సుతులకు
వా[illegible]వి [illegible]ండి యిడుమని ♦ పలుకు జనకు
వాక్యమును వినవిందున ♦ వంశమందు
[illegible] శ్రేయ మదెల్లు జ ♦ నించుఁ జెప్పుము. 5[illegible]

సీ. [illegible]కాంక్షామ్యమేయమై తగిన యు ♦ ష్మద్వంశ చారిత్రము
[illegible]ను మా పూరుకుతండ్రి వృద్ధతను తా ♦ నే[illegible]ంది నూతన్నంపు [illegible]
వ్వనము[illegible] [illegible]కొనంగ ధీరవరుఁడై ♦ వర్తించు భీష్ముండు తం
[illegible] సంతుష్టినిఁజేయునై యుపుసు ♦ పెండ్లికామానియున్నాఁడిలన్. 5[illegible]

ఆ. [illegible]పుణుని పలు[illegible]ల ♦ చేతఁ జెవులఁ
బ[illegible]ంచిన [illegible] ♦ ఫలితమగును
[illegible] ♦ వేసినట్టి
[illegible] ♦ [illegible]. 5[illegible]

ఆ. [illegible]మగునట్టి [illegible] ♦ మునను మొదటి
[illegible] ♦ బడయ శశియు
[illegible] ♦ మందను గతి
[illegible] వి విద్వరుసు నిపు ♦ [illegible]లని తలఁతు. 5[illegible]

ఆ. [illegible] చెప్పినను సంధి ♦ బడయకుంటి
[illegible] వత్స నీ సేర ♦ మేమిలేదు
[illegible] ♦ గట్టినట్టి
[illegible]ముల [illegible] విప్పిన ♦ పాండవులదె. 5[illegible]

వ. [illegible]ంబున శ్రీకృష్ణుండు పలుకఁగ గుపితుండై దుర్యోధనుండు నిట్లుగ [illegible] వాక్యంబు [illegible] యో వసుదేవ నందనుండ విరాట సుతా[illegible] [illegible] తద్దయుఁ గృతార్థులమని తలంచెడి కుంతీనందనులకును [illegible] [illegible]హితులు దోసిలియొగ్గి విన్నపం బొనర్చుచుండ వారిం [illegible] [illegible] నవకాశంబులేకుండెడి మాకును సంధి యేటికి నీదూతకృత్య [illegible] [illegible] యేటికి నివ్విధంబగు నిరర్థకాయాసంబు విడిచివచ్చిన రీతి [illegible]. 5[illegible]

మ. ఆవాక్యముల్ ధృతరాష్ట్రమానవవరుం • డాలించి భీతాత్మకుం
డై వీనుల్ దన హస్తసంపుటము డా • యఁగ మూసినమాత్రనుం
డై వర్ణింప సుయోధనుం డఖిలలో • కారాధ్య శ్రీకృష్ణునిన్
భావంబందుఁ దృణీకరించి వడిగన్ • దానా సభన్ వెల్వడెన్. 57

వ. పిమ్మట శ్రీకృష్ణుండు దుర్యోధనుని గర్వితవాక్యంబులను విని కోపంబున నం
జనించు మందహాసంబుచేఁ బెదవులం గదలించువాఁడై యచటి సభాసదు లె
ల్లరుం బెగడునం దిగులుపడి సంతసంబు విడిచియుండఁగ వారి నెదుటం
జూచి వెండియు నొకవాక్యంబు నిట్లుగ వచింపం దొడంగె. 58

గీ. ఇపుడు ధృతరాష్ట్రుతోఁ బని • యేమి భీష్ము
తోడఁ బనియేమి దూతనై • తోఁచుచుండ
దగిన నాతోడ బనియేమి • ధర్మజునకు
ధాత్రి నొసగింప భీముగ • దయె వలంతి. 59

క. శ్రీకృష్ణుని యావాక్యము
నాకర్ణించి సభికజను • లందఱును భయ
వ్యాకులిత హృదయులై తూ
ష్ణీకారమె యుత్తరువుగ • జేసిరియొకటన్. 60

గీ. ఆ సుయోధనుఁడు బలాఢ్యు • లై సహాయు
లైన మువ్వురితో బాహ్య • మందుమాట
లాడి తనకు గంధర్వనా • యకుఁడొనర్చి
నట్టిదశ హరి కొందింప • నభిలషించె. 61

చ. సకల చరాచరాత్ముఁడగు • శౌరియుఁ దానొకఁడయ్యు ధార్తరా
ష్ట్ర కృతమతంబెఱింగి రుష • డాసి నవగ్రహముల్ సమస్తతా
రకలును సాగరంబులు న • రణ్యములున్ గిరులున్న యాజగ
త్ప్రకరముఁ గుక్షిఁజూపెసభ • వారికిఁ బేటికభూషణాళిగాన్. 62

సీ. అంగుష్టమాత్రుఁడౌ • హరియందు సర్వ ప్ర
పంచముల్ స్వచ్ఛద • ర్పణమునఁ బలెఁ
జూచి యుబ్బురమొందు • చును సిద్ధవిద్యాధ
ర సురాళి బుష్పవ • ర్షం బొనర్చె

మోహాంధకారముల్ ♦ మునులెల్ల విడిచిరి
మోద బాష్పముల భీ ♦ ష్మ్ముండు విడిచె
విదురుఁడు కనుఱెప్ప ♦ వేయకుండె సుయోధ
నునిపై దయయుఁ బౌర ♦ జనము విడిచె

తే. గీ. నాది పురుషుండయన కృష్ణు ♦ నట్టహాస
నాదము నిరర్గళంబుగ ♦ సభమునందుఁ
ప్రబలుచు దిగీశసౌధోత్క ♦ రపుగవాక్షు
ములకు నెల్లను జదువుచె ♦ ప్పనది యయ్యె. 63

చ. జననుత సచ్చరిత్రుఁడును ♦ సర్వ జగత్తులయందుఁ దుల్యసం
జనిత కృపారసుండు నగు ♦ శౌరిదయన్ ధృతరాష్ట్రుఁడష్టలో
చనములు గల్గుమానవుల ♦ చందముగాను ముహూర్తమాత్రముల్
దనరి తదాకృతింగని ప ♦ దంపడి యెప్పటి యంధుఁడై చనెన్. 64

చ. జలధి సుతాధిపా భువన ♦ జాలమయంబగు నిట్టిరూపముల్
వలదిఁక నేముజూచి నిలు ♦ వం దగమంచును ద్రోణభీష్మము
ఖ్యులు వలుకంగనప్పుడె ము ♦ కుందుఁడు ఘోరతమాని గోపికా
క్షులకుఁ గుతూహలంబు నొన ♦ గూర్చెడి రూపముఁ దాల్చె నర్మిలిన్. 65

వ. పిమ్మట నట్టి యసమానంబగు నతని పరిభావంబుఁ గనుగొని కృతార్థం బగు ముని బృందంబు శాంతస్వరూపుఁడగు నవ్వ్యాసుదేవు ననుసరించి యిట్లు సన్నుతించె నో శ్రీకృష్ణ మహాత్మ్ముఁగు యోగులకైనం దెలియఁజాలని ప్రభావంబుచే శోభించెడి నీకు నమస్కారంబు. 66

చ. కలశపయోధిరాట్తనయ ♦ కన్గవతోడను దుల్యరూపతా
విలసనమొందనో యనఁగఁ ♦ బృథ్విని మత్స్యమవై జనించి యా
జలనిధిలోన సోమక ని ♦ శాచరలుంఠితమైన వేద మం
డలి వెదకంగఁ బూనుకొని ♦ నాడవుగాదె సువర్ణవాహనా. 67

మ. అమరశ్రేణికి జీవనౌషధము దు ♦ గ్ధాంబోధిఁ బుట్టింపఁగన్
గమఠాకారుఁడవౌచుఁ జందురుని మా ♦ ర్గంబున్ నిరోధించు మం
థ మహీంధ్రంబును మేనిపైఁబడిన త ♦ త్పాదోధి వీచీకణౌ
ఘముతోఁ దుల్యముగాఁగఁ బృ ♦ ష్టమున మేల్గా బూనితౌ శ్రీహరీ. 68

ఉ. సూకర రూపధారి వగు ♦ చుందగు నీదగు దంష్ట్రికాగ్రమం
దాకలితంబునై కువల ♦ యచ్ఛద కోమల శోభనున్న దై
యాకుతలంబు నింగి పయి ♦ కేఁగెడి కొంగలబారు లోడుతన్
దాఁకిన వర్షకాల జల ♦ దచ్ఛటలీల వహించె గేశవా. 69

మ. క్రతుభుగ్రాడరియా హిరణ్యకశిపు ♦ ప్రాంచన్మదేభంబు ను
ద్ధత మాంస స్తబకంబులందు రుచి భే ♦ దంబున్ గ్రహింపం దలం
చితివో నాగను సింహరూపుఁడవునై ♦ చెన్నొందు స్తంభంబునం
డితగన్ బుట్టినఖాళితోఁ దదురమున్ ♦ ఛేదించితో శ్రీహరీ. 70

ఉ. వామనరూప మొంది మఖ ♦ వాటికపై బలి దైత్యునిన్ ద్రిపా
ద్భూమిని గోరి వందనను ♦ బూన్చి జయింపుచు నుండి నీతను
గ్రామణిపోలెన్ సజ్జనుల ♦ కష్టము హ్రస్వముగాను తత్పదో
ద్దామత నీ పదక్రమ వి ♦ ధంబుగ దీర్ఘముఁ జేసితో హరీ. 71

చ. ప్రవినుత శక్తితోఁ బరశు ♦ రాముఁడవై తగు నీదు కేలఁ దాం
డవ మొనరించుచుండెడి కు ♦ ఠారము దొల్లిటి సృష్టియందు మా
ధవ ముఖ సద్భుజోత్సుక ప ♦ దంబులలోన భుజంబు వంధ్యతం
దవిలెనొ యన్న శంకను జ ♦ నంబుల కెల్లను గూర్చె నచ్యుతా. 72

ఉ. రాముఁడవైన నీపదప ♦ రాగము గౌతమవాని కత్తిగా
నై మెలఁగెన్ మహేశ్వర శ ♦ రాసము గేలను నీవు బట్టుకో
గా మఱి ద్రుంగె నీకడలి ♦ కంపమకంపము నొందె వార్ధి నీ
భీమపు బాణపంక్తికి వి ♦ భీషణుఁ డొందెను భుక్తి కేశవా. 73

చ. ఇల బలరామ రూపము వ ♦ హించిన నీ ముసలంబు నీదు నా
గలియును ఘోరనేనె యరి ♦ కాండము ♦ జంపెద నేనె కూలునం
చు లఘు వివాదమొందె భవ ♦ దంశుకమాత్మ విచాహి తాఖ్రమై
యలరెను గల్గు గ్రొల్లుటయె ♦ యన్నపు ప్రాశనమయ్యె నీకొరన్ 74

చ. పుడమిని కృష్ణమూర్తివయి ♦ పూతనపాలను గ్రోల్చు నప్పుడా
పడతుక ప్రాణపుంజములు ♦ వచ్చెడిగా నొనరించినావు నీ
పడతికి సంతసంబొనరు ♦ పన్ సురరాజ వన ప్రదేశముం
దొడరగఁ గోరు వెచ్చునగు ♦ ఘోటినిఁ బూనఁగఁ జేసితే హరీ. 75

చ. యమివర హృత్పలీనముల ♦ కట్టుకొనందగి లోకపీడనా
త్మ్రమయిన పూరి పొల్లెమును ♦ మాటికి మాటికి గ్రసింపుచున్న కృ
త్రిమ తురగంబవై కినిసి ♦ దృప్తుల మ్లేచ్ఛులనెల్ల స్వీయ శృం
గములకు దుల్యులన్ సలుపగ ♦ గా నుదయించెదవయ్య మాధవా. 76

గీ. ఈ యథార్థస్తుతులచేత ♦ హృష్టచిత్తు
డగుచు జిరునవ్వుచే మోవి ♦ యతి రుచిరత
నొందగ గృష్ణుండు పీఠంబు ♦ నుండి లేచె
గనకగిరి తటినుండి మే ♦ ఘ శిశువు బలె. 77

సీ. విష్ణుడా సభనుండి ♦ వెలుపలి కేతెంచి
గంగా తనూజుని ♦ గౌగలించి
ధృతరాష్ట్రు నూర్ధ్వశ ♦ రీరంబుపై దువ్వి
యితర కౌరవులను ♦ నెల్లనడిగి
విదురుని శిర మతి ♦ చిరముగా మూర్కొని
ఘోటకంబులతోడ ♦ గూడుకొనిన
రథముపైనెక్కి వి ♦ రాట పురికి నేగె
మనసునం బాండవుల ♦ ను దలచుచు

తే. గీ. పిదప హరిదెల్పు బార్థులు ♦ విమతు మతము
విని రణోద్యుక్తులై పితృ ♦ వనిని మిగ్రింగి
నట్టి పొగ గాంతిమిషగ గ్రిక్కి ♦ నట్టులున్న
యస్త్రములు బూజ జేసిరి ♦ శాస్త్ర విధిగ. 78

గీ. అంతట వివేకనిధి రే ♦ ణ్యాయగు కుంతి
జాహ్నవీతీర వనమున ♦ జపమొనర్చు
కర్ణు దరి కేగె నాతని ♦ కర్ణమందు
నిమె వాతెర యించుకయును ♦ నెనయకుండె. 79

చ. కవచము నూడ్చియిచ్చుటను ♦ గరకశదేహము నొందుచున్ వసూ
త్సై విపులకీర్తిఁగల్గు తను ♦ జాతునిపైఁ గమలంబుకన్న మా
ర్దవ మధికంబుగాఁగల పృ ♦ థారమణీ నయనద్వయంబు జా
గన్ననటులన్ నటించె ముఱి ♦ యాతనియం దగునట్టి ప్రేమచేన్. 80

పరమ గంగోదకస్నాన • పావనుఁడయి
యచటఁ గర్ణుఁడు జపమొ • నరిచిన పిదప
శుద్ధ జపమాలికనునిల్పి • శ్రోత్రమందు
గన్నులఁ నిల్పిఁ దన చెంత • నున్న జనని.

తన పదముల కెఱఁగిన పిద
పను సుతు దీవించి కుంతి • పార్థుఁడు మొదలౌ
తనయులకుఁ ద్వివిధంబుల
యైన పంచతఁ బరిహరింప • నిట్లుగ బలికెన్.

కొమరుఁడా యర్థిజనుల భా • గ్యమవు నీవు
గృహపతి ప్రసాదమున నాకు • గల్గినావు
కాయరక్షణ కర్తవే • గాని జన్మ
హేతువులు గారు నీకరా • ధాత్రిరథులు.

క. రాధాసుత బుద్ధియు దు
ర్యోధనుతో చుతను జెల్మి • యును వదలుము నీ
వా ధర్మజాది సహజుల
నా ధర్మవ్యక్తులను నేర్పు • నంగైకొనుమా.

సీ. సవత్స నిన్నొకా • నొకఁ డడిగినపుడే
సహజమౌ కవచ మొ • సంగినావు
కన్న తల్లి నినీకుఁ • గావున సుకరమౌ
నా యాజ్ఞ వినుము మం • దత్తను సకలి
గురుజన వాక్యముఁ • గొని యాచరించుట
కెవ్వాని మానస • మెసఁగకుండు
నతనిని లోకంబు • లన్నియు నిందను
జేయుచునుండు వి • శృంఖలముగ
తే. గీ. ననుచుఁ జిరముగ లోన ని • ల్పి నతఁడియు
భాగవుం జనుబాలను • బలుకుచియును

దంభమునఁ జిలుకఁగనట్లున్న ♦ తల్లియాజ్ఞ
ను విని కేల్మోడ్చి ప్రత్యుత్త ♦ రవు నొసంగె. 85

తే. భోజవంశంబు కురువంశ ♦ మును జగత్త్రి
యమునఁ బ్రఖ్యాతమగునీద్వ ♦ యంబు గాదు
జననినీజన్మము వివాహ ♦ మనగ నేని
సముచితజ్ఞత నీయందె ♦ సంగతమగు. 86

తే. ఓయి కర్ణుఁడ వీరాగ్ర ♦ యాయివైతి
వీవు నాయంగయుగ్మము ♦ నేలుమని సు
యోధనుఁడు తద్ద్వయము నాకు ♦ నొసఁగెనట్టి
యతని చెల్మి యుపేక్ష సే ♦ యంగఁ దగునె. 87

క. పరలోకగతికి విఘ్నం
బరయఁ గృతఘ్నతయె యందు ♦ రార్యులదినసుం
గోరయుకయుండఁగ నిప్పుడు
కొనియెంపుము నీవు తల్లి ♦ కరుణార్ద్రమతీ. 88

తే. ఇట్లు వాదించు కర్ణుని ♦ హృదయము సు
యోధను విడిచి మఱలక ♦ యుండె మఱియుఁ
గుంతి యించుకయైనను ♦ గోర్కెఁ గనక
విపులభుజబలుఁ దనపుత్త్రు ♦ విడిచి మఱలె. 89

చ. అరిబలభంగభంగలన ♦ దర్భీకృతప్రణుతిప్రసంగ సం
గరహతశర్వరీచరని ♦ కాయవరాంగ వరాంగణస్థ ప
త్త్రిరథ తురంగరంగదురు ♦ తల్పితశేషభుజంగజంగమ
స్ఫురితసువర్ణశైలనిభ ♦ భూరిశతాఁగశతాంగజాకృతీ. 90


క. అకలుషశిశుహింసాహిర
ణ్యకశిపుసంహారదక్ష ♦ నఖశితదంష్ట్రా
నికరోద్ధతస్ఫులింగ
ప్రకటితనరసింహరూప ♦ భవ్యకలాపా. 91

స్రగ్విణీ వృత్తము. భార్గవీవల్లభా ప్రస్ఫురత్కౌస్తుభా
స్వర్గరాజస్తుతా సత్యభామాయుతా
భర్గముఖ్యప్రియా పక్షిసామ్రాడ్ధ్వజా
సర్గరక్షాచణా సాధుసంతోషణా. 92

గద్యము.

ఇది శ్రీమద్రమారమణ కరుణాకటాక్షలబ్ధ కవితాచాతురీధురీణాల్లమరాజా న్వయ మాలికారత్నాపస్తంబసూత్రారామ ద్రావిడముఖ్య హరిత సగోత్రపవిత్ర సుబ్రహ్మణ్యకవిపుత్ర సుకవిజనవిధేయ రంగశాయికవినామధేయప్రణీతంబైన శ్రీమదాంధ్ర చంపూభారతమునందు అష్టమస్తబకము.

శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీ రామ.

శ్రీమదాంధ్ర చంపూభారతము.

నవమస్తబకము.

క. శ్రీసత్యారమణీదర
హాసోద్భవహేతుభూత • హరిక్రీడో
ల్లాస కృపారసదృష్టివి
కాసిత నిజదాసద్వార • కా పురవాసా.

వ. అవధరింపుము.

క. పిదప నుభయకురువంశ్యులు
కదనంబునకున్ స్వనామ • కముపపదముగాఁ
గదిసినక్షేత్రముజొచ్చి ర
రదమువిభాశ్వభటులు దమ • ప్రక్కలనిలువన్.

చ. కరులచటన్ సుపర్వనుతి • గన్న హిరణ్వతియొడ్డునన్ సుమో
త్కరముల గంధముల్ దవుల • గానుపథిశ్రమముం ద్యజించి యా
దరణకృతజ్ఞతం బలెను • దారను సౌరభయుఙ్మదాబ్ధి స
జ్ఝరులను దానికిన్ సఖుల • జాలగఁగూర్చెననంగ రాజిలెన్.

ఉ. మామకజన్మదేశపు స • మాఖ్యవహించినసింధుసప్తకం
బేమిపుడింక జేతుమని • యెంతయుఁగోపమునొందినట్లు సే
నామితసైంధవంబులు ఖు • రాసిసమానలసత్ఖురాళితో
భూమితలంబుద్రవ్వుచును • భూరిరజంబొదవించెఁ బెంపుగన్.

గీ. కౌరవులకలహారంభ • కాలమునకు
మున్నె దిశలన్నియును వశం • బుగనొనర్పఁ
దేరులధ్వనులకుఁగరిఘీం • కారములకుఁ
బ్రబలమగురణమయ్యెఁ బ • రస్పరముగ.

మ. మీమధ్యస్థుఁడు కేతువస్మదభిధం ♦ బెన్నద్రియావాఁడుగా
గా మేమోర్చితి మోర్వమున్నతిగనం ♦ గానంచుఁ గోపించి సం
గ్రామోద్యుక్తములైనయట్లుగ రథా ♦ గ్రప్రోల్లసత్కేతువుల్
పై మేకాగ్రహపఙ్క్తిఁ దాఁటిరొ మహా ♦ వాయుస్థలిన్ గన్పడెన్. 7

నృపులపటమందిరములు మే ♦ మపరిశుద్ధ
ములమగుటచేశుచిత్వముం ♦ బొరయుదమని
స్వర్ణదీజలమున స్నాన ♦ వాంఛనాయన
శిఖరములతోడ దివినిస్పృ ♦ శింపుచుండె. 8

వ. పిమ్మటఁ దక్షిణంబుననె విస్తీర్ణంబులుగఁ దీర్చిన పెక్కువీథులును వెడల్పు లగు నంగడివీథులయందు నానావస్తువులంగొనెడునెడ సమ్మర్దంబు సహించె డివిక్రేతలును బోజుగు మొత్తంబులచే వెంట నంటంబడు వారకాంతలతో దట్టంబులగు వేశ్యానివాసస్థలంబులును బాణంబులును గృపాణంబులును గుంతంబులును శక్తులును మొదలగు నానావిధాయుధంబులకు వాఁడి నొనర్పఁ బరవశులగు జోదులునుంగలిగి యాకురుక్షేత్రంబు కురునగరతుల్యంబైయుండె నప్పుడు దుర్యోధనుండు భీష్మునిచెంతకుంజని మహాత్మా నీవు వివాహపరాఙ్ముఖుండవయ్యు డగ్గరిన యివ్వీరుల బాహుపరాక్రమోత్సవంబున నాకొరకు శత్రురాజులన్ వధింప సేనాధిపత్యలక్ష్మింగైకొనుమని విన్నపంబొనర్చి యతని పాదంబులకుం బ్రణమిల్లె. 9

ఉ. వీరజనాగ్రగణ్యుఁడగు ♦ భీష్మునిపాదయుగంబునందు గాం
ధారితనూభవాగ్రజుఁడు ♦ దండమొనర్ప నతండు చెప్పెరన్
వైరిభటప్రతానమును ♦ స్వర్గపురంబునఁ జేర్పనున్నవా
డై రణరంగమందుఁ బృత ♦ నాధిపతిత్వముఁబూనెవీఁకచేన్. 10

చ. తనజనివేళ నంటిసత ♦ తంబును భాసిలుచున్నహవ్యవా
హనుని సముద్ధతారివిపి ♦ నావళిఁగాల్పఁ బ్రతాపకైతవం
బున భుజశీర్షిపైసమరఁ ♦ బూనినయాద్రుపదాత్మజుంబృథా
తనయులు వారిదండుసర ♦ దారునిఁజేసిరి సత్వరంబుగన్. 11

వ. పిమ్మట సభామధ్యంబున మహారథులను లెక్కించెడిచో భీష్ముండు కర్ణు నర్ధరథుండని తిరస్కరించి పలుకఁగ నతండు కోపారుణితముఖతేజస్కుండై భీష్ముని మరణపర్యంతంబు దానాయుధంబుం గైకొననని గ్రన్నన శపథంబొనర్చె నదివిని మానవంతుఁడగు దుర్యోధనుండు దుఃఖింపుచుండ భీష్ముండు భయపడకుము మహాపరాక్రములగు శత్రురాజులను యుద్ధరంగంబున వాఁడి తూపులచే వధించెదనని యతని నూరడించె. 12

ఆ.గీ. పిదపభీష్ముఁడునుద్రు ♦ పదసుతుండును మ్రోలఁ
జాపధారులైపొ ♦ సంగనుభయ
కౌరవులు బహుప్ర ♦ కారములగు తమ
బిరుదులూనిపోరొ ♦ నరుపఁదగిరి. 13

ఉ. మున్ను శివుండు పద్మజునిఁ ♦ బొల్పుగ సారథిఁ జేసినట్లుగా
నన్నలినీసఖుండు గరు ♦ డాగ్రజు సారథిఁ జేసినట్లుగా
సన్నుతశౌర్యుఁడర్జునుఁడు ♦ స్యందనసారథిగాఁగ ముందటన్
వెన్నునిఁబన్ని యుద్ధపృథి ♦ వీస్థలినిల్చెరథాధిరూఢుఁడై. 14

చ. కలనను భీష్ముఁడున్ మొదలు ♦ గాఁగలబంధుజనాళిహానిలో
వలఁదలపోసి చింతిలెడు ♦ పార్థునికన్నులు పెక్కుబాష్పధా
రలవదలెన్ ముఖేందుఁడుభ ♦ రంబగుశ్వాసము వీడెడెందము
జ్వలమగు ధైర్యమున్ విడిచె ♦ పాణితలంబు త్యజించెఁజాపమున్. 15

గీ. అపుడుకృష్ణుఁడధ్యాత్మవా ♦ క్యములనెల్ల
దడవుగనుజెప్పి క్రీడి సం ♦ తాపమణఁచి
యనలునకు దుస్సివారక ♦ మైనధనువు
మఱల నాతనిచేగ్రహిం ♦ పఁగనొనర్చె. 16

గీ. అపుడుభీష్మాతిదీర్ఘుజ ♦ యధ్వజాంక
తాళనీలప్రభాపఙ్క్తి ♦ దగనగుపడెఁ
బోరునఁ దనసఖీసుత ♦ భుజపరాక్ర
మమునుగనవచ్చెదివినున్న ♦ జమునయనఁగ. 17

సీ. అపుడుయుద్ధారంభ • మందుయోధులొనర్చు
నార్భటులను దెల్పు • నట్టివగచు
నన్యధ్వనులనెల్ల • నణఁచుచు భేరీమృ
దంగాదిజైత్రవా • ద్యస్వనములు
దూరమార్గంపుసం • చారంబు చేతనొం
దినశ్రమంబెడలించు • కొనుటకనఁగ
నంబుదంబులచేత • వ్యాప్తమైయున్నట్టి
చుట్టుకొండగుహలఁ • బొచ్చియుండెఁ

తే.గీ. దిగ్దశులందఱు యుద్ధభే • రీరవంబు
విని గృహంబులతలుపులు • వేసిదురము
నందువీరులపైఁజల్ల • నందనవన
కుసుమములదెచ్చియుండిరా • కసమునందు. 18

గీ. బలరిపుఁడు మొదలైనవే • ల్పులుపరస్ప
రముగ సమ్మర్దమగుటచేఁ • జెమటనీరు
లంగములఁగల్గనదియెల్ల • నణఁచికొనఁగ
వ్యజనములఁబూనిరిమరుత్తు • లయ్యెఁదాము. 19

గీ. అచటసఘనుస్స గర్జిత • మైనయుభయ
వైరిగణములు మెల్లిగఁ • దారసిలెను
గగనమునఁ దూర్పు పడమర • గాడ్పులఁబడి
ప్రేరితములగు పృథులవా • రిదములట్లు. 20

ఉ. శారదతారలట్ల నగనె • సంగడు ధావిరథ ధ్వజాంశుకో
దారమరుద్విధూతగగ • నాటనదీ వృషతాతికీర్ణ జమూ
వారణతుండముల్ పయికి • వైచిన దానపయఃకణాళికిన్
వేరెఱఁగింపఁజాలెనది • విన్ భ్రమరంబులుగ్రమ్ముచుండుటల్. 21

---

19. వ॥ మరుత్తులు=దేవతలును ; వాయువులును.

సీ. ఆలంబులో నొక • యరిభటుండు గజంబు
దగ్గిరకుం జని • దానిదంత
సరణి వెంబడి నెక్కి • శాతఖడ్గము చేత
నేలపై మావటీ • నిఁబడఁ ద్రోసి
నవ్వుచున్ దానిస్కం • ధమునఁ గూర్చుండి కుం
భాస్ఫాలనము సేయు • నాతని నొక
దేవతాస్త్రీ జూడ • దృఢమైన తత్కుచ
కుంభములకుఁ గల్గె • గొప్పతీట

తే. గీ. హస్తి యొక్కటి రిపుభటు • కత్తిచేతఁ
దనదు తుండమా మూలము • గను తెగినను
దలను వంచి నిషాదిహ • స్త గళితసృణి
దంతమునఁ గొని మఱలనా • తనికి నొసఁగె. 22

గీ. భస్మమును జల్లుకొని తెల్ల • బడి దురమున
మొగము పైనొండొకటి దంత • ము లిడుకొనిన
గజములను రెంటి నింద్రుఁడు • గాంచి తాను
వాహనారూఢుఁ డయ్యును • వడిభ్రమపడె. 23

చ. తనరిపుహస్తిమోద నొక • దంతము బోవఁగఁ గుంభసీమ మీ
దను గుటిలాంకుశప్రజని • తంబగు చందురరేఖ దోఁచఁ బో
ల్పనసికరీంద్ర మొక్కటి గి • రీశసమత్వము నొందుచున్ గణేం
ద్రునకు సరూపతం బొరసె • నో యనునట్లుగ నుండి భాసిలెన్. 24

సీ. వారింపరానిదై • వర్తిలు నొక హస్తి
కొదమదూరముగ • నంకుశము విసరి
వడిగ యుద్ధమున వె • ల్వడి శత్రుసేనకుఁ
దన మావటిని గొని • చనియ చటను

---

24 ప. గిరీశశబ్దము=శివునకును ; పర్వతశ్రేష్ఠమునకును.

బడఁద్రోసితనపై స ♦ వారైనపగతుమా
వటిఁదనసేనలోఁ ♦ బడఁగఁద్రోసె
నిటులమూర్ఖులగు మా ♦ వటులనిర్వురను జ
నులకెల్లహాసపా ♦ త్రులుగఁజేసె

తే. గీ. మొదటఁదుండముచేఁ దుండ ♦ మును రదముల
చే రదములను జెవులచేఁ ♦ జెవులఁగాళ్ళ
చేతఁగాళ్ళను వాలము ♦ చేతవాల
మును జఱచి రెండుకరులు బో ♦ రెను సమముగ. 25

చ. అరికరితుండసంగతము ♦ లౌలగుడంబుల తాడనంబులం
బోరయుట మావటీండ్లు దమ ♦ పూర్వశరీరమథోముఖంబు
గరిశిరమందువ్రాలఁగను ♦ గన్పడిరా వ్యథమాన్పుకొంటకై
కరమరయంగవంగిమద ♦ గంధము మూర్కొనుచుండిరో యనన్. 26

సీ. వాఁడియైనవిరోధి ♦ భల్లముల్ దగులఁగ
మస్తముల్ దెగినట్టి ♦ మావటీండ్ల
మైనుండివెడలిన ♦ ప్రాణవాయువులేన్గు
మదజలంబులపరి ♦ మళములూని
దివిని సమ్మర్దమొం ♦ దినయచ్చరలచెకు
లందును గుబ్బలం ♦ దలరుచున్న
చెమటనీరునుహరిం ♦ చి హరించి తాళవృం
తములకృత్యములను ♦ దగనానర్చె

తే. గీ. దత్తడులు రెండుముందుపా ♦ దములుమీఁది
కెత్తి యుద్ధాభిముఖములై ♦ యొసఁగుచుండెఁ
దమపయిఁ జౌతులకు నాయు ♦ ధములుదగుల
కుండుటకు మేనుపైకెత్తె ♦ నోయనంగ. 27

చ. అరిభటఖడ్గధారమఱి ♦ యయ్యాది యొకకొటివేవిరోధి వా
వురమునకైదుధారలవి ♦ బొల్చినగాని గళంబుఁద్రుంచియా

---

28. వ॥ ధార=కత్తియంచునకును; అశ్వగతివిశేషమునకును. [illegible]

పరతతికిన్ దురాపమగు • ప్రాణములైదు గ్రహించె దాని ర
క్తరసము నించుకంతయును • దానుగ్రహించకయుండె నచ్చటన్. 28

ఉ. రౌతుల భూషణావళిని • గ్రాలు హరిన్మణి కాంతిలోస్థితం
బై తగు నాకరాయశ్వముల • రారెను మ్రొందిన సర్వయోధసం
ఘాతము దాఁకుచుంటఁ దుర • గంబులు వీడి చలింపకున్న ఖ
ద్యోతరథంబునుండి సమ • రోర్విని బద్ధతురంగమో యనన్. 29

గీ. కదనభువినున్న రక్తపు • నదులయందు
సుడులలోఁ దురగశవముల్ • బడి తిరిగెను
మండలాకారమైన గ • మనములకయి
మున్ను నేర్చిన శిక్షఁ గ్రా • కొన్న వనఁగ. 30

సీ. తమ యస్త్రముల ప్రయో • గమునొనర్చుటయందు
సురశక్తిగలద్వం • ద్వయోధవరులు
విల్లుబూనినవాఁడు • విల్లుబూనినవాని
ఖడ్గమూనినవాఁడు • ఖడ్గధరుని
భల్లమూనినవాఁడు • భల్లమూనినవానిఁ
జక్రమూనినవాఁడు • చక్రధరుని
గదదాల్పు గదదాల్పు • నెదిరియొండొరులను
గూల్చిరి వారిచేఁ • గూలఁబడిరి

తే. గీ. ద్రుపదతనయుండు మోదగఁ • దుఃఖితముగు
తనదు సేనను మ్రోలఁగ • న్గాసుచుఁ గినిసి
భీష్ముఁడు గ్రస్వనము గల్గు • వింటినారి
టంకృతి యొనర్చి దాసెఁ బాం • డవుల సేన. 31

గీ. సింహనాదమొనర్చుచు • సింధుసుతుఁడు
ముందుగను విల్లుగొని బాణ • ములను వేసి
యరివధోద్యుక్తుఁడగుచుండ • నప్సరసలు
ముందుగను బతుల వరింపఁ • బూనుకొనిరి. 32

ము—పొందశక్యము కానిదియు; దుర్లభమైన ఉదకసమూహము గలదియు.

క. తటినీసుత శరములొక్కొ
క్కటి పాండవసేనలోనఁ • గరులను వేయున్
భటులను వేగురఁ దురగ
చ్ఛటలను వేయిటిని నేలఁ • బడఁగాఁ జేసెన్. 33

గీ. పరశురాముని ప్రాణముల్ • బట్టిహీన
ములనివదలిన భీష్మము • లుకులనుగలనఁ
బడిన రిపుతతి నాకభూత • వర్గమపుడు
విడిచెనాక భూతవర్గము • వేగగొనియెఁ. 34

చ. అరిజనహంతయైన సరి • దాత్మభవుండగుపించి నంతనే
యరదముఁ దోలుచుంటకె ము • రారి ప్రతిజ్ఞయొనర్చియున్నఁ బా
ర్థరథపు మూలమందెయవు • రామజిచక్రముఁ ద్రిప్పకుండెన
య్యరదపుమధ్య మందెనసి • నట్టి స్వచక్రముఁ ద్రిప్పెనంతయున్. 35

క. అరులను ద్రుంచెడిభీష్ముని
శరములఁ గూలిన నృపవ్ర • జము గినుకనానా
సరిదాత్మభవుని తల్లిని
స్వరుధిరసద్యావఘులను • సవతులఁ జేసెన్. 36

వ. పిమ్మటఁ బ్రళయకాలరుద్ర తుల్యుండగు భీష్ముండు యుద్ధాభిముఖులగు శ
త్రుభటుల ప్రాణంబులను విడిపింపఁ గముకొన్న బాణంబుల ప్రయాణసమ
యంబునఁ బ్రశ్న సేయందగియున్న కర్ణపుటంబులను స్వర్గపురంబునకా
పురంబుగనున్న యచ్చరల కరసరసిజంబులనుండి వ్రాలిన పారిజాతకుసు
మంబులతోడంగూడి పడిన మిళింద బృందంబుల మనోహర ఝంకారంబుల
చే భేదంబు నెఱింగించెడి సిగలును జెచ్చెరందగిలిన బాణఘాతంబులచే వ్య
త్యస్తంబులగు కిరీటంబులనుండి జారిన నానావిధ ముక్తాఫలంబులనెడి [illegible]
తిఁ గలుగంజేయుచు యుద్ధంబునంబోడము చెమటనీటిచేఁ [illegible]

34. ప॥ భూతవర్గము=పృథివ్యాది భూతపంచకమును ; పిశాచ సమూ
హమును.

35. ప॥ చక్రము=రథచక్రమును ; ఆయుధవిశేషమును.

సంజాతకోరకంబులగు లలాటస్థలంబులును గోపోద్రేకంబున దంతపంక్తులం గఱచుకొనఁగ మిగుల రక్తిమం బొందిన యధరంబులునుం గలిగి మెలఁగు ప
దివేల శత్రురాజశిరంబులను బుడమిపైఁ బడనేసె. 37

శా. గాంగేయోదితనూతనత్రిదశవ ♦ ర్గంబుల్ నిజావాసమె
ల్లం గ్రమ్మంగను దేవతావళికిఁ బ్రో ♦ లంజోటులల్పంపుచా
యం గాన్పింపన వార్యమైతనరు వి ♦ శ్వామిత్రకోపక్రమం
బుం గాంక్షింపుచునున్నవారయిరి వే ♦ ల్పుల్ దా మెయప్పట్టునన్. 38

క. పితృసంతోషముకయి గు
ర్వ్రతకరముం గొనకయున్న ♦ భీష్మునకున్ దే
వతలు సుమవృష్టి సేయఁగ
నతనికి సంతానమబ్బ ♦ ననుటబ్రమగున్. 39

గీ. ఇట్లు భీష్ముండు యుద్ధము ♦ నేకదినము
నందొనర్చి దినేశుఁడ ♦ స్తాద్రిఁ గ్రుంక
వింటికొననుండి నారిఁ ద ♦ ప్పించి రిపుల
బలమునట్లుగ స్వబలముం ♦ దొలఁగఁజేసె. 40

వ. ఇవ్విధంబుగఁ దొమ్మిదిదినంబులు ప్రతిదినంబునను గ్రొత్తక్రొత్తలగు యుద్ధాటోపంబులం బ్రకటించి పదవదినంబున భగవంతుండగు సూర్యుండు మఱల గగనంబునందుఁ దాళప్రమాణంబుగ నధిష్ఠించియుండ యుద్ధంబనెడి వర్షకాలంబున మయూరంబైన యర్జునుండు తనముందరనిడుకొన్న శిఖండిని భీష్ముండు జూచి యితండు జననసమయంబున వనితయగుట నితనితోడం గూడ యుద్ధం బొనర్పందగదని నిందించి ముందుగఁ దన్నుఁ గర్ణంబులవనుకఁ దొలఁగించుటం గోపించినదో యనందగిన గొనయంబుచేఁ బిమ్మట నతిదూరంబుగ వెడలింపఁబడిన యర్జునబాణవిశేషంబులు సాయంకాలపర్యంతంబుఁ దనువును విదళింపఁగఁ దద్దయుం గష్టంబునొంది శాంతహృదయుండగు నీభీష్ముండు డెందమున నిందిరావల్లభుని నిలిపి మహాయోధులకు నుచితంబైన శరతల్పంబుపై శయనించె. 41

40. పద్యము బలము=సామర్థ్యమును ; సైన్యమును.

విజయుఁడు పుంఖముల్ దిగఁగఁ ♦ బృథ్విని గ్రుచ్చిన బాణపంక్తిపై
నిజతనుభాగవ్రణాళిబడి ♦ నెత్తురుచుక్కలు జార నిమ్నగా
త్మజుఁడు శయించియుండె జల ♦ ధారలకుం బయి నింద్రగోపపుఙ్
వ్రజమును వ్రాల్చుచున్నదగు ♦ వారిదమట్లుగఁ దేజరిల్లుచున్. 42

పెనకువ నేలయందు శర ♦ బృందముపైనిఁ బరున్నభీష్మునిం
గనుగొని వానినుండి తనుఁ ♦ గ్రమ్మినయట్టిగుణంబునొందువాఁ
డనఁదగు భాస్కరుండును స్వ ♦ యంబుగ నష్టకరోష్మకాంతిఁ గై
కొనుచును బశ్చిమాబ్ధిశర ♦ కూటముపైఁ బవళించె నెంతయున్. 43

జగమునన్ నుతయశస్కుఁడు ♦ సంహృతారి
డైనభీష్ముఁడు మృతిఁ గోరఁ ♦ గా ననేక
సురవరులనొందిసురతముం ♦ బోరసినసుర
కాంతలకు శ్వశురమృతిదుః ♦ ఖంబుగల్గె. 44

వాహినీసుతుఁ డాజిలోఁ ♦ బడఁగ ద్వివిధ
ములగు వాహినియును బాష్ప ♦ ములవదలుచు
ముందుగను భూరిపరితాప ♦ మొందెఁ బిమ్మ
టను బటకుటీరములను బొం ♦ దెనుగ్రమముగ. 45

శా. యదువంశాంబుధిచంద్రచంద్రకిశిఖం ♦ డాపీడకీడాత్రి
భ్యాదిభాధీడసుపంచకావన నితాం ♦ తాధారధారాశ్రిత
ర్షద దేవాధిప గర్వభంజనజన ♦ వ్రాత్రైక సంరక్షణా
స్పదకారుణ్యసముద్రముద్రసఘుక్ ♦ సంసక్తచేతోంబుజా. 46

క. దానగుణస్థానకబలి
దానవగర్వహృతిచతుర ♦ తరవామనరూ
పానూనపదయుగాక్రాం
తానంతధరాంతరిక్ష ♦ యంబురుహాక్షా. 47

---

43. ప॥ శరశబ్దము=బాణమునకును; ఉదకమునకును. కరోష్మకాం
తి=భుజపరితాపశాంతియు; కిరణముల వేఁడిమి చల్లారుటయు.


తోటకవృత్తము. కమలారమణా త్రిజగచ్ఛరణా
ప్రమథేశహితా యదువంశ్యయుతా
రమణీయముఖారతిరాడ్జనకా
యమళార్జునహా యవృతాబ్ధిగృహా. 48

గద్యము.

ఇది శ్రీమద్రమారమణ కరుణాకటాక్షలబ్ధ కవితాచాతురీధురీణాల్లమరాజాన్వయ మాలికారత్నాపస్తంబసూత్రారామ ద్రావిడముఖ్య హరితసగోత్రపవిత్ర సుకవిజనవిధేయ రంగశాయికవి నామధేయ ప్రణీతంబైన శ్రీమదాంధ్ర చంపూభారతంబునందు

నవమస్తబకము.

శ్రీ. శ్రీ. శ్రీ.



శుభమస్తు

శ్రీమదాంధ్రచంపూభారతము.

దశమస్తబకము.

క. శ్రీనీలాలోలాక్షీ
మానససన్మోహకారి • మంజుకటాక్షా
దీనజనరక్ష శ్రీకాం
తానివసితవక్షవికచ • తామరసాక్షా. 1

వ. అవధరింపుము. 2

గీ. పరదినమున సుయోధ • నరవరుండు
దనదుసేనాధిపతిగ ద్రో • ణునాదరించి
భీష్ముఁడీల్గుటనేడ్చియు • బ్బినకనుగవ
గలనృపుల మ్రోలనతనితోఁ • బలికెనిట్లు. 3

సీ. కుంభంబులోనుండి • సంభవించినయగ
స్త్యముని వింధ్యనగంబు • నణఁచినటుల
నట్టివాఁడవగునీ • వాజియందాత్మతే
జమున భూభృన్నిరో • ధమునొనర్చి
జీవింపుచుండఁగాఁ • జేపట్టిసిగ్గుచే
నమ్రాసనుఁగఁజర • ణములతోఁడ
నడచువానిఁగధర్మ • నందనునిప్పుడు
లీలతోఁదెచ్చినా • మ్రోలనునిడు

తే.గీ. మనఁగ షణ్ముఖవిక్రముఁ • డనుచితజ్ఞుఁ
డనగు ద్రోణుండునపుడు స • భనువచించు

---

4. ప. భూభృచ్ఛబ్దము=రాజునకును ; పర్వతమునకును.

కురువరుని వాక్యములవిని ♦ కొంచెముగను
హస్తమెత్తి యతనితోడ ♦ ననియెనిట్లు.

ఉ. ఓనృపధర్మపుత్రుఁడు న్నృ ♦ పోత్కరసంవృతుఁడైనఁగాని శ్రీ
జానియొనర్చుప్రేరణము ♦ సంధిలుచున్న హయంపుహేషిత
స్వానముతోడమిశ్రమగు ♦ పార్థశరాసన ఘోషమేమియు
న్వీనులసోకకుండినను ♦ నీదగువాంఛను దీర్పఁజాలుదున్.

గీ. అఖిలమగునస్త్రకళల స్నే ♦ హంపుసౌఖ్య
మునకు నెల్లప్డుసంకేత ♦ భూమియైన
ద్రోణువాక్యంబును సభాస ♦ దులగునృపులు
విని శిరములూఁచి శ్లాఘించి ♦ రొనరనపుడు.

గీ. ఆపిదప ద్రోణుఁడును ద్రుప ♦ దాత్మజుఁడును
రణసముత్సాహయుక్తులై ♦ రథములెనుఁ
గులహయంబులు దముఁ జుట్టి ♦ కొనుచునుండ
దురముగావింప సిద్ధమిం ♦ చిరి జవమున.

ఉ. ఆయుభయక్షితీంద్రనివ ♦ హంబులుదాఁటుచు సింహనాదముల్
సేయుచునట్టహాసములఁ ♦ జేసిమహాభిరుదాళిఁ బల్కుచున్
స్వీయభుజంబులన్ జఱచి ♦ చెచ్చెరఁజొచ్చెను నామవర్ణము
ద్రాయుత భీష్మబాణనిక ♦ రంబులనిండినయుద్ధరంగముం.

గీ. ఒక్కచోగాఢముగఁగూడి ♦ యున్న రాజ
సైనికాక్షౌహిణులమోయఁ ♦ జాలకపుడు
మీదికెగసెనుతద్యుద్ధ ♦ మేదినియనఁ
దగుచుఁబెన్ధూళియగుపడె ♦ గగనమందు.

గీ. భేరికాధ్వనిదివిని వ్యా ♦ పింపమున్న
గననిద్రోణుని రణలీలఁ ♦ గనదలంచి
సురలు సిద్ధులు యక్షకి ♦ న్నరులు నడుమ
సురపతికిఁ జోటొసంగియుం ♦ డిరి నభమున.

వ. పిమ్మట నన్నరేంద్రులందఱును దమ వామజానువులం బుడమియందునిడు
కొని సింహనాదమంత్రంబునుచ్చరించి పొదియనెడు పెట్టెలోనుండి వెడలిం
చి జీవాకర్షణోపజాతవేగంబులు పరుషభీషణ విషదిగ్ధంబులు వైనతేయ
బద్ధస్పర్ధంబులు తత్తుకముఖంబులునగు బాణపన్నగంబులను గగనభువియం
దుఁ గడుఁ దడవుగ నటింపంజేసి యన్యోన్యముగ శత్రుప్రాణవాయువు
లంద్రావించిరి. 11

క. ఆపిదపను ద్రోణుఁడుదన
చాపమువలయముగఁజేయ ♦ శత్రుధనుష్మ
చ్చాపములె సజీవములై
చూపట్టెన్ ముఖ్యముగను ♦ జూపఱకనిలోన్. 12

గీ. ఈమహాయోధుఁడు విరించి ♦ సృష్టినిపుడు
తాను విపరీతముగఁజేయఁ ♦ దలఁచినాఁడ
నంగ శత్రునృపులకబం ♦ ధములుమీఁదు
గానుదచ్ఛిరములుక్రిందు ♦ గానొనర్చె. 13

చ. అపుడు సితాశ్వసంవలయి ♦ తాంతికమారథమందునున్న య
న్నృపునిగ్రహింపఁగోరిశర ♦ వృష్టినొనర్చుచు ద్రోణుఁడేఁగెభూ
రిపరిధిమధ్యయుక్తశశి ♦ మ్రింగఁదలంపుచు దిక్కులందు భీ
మపురదరుక్కులాకలన ♦ మర్చుచు నేఁగెడి రాహువోయనన్. 14

వ. పిమ్మట ద్రోణుని బాణగణంబులు దగిలి మఱలినముఖంబులుగల తమబా
ణంబులతోఁగూడ భీముఁడును దృష్టద్యుమ్నుఁడును నకులసహదేవులును మొ

---

11. వ. నరేంద్రశబ్దము=రాజునకును; విషవైద్యునకును. జీవాకర్షణ
శబ్దము=వింటినారిని ఆకర్షించుటకును; ప్రాణిని అపహరించుటకును.

12. ప. సజీవములు=నారితోఁగూడినవియు; జీవాత్మతోఁగూడినవియు.

దలఁగ ధర్మరాజ సంరక్షణవీరులు దూరమునకుం బారఁగ వారిం జూచి యర్జునుండు రథంబుపయి నధిష్ఠించి శ్రీకృష్ణుండు దనరథాశ్వంబుల నంబఱుగాఁ ద్రిప్పుచుండ శిరీంద్రంబు నదీప్రవాహంబు నడ్డుకొన్నట్లుగ నవార్యరథచర్యుండగు నద్ద్రోణాచార్యుని క్షణంబులో నిరోధించె. 15

క. శివసమర మొనర్చిన వా
సవసుతుని మనంబు ద్రోణ ♦ సమర మొనర్పన్
దవిలె శుభ ముత్తరోత్తర
మవుటకు జను లెల్ల వాంఛ ♦ నందుట చేతన్. 16

ఆ. వె. దాతయును బ్రతిగ్ర ♦ హీత దేనికి ధనం
జయుఁ డేయనుమ ♦ హాయశము జగతులఁ
బరఁగె నట్టి ధనువు ♦ పటుగుణటంకృతి
బ్రబలుచుండె శత్రు ♦ భయత మగుచు. 17

శా. ఈకంకంబులపేరు సద్యశుఁడు మ ♦ జ్జ్యేష్ఠుండు నా ధర్మజుం
డాకాంక్షించె విరాటపట్టణములో ♦ నన్మాటనో నాఁగ నీ
పాకారాతిసుతుండు గాండివగళ ♦ ద్బాణాహతద్విణ్ణృపా
నీకక్రవ్యము లిచ్చి కంకములఁద ♦ న్పెన్ యుద్ధరంగంబునన్. 18

వ. ఇవ్విధి నర్జునశరపరంపరలు దగిలి క్షీణీకృతబాహుదర్పుండై ద్రోణాచార్యుండు సూర్యుండ స్తగిరికటకసీమ నొందినట్లు తాను నయ్యుద్ధంబునకుఁ గైకొన్న సాధనంబులలో నమ్ములపొదిమాత్రమె శత్రుభటులకభిముఖంబుగఁ జేసిన జోదులతోడం గూడఁ గటకసీమం బ్రాపించె. 19

[illegible]. మఱునాఁడు ప్రాతస్స ♦ మయమున ద్రోణచో
దిత సుయోధనవచ ♦ శ్శ్రితసుశర్మ

---

17 వ. ధనంజయశబ్దము=అగ్నికిని ; అర్జునునకును.

18 ప. కంకశబ్దము=గ్రద్దకును ; కంకుభట్టునకును.

19 వ. కటకశబ్దము=కొండచరియకును ; పటకుటీరమునకును.

ముఖ్యులాజికిఁబిల్వ • మునుకృష్ణనుతిగన్న
క్రీడియన్యస్థలి • కిఁజనియుండ
ధార్తరాష్ట్రులుభీతి • దవులనిసేనతో
రిపుసేనపైడాసి • రిచమరములు
డాఁటుచుండెడిస్వయూ • ధములతోదవవహ్ని
శూన్యకాననములోఁ • జొచ్చినట్టు
తే. గీ. లవుడు కురుపతికోర్కెఁదీ • రుప సమయము
గనెడు ద్రోణుఁడు ధర్మజుం • గాయఁజెంత
శౌరివిజయులు నిల్పిన • సత్యజిత్తు
పైనరిగి శత్రుసైన్యము • లోనఁజొచ్చె. 20

ఉ. పిమ్మట రథ్యముల్ పదలి • వేసినాగల్ దెగఁగొట్టి చాలయు
ద్ధమ్మును సత్యజిత్తును న • తండొనరింపగ ద్రోణుఁడుగ్రరో
షమ్మునఁ దచ్ఛిరంబును వె • తఱనుకంగ యుధిష్ఠిరాగ్రజుతో
యమ్ములతోఁడఁగూడ బడె • నయ్యాదియుద్ధ మహీతలంబునన్. 21

క. ద్రోణుఁడు గడువేగముగఁ బ్ర
వీణత నుపకంఠమునఁ బ్ర • వేశింపఁగన
ద్ద్రోణునిజూచెడి ధర్మజు
ప్రాణములును దదుపకంఠ • మందునటించెన్. 22

మ. అరిసేనార్ణవమున్ హరించుటస్వకం • బౌకుంభయోనిత్వ సుం
దరకీర్తింబ్రకటించు వాఁడనఁగనా • తద్ద్రోణుపై డాయుచున్
సరిగాభీముఁడు గొబ్బెరథ్యములధృ • ష్టద్యుమ్నుఁడా సారథిన్
ధరఁగూల్చెన్ దునియల్ గఁజేసిరి కవల్ • తచ్చాపమున్ గేతువున్. 23

వ. పిదప ద్రోణునకు సంభవించినయట్టి పరాభవంబును జూచి యత్యంతకో
పంబుతో యుద్ధప్రమత్తుండగు భగదత్తుండు సుప్రతీకంబనెడు గజంబుపై న

---

22 ప. ఉపకంఠము = సమీపమునకును; కంఠసమీపమునకును.

ధిష్టించి కర్ణతాళ వృంతంబులవలనఁ గలుగు సమీరవారంబునన్ జనించిన సుడిగాడ్పులనడుమఁ దిరిగెడి రథధ్వజ వస్త్రతతులచే యుద్ధసముద్రంబు నందలి సుడిగుండంబులలోఁ దిరుగు నురుగల పరిగముల శోభనాదవించునవి యు సర్వదిగంతములనెడి రాజమార్గంబులందు వడిగ నడచెడి ఘంటాధ్వను లచే నష్టదిక్పతుల పురజనులను బధిరులంగా వింపుచున్నవియు దట్టమ్ముల గు వేల్పుమొత్తమ్ములు గ్రిమ్మిన యాకసపు మంటపంబునకుంగల సంధిబం ధంబులను దిట్టపఱుప నిలిపినట్టి నిడుదలగు నింద్రనీల స్తంభంబులంబోలి యున్న తుండంబులను మీదికిఁ జాఁచుచున్నవియు నగు గజబృందంబుల నె ల్లముందుగఁ బురికొలిపి బలాత్కారంబున భీమునింబాఱఁదఱిమె. 24

ఆ. వె. భీకరమగు సుప్రతీకము గదియఁగ
వైరిసేనలెల్లఁ ♦ బాఱెదూర
ముగఁ బరశ్వధాఖ్య ♦ మగు నాయుధము బడన్
బశ్చిమాబ్ధి నీళ్ళు ♦ పాసినట్లు. 25

సీ. ధ్వజములనేలపైఁ ♦ బడవేయుచును దేరు
లను శిథిలములుగ ♦ నొనరుపుచును
గజములఁ ద్రుంచుచుఁ ♦ గత్తళానులఁ గొట్టు
నట్టి శత్రుగజాళి ♦ ననిలసుతుఁడు
గదతోడఁ బడఁగొట్టి ♦ కదనరంగస్థ ర
క్తజలమహాతరం ♦ గములయందు
నగుపడు తనదుఛా ♦ యనువహాభ్రమే తోడు
గాఁజేసెను ప్రతీ ♦ కమునకువెస

తే. గీ. నదితన పదాగ్రకరదంత ♦ హతులఁగూల్పఁ
బడిన రిపుగజముల నెత్తు ♦ రొడలనంటి
కనువడెను గిరితటవప్ర ♦ కర్మమందుఁ
దనువునన్ రక్తధాతువాం ♦ దినదొ యనఁగ. 26

గీ. పిమ్మట నచట దంతకుం ♦ తమ్ముఁబూని
పరబల విభేదిగన్వచ్చు ♦ కరివరమును

గాంచి పోరను భయపడు • గాడ్పుపట్టి
జంఘులకుఁ జిత్రగుణశోభ • సంభవించె. 27

వ. ఇవ్విధంబుగ సుప్రతీకంబుచే మిగుల క్షోభంబునొందిన తనసైన్యంబొనర్చె డి కోలాహలంబు నాకర్ణించి యర్జునుండు వ్యాకులితహృదయుండై బెడిదమ్ములగు నమ్ములచేనిహతులై మిగిలిన సంశప్తకులను దూరంబుగాఁ బాఱఁ దఱిమం బ్రయోగించిన వాయవ్యాస్త్రంబునందగు వేగంబులో సగంబు విభజించి తనరథంబునకుం గూర్చినాడో యనంగ సత్వరంబుగఁ గుఱంగట కరుదెంచి యఖర్వంబగు భుజగర్వంబునొందియున్న యాద్రోణభగదత్తులను నిరోధించి చాలప్రొద్దు యుద్ధంబొనరించె. 28

క. నరుని మనంబును రథమును
హరియింపఁదలంచి హస్తి • హస్తము జనఁగా
హరిసారథ్య నిపుణతం
ద్వరదాని మనోరథంబె • భగ్నంబయ్యెన్. 29

గీ. పిదప నయ్యర్జునువధింప • వేసినభగ
దత్తుశక్తి విజయబాణ • తతులఁద్రోవ
భంగపడెఁ దత్ప్రయాణవే • ళంగుఱంగ
టను భయదమైన హాగద • ర్శనము గుటను. 30

క. ఆపిదపను భగదత్తుం
డా పార్థునిమీద వైష్ణవా • స్త్రము వేయన్
శ్రీపతి దనయెద దానిన్
మోపి స్వవనమాలతోడ • బూన్చెనువసతిన్. 31

ఉ. అచ్చోట ఫల్గునుండుదను • నంతిమవర్ణ విహీనుఁజేయ దా
నిచ్చనుగొన్నదై కలవు • హీధ్రముకన్న సమున్నతంబునై
వచ్చు ద్విషత్క రేణువును • (ప్రాథమికాతురయోగ శూన్యముం
జెచ్చెఱబాణపుంజముల • చేతనొనర్చెను గోపయుక్తుఁడై. 32

గీ. పిదప నయ్యర్జునుఁడు మృగ • మదతిలకము
చేఁ బరిమళిందు నుదురుతోఁ • జెలఁగుపగతు

తలను ధరఁగూల్చి పృథివిగం ◆ ధవతియనెడు
గొంతమోక్తికి మోదముం ◆ గడునొనర్చె.

క. భగదత్తుఁడపుడు తనమ
త్తగజముతో మృతినిబొరయ ◆ ధర్మజుఁడును లో
నగువారు సత్యజిన్మృతిఁ
దగుచుండెడి శోకదుర్వ్య ◆ థను విడిచిరొగిన్. 34

వ. పిమ్మట నామంబుచే నరుణంబగు తేజంబు సంధ్యచేనైన నట్టిది యగుచుండ ద్రోణుండు దాను నామంబుచే గురువయ్యును బరాభవకష్టంబుచేనయిన నట్టివాఁడెయగుచుఁ బదాతి రథతురంగంబులు మాత్రమె విరళంబుగానున్న సేనతోఁగూడి నడచుచుఁ దత్కాలంబున జనించిన తనమనోరథంబు బలె దూష్యత్వంబు నొందియున్న శిబిరంబునందు మెల్లిమెల్లిగఁ బ్రవేశించె. 35

చ. అపుడె సుయోధనుండు శిబి ◆ రాంతరమందుఁ బ్రవిష్టుఁడౌచుఁదీ
క్ష్ణపు శరపంక్తినొందిన వ్రి ◆ ణంబులనుండి తనుత్రమూడ్చిక
ష్టపుగతినున్న వానిమృదు ◆ శయ్యపయింబవళించు ద్రోణుఁజూ
చి పరమభక్తినాతనికిఁ ◆ జేతులుమోడ్చి వచించెనిట్లుగాన్. 36

గీ. ఓమహారథ నీవునా ◆ కామితమును
నట్టిచెట్టు సఫలముఁజే ◆ యని కతమునఁ
బోఁదిఁ గృపయను శబ్దము ◆ నీదుమఃది
యందుఁబలెను నీయందును ◆ హ్రస్వమయ్యె. 37

వ. ఓద్రోణాచార్య సుస్థిరచిత్తంబుతో నివ్వాక్యంబు నాకర్ణింపుము. 38

గీ. తాతయగు భీష్ముఁడు దనదు ◆ తనువును శర
తల్పమున నుంచి హరినిజ ◆ త్తమున నిలిపి
నాదుకార్యపు సిద్ధిని ◆ నీదుహస్త
మున నునిచి తనధామంబుఁ ◆ గనఁదలంచె. 39

క. మిగుల సుయోధనుఁడలజడి
దగనొందుచు నిట్టులుండ ◆ దయమానుండున్
సుగుణాంబురాశియు గురుఁడు
నగుద్రోణుఁడు పిదపఁబల్కె ◆ నాతనితోడన్. 40

గీ. భూవరా రేపుప్రొద్దుటఁ ♦ బోరఁబాండ
వాశుగ్రవృష్టియగుచునుండ ♦ నఖిలధార్త
రాష్ట్రతతివాహినులయందు ♦ రహిజలజపు
వ్యూహమునఁ బ్రీతినిజరించు ♦ చుండఁగూర్తు. 41

వ. ఇవ్విధంబుగఁ బలికి యాదుర్యోధనునోదార్చి నివాసగృహంబునకుంజనుమని
యనుజ్ఞయొసంగి మాటిమాటికి నర్జును సవ్యసాచిత్వఘటితినిజంతించి విపులం
బగు సంతాపంబు మనంబునం బొందుచున్న ద్రోణునిచెంతనుండి వెడలినని
ద్రియనెడు సకియును వెదుకనోయన నారేయియుంజెచ్చెరంజనియె. 42

చ. పరదినమందుఁ గుంభజుఁడు ♦ బాణశరాసతనుత్రధారియై
యరదముమీఁద నెక్కి రథి ♦ కాశ్వగదాతిబల వ్రజంబుతోఁ
బరివృతుఁడౌచు భేరికల ♦ ఢాంకృతిచే రథఘోషచేత నం
బరమదరంగఁ జేయుచును ♦ మార్కొనవచ్చెను యుద్ధభూమికిన్. 43

గీ. ద్రోణసైన్య సముద్గత ♦ ధూళివితతి
క్షితిని వస్త్రవిహీనగాఁ ♦ జేసెఁబిదపఁ
దత్కరిశ్రేణిగండమ ♦ దప్రవాహ
చయముచే వస్త్రముమఱల ♦ సంఘటించె. 44

సీ. పిమ్మటదివినున్న ♦ వేల్పులకెంతయు
నబ్బురంబగుచుండ ♦ నరినృపతుల
ప్రాణమృగంబులం ♦ బట్టిమార్పఁగూటయం
త్రమగుచుండ మదమ ♦ రందయుక్త
కరులతోఁ గేసరా ♦ కలితాశ్వములతోడ
ధ్వజపత్రసహిత ర ♦ థములతోడఁ
బద్మపువ్యూహముం ♦ బన్నెయోధాగ్రగ
ణ్యుండగుద్రోణుండు ♦ భండనమున

తే. గీ. నట్టితఱిలో యుధిష్ఠిరుం ♦ డరిచరితముఁ
దెలిసికొని యభిమన్యుతోఁ ♦ బలికెనిట్లు

41. వ. ధార్తరాష్ట్రశబ్దము=దుర్యోధనాదులకును; నల్లనిహంసలకును.
వాహిని=సేనయు; నదియు.

పుత్రినీతండ్రిపెఱచోటఁ • బోరుచుండె
సేనసెల్లనునీవు ర • క్షింపవలయు. 45

క. కవచముఁ దాల్పుమునీవుధ
నువుఁ బూనుము ధైర్యమూనొ • నుము యోధులన
ర్హవిధి నిడిరథారూఢుఁడ
వవు పద్మవ్యూహముఁజొర • మరులఁగెలువుమా. 46

వ. అనియిట్లువచించిన యుధిష్ఠిరు నాజ్ఞను శిరసావహించి యుద్ధంబొనర్ప వెడలుచు జయదుందుభులును భేరికలును బటహంబులును బణవంబులును మొదలగు వాద్యంబులచే నాకసంబునంబ్రతిధ్వని జనింపంజేయుచుఁ దాను బాలుండయ్యునసహాయంబుగా నభిమన్యుండు లీలచేఁ బద్మవ్యూహంబునం బ్రవేశించి తన ధనుఃప్రతాపపాటవంబుఁ జూపి కౌరవసేనను క్షోభింపంజేయుచుండ సింధుపతికోపంబుతో వ్యూహద్వారంబున౯ డాసి మహేశ్వరుఁడొసంగిన వరంబుచే గర్వితుండయి యభిమన్యువెంటబరుగువెట్టునట్టి పాండవవాహిని నడ్డుకొనియె. 47

సీ. యుద్ధరంగంబునం • దుండి పైకెగురుచు
స్వర్వధూనుమవృష్టి • వలనఁ బడుచు
వడిఁగూడినపరాగ • పటలిచే నేత్రప
క్ష్మయుగంబు దిట్టము • గా మొగుడ్ప
గగనమధ్యంబునం • దగ నిల్చి యభిమన్యు
భుజపరాక్రమకృత్య • ములనుగనెడు
నమరులకనిమిష • త్వము తత్క్షణంబున
నత్యంతము౯ భగ్న • మయ్యెనపుడు
తే. గీ. విజయతనయుఁడు సముదగ్ర • గజములనెడు
కొండలను బాణములచేతఁ • గూల్చిధరవి
షమనుగావించియలవృథు • చక్రవర్తి
ఘటితయత్నము వ్యర్థము • గానొనర్చె. 48

---

47. వచనము. సింధుపతి=సైంధవుఁడును; సముద్రుఁడును.

గీ. వాఁడి భల్లములను వేసి • పార్థసుతుఁడు
కర్ణునిరథంబును సగంబు • గాఁగఁగొట్టి
మున్ను కురువీరసభను భీ • ష్ముఁడనినట్టి
యతనియర్ధరథతను స • త్యముగఁజేసె. 49

గీ. పిదపనభిమన్యుఁడుగడుఁగో • పించిద్రోణ
సుతు శితశరాళిచేఁగొట్టి • యతనియూర్ధ్వ
గళ్లిహాసరుచిమిషచేఁ • గ్రక్కఁజేయు
చుండెబాల్యభక్షితపిష్ట • ఖండములును. 50

క. విజయసుతు శౌర్యమునఁగుం
భజుఁడుగడుఁ జడిసి ది • గ్భ్రమమునొందికృపా
నుజమంగళసూత్రముతోఁ
డ జతగ ఘుటికాయుగముగడగ • డన్ వణఁకెన్. 51

గీ. ఆదటను గౌతమాత్మజు • మీఁదశరము
వేయఁదలఁచుచు నుగ్రుఁడై • విజయసుతుని
నరసికలన జనులుగౌత • మాత్మజునకు
జననమృతుల శరమె హేతు • వనితలఁచిరి. 52

మ. అరుదుగయుద్ధకృత్యముల • నయ్యభిమన్యుఁడొనర్చుచుండఁ ద
చ్ఛరమున మాటిమాటికి వి • శేషముదంబునఁ జల్లనప్పురం
దరువనిఁగర్మభూతసుమ • నస్తతిగప్పడకుండెనంబరాం
తరమునఁగ ర్తృభూతసుమ • నస్తతియే కనుపించెనయ్యెడన్. 53

గీ. రవిసుతుండభిమన్యు ధ • నువునుద్రుంచె
ద్రోణుఁడు వధించెఁదద్రథ • తురగములను
సరగఁ దత్సారథిని గృపా • చార్యుఁడణఁచె
నతనిధ్వజపటమును ద్రో • ణసుతుఁడు గూల్చె. 54

---

52 ప. గౌతమాత్మజుఁడు=కృపాచార్యుఁడు.

53 ప. సుమనస్తతి=దేవతాసమూహమును; పుష్పసమూహమును.

చ. ఒకని పరాభవించుటకు ♦ నుద్యతులై తనునీయనేకులన్
సకల సురవ్రజంబుగని ♦ స్వస్త్రరుపుష్పములా కిరీటిపు
త్రికు వయిఁజల్లినట్లుగను ♦ దద్రిపువర్గము పైనినిందనో
క్తిపటలిఁ జల్లిరప్పుడతి ♦ ధీరతనాతఁడు పోరుచుండఁగన్. 55

గీ. క్రీడితనయుండపుడు గదఁ ♦ గేలఁబూని
తేరుపైనుండి యుబికి భే ♦ దించెనీరి
యరదముల మాత్రమేకాక ♦ దురమునవెస
వీరలనుజేసె మందాక్ష ♦ భృత్తులుగను. 56

మ. తరువాతన్ ధృతరాష్ట్రపౌత్రికయువ ♦ ద్వంద్వంబుతోఁ బోరియా
సురరాట్పౌత్రుఁడు వీరొకొక్కరుగనా ♦ చున్ బోనఁగన్ జంకుదుం
దురటంచాత్మఁదలంచి నాఁడొయనఁ గం ♦ డొల్తన్ బరేతాధిరా
ట్పురపుందోవఁ జనంబరస్పరము దో ♦ డుంబూన్చి నువ్వొత్తుగన్. 57

గీ. ఆదటను గర్ణముఖ్యమ ♦ హారథికులు
విగతనయులౌచు నొకుర్ముఁడిగ నొకచోటఁ
గూడి యభిమన్యుపైని ము ♦ లుకులనిగిడ్చి
స్వాయశములతోడ నాతనిం ♦ బడఁగవైను. 58

వ. పిమ్మట నుభయసేనల సింహనాద రోదనంబులును స్పర్థచే నొకటి నొకటి జయింప నిచ్ఛగించినవోయన గగనస్థలంబున కెగసె నప్పుడు సూర్యుండు తపఃపరిపూర్ణంబగు ద్విజసమాజంబు వయికి నైచెడి జలాంజలులు దగిలి తడి యుట నోయనఁ దనవేఁడిమిచల్లాఱి యస్తంగతుఁడగుచుండ నుభయసైన్యం బులు దమతమ శిబిరంబులకుం బోవ వెడలె. 59

గీ. పిదపఁగ్రీడియు నమ్ముల ♦ వేయుచును ద్రి
గర్తులను మేనను సహస్ర ♦ గర్తులుగను
జేసి హేతువులేకుండఁ ♦ జిత్తమున వి
చార మొందుచు శిబిరముం ♦ జేరవచ్చె. 60

---

56 ప. మందాక్షభృత్తులు=సిగ్గునుపొందినవారును, శూన్యమైన చక్రములు గలవియు.

60. పద్యము. గర్త=రంధ్రము.

గీ. కనుఁగవను బాష్పములు గ్రమ్మఁ • గరతలంబు
నుండి విలు జాఱె సంతాప • మొదవె మదిని
దీనికిన్ ఫలమెయ్యది • యహా హా యనుచుఁ
జింతిలుచుఁ గ్రీడి ధర్మజు • జెంతకరిగె. 61

గీ. అచటఁ గన్నీళ్ళు విడిచెను • నఖిలబంధు
వులను గన్గొని సుతువార్తఁ • దెలిసికొని ధ
నంజయుఁడు దనతో సమా • నమగు తేజ
మును స్మరించెను బరితాప • మనుమిషమున. 62

శా. శూరుండైన కుమారునిం దలఁచి కొం • చుం బెల్లుగా బాష్పవా
ర్ధారావ్యాకుల నేత్రుఁడై ధరణిమీఁ • దం బోర్లు నయ్యర్జునున్
నీరేజాక్షుఁడు ధర్మరాజయుతుఁడై • నేర్పైన వాక్యంబులం
గారుణ్యంబునఁ బల్కి తద్దయు నశో • కత్వంబుఁ జేసెన్ వెసన్. 63

ఉ. ఆదటఁ గోపముం బొరసి • యర్జునుఁ డాత్మభుజంబదల్చి మ
ర్యాదగ రేపు సైంధవుశి • రంబు దురంబున హేతిచేతదు
ర్యోధన ముఖ్యశత్రుల • యొద్దను ద్రుంచక యున్న హేతికిన్
మీఁదఁ బ్రవేశమౌదునని • మేటి ప్రతిజ్ఞ నొనర్చె నయ్యెడన్. 64

గీ. పిదప నివ్వార్త వినుటచే • భీరుఁడైన
సైంధవునకయి ద్రోణుండు • శపథముం బొ
నర్చినను గ్రీడి గూల్పకుం • డఁగ దరమున
రేపు నీగుప్తియుగ మొన • రింతు ననుచు. 65

వ. మఱునాఁడు సూర్యుండు పొడుపుకొండ చఱియం గదియఁగ సింధురాజద్వయంబు కౌరవపాండవీయ శిబిరంబులందు నుభయపక్ష నృపుల యుద్ధసన్నాహంబులం దెలిపెడి భేరీధ్వనులచేఁ జలించుచుండ శరణాగత రక్షకుండగు శ్రీకృష్ణుం డభిమన్యువధ దుఃఖభరంబున స్రవించు కన్నీళ్ళం దడిసి బురదగలిగిన ద్వారసీమకు సైంధవరక్షణ స్థలంబుఁ జూడఁ దఱచియోయనఁగ

64. పద్యము. హేతి=ఆయుధమునకును; అగ్నిజ్వాలకును.

65. పద్యము. గుప్తి=రక్షణమునకును; ఆవరణమునకును.

నున్నత ధ్వజశిఖరంబుపై నారోహించిన యాంజనేయునిచే నలంకృతంబగు రథంబున మనోవైనతేయ వాయుమిత్రంబులగు గుఱ్ఱంబులం బూన్చి తోడ్కొని రాఁగ దానిపై నధిష్ఠించి యర్జునుండు యుద్ధంబునకుఁ దగిన వేషంబులం దాల్చిన తనచతురంగ బలంబులతోడంగూడి చనుచుండి మదబంధురంబులగు సింధురంబులచేతను నానావిధగతులను నటించెడి తురంగంబులచేతను రణాసక్తిఁగలుగు పదాతివ్రాతంబుచేతను గగనంబునారసెడి రథంబులచేతను శత్రువులకుఁ జిత్తవికారంబు నొదవించెడి పద్మవ్యూహంబునకుఁ బృష్ఠభాగంబున సైంధవుని నిలిపి తానును బురోభాగంబున వర్తించుచున్న ద్రోణుని పాదంబులకు నమస్కరించి బాణంబులం బ్రయోగించిన నతండు దనకు మార్గావకాశంబు నొసంగఁగ లోనికిం జని యావ్యూహంబును ఝంఝామారుతంబు మేఘబృందంబుంబోలె నొకక్షణంబులో క్షోభింపం జేసె. 66

గీ. ఆదటను శౌరి నడిపింప ♦ ననుపమాన
మైనసంశప్తకుల పలా ♦ యనపువేగ
రీతిఁ బ్రకటించునదియనఁ ♦ గ్రీడిరథము
నడిచె రిపుసేనలో నెల్లఁ ♦ గడురయమున. 67

క. అప్పుడు దురమున నరవిరుచిఁ
గప్పుతమము ఘూళిమిషను ♦ గ్రమ్మఁగఁ గుందుక్
జొప్పడెఁ బాండవసైన్యము
గొప్పగ సంతసిలుచుండెఁ ♦ గురుసేన వెసన్. 68

గీ. ఆ విజయుఁ డప్డు గొనినగాం ♦ డీవమాత్ర
నామమధ్యస్థమగు నివ ♦ ర్ణంబులోడఁ
దులను బొందుటకో యనఁ ♦ గలనసారె
సారెకును దీర్ఘముగను బ్రహ ♦ స్వముగ నయ్యె. 69

క. భానుండ స్తంగతుఁడగు
నేని మదీయ ప్రతిజ్ఞ ♦ నిష్ఫలితంబౌ

66 వచనము. సింధురాజద్వయము=సైంధవుఁడును; సముద్రుఁడును.

నాననితలంచి యాయనఁ
గానరుఁ డుగ్రపథమునడ్డై ♦ ఖరశరములచేన్. 70

క. శితభల్లములను దెగియో
ష్ఠతలములన్ మట్టిఁ బూని ♦ క్షాత్రభుక్సంబం
ధితఁ బ్రకటించుగతిఁ దగుఁ బ్రా
పతి శిరములతోడఁ గ్రీడి ♦ వసుధం గప్పెన్. 71

సీ. పార్థుఁ డాలమునందు ♦ బాణముల్ వేసి వం
గాధిపున్ గ్రద్దల ♦ కామిషముగ
మఱి కళింగాధిపుం ♦ బ్రాణభయార్తుఁగా
భోజు నాపదలకు ♦ భాజనముగ
మాగధున్ యమపురీ ♦ మార్గానువర్తిఁగాఁ
జోళుని దుఃఖ ♦ సంక్షోభితునిగ
నొనరించుచు దినాంత ♦ మునను సైంధవునడ్డై
నంతట ధర్మజుం ♦ డడలుచుండి

తే. గీ. విజయువార్తను వినఁగోరి ♦ భీమసాత్య
కులను రిపుసేనకనుపఁగ ♦ గురుజయించి
సింహరవమిడి కురుహానిఁ ♦ జేయువీరి
నరసి కర్ణభూరిశ్రవు ♦ లడ్డుకొనిరి. 72

క. పదపడి భూరిశ్రవుఁడును
యదుపతితమ్ముఁడును స్వరథ ♦ యంత్రధనుస్సుల్
విరిదలంగాఁ బట్టసము
ల్గొదురుఁగఁ గొనిపోరిరుభయు ♦ లున్ భయదముగాన్. 73

గీ. పిమ్మటను సోమదత్తిఖ ♦ డ్గమ్ముఁ బూని
సాత్యకిని నేలఁ ద్రోసి వ ♦ క్షమ్మునందుఁ
దనదు పాదముతోడను ♦ దన్నెలోన
నున్నగర్వంబుఁ గ్రక్కింప ♦ నొయ్యనంగ. 74

గీ. అపుడు హరిమారగతుఁడయ్యె ♦ నర్జునరథ
మందు నక్షముఁద్రిప్పక ♦ స్వానుజునెద
దృఢముగాఁ జాదమిడిన భూ ♦ రిశ్రవోమ
హారథ విషయమే యక్షు ♦ మతఁడు ద్రిప్పె. 75

క. పవిధరతనయుఁడు హరియా
జ్ఞవడసి శరమేయ భిన్న ♦ శయుఁడై భూరి
శ్రవుఁడొకఁడె కాక యాకౌ
రవులెల్ల విహస్తతఁ దగఁ ♦ బ్రాపించిరిలన్. 76

గీ. పిదప భూరిశ్రవుఁడుకృష్ణు ♦ నెదుటవిజయుఁ
దద్దయుంబదరుచుఁ బవి ♦ త్రిమగునొకక్ర
కుశను నాచమనంబుగఁ ♦ గొని మఱియొక
కుశఁబఱచి యచటఁ బరుంట ♦ కుండలంచె. 77

వ. అటుపిమ్మట దుశ్శాసనుని తమ్ములు కర్ణుని సహాయంబువలని దర్పంబుతోను ప్పతిల్లుచు భయంకర శరనికరంబులన్ వర్షించుచుఁ గోపించుచునుండ వారిని సంహరింపందలంచి భీముండు నిరస్త్రశస్త్రుఁడయ్యును నిజగదను దిశాష్టకము భ్రమించునటుగం ద్రిప్పె. 78

మ. అనిలాత్మప్రభవుండు బానుగదము ♦ న్నా సౌబలీకుక్షిమీఁ
దను బాషాణపు ఘట్టనందను నవ ♦ స్థంబాన్చి యుద్ధాంగణం
బున దుశ్శాసన సోదరాష్టనవతిం ♦ బోదున్మ దివ్యాప్సరోం
గనలన్యోన్యము భ్రాతృపత్న్యలగుటం ♦ గావించె నువ్వొత్తుగన్. 79

---

75 ప. అక్షము=రథచక్రమును. చక్షురింద్రియమును.
76 ప. విహస్తత=హస్తములేకుంటయు, వ్యాకులత్వమును.
77 ప. కుశ=దర్భయు, జలమును

క. పవనసుతుఁడు శరములచే
రవిసుతుగుఱ్ఱముల నతని ♦ రథసారథులన్
దవిలి భువిఁ గూల్చె నతనిధ
నువు నఱికెను ధ్వజపటములు ♦ నువడిగఁ ద్రోసెన్. 80

చ. దినపతిపుత్త్రుఁ డన్యమగు ♦ తేరునఁ గన్గొనె నెక్కి యాసుయో
ధనముఖకౌరవావళికి ♦ దగ్గఱ నాత్మధనుర్గుణంబుచే
ననువుగఁ బార్శ్వమందు నొక ♦ యాశుగజాతము మీటె వెనక నొ
య్యనఁ దనచాపకోటి చిత ♦ రాశుగజాతవికంపమూనిచెన్. 81

క. మారుతతనయుఁడు పిదపన్
భూరిశ్రవు పాదరజముఁ ♦ బొరయుటమాలి
న్యోరసుకుఁడైన సాత్యకి
తోరహిఁ జనె జంభజిత్సు ♦ తుని చెంగటకున్. 82

వ. పిమ్మట దానవవిరోధియగు శ్రీకృష్ణుండు కౌరవుల సంహరించెడు నర్జునునకు నభిమన్యువధంబుచే నపరాధంబు నొందియున్న సైంధవునిం బరిమార్చుమని యాజ్ఞ నొసంగి రక్కసుల నుక్కడంచిన తనచక్రింబుతో సూర్యమండలముం గప్పఁగఁ బ్రొద్దుగ్రుంకెననుచు వచించెడి తన సేనాకోలాహలంబునెల్ల విని సైంధవుండు సంతసించుచుఁ దనముఖంబును బైకెత్తె. 83

ఆ.వె. అపుడు తేజరిల్లు ♦ నట్టి యరుకఁడు గను
పించకుండుటకును ♦ బృతనఁ గప్పఁ
బడిన సైంధవుఁడగు ♦ పడుటకు నమ్మురా
హితుసుదర్శనంబు ♦ హేతువయ్యె. 84

క. లోకములు సకలచక్రా
నీకము ప్రొద్దుగనుపించ ♦ నికతమున నెగుల్
సోఁకున నెరవియగుపడమి
నాకృష్ణుని చక్రమెట్టు ♦ లనిలోఁ గోరెన్. 85

---

81 ప. ఆశుగజాతశబ్దము=బాణసమూహమునకును ; భీమునకును.

84 ప. సుదర్శనము=చక్రమును ; నేత్రమును.

85 ప. చక్రము=చక్రవాకపక్షికిని ; ఆయుధవిశేషమునకును.

గీ. అప్పుడాక్రీడిశివువదా ♦ న్యత్వకీర్తిఁ
దెలుపుపాశుపతాస్త్రము ♦ త్రితశరంబు
చేత సైంధవు శిరముఁ ద్రుం ♦ చెనుసుయోధ
నాదికౌరవులకు మోద ♦ మణఁగిపోవ. 86

గీ. సైంధవునితండ్రి సాయాహ్న ♦ సమయమందు
నినునకర్ఘ్యమొసఁగనంజ ♦ లినిదగుకము
చాలదనితలఁచెనొ నావి ♦ జయుఁడుదాని
యందుఁ బడవేసె సింధునా ♦ యకునికమును. 87

ఉ. ఆతఁడిదేమియంచుఁ దన ♦ యాత్మజుశీర్షము నేలపైని సం
పాతమొనర్చి శంకరని ♦ బద్ధవరంబున భిన్నమస్తకుం
డై తనపుత్రవత్సలత ♦ నత్తలమూర్ఛనఁ గోరువాఁడనన్
భూతలమందు వేగముగ ♦ భోరునఁగూలె నధోముఖంబుగాన్. 88

వ. పిమ్మట నయ్యర్జునుండు సాయంకాలంబున శిబిరంబునకుం జనుదెంచి యుద్ధవృత్తాంతంబు నెల్లయథార్థంబుగా విన్నవింపఁగనబ్బురంబునంబులకిత గాత్రుండైనయక్షిస్థిరుని వినుతించుచుండ నంతటదుర్యోధనుండుసైంధవవధంబున జనించిన కోపంబుతో రాత్రియందెల్ల దురంబొనరింప నిచ్ఛగించుచు ఘోరంబగు యుద్ధారంభభేరీధ్వనిం బ్రకటించె నప్పుడు దీనినాకర్ణించి సమయవిజ్ఞాతులును దీర్ఘబాహులునగు నిప్పాండవులు నిశియందు విశేషభుజబలంబు గలిగియున్న ఘటోత్కచుని స్మరించినమాత్రంబున నతండు దమచెంతకు విచ్చేయఁగ నతనిని యుద్ధంబునకు ముఖ్యునిగా నియమించి తారును దమ బలములనెల్ల సన్నద్ధంబులంగావించి యుద్ధంబొనర్ప వెడలిరి. 89

గీ. అనిశమును నాకువైరులై ♦ నట్టితార
కలనివి వహించెనని కినుకఁ ♦ గనినదనఁగఁ
దమను సైనికులకు నంధ్రి ♦ యములనెల్లఁ
గల్గినములోచనముల మా ♦ ర్గంబునడ్డె. 90

87 ప. కము=ఉదకమును; శిరస్సును.
90 ప. తారకలు=నక్షత్రములును; కనుపాపలును.

సీ. యామినీసతికొప్పు • కామాగ్నిధూమంబు
నంబరవనభూమి • జంబుతరువు
ఘూకనేత్రంబుల • గుపడఁజేయుటకు సి
ద్ధాంజనంబును గాల • మనెడిసీర
పాణివస్త్రంబులై • వర్తిల్లుచున్నట్టి
యంధకారము దిశ • లాక్రమింప
దివమునందుఁ బలెఁబాం • డవకురుసైనికు
లద్భుతంబుగఁజేసి • రాహవంబు
తే.గీ. నరుదుగరణంబునిశియందు • జరుగనార
దునికనులబాష్పవర్షంబు • దోఁచకుండె
స్వర్గమున నప్సరసలును • వరణమాల్య
ములను ధమ్మిల్లములయందె • ముడుచుకొనిరి. 91

క. ఇయ్యుద్ధపుదినములలో
నియ్యాదియే కాముకత్వ • మెనసెను గాయి
కఱ్యాపుటుత్సవమును రే
తొయ్యలికిం బంచినగను • దొడరఁగ నిడుటన్. 92

గీ. పిమ్మట ఘటోత్కచుండు తక్ష • ణమ్ములోనె
యుద్ధభువిపైని వర్తిల్లు • చండియిఱులు
దట్టముగనున్న రాత్రిని • దనదుదంత
కాంతిపుంజము చేఁబవల్ • గానొనర్చె. 93

చ. నిలువుము ద్రోణ వేగముగ • నీవు సుయోధన పాఱు మిప్పుడెం
దులకును దుస్ససేనుఁడ ని • నున్ విడువన్ గృప ప్రేమ నీపయిం
బొలయదు లేశమున్ శకుని • పోరఁగఁజాలవు కర్ణుఁడెచ్చటం
గలఁడను చున్ ఘటోత్కచుఁడు • గట్టిగ నార్చుచు నింగిఁద్రిమ్మరెన్. 94

సీ. తనయట్టహాసంబు • దశదిశల్ వణఁకింప
దంష్ట్రిలన్ భీకర • త్వము వహించి
గండ్రడగొడ్డలిఁ బూని • యుండుఘటోత్కచుం
గాంచికొండఱుభటుల్ • గడుజడిసిరి

కొందఱు ప్రమందిరి ♦ కొంద ఱేడ్చిరి కొంద
ఱిలపైనిబడిరి మూ ♦ ర్ఛిలిరికొంద
ఱువిగతప్రాణులై ♦ రివిమాన మెక్కిర
చ్చరలనుగలిసిరి ♦ సంతసిలిరి
తే.గీ. అభ్రమునఘోరరూపుఁడౌ ♦ నతనిఁజూచి
కురుబలములెల్ల దిశలకుఁ ♦ బరుగువెట్టె
నచట సమసెడితఱిముష్టి ♦ నడిదమూను
కొనియొకకబంధమేఁగెనా ♦ తనికెదురుగ. 95

క. జనకసుతులకైకాత్మ్యం
బనివేదోక్తులువచించి ♦ నదిపుడుకనుపిం
చెనితఁడు భీమసుతుఁడగుచుఁ
జెనకవనరిసైనికులకు ♦ భీముఁడగుటచేన్. 96

గీ. వాఁడుభీకరమగుభిండి ♦ వాలశూల
తోమరములూని వేసయు ♦ క్తుఁడయిదివిని
నిలిచియుఃభయనృపులకు నెం ♦ దేనగుపడ
కెచటనేన్దోఁచు చరిసేన ♦ నెల్లఁగూల్చెం. 97

ఉ. ఈరజనిన్సుయోధన స ♦ మేధితసైన్యము స్వక్షయంబునన్
జేరకయుండెనంచుఁదన ♦ చిత్తమునందుఁ దలంచియాహిడిం
బారమణీతనూభవుఁడు ♦ వానిపితృవ్యునియందు భక్తినో
నాకణభూమియందెవృత ♦ నాక్షయముంబొనరించెనెంతయున్. 98

ఉ. ఆతఱిలోసుయోధనుఁడు ♦ స్వాంతమునందుఁ దలంచెనీహిడిం
బాతరుణీసుతుండు క్షణ ♦ మాత్రముపోరిననేనినాదు సే
నాతతియందు నర్ధమె వి ♦ నాశమునొందదు చూడనాదియా
త్మ్యాత్రలమందు నైనను స ♦ గంబునశించునటంచునెంచుచున్. 99

వ. ఇవ్విధంబుగ నత్యంతచింతాపీడితుండై దుర్యోధనుండు ఘటోత్కచుని వధిం
పుమని బహుప్రకారంబులం గర్ణునిం బ్రార్థింపఁగ నతండు సన్నద్ధుండై సు

---

96 వ. భీముఁడు=భీమునకును ; భయంకరమైన వానికిని.

98 వ. క్షయము=గృహమునకును ; నాశమునకును.

రేంద్రుండు శతారధారచే శైలంబుంగూల్చినట్లుగఁ జిరకాలంబునుండి యర్జునునిపైఁ బ్రయోగింపందలంచి దాఁచిన యింద్రదత్తమహాశక్తిచే నన్నిశాచరుని వక్షంబు భేదించి గగనంబునమిపైఁ బడనేసె. 100

క. పౌత్రుఁడు ప్రబలుఁడునగునా
రాత్రించరులోని పయ్యో ♦ రపయికి వెడలెన్
శత్రునిశక్తిదెబ్బక్
గాత్రము వొరయపెను బాధఁ ♦ గనఁజాలదొ నాన్. 101

క. ఆశక్తియు వీరనుతం
బౌశౌర్యముగలనిశాటు ♦ హరియించినదై
యాశతమన్యుని పజ్జఁ బ్ర
వేశించెను భీముగదను ♦ బెగడినదియనఁ. 102

వ. అప్పుడయ్యుద్ధరంగంబున నకురుపాండవులసైన్యంబులకు బాష్పజలప్రవాహంబులం బుట్టింప సంతోషదుఃఖంబులహమహమికాశబ్దంబుతో స్పర్ధనానర్చెఁ బిమ్మట వంశకూటస్థుండగు చంద్రుండు సైంధవఘటోత్కచులు మడియుటంగడునిడుమంబడియున్న కురువంశ్యుల నిర్వ్వరనూఱడించుటకో యనఁ దూర్పుదెస నుదయించి ఱెల్లుపువ్వులతోఁ దుల్యంబులగు కిరణంబులచే గగనంబును దిగంతరాళంబును బ్రకాశింపంజేయుచుండ విరాటుండును ద్రుపదుండును గోపించి త్వరితంబుగఁ దమచాపంబుల నెక్కువెట్టి ముండ్లతోనున్న యేదుపందిచందంబుగఁ దీక్ష్ణంబులగు బాణంబులచే ద్రోణాచార్యుని యొడలెల్లంబొడిచిరి. 103

గీ. ద్రోణుతనువునసగముగా ♦ దూసియున్న
బాణములువిలసిల్లెను ♦ బ్రమదమొందు
చున్నతద్విక్రమేందిర ♦ యొడలఁబూని
నట్టి పులకాంకురంబులో ♦ యనఁగఁదగుచు. 104

క. తరువాత ద్రోణపార్షతు
లిరువురునయ్యాగ్నిదేశ్య ♦ ఋషిచెప్పినయా
శరవిద్యాధనమెల్లఁ బ్ర
చురముంగావించిరాజి ♦ జోదులుమెచ్చఁగ. 105

వ. అనంతరము ద్రోణునిచాపంబనెడు బ్రహ్మదేవుండు విరాటద్రుపదులను వృద్ధత్వంబుచే వికృతాకారులుగను బాణవిమోచనంబనెడు సృష్టివ్యాపారంబుచే విలోభనీయదేహులుగను గావించి వారినిర్వురను వరించుట యేకకాలంబున జరుగుచుండ శచీదేవికైనను వారింపశక్యంబుగాని వివాదంబు స్వర్గంబున నప్సరసలకుం గల్పించెఁ బిమ్మట రణాంగణంబున ఘటోత్కచుఁడు భుజబలదర్పంబుచేఁ బడవైచిన పర్వతశిఖరంబులును పాషాణఖండంబులును దగిలి భగ్నశరీరయై సంజకెంజాయయనెడు మిషంబుతో రక్తధారను వర్షించుచున్నదనందగిన యారాత్రియు రయంబుగ నంత్యదశం బ్రాపించె నంతట జక్కవపులుఁగులకు సురతోత్సవంబు నొదవించెడి సూర్యతేజంబు గగనంబున వ్యాపింపఁగఁ గోపంబునను నిద్రాత్యాగంబునను రక్తిమంబుఁ దాల్చిన నేత్రంబుల ప్రతిబింబంబులచే రణభూమియందలి రక్తనదులలోఁ బద్మంబుల నంకురింపంజేయుచున్న కృష్ణార్జునాదులు దమలో ఘటోత్కచ విరాట ద్రుపదులు ద్రుంచుటం గ్రందుకొన్న వైరాతిశయంబున గురుని యాయుఃకారణంబగు లలాటలిపిని దొలఁగింపందలంచి ధర్మరాజు నొక యనృతవాక్యంబుంబలుకుమని యంగీకరింపంజేయువారై ముందుగ డగ్గఱిన ధృష్టద్యుమ్నుని సేనను మథించెడి హత్తులమొత్తంబును ముందర నిడుకొని యాకసంబు నిండ శంఖధ్వనిం గావించుచున్న ద్రోణునిచెంతకు మేఘపంక్తిని ముందర నిడుకొన్న వరుణునిచెంతకుంబలె నభిముఖంబుగాఁ జనిరి. 106

ఆ.గీ. అపుడుకోపకుటిలుఁ • డగుభీముఁడువికుంభ
భవునియాఖ్యనొక్క • భాగమైనఁ
బూనినవనివైర • మునుబొందినాఁడనఁ
గుంభికుంభములను • గొట్టెగదను. 107

వ. ఇవ్విధంబుగ యుద్ధరంగంబునం దాహత్తిమొత్తంబును మొత్తెడు భీముఁడశ్వత్థామ నామకంబగు హత్తిని గూల్పఁగమదశాలియు స్వవశానువర్తియుఁ బ్రశ

---

106 వచనము. వృద్ధత్వము=ముసలితనమును ; ఛేదించుటయు.
విలోభనీయము=కోరఁదగినది ; పతులచే గోరఁదగినదియు.

107 పద్యము. కుంభశబ్దము=కడవకును ; ఏనుఁగుశిరస్సునకును.

స్త్రమణివిలసితశిరఃపాళియనగు నశ్వత్థామ మారెనని కర్ణకఠోరంబుగ ధర్మ రాజు నుడువఁగఁ జెంతనుండి యవ్వాక్యంబు నాకర్ణించి ద్రోణుండు వివర్ణముఖుండై పుత్రనాశదుఃఖంబుచే ధనుస్సును బుడమిపైఁ బడవైచి దర్భాసనంబున శయనించియుండఁగ నతనిం జూచి ధృష్టద్యుమ్నుండు హృష్టాంతరంగుండై తొలుతఁ దనతండ్రిని విఱిచికట్టించెననెడి కోపంబుచే వేగంబుగఁ జనుదెంచి వధింపనుద్యుక్తుండయ్యె. 108

గీ. ద్రుపదసుతుఁడొక్కహస్తము ♦ తోడఁగత్తిఁ
బట్టిపెఱకేలుతోడఁగుం ♦ భజుని జుట్టుఁ
బట్టిశీర్షమునఱికె యి ♦ వ్వరమగురువు
నైనవేగనంతేవాసి ♦ గానొనర్చె. 109

మ. అతఁ డావ్వేళను నింద్యమౌ పితృవధం ♦ బాలించి యెంతేరుషా
న్వీతుండౌచును ద్రోణపుత్రుఁడపుడా ♦ గ్నేయాస్త్రముఁ బేయఁగా
నాతీక్ష్ణంబగు నస్త్రమందు శలభ ♦ వ్యాపారముంబూనువా
రై తాఁ గీల్గిరి శత్రుసైన్యములలో ♦ నక్షౌహిణీసైనికుల్. 110

గీ. ఆపిదప నర్జునుండు బ్ర ♦ హ్మాస్త్రమేయ
దానితేజంబుచేత నెం ♦ తయునడలిన
ద్రోణతనయుని యస్త్రంబు ♦ తోడఁగూడ
దినపతియుఁగాంతిహీనత ♦ నెనసెనపుడు. 111

చ. అపుడుసుయోధనుండు దివ ♦ మందుఘటించిన దీపికాంకురం
బుపగిదిఁ గాంతిహీనతను ♦ బొందె ఘటోత్కచరాత్రివృష్టిచే
వ్యపగతకర్ణులైతమదు ♦ బాహుయుగంబులు ముక్కలేదగుం
దుపడు స్వయోధపుంగవుల ♦ తోడఁజనెన్ శిబిరంబులోనికిన్. 112

మ. నిజభక్తామరసాలసాలయుగళీ ♦ నిర్భేదనైపుణ్య పు
ణ్యజనస్తోమవిరామ రామబలరా ♦ మాద్యావతారక్రమ

---

108 వచనము. మదము=గర్వమును; ఏనుఁగుమదజలమును.

స్వవశానువర్తి=స్వచ్ఛందవర్తియు; వశ=ఆడుయేనుఁగుతో వర్తించునదియు.

త్రిజగద్భారనివృత్తికారణరణో • ర్వీధీరసంక్రీందనా
త్మజసారథ్యవిశిష్టశిష్టజనసం • తాపాపహారీహరీ. 113

క. వీరప్రలంబదనుజవి
దారణకారణహలాయు • ధా బలరామా
ఖ్యారేవతీమనస్సర
సీరుహమదవన్మిళింద • జితరిపుబృందా. 114


సుగంధివృత్తము.

వారిజాక్షపీనవక్ష • భక్తరక్షణాదరా
వైరిజైత్ర నందపుత్ర • భర్గమిత్రశ్రీధరా
చారుహారమేరుధీర • శాంత్యగారకేశవా
వారిదాభరక్షితేభ • పద్మనాభమాధవా. 115

గద్యము.

ఇది శ్రీమద్రమారమణ కరుణాకటాక్షలబ్ధ కవితా చాతురీధురీణాల్లమరాజా
న్వయ మౌలికారత్నాపస్తంబసూత్రారామద్రావిడముఖ్యహారితస
గోత్ర పవిత్ర సుబ్రహ్మణ్యకవిపుత్ర సుకవిజనవిధేయ
రంగశాయికవినామధేయ ప్రణీతంబైన యాంధ్ర
చం పూ భా ర తం బు నం దు
దశమస్తబకము.

శుభమస్తు.



శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీమదాంధ్రచంపూభారతము.



ఏకాదశ స్తబకము.

క. శ్రీలక్షణా సుదంతా
కాళిందీ విరచితాఙ్ ◆ కపరిష్వంగా
కాలాంబుధర నిభాంగా
కాళియఫణిగర్వ భంగ ◆ గరుడతురంగా. 1

ఉ. ఆమఱునాఁడు సాగరస ◆ మన్విత రక్తనదీ ప్రవాహముల్
పైమొనయంగ నోయనఁగ ◆ భాస్కరుఁడెఱ్ఱనిమేనుఁ బూనియెం
తేముది సంతసిల్లనుద ◆ యింప సుయోధనుఁడప్డు కర్ణునిన్
హేమఘటోదకంబు లెన ◆ యించి యొనర్చెను సైన్యనాథుఁగాన్. 2

గీ. అతనియభిషేక కాలంబు ◆ నందుశిరము
పైనివర్తిల్లు కనకకుం ◆ భంబుదనరెఁ
దనదుపుత్రుని శిరము మూ ◆ ర్కొనఁదలంచి
దండకున్వచ్చినట్టి సూ ◆ ర్యుండువోలె. 3

చ. పిదపను జక్రివాళపృథి ◆ వీధరగహ్వరసుప్తసింహపుం
గొదమలనిద్రఁ బోనణఁచు ◆ ఘోరపుభేరులనిస్వనంబులం
గదిసిన సేనఁగూడుకొని ◆ కర్ణుఁడు దేరుననెక్కి యాజిలో
నెదిరెనుగాలపృష్ఠధను ◆ వెంతయుఁగేల నటింపఁజేయుచున్. 4

గీ. ఆయెడను బాండవులదళ ◆ వాయియైన
ద్రుపదసుతుఁడును శరములు ◆ దోనలువిండ్లు
పట్టిసములును శక్తులుం ◆ బట్టికొన్న
సైన్యములతోడఁ జనుదెంచె ◆ సమరభువికి. 5

గీ. పదపడి ప్రగల్భమగు కురు ◆ పాండవీయ
సేనదివియందు నాక్రమిం ◆ చినగజౌగ

ణములచేత నపాపనో • నర్చెఁ జిత్ర
ముగ మునుపె శుద్ధమై యున్న • గగననదిని. 6

క. భటతతిని భటతతియు గజ
ఘటను గజశ్రేణియుఁ దుర • గచ్ఛటతురగ
చ్ఛటను రథపటలమును రథ
పటలము వెస నెదిరి తఱిమె • వసుమతి వణఁకన్. 7

క. అరిసేనఁ జూచి కోపముఁ
బొరసిన రాధేయు చాప • మునఁ డంకృతివి
స్ఫురిలంగన్ స్వగుణంబు
న్భరియింపఁగఁ జాలకుండె • నభమదియెల్లన్. 8

ఉ. కౌరవసైన్యనాథుఁడగు • కర్ణుని బాణసముత్కరంబుచే
దారితమైనయట్టి ద్విర • దంపుశిరంబులనుండి సన్మణీ
వారము పైకి వెల్వడెను • ద్వత్సుతుఁడిట్లుగ మన్నివాసనం
హారమొనర్చెనంచును వి • యన్మణితోడను దెల్పనో యనన్, 9

గీ. కర్ణుని శరాళిచే ననే • కబిలములనె
నసి రిపుల డాళ్ళపంక్తి ద • నర్చె దుఃఖ
భీతప్రాసంకరతనుండి • వేఱువేఱఁ
బ్రాణములఁదీయ యముజల్లె • డాయనంగ. 10

క. పిమ్మట నకర్ణుఁడు బా
ణమ్ములను నిగిడ్చి భటగ • ణమ్ముఁదునిమెనా
గమ్ముల మావటులకు దుః
ఖమ్మిడె రథికులను బంపెఁ • గాలునిపురికిన్. 11

గీ. కర్ణహతభటులం దగ్రి • గణ్యుఁడైన
యొకఁడు రవిబింబబిలమార్గ • మొందియుండి
దేవనుతివాక్యముల స్థూల • దేహుఁడగుచుఁ
బైకినలఁతియు వెడలఁగ • లేకయుండె. 12

---

6. ప. అపాప=దోషరహితమైనదియు; తొలఁగిపోయిన జలసమూహము గలదియు.

గీ. విరులనెల్లను గోయఁగ ♦ సురతరువునఁ
బువులులేకుంట నచ్చరల్ ♦ మున్వరించి
నట్టిసురల గళస్థమా ♦ ల్యముబలాత్కృ
తినిగొనివరించిరపుడు నూ ♦ తనసురలను. 13

గీ. అట్టికర్ణుని బాహుశౌ ♦ ర్యమునుజూచి
పోరునన్ సర్వరిపునేత్ర ♦ ములుభయంబు
నెనయుచుండిన వైనను ♦ గృష్ణునికడి
కన్నొకటియె మహామోద ♦ కలితమయ్యె. 14

గీ వీరుఁడగు కర్ణశిరముపై ♦ విరులనెల్ల
సిద్ధగంధర్వ ముఖ్యులు ♦ చిమ్మిచిమ్మి
సుమవిహీనులగుచునుండ ♦ సురలసభను
భానుచంద్రులె దివిఁబుష్ప ♦ వంతులైరి. 15

క. ఈరాధేయునిశిత శర
వారమునకు జడిసిరవిన ♦ భస్థలిదవుగాఁ
బారెను ధ్రువమగుగాదే
నీరవిపాదములకెట్టు ♦ లెఱుపొదవె వెసన్. 16

గీ. ఆతఱేని సూర్యకాంతుల ♦ చేతనెఱుపు
ఛాయనొందినమేఘుని ♦ కాయమలరెఁ
జాలకాలమునుండి పి ♦ శాచములుది
నందలఁచిపోరఁ గొన్నపె ♦ న్నంజుడనఁగ. 17

గీ. పిదప సాయంతనముననె ♦ కృదివియఁబడి
రవికుమారుని ధనువున ♦ మ్రితను వదలె
భయపడి దిగంతరములందుఁ ♦ బరుగువెట్టు
చున్నరిపు నృపులనుజూడ ♦ నోయనంగ. 18

---

15 పద్యము. పుష్పవంతులు = పుష్పములుగలవారును ; పుష్పవంతులనెడు
సంజ్ఞగలవారును.

16 పద్యము. పాదములు = చరణములును; కిరణములును.

చ. రవిసుతుఁడున్ నవీనపుశ • రక్షతులొందని యాత్మసైన్యముల్
దివిరివినిశ్చలంబులగు • దృష్టులతోడఁ బ్రతిక్షణంబునా
ర్జవమునఁ దన్నుఁ జూడ ధృత • రాష్ట్ర సుతాగ్రణియగ్రపాణితోఁ
దవిలిచిస్వాంగుళింగొనఁగఁ • దానుజనెన్ శిబిరంబులోనికిన్. 19

వ. మఱునాఁడు పరిస్ఫురితకమల చక్రవ్యూహంబును బ్రకాశమాన పత్రికుల సంచారంబును బ్రకటిత ధనంజయ తేజోవర్ధనంబునై కాఁగలయుద్ధంబు బలెను న్న ప్రాతఃకాలంబుదయింపఁగ వెన్నునిసారథిగఁ బన్నిన యర్జునుంబఱిమార్ప శల్యసారథ్యంబె తద్దయు సాధనంబని నిశ్చయించుచుఁ గర్ణుఁడు శల్యు నిఁదనకు సారథింజేయుమని బోధింపఁగ దుర్యోధనుండు సబహుమానంబుగా శల్యునిగారవించి కర్ణునకు సారథ్యంబొనర్పుమనఁగ విని యతండు డెందం బునంగుందుచున్న నతనిని మధురవాక్యంబులచేఁ గోపంబుమాన్పి కర్ణరథం బునకు నలంకారంబగు సారథ్యంబుఁగావింప నంగీకరింపంజేసె. 20

గీ. ఆదటఁ బరాక్రమాన్వితుఁ • డర్కసుతుఁడు
రథ్యముల శల్యుఁడూన్చిన • రథము నెక్కఁ
ద్వరనుగురుభటవితతియుఁ • బ్రమదమొందెఁ
బాండవుల యోధులెంతయున్ • భయముపడిరి. 21

క. తరువాతం గర్ణుండ
య్యరదముతో వెసరణోర్వి • యందునెనసిచె
చ్చెర శంఖమున్ దదంత్యా
క్షరవాచ్యము నారవములఁ • గడుఁబూరించెన్. 22

వ. పిమ్మట నరిభయంకర బాహుదండుండగు సూర్యపుత్రుండు తనకు సారథి యగు శల్యునితో నిట్లుగ నొకవాక్యంబుఁ జెప్పందొడంగె నోయిశల్యుఁడా యిప్పుడున్ సారథ్యకౌశలంబుఁ గనుఁగొని యర్జునసారథి ముఖంబులజ్జా సముద్రంబులోఁగూడి మునుంగుటకై నాభిపద్మంబునందు నివసించిన శివసారథి ముఖంబుల నాల్గిటిని బిలుచుటకో యనఁ దద్దయువంచఁబడియుండె. 23

గీ. మఱియు నిఁకశల్యుఁడామరు • న్మండలోప
లాల్యమానుఁడు సకలవి • లసితహేతి

సముదయుఁడునైన యాధనం ♦ జయునినాదు
భుజముశరవృష్టిచే వేగ ♦ బొగ్గుఁజేయు. 24

వ. పిమ్మట శల్యుండు కర్ణకఠోరంబగు నక్కర్ణుని వచనంబు నాకర్ణించి మున్ను ధర్మరాజుగోరిన ప్రయోజనంబు మదినెఱింగి యివ్వాక్యంబు నిరసించి యవార్యంబగు కర్ణుని ధైర్యంబు గగనపుష్ప సదృశంబుఁగా జేయ నిట్లుగఁ బ్రత్యుత్తరంబుఁ జెప్పందొడంగె. 25

క. మును విరటుని ప్రోలికిఁబ
జ్జను రణరంగమునఁ గ్రీడి ♦ సారథివేగం
బునని నేత్రోత్పాటన
మునుజేయఁగ నిద్రనీకుఁ ♦ బోలుపెట్టయ్యెన్. 26

ఉ. ఆదినికాననంబునఁ బ్రి ♦ యాసమొకించుకర్మైన లేకదు
ర్యోధను దేవగాయకుఁడు ♦ రొప్పుచుఁ బ్రాళ్ళను గట్టుచుండనీ
వాదరినున్న యీరమున ♦ నప్డునిగూఢత డాఁగి కీచకా
వేదిత రంధ్రిగానమున ♦ భీతినిబొందతికావె చెప్పుమా. 27

గీ. ద్రుపదసుత పెండ్లివేళయం ♦ దుగమిగూడి
కొనిన ధృతరాష్ట్రసుతులతోఁ ♦ గూడఁగ్రీడి
తూపులంబడి యాత్రగం ♦ ధుండవయ్యెఁ
గర్ణయెటులాత్త గంధతఁ ♦ గంటిమఱల. 28

క. ఆయర్జునుతో సామ్యము
డాయుటకై శంభుఁడొకకుఁ ♦ డసమర్థుండౌ
స్వీయపుజీవనము తృణ
ప్రాయముగాశివునితోడు ♦ రముసేయుటచేన్. 29

24 వ. మరున్మండలశబ్దము=దేవసమూహమునకును, వాయు సమూహమునకును. హేతి=ఆయుధమును, అగ్నిజ్వాలయు. శరవృష్టి=బాణవర్షమును, ఉదకవర్షమును.

26 వ. నేత్రశబ్దము=కంటికిని. వస్త్రమునకును.

28 వ. ఆత్తగంధశబ్దము=తిరస్కరింపఁబడినవానికిని, గర్వముతోఁ గూడినవానికిని.

వ. ఇవ్విధంబుగవచించెడిశల్యునకు నర్జునునిపైనున్న యతిసాంద్రంబగు పక్ష
పాతంబునుదెలిసికొని సూర్యనందనుండును మృదులంబైపదవిభాగచమత్కా
రంబుచేరమణీయంబగు నొకవాక్యంబు నిట్లుగనుడువందొడంగె. 30

గీ. ఓయిశల్యయిపుడుభాగి ♦ నేయకీర్తి
నెల్లభువిఁబ్రకటించెడి ♦ నీవునాడు
మాతులయటంచు నిటుపెక్కు ♦ మాటలనువి
జయునితోసరిసేయకు ♦ శంభునైన. 31

క. ఈతెఱఁగునఁ బలికెడిప్ర
ద్యోతనసుతు పెదవులబలె ♦ నుభయులసైన్య
వ్రాతములును యుద్ధంబున
కైతాఁకెనుసత్వరమున ♦ నన్యోన్యముగాఁ. 32

గీ. అప్పుడిలనెల్లచోటుల ♦ యందునున్న
జలముగల్గు సరస్సులు ♦ సైన్యధూళి
దగిలిశోషిల్లుచుండఁగ ♦ గగనమందె
యప్సరోబృందమగుపడె ♦ నందఱికిని. 33

వ. తర్వాత నచ్చోట నన్యోన్య ఘట్టనంబుచే జనించిన మిణుఁగుఱులనెడి దంభంబున మున్నుద్రావిన రక్తబిందువుల నజీర్ణంబగునని సంశయించి వెడలఁగ్రిక్కుచున్నవి యనందగు పట్టసంబులతోడను గబంధంబులనుమీఁదికెగయించు సామర్థ్యమునె యుద్ధరంగమను గురువుచెంగట నభ్యసింపంబడమికేతెంచిన మేఘబృందంబులం బోలియున్న డాళ్ళగములతోడను నానావిధయోధులు నొక్కుమ్మడికి సులభంబుగఁ బ్రవేశింప సూర్యరంధ్రమార్గంబును విశాలంబొనర్పనో యనంగ నాకసంబున దవ్వుగనెగసెడి శక్తులతోడను బ్రతిక్షణంబునందు నీల్గిన శత్రువులవృత్తాంతంబును ధనుష్కోటియనెడు మొగంబుతో సారెసారెకు వచింపనో యనంగ ధనుర్ధరుల చెవిడగ్గఱకరుదెంచిన విండ్లతోడను రణోత్సవంబు నవలోకింపఁ గుతూహలంబునొందిన సిద్ధాంగనల

---

32 వ. అప్సరోబృందము=ఉదకముతోఁగూడిన సరస్సుల సమూహము నను, అచ్చరల మొత్తము నను.

గబ్బిగుబ్బలకును దమకుంభస్థలంబులకును గల తారతమ్యముం బరీక్షించునభిలాషంబుననోయన నుప్పరంబున దవ్వగఁ దుండంబులం జాఁచిన గజబృందంబులతోడను జక్రీకృతిగమనంబనెడు మిషచే నొక్కయెడునైన నడువందగదని మార్తురను నిరోధింపవర్తులరేఖను వ్రాయుచున్నట్లుదగు గుఱ్ఱంబులతోడను రక్తపుఁబురదచే నరుణితంబులగుచుఁ జెచ్చెరం దిరుగ నారసినపుడమి బిలంబులనుండి వెడలనిచ్చగించిన శేషుని సహస్రఫణంబులందగు మణికాంతిపుంజంబులం బూనినట్లున్న చక్రంబులతో సంచరించెడి రథంబులతోడను గడుభయంకరంబగు నయ్యుద్ధంబు వేలుపులకుం బులకలం గలిగించుచుండ. 34

ఉ. అంతటదుస్ససేనుఁడుని ♦ జాక్షివినిర్గతకోపవహ్నిసం
క్రాంతభయంబు చేతనఁ ♦ గన్బయినున్నలలాటమందువి
శ్రాంతినిగన్బొమల్ బొరయ ♦ రౌద్రముఖుండగుచున్ రిపుక్షమా
కాంతులనైనఁ దాభటులఁ ♦ గానానరింపఁదొడంగె వింతగన్. 35

గీ. అతఁడుకుంతలాళ్యంబరాం ♦ చితవిధూతి
ధుర్యమగు సింహరవముల ♦ తోనవజ్ఞ
సలిపె సోమకలాస్యహే ♦ తులనెసంగు
ద్రోవదిని బోలియున్నపా ♦ ర్థునివృతనకు. 36

వ. పిమ్మట ద్రోవదికటిస్థలంబు నందలి వలువలందొలఁగించు సమయంబునఁ జక్రీకృతిగఁ దిరుగునలవాటుననో యనంగఁ బలు దెఱఁగులగు మండలాకృతిగమనంబుల నొనర్చువాఁడును దమయునికిపట్టుం గొట్టెడి భీముఁడెచటనుండి వచ్చుచున్నాఁడని వీక్షింపందలంచి యున్నతస్థలంబు నధిష్ఠించిన వక్షస్థలాంతర రక్తపుంబుడగల నందగు కోపారుణిత లోచనంబులచే నతిభయంకరుండును దనకరతలంబుతో గదను ద్రిప్పుచు భటులను గుఱ్ఱంబులను గజ

---

35 ప. కుంతలాళ్యంబర=శిరోజములను తుమ్మెదలనుబోలిన ఆకాశము ను, శిరోజములబృందము యొక్కయు వస్త్రముల యొక్కయు.
సోమకలాస్యహేతులు=పాంచాలుల యొక్క యుద్ధనాట్యమునకుఁ గారణములును. చంద్రకాంతివంటి ముఖకాంతులును.

బృందంబులను వధించి తదసృక్ప్రవాహంబు సంగరరంగంబునందుఁ గంఠ ప్రమాణంబుగఁ బ్రవహింపంజేయువాఁడును గగనంబునిండ సింహనాదంబొనర్చువాఁడునగు దుశ్శాసనుండు భీమునకుంగనుపించె. 37

గీ. భీముఁడును దుస్ససేనుఁడుం • బెద్దకచ్ఛ
ములను గట్టికొనియు నభీ • కలగుచుండి
సింహనాదంబులొనరించి • చేతగదలు
గొనుచుఁ బోరిరొండొరుతోడ • ఘోరముగను. 38

క. అనిలజుఁడు కౌరవులయెదు
టనుదుశ్శాసనుని భువిఁబ • డందోసిరియె యా
తనిచెక్కిలిఁగరములచే
త నుదరమునఁగాళ్లతోను • తండగమోదెన్. 39

క. తనపత్నికొప్పుఁబట్టికొ
నిన రిపునెదనువిదళించి • నెత్తురుగ్రుక్కుం
గొనుభీమునకనుబూఁచుల
కునుగలహంబయ్యెఁ గూడి • క్రోలెడివేళన్. 40

క. అనిలసుతుండాదుశ్శా
సనురక్తముచేత ద్రుపద • జాకచభారం
బునశాత్రవనృపతులలో
చనములతోఁగూడ నెఱుపు • సంధిలఁజేసెన్. 41

వ. తదనంతరంబ. 42

గీ. అరులనణఁచి కురుక్షేత్ర • చరముభయద
మవుచుఁ బరధేనుకాంతమై • న వృషసేన
కాయమును బార్థగోపుఁడు • కాండతతుల
చేతయమలోకగోష్ఠముం • జేర్చెనపుడు. 42

37 వ. అభీకులు=కాముకులును, భయరహితులును.

42. పరధేనుశబ్దము=యితరుల ధేనువులకును; అసిధేనుకయను నాయుధవిశేషమునకును.

చ. విజయకుమారుకంటెఁ బటు ♦ విక్రముఁ గౌతనపుత్త్రి నాజిలో
విజయుఁడు గూల్చుటన్ విని ర ♦ వి ప్రభువుం డురుషన్ ద్విషన్మృగ
వ్రజములకున్ శివంగియయి ♦ ప్రజ్వలితారుణనేత్త్రుఁడై విరో
ధిజనుల నష్టదిక్కుల వ ♦ ధింపఁదలంచుచునుండె నయ్యెడన్. 43

క. చండకరసుతుని హస్తము
కుండలరూపముగ విల్లు ♦ గూర్చిన దగుచున్
బాండవుల సేననడుమం
దాండవమొనరించుచుండెఁ ♦ దత్సమయమునన్. 44

క. పెనకువ లోహితమగు యో
ఘనికరమాత్మపితృబింబ ♦ తలమును భేదిం
చునటంచు మదిఁ దలంచియొ
యననినజుఁడు దివినిఁ గప్పె ♦ నాశుగములచేన్. 45

గీ. రవిసుత విముక్తములగు శ ♦ రవ్రజంబు
లప్పుడు కరీంద్రమండల ♦ మందు వ్రాలెఁ
దగు నిఁకను మార్గణౌఘము ♦ దానజలస
హితకరస్థూలలక్ష్యార్థ ♦ మేగుచుండె. 46

ఉ. భీకరతేజుఁడై ప్రబల ♦ వీరుఁడు కర్ణుఁడు కాలపృష్ఠమున్
వీఁకఁ స్ఫురింపఁజేసి రణ ♦ వీధిఁ జరింపఁ దదీయభల్లపున్
మూకలచేతఁబడ్డరిపు ♦ ముఖ్యులు నప్పుడు రక్తవృష్ఠమున్
బ్రాకటమొందఁజేసి యవ ♦ రాచరియించిరి యుద్ధభూస్థలిన్. 47

గీ. శల్యసారథ్యమొందిన ♦ స్యందనంబు
నందుఁ గూర్చుండి దురమునం ♦ దచట నచటఁ
ద్రిమ్మరెడు రవిసుతుఁడును ♦ రిపుమదంపు
జలము నార్చుటచే నయ్యెఁ ♦ జండకరుఁడు. 48

---

46. ప॥ మార్గణౌఘము=బాణసమూహమును; యాచకబృందమును. దానశబ్దము=ఏనుఁగు మదమునకును; త్యాగమునకును. కరశబ్దము=ఏనుఁగుతుండమునకును హస్తమునకును. స్థూలలక్ష్యశబ్దము=గొప్పదాతకును; గొప్ప లక్ష్యమునకును.

గీ. అపుడు రణమునఁ గర్ణుని ♦ యరదముఁగని
హరికినైనను మదిని ధై ♦ ర్యంబు దొలఁగఁ
దనువునందుండి చెమట నీ ♦ రునొగి జాఱెఁ
గరమునందుండి తర్కటు ను ♦ ద్వరగ జాఱె. 49

వ. పిమ్మట నయ్యర్జునుండును గర్ణుండు నొకరితో నొకరు ద్వంద్వయుద్ధంబు గా
వింపం దొడంగిరి. 50

ఆ. వె. వీరులైనకర్ణ ♦ విజయులు చక్రి
తిని నొనర్పఁ బబలు ♦ ధనువులపుడు
మధ్యమందుఁ గలస ♦ మరభూమిదేవత
కలరుకర్ణభూష ♦ లట్లు గ్రాలె. 51

క. అనిమిషపతిసుతరవిసుత
ధనువులగుణరవము సార ♦ దముని నభమునన్
వినియపుడు మహతిసంతు
ష్టిని బొందియుఁ బొందకుండెఁ ♦ జిత్రముగాఁగన్. 52

గీ. అతివిపుల బాహువిక్రము ♦ లైనయర్జు
నార్కిసుతు లిరువురును రు ♦ షావలీఢు
లగుచును బరస్పరముగ భ ♦ ల్లౌఘములు ద
గులుటచే నరుషావలీ ♦ ఢులయి రపుడు. 53

చ. అమరవరారుణాత్మజ శ ♦ రాసవిముక్తములైన బాణసం
ఘములు నభంబు దట్టముగఁ ♦ గప్పఁగ నత్తఱియందు దేవభా
వముఁగని వచ్చినట్టిభట ♦ వర్యులఁ బ్రశ్నమొనర్చి నారదా
ఖ్యమునివరుండు యుద్ధపుఁబ్రి ♦ కారము లెల్లను దెల్పుచుండఁగన్. 54

గీ. ఆదటను రవిసుతుఁడు నా ♦ గాస్త్రమంత్రి
తమగు బాణముఁ గేలునం ♦ దాల్చుచుండ

---

౫౩. ప. రుషావలీఢులు=కోపముతో నిండినవారు; అరుషావలీఢులు=వ్రణములతో నిండినవారు.

సర్వదేవాంగనల కంటెఁ • బూర్వమందె
యల్లయూర్వశి వరణమా • ల్యంబుఁ దాల్చె. 55

గీ. కర్ణుఁడర్జున హననంబు • కయి ధనువునఁ
బన్నగాస్త్రము సంఘటిం • పఁగ బలాహి
తుఁడు దనకుఁ గల్పకవనము • తోడఁగూడ
నందనద్వయిగలదటం • చుఁ దలంచె. 56

గీ. అరిసుతుఁ డేసినట్టియా • యస్త్రమపుడు
దివిని జిహ్వాద్వయంబుఁ జై • కి వెడలించి
తేజరిలె నిప్పుడే నరిన్ • ద్వివిధములుగఁ
జేయుదునటంచు నభినయిం • చినది యనఁగ. 57

గీ. పిదప నర్జునకంఠముఁ • ద్వివిధములుగ
సలుపవచ్చెడి పన్నగా • స్త్రమును జూచి
శౌరి దనకాలితోఁ గ్రిడి • స్యందనంబుఁ
బుడమిలోపలికిఁ దిగఁ • బడఁగఁ ద్రొక్కె. 58

గీ. వాసుదేవు నుపాయంబు • వలననేమి
దనుకగ్రుంగిన క్రీడిర • థమునకపుడు
శివునిరథమగు భూమిబాం • ధవమగుటనొ
యనఁగ నవకాశమును మధ్య • మందునొసఁగె. 59

గీ. ఆపిదపఁ గురునృపులక్ష్వే • ళార్భటిబలె
నింగిఁ దనదుక్ష్వేళార్భటి • నిఁ బ్రకటించు
నట్టి నాగాస్త్రము ధనంజ • యుమకుటాగ్రి
మును సురేంద్రునిభయమును • బోనణచె. 60

క. తరువాత స్నేహరసమునఁ
బరిషిక్తంబగుచుఁ బక్ష • పాతియునైయ

---

56. వ. నందనశబ్దము=కుమారునకును; నందనవనమునకును.
60. వ. క్ష్వేళార్భటి=సింహనాదము: గరళతీక్ష్ణత్వము.

న్నరుని శరమనెడి తక్షక
వరము మఱలవచ్చు భుజగ ♦ వరమును బెంచెన్. 61

కం. కరివరములఁ బాదాతులఁ
దురగంబుల నరదములను ♦ దుంచెడి నరుఁడా
హరియాజ్ఞను గర్ణకర్త్రే
బరమున వివిధాస్త్రములను ♦ బఱపెనువేగన్. 62

గీ. అపుడు బహుదాతయగుటచే ♦ నఖిలమార్గ
ణగణములయందు నధికాద్భు ♦ తిగలకర్ణుఁ
డాత్మతను సక్తమగు విజ ♦ యపటుమార్గ
ణగణమును జీవమిడిసార్థ ♦ మగనొనర్చె. 63

గీ. పిదపఁ గర్ణుఁడు కర్ణపు ♦ ద్వితయమునందె
యొసఁగఁగ సుయోధనుఁడు శోక ♦ రసమునందు
మునిఁగెఁ గాఁగల హ్రదనిమ ♦ జ్జనముకొఱకు
నధికముగు నభ్యసమునుజే ♦ యనాయనంగ. 64

గీ. ఆదటను సూర్యుఁడునుదన ♦ యాత్మభవుని
మరణమువలనఁ జెచ్చెర ♦ మజ్జనంబుఁ
జేయఁదలఁచినవాఁడ న ♦ క్షీణకాంతి
సమితియగుచు మునిఁగెసు ♦ సంద్రమందు. 65

చ. జలధరనీలదేహవిర ♦ జాతటినీతటరమ్యగేహ ని
శ్చలకరుణాలవాల భవ ♦ సాగరబాడబవహ్నికీల మం
గళతరకీర్తితాపస ని ♦ కాయమనోంబుజవర్తిసంతతా
ఖిలభువనావనవ్రత భ ♦ గీరథముఖ్యనృపాల సంస్తుతా. 66


క. మూఢజనజ్ఞానసమా
రూఢమతి విధాయిబౌద్ధ ♦ రూపమహాంహో
గాఢతమతిమిరభాస్కర
ప్రౌఢార్వీకృతసువర్ణ ♦ ప్రాభవపూర్ణా. 67

మత్తకోకిల. కాంచనాంబర కంబుకంధర • కంససంహార యచ్యుతా
పంచసాయకకోటిసుందర • ద్వారకాపురమందిరా
వంచితక్షణదాచరోత్కర • పాంచజన్యలసత్కరా
పాలితాఖిల మౌనిపోషణ • యాదవాన్వయభూషణా. ౮౨

గద్యము.

ఇది శ్రీమద్రమారమణ కరుణాకటాక్షలబ్ధ కవితా చాతుర్ధుర్య శాల్వమరాజాన్వయ మాలికారత్నాపస్తంబసూత్రారామద్రావిడముఖ్య హరితస గోత్ర పవిత్ర సుబ్రహ్మణ్యకవిపుత్ర సుకవిజనవిధేయ రంగశాయికవినామధేయ ప్రణీతంబైన యాంధ్ర చంపూభారతంబునందు నేకాదశస్తబకము.

శ్రీ శ్రీ శ్రీ



శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీమదాంధ్రచంపూభారతము.

ద్వాదశస్తబకము.

క. శ్రీకాశీనగరస్థసు
ధీకరిసాందీపసన్ని ♦ ధి సమభ్యస్త
వ్యాకరణాద్యధ్యయనవి
భాకరశశినయనశేష ♦ ఫణిరాట్సయనా. 1

వ. అవధరింపుము. 2

ఉ. ఆతరువాత శత్రుహృద ♦ యంబులకెల్లపుడున్ భయప్రదుం
డై తగుచున్ రణాంగణమునందు స ♦ మర్థుఁడునైన మద్రభూ
నేతను సైన్యనాథునిగ ♦ నిల్పి సుయోధనుఁ డప్పుడాబలా
రాతికిఁ దానుదుల్యుఁడని ♦ ప్రాభవమొప్పఁ దలంచె నాత్మలోన్. 3

మ. పిదపన్ బాహుబలంబుచేత రిపులన్ ♦ వేల్పుందలల్ వేనఱుం
గదలన్ జేసెడి ధీరుశల్యనృపతిం ♦ గాలాత్మభూహస్తమా
కదనంబందుల శక్తిచేతవధముం ♦ గావించి తొల్దొల్త నే
ర్పొదవన్ శాత్రవహింసకత్వమును దా ♦ నొందింపఁ బూనెన్ రహిన్. 4

ఆ.వె. ఆదటను బరాక్ర ♦ మాన్వితుఁడగు యమ
ప్రాథమికుఁడభీష్ట ♦ పాశకుని శ
కునినిడాసి సమర ♦ మునయమదాపిత
పాశకునిగఁ జేసెఁ ♦ ద్వరితముగను. 5

---

౫. ప॥ యమప్రాథమికుఁడు=నకులుఁడు; యములలోన్ మొదటివాఁడును.
పాశకము=అక్షమును; పాశమును.

గీ. పదపడి రణంబనియెడి త • పత్త్రశోభఁ
దగిన సహదేవ బాహుపత్త్రి • తాపరవిద
శలనడుమ ధావదాత్మఘో • షములు గలయు
లూకదర్పము నెసఁగఁగ • నీకయణఁచె. 6

గీ. పిదప నెఱుపొచు దానపు • విధిఁ బ్రసక్త
మగు నసలకీలయనఁ బొల్చు • నట్టి చమర
వాలమును బూను ధనువెత్తి • పార్థుఁడరులఁ
దునుమ ద్రోణజకృపముఖుల్ • దొలఁగిచనిరి. 7

వ. ఇవ్విధంబునఁ దన తమ్ములును బందుగులును సేనలును సమరంబునఁ నెల్ల సమయుటం గనుంగొని దుర్యోధనుండు డెందంబునందు మందుగఁగను వెగడుపడి యొకానొక యగోచరస్థలంబున నిలిచియుండుటయె యుక్తలంబగు నాదు జీవితకాలయోగంబని యూహించి సత్వరంబుగఁ గవచమున్ ధరించి శమంతతీర్థపంచకంబునకు సమీపవర్తియయి సముద్రగంభీరంబునగు ద్వైపాయనంబను నొక సరోవరంబునఁ జొచ్చి నాభుజంబునం జిరకాలంబునుండి వహించుచున్న పుడమిని నీయందు సమర్పించెదనని పాతాళలోక నివాసియగు శేషునిలోచన సహస్రద్వయంబునందు మంతనంబుగఁ దెలుపనోయన నత్యంతదూరంబుగ మునింగి తానెఱింగిన జలస్తంభన విద్యచే నుదకంబు నెల్ల స్తంభింపంజేసె. 8

క. మునుబకసంహారుఁడైన ప
వనజుఁ డిపుడు ధార్తరాష్ట్ర • వధమునకుఁ గడం
గెనని తలంకిన దుర్యో
ధనునకుఁ గొలఁకున మునుక • దగినది యయ్యెన్. 9

గీ. అదట సుయోధనుఁడు గహ • లందుఁ గొండ
చరియలందగు ఝురులందు • సాంద్రవనుల
నొనరు పొందరిండ్లయందు డాఁ • గనని యతని
వెతుక రణభువినుండి మా • రుతి వెడలెను. 10

6. ప॥ ఆత్మఘోషములు=తమయొక్క సింహనాదములును; కాకులును, ఉలూకశబ్దము=శకుని పుత్త్రునకును; గుడ్లగూబకును.

క. అపుడితర సోదరులతో
నుపగతుఁడగు పవనజునకు ♦ నురుజయమును గో
రుపమున్న క్రీడికిబలెన
గుపడె వనాంతమున శబర ♦ కులుఁడొకఁడెదుటన్. 11

వ. పిమ్మట నాశబరుండు నమస్కరించి సవినయంబుగాఁ జక్రవర్తిలక్షణంబులతోఁగూడిన దుర్యోధనుని యడుగుల జాడ నెఱింగింప వనదేవతలు జలంబు దెచ్చుకొన సంపాదించిన కలశములనందగి యున్న కలశరేఖలచే ముద్రితంబగు నయ్యడుగుల మార్గంబు బగుపడంగాంచి భీముండు యుద్ధరంగంబున యోధులు ప్రయోగించిన బహువిధాయుధంబులవలనఁ దీక్ష్ణత్వంబు నభ్యసించినవి యనందగు పరుషవచనంబుల నుడువఁగ విని కోపంబున జనించు దీర్ఘనిశ్వాసంబులు తత్సరోవర జలంబుపై బుడగలంబొడమింప నందుండి వెడలి యొద్దనకేతెంచి మానిజసాగ్రసరుండును మహాధైర్యయుతుండునగు దుర్యోధనుఁడు పటురోషభీషణుండగు భీమునితో నెదుర్కొని ఘోరంబగు గదాయుద్ధంబు చెచ్చెరం గావింపందొడంగె. 12

గీ. ఎవనినామంబుతోఁ గూడ ♦ నెనయుచుండి
భద్రదేవ యనంబడు ♦ పదములోనరు
నట్టిబలశాలియగు బలుం ♦ డలసరస్వ
తీతటమునుండి సమరక్షి ♦ తికరుదెంచె. 13

గీ. అచటనబ్బురమైన గ ♦ దాహవంబుఁ
జూచుబలరాము సమ్ముదా ♦ శ్రువులతోడ
సలలితామోద సుమవృష్టి ♦ చదలునుండి
భీమదుర్యోధనుల పజ్జఁ ♦ బెలుచఁగురిసె. 14

గీ. అచ్చటను గుంభకారచ ♦ క్రాకృతిగను
ద్రిమ్మరెడు నయ్యిరువురి ఝే ♦ దమ్ముదెలియ
బలుఁడుకృష్ణుఁడు పాండుపు ♦ త్రులును సురలు
చారణులు నశ్వముఖులును ♦ జాలరయిరి. 15

ఉ. పిమ్మట సిద్ధనాదియను • పేరనుబూనిన మంచివల్వని
త్యమ్ము మథించుచున్నదని • యాగ్రహమొందనదో యనంగఁదా
నమ్మురవైరి నేత్రియుర • యమ్మనఁదెల్ప సుయోధనోరుయు
గ్మమ్ములనుఁగూల్చె మారుతకు • మారుఁడు దారుణవేగదాహతిన్. 16

మ. అగజాపుత్రుఁడు తారకాసురునిసం • హారంబుగావించిన
ట్లుగ దుర్యోధనుఁగూల్చి పిమ్మట మహా • టోపంబుతో మాధవో
పగతంబైచనుపార్థ వర్గమొగి ష • డ్వక్త్రింబులన్ శంఖముల్
దగఁబూరించి దినాంతమందు శిబిర • స్థానంబునన్ దూకొనెన్. 17

శా. సాయంకాలమునందు నగ్నికయితే • జంబిచ్చుచున్నట్టిచో
నాయాదిత్యుకరంబునుండి దిశలన్ • వ్యాపించుధూమవ్రజం
బోయున్నట్లుగనుండి దృష్టులకున • డ్డొందించు పెన్జీఁకటు
ల్డాయంజొచ్చెఁ గురుక్షితీశపటశా • లాబృందమందెంతయున్. 18

సీ. అయ్యంధకారంబు • నందునశ్వత్థామ
రణరంగమందునే • ర్పడఁగ వెతకి
ప్రాణసంయుక్తుఁడై • పరఁగు దుర్యోధను
పజ్జకుంజేరి యా • పదలయందు
నుచితంబులైనట్టి • వచనంబులను బలికి
యతనినోదార్చి యీ • యాలమందు
దానుగావింపఁగాఁ • దలఁచిన పనియెల్లఁ
దెలిపి యాతనియాన • తిని గయికొని

తే. గీ. వెడలియేగుచు మార్గపు • నడుమయందు
శంభువరమున హృష్టుఁడై • చాపమౌర్వ
చేతద్రుపదకుమారుని • శిరముఁద్రుంచి
శూరులైనట్టి ద్రౌపదీ • సుతులఁదునిమె. 19

వ. ఇవ్విధంబుగ నర్ధరాత్రింబున నతితీక్ష్ణంబులగు తనసాయకంబులచే ననేక శత్రుసైన్యంబుల ఖండించి ధర్మతనయుని పటకుటీరంబునుండి వెడలి ప్రాప్త కటకములగు స్వభుజంబులంబోలియున్న కృపాచార్య కృతవర్మలతోఁగూడ

వెండియు త్వరితసరోవరతీరంబునకుం జేరి దుష్కరంబగు తనవృత్తాంతంబును
డువుచున్న యశ్వత్థామను జూచి యోయి మిత్రుఁడా యిప్పుడు నాసంతోష
మింతయని సూచించుటకుం బలె బాహుయుగళంబడ్డంబుగాఁ జాఁచి ప్రియా
సంబుతోఁ గౌఁగిలించుకొని నీవె నాకుఁ బ్రాణంబవయితివని సవినయభాష
ణంబులవచించు దుర్యోధనునిపైఁ గోపంబుననోయన నప్పుడతని ప్రాణంబులు
విడిచిపోయె. 20

క. తరువాతఁ గృపాచార్యుఁడు
కురుపట్టనమందుఁ జేరు • కొనె ద్వారకకున్
దరలెఁ గృతవర్మ ద్రోణజుఁ
డరిగెను వ్యాసునితపోవ • నాంతరమునకున్ 21

గీ. కాంతితతిచేతఁ దను గెల్వఁ • గలవిరోధి
యైనప్రాణిశిరోమణి • కర్యుఁడు సహ
జాస్పదవిభంగమనుమాన • హానిఁ దాను
జూచుటకనంగ నుదయాద్రి • సూర్యుఁ డొదవె. 22

వ. అనంతరము ద్రౌపది తనసోదరుఁడగు ధృష్టద్యుమ్నుని సారథివచనంబులచేఁ
గణాకఠోరంబగు పుత్త్రనాశంబును విని దుఃఖించుచుండఁ దదీయమూర్ఛాంధ
కారమును రత్నదీపాలోకంబుచే నిశ్శేషంబుగా నివారింపనుత్సహించిన వాఁ
డుంబోలె భీముఁడశ్వత్థామను దోడ్కొని రాఁదలంచి రథారూఢుండయి ధను
గుణటంకారంబు గావించుచున్న యర్జునుండు మొదలుగాఁగల యనుజులు
దనపార్శ్వభాగంబులందు నడువఁగ వెడలి తపోనిష్ఠాగరిష్ఠుండయిన యశ్వ
త్థామ యాశ్రమపదంబునకుం జనియె. 23

ఉ. అక్కడికేగు వెంచి విశి • ఖావళి వర్షమొనర్చువారిపై
నొక్కరుఁడయ్యుఁ గ్రూర హృద • యుండగు ద్రోణసుతుండిషీకయున్
మిక్కుటమైన యస్త్రమును • మేదిని పాండవశూన్యయౌనటుల్
గ్రక్కునఁ బల్కుచున్ వదలెఁ • గాంచు నిజవ్రతసత్ఫలంబుతోన్. 24

---

20 వచనము, కటకశబ్దముఁజవలయు మునకును ; ఢేరాకును.

సీ. అంత బ్రహ్మశిరోనామ • మను మహాస్త్ర
మును గిరీటిప్రయోగింపఁ • గ నదితూల
శబ్దసంయోగమునఁ గుఱు • చ యగునట్లు
హ్రస్వతంబొందె నయ్యిషీ • కాస్త్రమపుడు 25

గీ. ఆదటను ద్రోణిసుతుఁ గాల్చి • యనిలసుతుఁడు
తచ్ఛిరోరత్నమును బలా • త్కారముగను
దీసికొనివచ్చి ద్రౌపదీ • దేవికొసఁగ
దానిశోకాగ్ని దాహంబు • దానఁ దొలఁగె. 26

వ. తదనంతరంబ ప్రళయకాల సదృశంబగునట్టి కురుపాండవయుద్ధంబు ద్రౌప
దీ వేణీబంధాయువుతోఁగూడ సమాప్తింబొందె. 27

గీ. ఆత్మసంతానవర్గంబు • నందుమశ్ళ
లరయెమిగిలెఁ బాండుతనయు లై • దురును మిగిలి
రనుచువిని ధృతరాష్ట్రుఁడె • ల్లపుడులోచ
నాంధుఁడయ్యునపుడు చేత • నాంధుఁడయ్యె. 28

వ. అప్పుడు విదురుండును సంజయుండును దాళవృంతవీజనాది శైత్యోపచారం
బులనొనర్పఁగ జ్ఞప్తినొంది ధృతరాష్ట్రుండు హా దుర్యోధన హా దుశ్శాసనయని
బహువిధంబులుగా నేడ్చుచు లేచి యుద్ధంబున మ్రందిన స్వజనంబుల ముఖచం
ద్రులను స్మరించుమాత్రంబున నుప్పొంగు దుఃఖసముద్రంబులచేఁ బెంపొందు
బంధువులతోడంగూడ హస్తినాపురంబునుండి వెడలఁగనంతటఁ దనకోడండ్రు
వచ్చి యో ప్రాణములార మీతోసమానులగు ప్రియులుపోయినను మీరలిప్పు
డును బోక యుండిరని కోపంబుతోఁ బ్రాణములను వెలుపలికి వెడలించుటకో
యన రొమ్ముపై మాటిమాటికి బాఁదుకొనుచు నిది నా జన్మభూమి యగు నేత్రం
బునకు సామ్యంబునొందుచున్నదని యీర్ష్యనో యనఁ జెక్కిళ్ళయందలి మీ
నాకృతిరేఖను దొలఁగించుచున్న బాష్పప్రవాహమును నేత్రంబులనుండి వి
డుచుచు మమ్ముఁగేశపాశంబులఁ బుష్పంబులచే నెల్లపుడు నామోదపూర్ణక
ములంగావించెడి దుర్యోధనాదులెచటంబడియుండిరని వెతకుటకొంబలెఁ బు
డమిపయి దూరంబుగ జాఱిన కేశపాశంబులంబూనుచు భీమగదాకృత్యం

బుల నత్యంతము నిండించు రోదనధ్వనులతో దిగంతరంబుల ఘూర్ణిల్లఁజే
యుచు వారు గాంధారినోదార్చుచుండఁగ దానితో మెల్లమెల్లఁగ నడుచువాఁ
డయి యుద్ధభూమిం బ్రవేశించి యచట వీరులగు తనపుత్రులు వరుసలుగామ
డసి యింద్రప్రవర్షితంబులగు పారిజాతకుసుమంబులచేఁ బరిమళించు సిగలతో
నెగడుచుండ వారిపయిఁబడి యచ్చోటనెల్లఁబొరలుచుండి యాధృతరాష్ట్రుం
డు తద్దయు విలపించె. 29

ఉ. ఆతరువాత యుద్ధభువి • కాగతుఁడై కుపితుండునై పిత్ర
భ్రాంతయునైనయట్టి ధృత • రాష్ట్రుని జూడఁదలంచి తద్భయుక్
భీతిలు ధర్మనందనుఁడు • వేమఱు ప్రార్థనఁజేయ దేవకీ
సూతియు వ్యాసుఁడున్ వెనను • జొచ్చిరి యాతనికిన్ సమాన్పఁగన్. 30

గీ. వ్యాసకృష్ణులు పుత్రశో • కాకులతను
బరితపించెడి ధృతరాష్ట్రుఁ • గరముశాంతి
పనరఁజేసిరి శ్రావణ • భాద్రపదము
లెరగలిదహింపఁబడు వన • తరువుఁబోలె.

వ. పిమ్మట ధర్మరాజు తనసోదరులతోఁగూడ యుద్ధభూమికేతెంచి యోస్వామీ
బహువిధంబులగు నపరాధంబులొనరించుటచే శాపాహుఁడనై నేను వచ్చితిన
ని పాదంబులకు మ్రొక్కుచుండఁగఁ దన్నుఁదొలుత మార్దవంబుగఁ గౌఁగి
లించుకొని పిదప నన్యాభిప్రాయవేత్తయగు శ్రీకృష్ణుండు తనయెదుట నిలిపి
న లోహమయభీమునిం దనవైరంబును జూర్ణంబుగావించినయట్టి ధృతరా
ష్ట్రునిఁ బురస్కరించుకొని యనేకంబులగు నుత్తరక్రియలనెఱింగిన యాయుధి
ష్ఠిరుండు మృతినొందిన సమస్త జ్ఞాతివర్గంబునకును దొల్లి భగీరథుని చందం
బునఁ బరిశుద్ధగంగాతోయంబుల నంజలింబూని విధ్యుక్త ప్రకారంబు
గా సంచయనంబు గావించె. 32

చ. పదపడి ధర్మనందనుఁడు • భద్రసముద్రతరంగలట్లుగాఁ
బొదలెడు తోరణావళుల • భూరిశుభధ్వనులన్ వహించి పెం
పొదవెడు హస్తినాపురికి • నాయ్యనఁ గృష్ణుఁ బురస్కరించుచున్
ముదమున నేఁగె భీముఁడును • మున్నగు తమ్ములు వెంట నంటి రాన్. 33

గీ. ధర్మజుఁడు హితులలరఁగా ♦ థంబు నెక్కి
యెక్కుడినములనుండి తన్ ♦ విడిచినపురి
వనములను దీర్ఘికలవీధు ♦ లను జతుష్ప
థములనాట్యపు శాలలఁ ♦ దనరఁజూచె. 38

వ. అట్లుచూచుచున్నయెడ. 39

చ. ధనగృహరాజమార్గముల ర ♦ థంబులగౌరుల గోవులన్ ధనికా
జనపదసంపదల్ గణము ♦ సంపునఁ బ్రాకట నక్షయంబు కాను చో
ధనుననఁ జిత్రపూరితము ♦ తావ్యశిపాలి జయంబునొందు నం
చను సుకులన్ యమాత్యభటు ♦ వారసితప్రభుతో నగరావనిన్. 40

సీ. పాండుతనూజుండు ♦ ప్రతిదినంబును దన
యనుజులతోడను ♦ జననితోడఁ
బుత్రిలుసూర్నరుల్ ♦ బోవుటచే కొంచ
మందు నత్యంతార్తి ♦ నొందియున్న
ధృతరాష్ట్రిభక్తితో ♦ డుతను బుగపక్కించి
చికొని సూక్ష్మపుబుద్ధి ♦ చేతవిజిత
మైనట్టులున్న కు ♦ శాస్త్రరణముఁగ్రిoచ
మనిచితదుపరియుఁ ♦ దుపవిశించి
తే.గీ. కరములను మోడ్చి స్వస్థాన ♦ గమనకాంక్ష
నలరుచున్నట్టి భీష్ముని ♦ వలన నప్పు
డఖిలవర్ణాశ్రమంబుల ♦ యందుఁగలుగు
ధర్మములనెల్ల వినియె సం ♦ తంబు గాఁగ. 41

మ. అతర్వాతను లంక యాదిగఁ దుసా ♦ రాహార్యపర్యంతము న్
బ్రీతిందమ్ములు రాజ్యలక్ష్మి గెలువన్ ♦ శ్రీకృష్ణు కేల్ స్వీయనో
స్ఫీతంబైతగ ధర్మజుండు నియామా ♦ స్థిన్ వేదిపార్శ్వస్థితుం
డై తాఁ జేసె మహాశ్వమేధమును వ్య ♦ త్యాత్రారాతి యూర్ధ్వన్ గనన్. 42

చ. పదములయందు రాణ్మకుట ♦ పఙ్క్తియు హస్తమునందు దానసం
పదయును బుద్ధియందునర ♦ పాలకనీతియు జిహ్వ సత్యమున్

హృదయమునం గృపారస స ♦ మృద్ధియు దోస్సలివార్ధి కాంచియై
పాదలు భువిన్ యుధిష్ఠిరుఁడు ♦ పూనిపరిజాతతి నేలెఁ బ్రీతితోన్. 43

చ. సరసిజనాభ వార్ధితను ♦ జాపరిరంభవిలోభ దైత్యసం
హరణసమర్థబాణ సుజ ♦ నావనభార ధురీణయక్షకి
న్నర సురవంద్య పాదక ♦ నారసవృష్టి పయోద భారతీ
వరముఖలేఖసంఘటిత ♦ వందన శ్రీవసుదేవనందనా. 44

క. కలుషసమావృతదుష్టా
వళిఖండనదక్షశితకృ ♦ పాణసుపాణీ
విలసత్తురగారోహక
కలికి మహామూర్తిహరము ♦ ఖస్తుతకీర్తీ. 45

తరళ. సరసిజేక్షణ భవ్యలక్షణ ♦ సాధురక్షణతత్పరా
వరసుదర్శనశార్ఙ్గనందక ♦ ధారణా జగదీశ్వరా
పరమపావన పండితావన ♦ భక్తజీవనకారణా
తరసభోజిసమూహభంజన ♦ తాపసావళిరంజనా. 46

చిత్రకవిత్వము.

ఏకాక్షరకందము.

క. మామా మీ మో మమా మా
మామామి మ్మొమ్మ్రమామ ♦ మామా మేమా
మేమొమ్మము మీమై మే
మేమేమ మ్మోము మోము ♦ మిమమ్మ్రమామా. 1

---

1 ఈ పద్యమునకు అర్థము. మామా, మా=చంద్రునియొక్క, మా=శోభ. మీ మోమమా=మీముఖమందు అగును. అన్యస్యాః క్వచిదప్యపేక్ష్యాస్యా. అనుసూత్రము చేత నిచ్చట ప్రథమకు సప్తమ్యర్థము వచ్చినది. మామామా, మామా=మామాయొక్క, మా=మేధ. మిమ్మొమ్మ్ర, మిమ్మ్ర=మిమ్మును, ఒమ్మ్రన్=అనుకూలించును. మామమామా=మామకు మామవైనటువంటి ఓదేవా. మేమా మేమొమ్మము, మేము, ఆము=గర్వమును, ఏమి=ఏమియు. ఒమ్మము=అను

అనునాసికద్వ్యక్షరకందము.

క. మామానినీన నేనీ
నామమ్మును నెమ్మనమ్మునమ్ము ◆ నన్ నమ్మినన
న్నోముమని మామమామా
నీమననము మాననన్న ◆ నేమమునూనన్. 2

అచలజిహ్వక సింహావలోకనద్వ్యక్షరకందము.

క. భావభవభవవిభవభూ
భావి భ్వాభాభిభావి ◆ భాభవభవభీ
భావాభావావిభుభా
వావిభవాభూవిభూభ ◆ వాభవభావా 3

కూలించము. మీన్నై=మీ శరీరము. మేమేమే = మేము, ఏమే. మమ్మ్రు=మమ్మును. ఓము మోముము=రక్షింపుము రక్షింపుము. ఇమామామా మా=అనుకూలము అగుమా అగుమా. నిఘంటువు ॥ చంద్రేమాసిచ మాః పుమాన్ । మా స్త్రీ మా స్సేమ్యృతా వేలా మేధా శ్రీమధ్యమాతృషు ॥ అని నానార్థరత్నమాల.

2 వ పద్యమునకర్థము. మామానినీన, మామానిని=లక్ష్మీదేవికి, ఇన, భర్తయైనవాఁడా. నేనీనామమ్మును: నేను, నీనామమ్మును=నీయొక్క నామధేయమును. నెమ్మనమ్మునన్=నెమ్మదియందు. నమ్మినన=నమ్మినటువంటి. నన్నున్=నన్ను. ఓముమని=రక్షింపుమని. మామమామా=మామకుమానువైనటువంటిఓ దేవా. అన్న=ఓభ్రాతా. నేమమును=నియమమును. ఊనన్=వహించునట్లుగన్. నీమననము=నీయొక్క ధ్యానమును. మానను=విడువను:—

3 వ పద్యమునకు అర్థము. భావభవభవవిభవభూ, భావభవ=మన్మథుని యొక్క. భవవిభవ=జన్మసంపదకు. భూ=స్థానమైనవాఁడా. భావిభ్వాభాభిభావిభా, భావిభు=సూర్యునియొక్క. ఆభా=కాంతిని. అభిభావి=తిరస్కరించుచున్నటువంటి. భా=తేజస్సుగలవాఁడా. భవభవభీభావాభావా, భవ=సంసారమువలన. భవ=పుట్టినటువంటి, భీ=భయముయొక్క, భావ=స్వభావముయొక్క, అభావా=శూన్యత్వముగలవాఁడా, అనఁగా సం

నిరోష్ఠ్య ద్వ్యక్షరకందము.

క. రాతారితతాతతతతి
తాత్రితా తారేరితతత ॥ తాకితారా

సారమువలనఁబుట్టినటువంటి భయస్వభావములేనివాఁడని తాత్పర్యము. విభుభావావిభవాభూవిభూ. విభు=నిత్యమైనటువంటి, భావ=విలాసముగలిగిన. అవిభవా=కాళిందికిని. భూ=భూదేవికిని. విభూ=భర్తయైనవాఁడా. భవాభవభావా, భవ=శివునియొక్క. అభవ=బ్రహ్మదేవునియొక్క. భావా=విలాసమువంటి విలాసముగలవాఁడా. నిఘంటువు, భవస్సత్తారుద్రగర్భప్రాప్తిసంసారజన్మసు. శ్లో. భావఃపదార్థేసత్తాయాం। క్రియాచేష్టాత్మయోనిషు। విద్వల్లీలాస్వభావేషుభూత్యభిప్రాయజంతుషు. శ్లో. అవిరాప్తేపర్వతేసూర్యే॥ అనినానార్థరత్నమాల॥శ్లో. స్థానభూమ్యోస్తుభూస్త్రియాం. శ్లో. ప్రభూశక్తాధిపానిత్యేపత్యౌసర్వగతేవిభుః॥ అనియునానార్థరత్నమాలయందుఁ జెప్పఁబడినది.

౪. వ పద్యమునకర్థము. రాతారి, రాత=పుచ్చుకోఁబడిన. అరి=చక్రముగలవాఁడా. తతాతతతతిత్రితా. తత=విస్తారమైనటువంటి. ఆతతతతి=ఆతురులయొక్క సమూహమును. త్రితా=రక్షించెడివాఁడా. తారేరితతతారీ, తార=ఉచ్చైస్స్వరముతో, ఈరిత=పలుకఁబడిన. ఋత=సత్యముగలవారిని, తారి=సంసారబంధమునుండి దాఁటించెడివాఁడా. తారారాతీతరాతిరితీ, తార=నక్షత్రములకు, అరాతి=శత్రువుఁడైన సూర్యునికంటె, ఇతర=అన్యుఁడైన చంద్రుని, అతి=అతిక్రమించినటువంటి, రితీ=ఆహ్లాదకత్వరీతిగలవాఁడా. తాతేరాత్రిత, తాత=తండ్రియైన దశరథమహారాజుయొక్క, ఇరా=వాక్కులను, త్రిత=పాలించినవాఁడా. అనఁగాఁబితృవాక్య పరిపాలనఁ జేసినవాఁడని తాత్పర్యము. తాతతాత, తాత=బ్రహ్మదేవునియొక్క, తాత=తండ్రియైనవాఁడా. తతేరా, తత=విస్తరింపఁబడినటువంటి, ఇరా=గంగోదకముగలవాఁడా. నిఘంటువు. శ్లో. తాతస్తుజనకఃపితా. అనియుమరము

రాతీతరాతిరీతీ
తాతేరాతాత్రితతాత • తాతతతేరా. 4

నిరోష్ఠ్యత్ర్యక్షరకందము.

క. రతిరాజతాతరారా
జితరాజారాతిరాజి • జేతారాజా
తితరాజజాతజాతా
తతతేజారాజజారి • తతిజైత్రారి. 5

నిరోష్ఠ్యత్ర్యక్షరకందము ॥ ఇదిమాత్రము శివపరము॥

క. శిశిరధరాధరధీరా
శశధరధారిశిరశరధి • శరధిధరాధీ

శ్లో. తారోత్యుచ్చైస్స్వరేముక్తా । విశుద్ధాశుద్ధమౌక్తికే. శ్లో. ఇరాసురాంబువాగ్భూషు అనియు నానార్థరత్నమాలయందుఁ జెప్పఁబడినది.

5. పద్యమునకర్థము. రతిరాజతాత, రతిరాజ=మన్మథునకు, తాత=తండ్రియైనవాఁడా. రారాజితరాజారాతిరాజిజేతా, రారాజిత=ప్రకాశింపఁబడిన. రాజారాతి=ఇంద్రునికిశత్రువులైన రాక్షసులయొక్క. రాజి=సమూహమును, జేతా=జయించినవాఁడా. రాజాతితరాజజాతజాతా, రాజాతితర=రాజశ్రేష్ఠుఁడైనటువంటి, అజ=అజమహారాజువలన, జాత=పుట్టినటువంటి దశరథునకు, జాత=కలిగినటువంటివాఁడా. తతతేజా, తత=వ్యాపింపఁబడిన, తేజా=తేజస్సుగలవాఁడా. రాజజారితతిజైత్రారి, రాజజ=ఇంద్రునికుమారుఁడైన అర్జునునియొక్క, అరి=శత్రువులయొక్క, తతి=సమూహమును, జైత్ర=జయించెడి స్వభావముగల, అరి=చక్రముగలవాఁడా. నిఘంటువు. శ్లో. రాజాప్రభౌనృపేచంద్రే । యక్షేక్షత్రియశక్రయోః॥ అని విశ్వనిఘంటువు.

6 వ పద్యమునకర్థము ॥ శిశిరధరాధరధీరా, శిశిరధరాధర=హిమవత్పర్వతమువలెను, ధీరా=ధీరుఁడవయినవాఁడా. శశధరధారిశిర, శశధర=చంద్రుని, ధారి=ధరించినటువంటి, శిర=శిరస్సుగలవాఁడా. శరధిశరధి, శరధి=సముద్రము, శరధి=అమ్ములపొది గాఁగలవాఁడా. ధరాధీశ, ధర=కైలాసప

శశరిరీశశిశిరరా
శిశరేద్ధ శరీరధారి♦ శ్రీధారాశీ. 6

నిరోష్ఠ్య చతురక్షరకందము.

క. జలజజజననాథానా
జలజా జలజాననేన ♦ జనినిధనాధీ
జలనిధినాథాధీనా
నలనీలానిలజజలజ ♦ నలినీనాథా. 7

రత్నములకు, అధీశ=అధిపతివయినవాఁడా. శరిరీశ, శరిరి=ప్రాణులకు. ఈశ=అధిపతివయినవాఁడా. శిశిరరాశిశరేద్ధశరీరధారి, శిశిరరాశి=మంచుమొత్తమువలెను, శర=తెల్లపువ్వులవలెను, ఇద్ధ=ప్రకాశించుచున్న, శరీర=తనువును, ధారి=ధరించినవాఁడా. శ్రీధారాశీ, శ్రీధారా=విషధారలను, ఆశీ=భుజించినవాఁడా. శ్లో॥ శ్రీర్వేషరచనాశోభా । సంపత్సరళశాఖిషు । వాణీలక్ష్మీలవంగేషు । విషేత్రివ్యాత్రిషు ॥ అని నానార్థరత్నమాల ॥

7 వపద్యమునకర్థము ॥ జలజజజననాథానా, జలజజ=బ్రహ్మదేవుని యొక్క, జనన=జన్మమును, ఆధానా=కలుగఁజేసినవాఁడా. జలజాజలజాననేన, జలజా=లక్ష్మియనెడి, జలజాననా=స్త్రీకి, ఇన=అధిపతివయినవాఁడా. జనినిధనాధీ, జనినిధన=జన్మనాశనమయినటువంటి, ఆధీ=మనోవ్యథగలవాఁడా. అనఁగా మనోవ్యథ యేమియులేనివాఁడని తాత్పర్యము. జలనిధినాథాధీనా, జలనిధి=సముద్రములకు, నాథ=రాజైనటువంటి క్షీరసముద్రమునకు, అధీనా=అధీనుఁడవయినవాఁడా. అనఁగా క్షీరసముద్రమునందు నివసించినవాఁడని తాత్పర్యము. నలనీలానిలజజలజనలినీనాథా, నల=నలుఁడనువానరుఁడును, నీల=నీలుఁడును, అనిలజ=హనుమంతుఁడునను, జలజ=పద్మములకు, నలినీనాథా=సూర్యునివంటివాఁడా. అనఁగా వానరులను సంతోషింపఁజేయువాఁడని తాత్పర్యము. నిఘంటువు॥ శ్లో ॥ పద్మినీవల్లభశ్చన॥ అనిఅమరము. శ్లో॥ పుంస్యాధిర్మానసీవ్యథా ॥ అనియునమరము.

అచలజిహ్వాక, పంచాతురకందము.

క. భూపా మా భామాపా
మేపిమ్మా భూమవిభవ ♦ మేమిభపపూ
వాపోవ మబ్బవీవే
మా పాపముఁ బాపు ♦ మోము నా మమ్ము విభూ. ౮

ముక్తపదగ్రస్తాంత్యనియమ సింహావలోకనకందము.

క. నీలారమణీలోలా
లోలాంబక గోపికావ ♦ లోకనశీలా
శీలానుకలనయాపిత
కాలాకాలాంబుభృన్ని ♦ కాయవినీలా. ౯

---

౮. వ పద్యమునకర్థము. భూపా, భూదేవికిఁ బతివైనవాఁడా. మా భామాపా, మాభామా=లక్ష్మీదేవికి, పా=భర్తవైనవాఁడా. మేపిమ్మా, మేపు=ఆహారమును, ఇమ్మా=ఒసఁగుమా. భూమవిభవ, భూమ=విస్తారమైనటువంటి, విభవ=సంపదగలవాఁడా. మేము. ఇభపపూ, ఇభప=గజేంద్రునికి, పపూ=రక్షకుఁడవైనవాఁడా. వాపోవము=వ్యర్థపుమాటలాడము. అబ్బవీవే=తండ్రివి నీవే. మా పాపముఁబాపుము=మా పాపమును గొట్టివేయుము. విభూ=ఓప్రభూ. మమ్ము=మమ్మును. ఓము నా=రక్షింపుమా. శ్లో. ఇందిరాలోకమాతామా॥ అని అమరము॥ పపుః పాలకః అని ఉణాదిపఠితము.

౯ వ పద్యమునకర్థము॥ నీలారమణీలోలా=నీలాదేవియందు ఆసక్తిగలవాఁడా. లోలాంబక గోపికావలోకనశీలా, లోల=చలించుచున్నటువంటి, అంబక=నేత్రములుగలిగిన, గోపికా=గోపస్త్రీలను, అవలోకన=చూచుటయందు, శీలా=స్వభావము గలవాఁడా. శీలానుకలన యాపితకాలా, శీల=సద్వ్యాపారము యొక్క, అనుకలన=కూడుకొనుటచేత, యాపిత=గడుపఁబడిన, కాలా=కాలముగలవాఁడా. కాలాంబుభృన్నికాయవినీలా, కాలాంబుభృత్=నీలమేఘముల యొక్క, నికాయ=సమూహమువలె, వినీలా=నల్లనయినవాఁడా. నిఘంటువు॥ శ్లో॥ శీలంస్వభావే సద్వృత్తే॥ అనియమరము॥

నిరోష్ఠ్యానులోమ విలోమసమాక్షర సహితనవాక్షరకందము.

క. రాజాధారానరసధ
నాకాకజరాకజలజ ◆ నయనయదజరా
రాజదయనయనజలజక
రాజకజానాథ సరస ◆ రాధాజారా. 10

సంస్కృతాంధ్రసంపూర్ణ భ్రమకావ్యాక్షరకందము.

క. వేవిభుహవగనవమరవ
నావజసాహసపరకజ ◆ నవనదవసదా

---

10 వ పద్యమునకర్థము ॥ రాజాధారా, రాజ=భూపాలకులకు, ఆధారా= ఆధారమయినవాఁడా. రాజ=చంద్రునకు. ఆధార=ఆధారమయినవాఁడా. నావిష్ణుః పృథివీపతిః । అను న్యాయముచేత నట్లుగను, విష్ణుపదమునుండి చంద్రుఁడు జన్మించినాఁడనుటచే నట్లుగను చెప్పవచ్చును. నరసధనా=శృంగారాదిరసములనెడి ధనములతోఁ గూడియున్నవాఁడా. నాకజ, జ=జన్మము యొక్క, అక=దుఃఖమును, జ=జయించినవాఁడా. అనఁగా జన్మదుఃఖమును జయించినవాఁడని తాత్పర్యము. రాకజలజనయన, రాక=సూర్యుఁడును, జలజ=చంద్రుఁడును, నయన=నేత్రములుగాఁ గలవాఁడా. యదజరా, యత్=పొందుచున్నటువంటి, అజరా, దేవతలుగలవాఁడా. అనఁగా సేవించుటకై వచ్చి ఆశ్రయించుచున్న వేల్పులుగలవాఁడని తాత్పర్యము. రాజదయనయన,రాజత్=ప్రకాశించుచున్నటువంటి, అయ=శుభావహవిధిని, నయన=పొందించువాఁడా. జలజకరా, జలజ= శంఖము, కరా=హస్తమందుఁగలవాఁడా. జకజానాథ, జ=జయస్వరూపమైన, కజా=లక్ష్మికి, నాథ=పెనిమిటియైనవాఁడా. సరస=భూదేవితోఁ గూడియున్నవాఁడా. రాధాజారా, రాధా=రాధాదేవికి, జారా=జారుఁడవైనవాఁడా. శ్లో. జోజపేవిజయే మేరా । శస్త్రేజేతరిమత్సరే । జంకకాభూషనేవ త్వాద్యం । తేజస్యంబునిజన్మని॥ శ్లో॥ రాకస్తుపూషణి। రాకానవకజో నారాజ్యం పూర్ణచంద్రతిథావపి॥ అని నానార్థరత్నమాల. శ్లో॥ భూద్యాపృథివీవనలతా । రసావిశ్వంభరాస్థిరా॥ అని యమరము.

11 వ పద్యమునకుఁ బదచ్ఛేదము. వే, విభుహవ, కనవు, అమరవు, ఆనా, వజ, సాహసపరకజనవనదవ, నదామా, పరరద, తతతసురము, రావు, అకి

మావరరదతతతనురమ
రావధిపామాయలనిప • రాకారామా. 11

11 వ కందపద్యమంను విలోమముగానున్న ఆర్యాగీతి.

శ్లో. మారాకారాపనిలయ
మాపాధివరామరనుతతతదరరవమా
దాసవదనవనజకరప
సహసాజవనావరమవనగవహభువివే. 12

పా,మాయలు,అని, పరాకా, రామా. (అర్థము.) వే.=శీఘ్రముగాను, విభుహవ, విభు=అంతటను వ్యాపించినటువంటి- హవ=ఆజ్ఞగలవాఁడా. కనవు=చూడవు, అమరవు=అనుకూలపడవు. అనా=అన్నా. వజ, వ=సాత్త్వికమైనటువంటి, జ=జన్మముగలవాఁడా. సాహసపరకజనవనదవ, సాహస=సాహసముతోఁగూడిన, పరకజన=శత్రువులనెడి, వన=అడవికి, దవ=దవానలమువంటివాఁడా. సదామా=పుష్పమాలికలతోఁగూడియున్నవాఁడా. వరరద, శ్రేష్ఠమైన, వర=రద=దంతములుగలవాఁడా. తతతనురమ, తత=విస్తారమైనటువంటి,తనురమ=శరీరశోభగలవాఁడా.అధిపా=ప్రభుఁడవైనటువంటి,రామ=ఓశ్రీరామా. మాయలని=మాయందుమాయలుగలవని,రావు=దర్శనమీయకున్నావు. పరాకా=మఱచియున్నావా.అనిభగవత్ప్రార్థనము. నిఘంటువు. శ్లో. పరిభూశక్త్యాధిపానిత్యే । వత్యాసర్వగతేవిభుః॥ అని నానార్థరత్నమాల॥ హవాఆజ్ఞాహ్వానయజ్ఞాః॥ అనియు॥ వఃపుమాన్ సాత్త్వికే వ్యాయా । సంయమేవసుజేస్మరే॥ అనియు॥ నానార్థరత్నమాలయందుఁజెప్పఁబడినది.

12. పదచ్ఛేదము. మారాకార, ఆపనిలయ, మాప, అధివర, అమరనుత, తతదరరవ,మా, దాసవదనవనజకరప, సహసా, అజవనావరం, అవ, నగవహభువి, వే.

అర్థము. మారాకారార, మార=మన్మథునివంటి, ఆకార=రూపముగలవాఁడా. ఆపనిలయ, ఆప=ఉదకసమూహము, నిలయ=స్థానముగాఁగలవాఁడా. మావ, మా=లక్ష్మికి, ప=అధిపతివైనవాఁడా. అధివర=మిక్కిలిశ్రేష్ఠుఁడవైన

వాఁడా. అమరనుత, అమర=దేవతలచేత, నుత=స్తోత్రము చేయఁబడినవాఁడా. తతదరరవ, తత=విస్తరింపఁబడిన, దర=శంఖముయొక్క, రవ=నాదముగలవాఁడా. దాసవదనవనజకరప, దాస=భక్తులయొక్క, వదన=ముఖములనెడి, వనజ=పద్మములకు, కరప=సూర్యునివంటివాఁడా. నగవహ, నగ=గోవర్ధనపర్వతమును, వహ=వహించినవాఁడా. వే=పరమాత్ముఁడవైన ఓదేవా. భువి=భూమియందు. అజవనావరం, అజవన=మందుఁడవైనట్టియు, అవరం=అల్పుఁడవైనట్టియు. మా=నన్ను, సహసా=శీఘ్రముగా, అవ=రక్షింపుమా. —అని భగవత్ప్రార్థనము. నిఘంటువు. శ్లో॥ విశ్వేత్యుషి వ్యోమ్ని వాతే। పరమాత్మని పక్షిణి॥ అని నానార్థరత్నమాలయందుఁ జెప్పఁబడినది. అపాంసమూహః ఆపం॥ అని వ్యుత్పత్తి. కరాః కిరణాన్ పాతిరక్షతీతి కరపః। యద్వా। కరైః కిరణైః పిబతీతి కరపః॥ అనియుఁ జెప్పవచ్చును.

గద్యము.

ఇది శ్రీమద్రమారమణ కరుణాకటాక్షలబ్ధ కవితా చాతురీధురీణాల్లము రాజాన్వయ మాలికారత్నాపస్తంబసూత్రారామద్రావిడముఖ్య హారితస
గోత్ర పవిత్ర సుబ్రహ్మణ్యకవిపుత్ర సుకవిజనవిధేయ రం
గశాయికవినామధేయ ప్రణీతంబైన శ్రీమదాంధ్ర
చంపూ భారతంబునందు
ద్వాదశస్తబకము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

